ఆంధ్రజ్యోతి
ప్రచురణ
www.navyaweekly.com

నవ్య
వీక్లీ

25-5-2016
₹:20

mohan
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం – 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

మీ
వివాహ
జీవితాన్ని
ఖజానాతో ప్రారంభించండి
KHAZANA
JEWELLERY
Across India & Middle East
హైదరాబాద్ - అబిడ్స్ రోడ్ | సోమాజిగూడ | కూకట్‌పల్లి | A.S. రావు నగర్ | దిల్‌సుఖ్‌నగర్ | చందానగర్ • కరీంనగర్ • వైజాగ్ - ద్వారకా నగర్ 1 | ద్వారకా నగర్ 2
గాజువాక • విజయవాడ • గుంటూరు • కాకినాడ • రాజమండ్రి • భీమవరం • తిరుపతి • నెల్లూరు • వరంగల్ • శ్రీకాకుళం • ఒంగోలు • ఖమ్మం • అనంతపురం • విజయనగరం • కడప • చెన్నై - టీ. నగర్
కథెడ్రల్ రోడ్ | అన్నానగర్ | పురసైవాక్కం | మైలాపూర్ | వేలచేరి • కోయంబత్తూరు • సేలం • వెల్లూర్ • కాంచీపురం • పుదుచ్చేరి • తిరునెల్వేలి • కరూర్ • తిరుచి • మదురై • తూత్తుక్కుడి
నాగర్‌కోయిల్ • బెంగళూరు - డికన్‌సన్ రోడ్ | జయనగర్ | మారతహళ్ళి | కోరమంగళ • మంగళూరు • బళ్ళారి • ఢిల్లీ - పితంపుర | రజౌరి గార్డెన్ | ప్రీత్ విహార్ • గుర్గాన్ • నోయిడా
దుబాయ్ - కరామా సెంటర్ | మీనా బజార్ | గోల్డ్ సూక్ | షార్జా. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును.) www.khazanajewellery.com

సరదాగా

అర్జంటుగా లావైపోవాలి!

డాక్టర్ వద్దకు పరుగున వచ్చాడు కవిరాజు. వచ్చి "డాక్టర్.. డాక్టర్... రేపు సాయంత్రం ఆరుగంటల లోగా నేను కనీసం 20 కిలోల బరువు పెరగాలి. ఏవైనా మంచి మందులు చెప్పండి" రొప్పుతూ అన్నాడు.

"అదేంటి కవిగారూ, అందరూ బరువు తగ్గటానికి మందుల కోసం వస్తారు. మీరు పెరగాలంటా రేంటి?" ఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్.

"అదికాదండీ, రేపు ఒకానొక సంస్థవారు నాకు సన్మానం చేసి, నాణేలతో తులాభారం తూస్తారట మరి! నాకూ ఇప్పుడేగా తెలిసింది. అందుకే అర్జంటుగా బరువు పెరిగే మందులేమైనా ఉంటే ఇవ్వండి"

ఒక ప్రశ్న?

అనగనగా ఓ ద్వీపం. చతురస్రాకారంలో ఉందది. ఆ ద్వీపంలో దివ్యమైన ఓ రాజమహల్. ఆ మహల్‌లో ఉన్న నిధినిక్షేపాల కోసం ఎంతోమంది రాజులు దండయాత్రలు చేసి దొరికినంత దోచుకున్నారు. అయినా ఇంకా తరగని నిక్షేపాలు ఆ రాజప్రాసాదంలో ఉన్నాయని వినికిడి. ఆ నిధినిక్షేపాల కోసం బయలుదేరింది ఓ బృందం. ఆ బృందానికి నాయకుడు యోగేష్. అడవులు, కొండలు, గుట్టలు దాటారు. దారిలో ఎన్నో అడ్డంకులు. అయినా లెక్కచేయలేదు. ఎలాగైతేనేం, మరపడవలలో ఆ ద్వీపానికి చేరుకున్నారు. రాజమహల్ లోపలికి అడుగుపెట్టడానికి పెద్ద అవరోధం ఎదురైంది. మహల్ చుట్టూ లోతైన కందకం ఉంది. అది కూడా చతురస్రాకారంలో తవ్వి ఉంది. మొసళ్ళు ఆత్రంగా తమ ఆకలి తీర్చుకోవడానికి ఎదురు చూస్తూ కందకంలో అటూఇటూ తిరుగుతున్నాయి. ఆ కందకం ఎటు చూసినా, ఎలా కొలిచినా 14 మీటర్లుంది. దాన్ని దాటాలంటే ఏ దారీ లేదు. అయితే వాళ్ళ దగ్గర రెండు చెక్కబల్లలున్నాయి. అవి ఒక్కొక్కటి 13 మీటర్ల పొడవు మాత్రమే ఉన్నాయి. ఇంతలో యోగేష్‌కో ఆలోచన వచ్చింది. అంతే ఆలోచనను అమలు చేయడం, కందకం దాటి రాజమహల్‌లోకి అడుగుపెట్టడం జరిగిపోయాయి. రాజమహల్‌లోని రహస్యద్వారాలన్నీ మ్యాప్ ద్వారా తెలుసుకున్నారు. మొత్తానికి నిధి దొరికింది. సంతోషంగా వెనుదిరిగారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏంటంటే, వాళ్ళు 14 మీటర్ల కందకాన్ని దాటడానికి ఆ రెండు చెక్కబల్లలను ఎలా ఉపయోగించారు? ఊహించండి లేదంటే ప్లాన్లు గీయండి. కానీ దారి మాత్రం ఏర్పాటుచేయండి.

[illegible]



[illegible]

8

మనకు తెలియని యానిమల్ వరల్డ్

మనిషంత పొడుగుండే తొండలూ, పాముల్ని సైతం మింగేయగల సాలీళ్ళు, 15 రకాలుగా అవతారాలు మార్చగల సముద్ర ఆక్టోపస్‌లూ, ఏడాదికోసారి తిండితినే తేళ్ళూ....! ఆ అద్భుత జంతు ప్రపంచం గురించి తెలుసుకుంటే, ఎవరైనాసరే నోరు వెళ్ళబెట్టాల్సిందే! ఆ విచిత్రాలన్నీ మీ కోసం....

22

వైన్ అంటే డివైన్ లాంటిది!

వైన్ అంటే డివైన్ లాంటిది, ఎంత తాగితే అంత బలం అంటుంది ఓ సినిమాలో హాస్యపాత్ర. ఇప్పుడు అధ్యయనవేత్తలు కూడా దాన్ని సపోర్ట్ చేస్తున్నారు! కానీ కొన్ని పరిమితులుంటాయట!

72

ఇంటర్వ్యూ

చిరుప్రాయంలోనే సినీరంగ ప్రవేశం చేసి సావిత్రి, మధుబాల వంటి మహానటీమణులకు జూనియర్‌గా, ఆపై హీరోయిన్‌గా నటించిన 500 చిత్రాల అలనాటి బహుభాషా నటి సచ్చు ఇంటర్వ్యూ....

సీరియల్స్

మృత్యుంజయుడు	16
డేర్ డెవిల్	32
కామరూప	44
నిండు నూరేళ్లు	60

కథలు

మంచు తల్పం (పోటీ కథ)	10
స్ఫూర్తి	24
ఉరకలై గోదావరి	38
నాన్న రాసిన ఆఖరి ఉత్తరం	52

ఫీచర్స్

కందుగాడి కాశీయాత్ర-14
సినీ నారాయణీయం-30, సురభి-37
మనమీదేనట్రోయ్-41
ఇల్లూ-ఆఫీసూ రెంటినీ హేండిల్ చేసేదెలా?-42
ఆరోగ్యమే మహాభాగ్యం-49, విజయ విలాసం-50
పుస్తక సమీక్ష-57, క్రైమ్-58
వంటలు-65, రామాయణం-66
సౌభాగ్యచక్రం-68, నవ్యసినిమా-69
ఆ విషయం నాకూ తెలుసు-70
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: కాజల్ అగర్వాల్
ఫొటో: గోపీకృష్ణ

రచనలు, కథలు పంపవలసిన చిరునామా
నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. **email: navyaweekly@andhrajyothy.com**

శిక్ష

ఓ కాలేజీగర్ల్, ఓ వివాహిత, ఓ తెలుగు మాస్టారు, ఓ ఇంగ్లీషు లెక్చరర్ వెరసి నలుగురూ కలసి ఓ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒకే కంపార్ట్‌మెంట్‌లో కూర్చుని ప్రయాణిస్తున్నారు. దగ్గరగా కూర్చుని నలుగురూ కబుర్లాడుకుంటున్నారు. అంతలో సొరంగం వచ్చింది. రైలు అందులోకి ప్రవేశించింది. కంపార్ట్‌మెంటంతా చీకటి అయిపోయింది. ఇంతలో 'ఫట్'మన్న శబ్దం విన వచ్చింది. సొరంగం దాటడంతో, వెలుగులో దెబ్బ తిన్న ఇంగ్లీషు లెక్చరర్ చెంప నిమురుకుంటూ కళ్ళంట నీరు పెట్టుకుని కనిపించాడు. ఏం జరిగింది. ఎవరు ఎందుకు కొట్టారు? ఎవరికి వారు ఆలోచించుకోసాగారిలా.

వివాహిత: కాలేజీ అమ్మాయిని గోకి ఉంటాడు. దెబ్బ తిన్నాడు.

కాలేజీగర్ల్: ఇందాకటి నుంచి చూస్తున్నాను, తేప కారుస్తూ చెప్పిందే చెబుతున్నాడామెకి. నన్ను అను కుని, ఆంటీని గోకి ఉంటాడు. దెబ్బ తిన్నాడు.

ఇంగ్లీష్ లెక్చరర్: గమనిస్తూనే ఉన్నాను, వివాహితను తెలుగు మాస్టారు తినేస్తున్నట్టుగా చూస్తు న్నాడు. గోకి ఉంటాడు. పాపం! వాణ్ణి అనుకుని నన్ను కొట్టిందామె.

తెలుగు మాస్టారు: *బతకడానికి ఇంగ్లీషు కావాలి గాని, తెలుగు అక్కరలేదా? చెప్తానుండు నీ పని! ఇంకా అయిదారు సొరంగాలు వస్తాయి. వచ్చినప్పు డల్లా నీకు ఈ శిక్ష తప్పదు!*

మతిమరుపు

"మీ మతిమరుపుకి నేనిచ్చిన మందు ఎలా పని చేస్తోంది?" గొప్పగా అడిగాడు డాక్టర్.

"బ్రహ్మాండంగా పని చేస్తోంది సార్! కాకపోతే కొంచెం డోస్ ఎక్కువైనట్టుంది. గతజన్మలో చేసిన పనులు కూడా గుర్తొస్తున్నాయి." చెప్పాడు రోగి.

●●●

పిల్లదోమకి రెక్కలొచ్చాయి. అదే మొదటిసారి ఎగరడం. ఎగురుతూ బయటకెళ్ళింది. కాసేపటికి తిరిగొచ్చింది.

"మొదటిరోజు ఎలా ఉంది నాన్నా నీ ప్రయాణం?" అడిగింది తల్లి.

"బ్రహ్మాండంగా ఉందమ్మా! నన్ను చూసి అంతా ఒకటే చప్పట్లు."

●●●

బిచ్చగాడు: అమ్మా! ఓ పాతకోటు ఉంటే ధర్మం చెయ్యి తల్లీ.

ఇల్లాలు: పాతకోటు ఎందుకు? నువ్వు వేసు కున్న కోటు బాగానే ఉందిగా, కొత్తగా మెరిసి పోతోంది."

బిచ్చగాడు: అదే నా బిజినెస్‌ని దెబ్బ తీసింది. అందుకే మిమ్మల్ని పాతకోటు అడుగుతోంది.

-వైనతేయ

www
నవ్య
సంపుటి: 13 సంచిక: 12
25-5-2016
మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ
ఎడిటర్
ఎ.ఎస్.జగన్నాథశర్మ

మొదటి పేజి

జీవితానందం

వాడు అదో టైప్! ఎప్పుడూ ప్రత్యేకంగా కనబడేవాడు. పిల్లలంతా పక్క పాపిడి తీసుకుని, ఎంచక్కా స్కూలుకి వస్తే, వాడు పాపిడి తీసుకోకుండా జుత్తంతా వెనక్కి దువ్వి మరీ స్కూలుకి వచ్చేవాడు. పిల్లలంతా పరీక్షలని, క్షణం కూడా వృథా కాకూడదని, ఆటల వేళప్పుడు కూడా పుస్తకాలు ముందు వేసుకుని చదువుతూ కూర్చుంటే, వాడు ఒక్కడే మైదానంలో పరిగెడుతూ ఫుట్‌బాల్ ఆడుకునేవాడు. ఎండలో తిరగొద్దని తల్లిదండ్రులు చెబితే అలాగేనని తిరిగేవారు కాదు పిల్లలు. వాడు తిరిగేవాడు. వర్షంలో తడవద్దంటే తడిసేవారు కాదు పిల్లలు. వాడు తడిసేవాడు. చలిలో స్వెట్టర్లు వేసుకుని పిల్లలొస్తే వాడు ఎలాంటి స్వెట్టరూ వేసుకోకుండా స్కూలుకి వచ్చి, చలిలో బోర విరుచుకుని నడిచేవాడు. మిఠాయి ఇష్టపడే వాడు కాదు. మిర్చీబజ్జీ ఇష్టపడేవాడు. పాముని చూస్తే పిల్లలు భయపడతారు కదా, వాడు పాముని చేత్తో పట్టుకుని, దానిని గాలిలో గిరగిరా తిప్పేవాడు. ఈ అల్లరి చిల్లర చేష్టల వల్లనేనేమో! వాడు బొటాబొటి మార్కులతో పదవతరగతి గట్టెక్కాడు. పిల్లలంతా ఇంజనీర్లూ, డాక్టర్లూ అవుదామని ఇంటర్మీడియట్‌లో ఎంపిసి, బైపిసిలు తీసుకుంటే వచ్చిన మార్కులతో వాడు హెచ్ఇసి తీసుకున్నాడు. ఇంటర్ అయిందనిపించాడు.

ఇంటర్లో వాడు చూడని సినిమా లేదు. ప్రేమించని అమ్మాయి లేదు. వాడు చదవని డిటెక్టివ్ నవల లేదు. అలాగే చాటుగా వాడు చదవని ప్రణయకథలు లేవు. ఎవరో అమ్మాయిని లేవదీసుకుని పోయేందుకు ప్రయత్నించి, పథకం వికటించడంతో చావు దెబ్బలు తిన్నాడు ఓసారి. ఇంకోసారి వాళ్ళ నాన్న ఉంగరం దొంగిలించి, ఓ అమ్మాయి పుట్టిన రోజుకి కానుకగా ఇచ్చి, ఇంట్లోంచి వెళ్ళగొట్టించుకున్నాడు. వారం పదిరోజులు వీధుల్లోనే తిరిగాడు. అక్కడా ఇక్కడా పడుకున్నాడు. తర్వాత కనికరించడంతో మళ్ళీ ఇంట్లోకి చేరాడు. డిగ్రీ చదివేటప్పుడూ అంతే! పిచ్చి గ్రూపు ఒకటి తీసుకుని ఎలాగోలా గట్టెక్కాడు. స్నేహితులందరూ ఇంజనీర్లూ, డాక్టర్లయి ఇంగ్లీషులో మాట్లాడుకుంటూ హాలీవుడ్ సినిమాలు చూస్తే, వాడు మాత్రం టాలీవుడ్ సినిమాలు చూస్తూనే కాలక్షేపం చేశాడు. అరకొరా బాలీవుడ్...అది కూడా కొంచెం రొమాన్స్ ఉన్న సినిమాలు చూసి సరదా పడ్డాడు. గుడ్డిలో మెల్లలా బిఇడి చేశాడు తర్వాత. దాంతో వాళ్ళ కాళ్ళూ వీళ్ళ కాళ్ళూ పట్టుకుని వాళ్ళ నాన్న ఉద్యోగం వేయిస్తే టీచరయ్యాడు. స్థిరపడ్డాడు. పెళ్ళి కాదనుకున్నవాడికి పెళ్ళి అయ్యింది. వీడికి పిల్లలేంటి? అనుకున్న వాళ్ళ నోళ్ళు మూయించేట్టుగా ఇద్దరు పిల్లలను కూడా కన్నాడు వాడు.

ముప్పయి ఏళ్ళనాటి కబుర్లివన్నీ. వాడిప్పుడు ఎలా ఉన్నాడో, ఏం చేస్తున్నాడో ఎవరికీ తెలీదు. తెలుసుకోవాలనిపించింది చిన్ననాటి స్నేహితులకి. వాణ్ణి చూడాలనిపించింది. ఆరా తీశారు ఇంజనీర్లు. అడ్రసు కనుక్కున్నారు డాక్టర్లు. ఫలానా ఊరిలో ఉన్నాడని తెలిసి, కార్లలో అంతా పరుగుదీశారక్కడికి. ఓ ఇంటి గుమ్మం తొక్కి 'ఉన్నాడా వాడు' అడిగారు. ఉన్నాడంటే... లోనికి ప్రవేశించి చూశారు. వాడు ఓ బోషాణం దగ్గర నిలబడి ఉన్నాడు. దానిలోనికి వంగి ఏవేవో తీస్తున్నాడు. ఏం తీస్తున్నాడని ఉత్కంఠగా చూస్తే... చిన్నప్పుడు, వాడు వానలో తడిసినప్పుడు, ఒంటికి అంటుకుపోయిన చొక్కాను తీస్తుంటే చిరిగిపోయిందది. దాచుకున్నాడేమో! దానిని తీశాడిప్పుడు. అలాగే అప్పుడు ఆడుకున్న ఫుట్‌బాల్ తీశాడు. గాలి లేదందులో. కట్టెలా ఉండి, గట్టి పడి ఉంది. ఎరుపు, నీలం, ఆకుపచ్చ...సినిమా టికెట్టు ముక్కలు గుత్తిగా తీశాడు. వాటిని చూసి నవ్వుకున్నాడు. ము...ము...ముద్దంటే చేదా? నీకా ఉద్దేశం లేదా? అని పాడుకుని నవ్వుకున్నాడు. ఇంటర్‌లో రాసిన ప్రేమలేఖలు...ఒకటా రెండా! ఎన్నో! వాటన్నిటినీ తీసి, చూసి చదువుకుంటూ సిగ్గుపడసాగాడు. డిటెక్టివ్ నవలలు, ప్రణయకథల పత్రికలు, తిరిగి సంపాదించిన నాన్న ఉంగరం, లేవదీసుకుని పోయేందుకు ప్రయత్నించిన అమ్మాయి ఫోటో... ఒకొక్కటీ ఒక్కో దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంటే ఆనందిస్తున్నాడు వాడు. పాటగా వింటూ పరవశిస్తున్నాడు. జీవితం అంటే అనుభూతులు కదా! జీవితం అంటే జ్ఞాపకాలు కదా! జీవితం అంటే అల్లరీ, ఆనందాలు కదా! వాటిని వాడు దాచుకుని ఆస్వాదిస్తున్నాడు. అవి లేక విచారిస్తున్న స్నేహితుల్ని వెనుతిరిగి చూశాడు వాడు. దగ్గరగా తీసుకున్నాడు. జాలిపడ్డాడు. కన్నీరుపెట్టుకున్నాడు.

నవ్య

WOW!

వృద్ధులకు కంప్యూటర్ కోర్సు

పిల్లలకు మంచి మంచి కథలు చెప్పి వాళ్ళను నిద్రపుచ్చాలంటే తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు కావాలి. జీవితంలో అనుకోని ఇబ్బందులు, సమస్యలు తలెత్తితే పెద్దవాళ్ళ సలహాలు, చేయూత కావాలి. మరి అంత పెద్దవయసులో వాళ్ళు ఒంటరితనం ఫీలైతే... ఆ ఒంటరితనంతో పాటు ఒత్తిడికి లోనై, మానసికంగా కుంగిపోతే... ఇదే ఆలోచన ఇద్దరు చిన్నారి మనసులను కదిలించింది. ఆ ఆలోచనే సిల్వర్ సల్ఫర్స్ కార్యక్రమానికి పునాదిగా నిలిచింది. తమ ఆలోచనకు సాంకేతికతను జోడించి పెద్దవాళ్ళ ఒంటరితనానికి చెక్ పెట్టారు ఈ ఇద్దరు బుద్ధిమంతులు!

హర్యానాలోని గుర్గావ్‌కు చెందిన విభోర్ రోహత్గీ, సయేషా దత్తా పదకొండో తరగతి చదువుతున్నారు. స్కూలు ప్రాజెక్ట్‌లో భాగంగానే సిల్వర్ సర్ఫర్స్ కార్యక్రమానికి నాంది పలికారు.

పిల్లలు భవిష్యత్తును వెదుక్కొంటూ విదేశాలకు వెళ్ళటం, ఒకవేళ స్వదేశంలో ఉన్నా బాధ్యతలతో, ఇండివిడ్యుయాలిటీ నెపంతో పెద్దలను దూరంగా పెట్టడం వంటి కారణాల వల్ల ఎంతోమంది ముసలివాళ్ళు ఒంటరితనం, ఒత్తిడితో సతమతమవుతున్నారు. కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వాళ్ళకీ ఏదో ఒక వ్యాపకం ఉంటే...? అది వాళ్ళకి ఒంటరి తనాన్ని దూరం చేస్తుంది. పెద్దవాళ్ళు ఎన్నో పుస్తకాలు చదివి ఉంటారు. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని నిలబడగలిగిన అనుభవజ్ఞులు వాళ్ళు. వాళ్ళకి కొత్తగా, ఆసక్తి కలిగించే అంశం ఏదైనా ఉందంటే అది టెక్నాలజీయే! ఆ పాయింట్‌నే క్యాచ్ చేశారు ఈ గడుగ్గాయిలు. అందుకే సోషల్‌మీడియాలో అకౌంట్స్ ఓపెన్ చేయడం, వాటిని ఉపయోగించడం ఎలాగో వాళ్ళకి నేర్పుతున్నారు. ఈమెయిల్స్ రాయడం, పంపించడం వంటివన్నీ కలిపి ఒక కోర్సుగా రూపొందించారు. నెలలో మూడు శనివారాలు వాళ్ళ స్కూలు ఆడిటోరియంలోనే వృద్ధులకు ఈ క్లాసులు నిర్వహిస్తారు. వాళ్ళ ప్రాజెక్ట్ అయిపోయాక కూడా ఆ క్లాసులను అలాగే కంటిన్యూ చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో విభోర్, సయేషా ఆ స్కూలు నుంచి బయటకు వచ్చేస్తారు. ఆ తరువాత కూడా ఆ క్లాసులు అలాగే కంటిన్యూ అయ్యేలా తమ జూనియర్స్‌కి సిల్వర్ సర్ఫర్స్‌ని అప్పగించాలని ఆలోచిస్తున్నారు ఆ ఇద్దరు రేపటి పౌరులు! ముసలివాళ్ళకు ఒంటరితనాన్ని దూరం చేసి, వాళ్ళలో నవచైతన్యాన్ని నింపుతున్న ఆ ఇద్దరు చిన్నారులకి హ్యాట్సాఫ్ చెబుదామా!

నవ్య

మెయిల్ బాక్స్

సీతామాలక్ష్మి ఫిలాసఫీ

జ్ఞాపకాలు నగల్లాంటివి. జ్ఞాపకాలు వాడిపోని పువ్వులాంటివి. ఆ నగలు పెట్టుకుని ఈ పూలపరిమళాలు ఆఘ్రాణిస్తూ నిండునూరేళ్ళు హాయిగా జీవించవచ్చునన్న సీతామహాలక్ష్మి ఫిలాసఫీ అపురూపం, అద్భుతం. 'వావ్' శీర్షికలో చెప్పిన సెకండ్ ఒపీనియన్‌లో ఎంతో నిజం ఉంది. అలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వీటిని వివరించే సోషల్ మీడియా సేవలు ప్రజలకు వరప్రసాదమే. మూడు ఒపీనియన్లు తీసుకోవడం కూడా అవసరమే. విచిత్ర అద్భుత ప్రదేశాల గురించి చదివి అవాక్కయ్యాం.

-పి.శుభలక్ష్మి, కాకినాడ

నోబెల్ కథల కోసం ఎదురుచూపులు

నోబెల్ బహుమతి పొందిన రచయితల కథలు ప్రచురించబోవడం నవ్య వీక్లీ నిత్య నూతనత్వానికి నిదర్శనం. ఆ కథల కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాం. మార్నింగ్ కాఫీలో పెళ్ళి కూతురు వైట్ డ్రెస్‌లో ఎందుకుందో, పెళ్ళికొడుకు నల్ల డ్రెస్‌లో ఎందుకున్నాడో పాఠకుల ఆలోచనకే వదిలేయడం బాగుంది. ప్రకృతి అందాలను మించిపోయిన గ్రాఫిక్స్ అందాలు అలరించాయి.

-హెచ్.పవనపుత్ర, రామారావు పేట.
తూ.గో.జిల్లా

అమానుషాన్ని రూపుగట్టిన వందన కథ

భర్తను కోల్పోయిన ఒక స్త్రీ కథ 'వందన' తరతరాలుగా మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న అమానుషమైన చర్యలను స్పష్టంగా రూపుగట్టింది. ఇలాంటివి సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో జరగవు. ఈ కథలో లాంటి పరిస్థితులే ఈనాటికీ కొనసాగుతూ ఉన్నట్లయితే ఇక స్వేచ్ఛ అనే పదానికి అర్థం ఉండదు. ఆ పదం నిరర్థకంగా మారుతుంది. కథలో నెరేషన్ ఎంతో గొప్పగా ఉంది. ఒక మనిషికి లభించే గుర్తింపు సమాజంలో ఇతరులపై ఆధారపడి ఉంటుందనే సత్యాన్ని ఈ కథ కళ్ళకు కట్టింది. ఇలాంటివి రిపీట్ కాకూడదు. నిజంగా ఇలాంటి కథలే గనుక జరిగిఉంటే, సంఘ సంస్కర్త రాజారామ్మోహన్‌రాయ్ చేసిన పోరాటానికి అర్థం ఉండదు.

-అవినాష్ చెరుకుమిల్లి, ఇ-మెయిల్

కనువిందు చేసిన తమన్నా

తమన్నా అందాల ముఖచిత్రం కనువిందు చేసింది. ఈ వారం ప్రకృతి దృశ్యాలు, ఎలా తెలుపను ఎదలోని ప్రేమను వ్యాసాలు రసవత్తరంగా ఉన్నాయి. కథలన్నీ బాగున్నాయి.

-ఎల్.ప్రఫుల్లచంద్ర, ధర్మవరం

కంటతడి పెట్టించిన కథ

వాత్సల్యపు ఒడి కథ కంట తడి పెట్టించింది. అధికారం, పదవి, హోదా, ధనం ఉన్న వారికి ప్రేమ, వాత్సల్యం విలువ తెలియదని నిరూపించింది ఈ కథ. చిన్నతనంలో కన్నకొడుకు కంటే ఎక్కువ ప్రేమతో పెంచి ప్రాణానికి ప్రాణం అడ్డుపెట్టి కంటికి రెప్పలా కాపాడిన పున్నమ్మ ప్రేమను మంత్రి అర్థం చేసుకోలేకపోవడానికి కారణం పదవి, అధికారమే.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం,
హైదరాబాద్

మృత్యుంజయుడు అద్భుతం

'మృత్యుంజయుడు' సీరియల్ మనసుకు హత్తుకుంటోంది. మంచి భాషా పటిమ, సస్పెన్స్, వీరత్వం, రాచరికం, సంస్కారం, సందర్భోచితమైన పాత్రోచితమైన సంభాషణలు... సంచిక రాగానే ఈ సీరియల్‌నే చదువుతున్నామంటే నమ్మండి. 'వావ్' లో సెకండ్ ఒపీనియన్ ఆలోచించమని చెబుతోంది.

-పి.మహేందర్‌రాజు, హన్మకొండ

'నా సిరిచుక్క సికింద్రాబాదు' పుస్తకావిష్కరణ దృశ్యం : ఏప్రిల్ 23వ తేదీ ఆదివారంనాడు హైదరాబాద్ త్యాగరాయగానసభలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి (కూర్చున్నవారు) పక్కనే పుస్తక రచయిత్రి శారదా అశోకవర్ధన్ సహా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్.గోపి, రచయితలు డా.విహారి, వాసాప్రభావతి, జానకి ప్రభృతులు చిత్రంలో ఉన్నారు.

హెపటైటిస్ బి,సి, హెర్పిస్ అంతం చూద్దాం

హెపటైటిస్ వైరస్ ఎప్పుడైతే కాలేయంపై దాడి చేస్తుందో అప్పుడు లక్షణాలు బయటపడతాయి. అంతవరకు ఇది సోకిన విషయం తెలియదు. హెపటైటిస్ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన వెంటనే లక్షణాలు బయటపడవు. రోగలక్షణాలు కనిపించడానికి చాలా ఏళ్లు పడుతుంది. కొంతమందిలో వైరస్ సోకిన 4 వారాలు లేదా 12 వారాల తరువాత కొన్ని రోగలక్షణాలు బయటపడతాయి. ఆకలి తగ్గిపోవడం, వాంతులు, మూత్రం పచ్చగా రావడం, కళ్లు పసుపుపచ్చగా మారడం, జ్వరం, ఒళ్లు నొప్పులు అధికంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి నిర్ధారణ కోసం హెపటైటిస్-బి(హెచ్‌బిఎస్ ఏజి) పరీక్ష చేయించాలి. హెపటైటిస్-బి ఉన్న కొందరిలో లివర్ ఫెయిల్యూర్‌కు దారితీస్తుంది. కొన్ని ఏళ్ల నుంచి వైరస్ ఉన్నవారిలో కాలేయం క్రమంగా దెబ్బతింటూ లివర్ సిర్రోసిస్‌కు దారితీయవచ్చు లేక లివర్ క్యాన్సర్‌గా మారవచ్చు.

హెర్పిస్ సింప్లెక్స్

పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలిపుండు పడుతుంది. ఈసమయంలో చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు. స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి నొప్పిని కలిగిస్తాయి.

హోమియో చికిత్స : హెపటైటిస్ బి, సి వ్యాధులను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియోలో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. సాధారణంగా హెర్పిస్ తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తుంది. అయితే హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టదు.

హెచ్‌ఐవిని అణచడం హోమియోతోనే సాధ్యం

హెచ్ఐవి గురించి చాలా మందికి సరియైన అవగాహన ఉండదు. ఇది రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీయడం ద్వారా అవకాశవాద వ్యాధులు వచ్చేలా చేస్తుంది. అంటే చిన్న వాతావరణ మార్పులకే జలుబు చేయడం, జ్వరం రావడం, టీబీ సోకడం, విరేచనాలు కావడం జరుగుతుంది. అంటే రోగనిరోధక వ్యవస్థ బలహీనపడితే వ్యాధులు వచ్చిపడతాయి. బలంగా ఉంటే హెచ్ఐవి ఏమీ చేయలేదు. సరిగ్గా హోమియో చికిత్స రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేయడం పైనే దృష్టి పెడుతుంది.

హెచ్ఐవి శరీరంలోకి ప్రవేశించగానే ఎటువంటి మార్పులు కనిపించవు. కొన్ని సంవత్సరాల తరువాత వ్యాధికి సంబంధించిన లక్షణాలు ప్రారంభమవుతాయి. అంటే సీడీ 4 కణాల సంఖ్య తగ్గిపోయిన తరువాత వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. చికిత్స తీసుకోకపోతే హెచ్ఐవి ఎయిడ్స్‌గా మారుతుంది. సీడీ 4 కణాలు బాగా తగ్గిపోతాయి. వైరల్ లోడ్ బాగా పెరిగిపోతుంది. టీబీ, కేన్సర్, న్యుమోనియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో హోమియో చికిత్స తీసుకోవడం ద్వారా జీవితకాలం పొడిగించుకోవచ్చు.

హోమియో చికిత్స

హోమియో మందుల వల్ల రోగనిరోధకవ్యవస్థ తిరిగి బలపడుతుంది. సీడీ 4 కణాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అవకాశవాద ఇన్‌ఫెక్షన్లకు చోటు లేకుండా పోతుంది. ఆకలి బాగా పెరగడంతో బరువు పెరగడం ప్రారంభిస్తారు. హెచ్ఐవి అని తెలియగానే ఎన్నిరోజులున్నా మరణం తప్పదనే భావనలో ఉంటారు. కానీ అది నిజం కాదు. హోమియో చికిత్స తీసుకోవడం ద్వారా అందరిలాగే సాధారణ జీవితం గడిపే అవకాశం లభిస్తుంది. హెచ్ఐవి ఎయిడ్స్‌గా మారకుండా నిరోధించడం సాధ్యమవుతుంది.

Dr. K Ravikirane
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం, తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

మైగ్రేన్ తలనొప్పి మళ్లీ రాదు

ప్రతి ఒక్కరు ఎప్పుడో ఒకప్పుడు తలనొప్పితో బాధపడే ఉంటారు. అయితే మైగ్రేన్ తలనొప్పి ఉన్న వారి బాధలు వర్ణనాతీతం. మూడు నాలుగు రోజుల పాటు మంచానికే పరిమితవ్వాల్సి వస్తుంది. ఎన్ని మాత్రలు వేసినా ప్రయోజనం శూన్యం. మైగ్రేన్ తలనొప్పి ఒక భాగంలో రావడం జరుగుతుంది. ఈ నొప్పి కొన్ని గంటల నుంచి కొన్ని రోజుల వరకు ఉంటుంది. వికారం వాంతి వంటి లక్షణాలుంటాయి. శబ్దాన్ని, కాంతిని భరించలేరు. ఘాటైన వాసనను భరించలేరు. పార్శ్వపు నొప్పి ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది.

మైగ్రేన్ ట్రిగ్గర్స్ : కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మైగ్రేన్ కలిగే అవకాశం అధికంగా ఉంటుంది. తలనొప్పితో బాధపడుతున్న 85 శాతం మందిలో ట్రిగ్గర్స్ కారణంగా మైగ్రేన్ రావడం చూస్తుంటాం. సరియైన సమయానికి భోజనం చేయకపోయినా, నిద్ర తక్కువైనా, ఎండలో తిరిగినా, ఎక్కువ చలికి ఎక్స్‌పోజ్ అయినా, బాగా అలసిపోయినా, పగలు ప్రయాణం చేసినా మైగ్రేన్ వస్తుంది. చాక్‌లెట్స్, ఐస్‌క్రీమ్స్, రెడ్‌వైన్ లాంటివి వల్ల మైగ్రేన్ తలనొప్పి ఎక్కువ కావచ్చు.

చికిత్స : మైగ్రేన్‌కు, ఇతర తలనొప్పులకు హోమియోలో మంచి చికిత్స అందుబాటులో ఉంది. ముందుగా లక్షణాలు పరిశీలించి కారణాలు తెలుసుకోవాలి. ఏ సమయంలో తలనొప్పి ఎక్కువవుతోంది. లక్షణాలు ఎలా ఉంటున్నాయి. ఆహారపు అలవాట్లు, ఎండ, చలి తట్టుకుంటున్నారా లేదా తెలుసుకుని చికిత్స చేయడం జరుగుతుంది. వీటితోపాటు మనస్తత్వం, ఒత్తిడి,ఆలోచనా విధానం తెలుసుకుని చికిత్స ఇవ్వడం వల్ల ఫలితం ఉంటుంది. హోమియో చికిత్సలో ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు. అనుభవజ్ఞులైన హోమియో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

తలతిరిగే సమస్యకు ఇలా చెక్

నిలుచుంటే ఎక్కడ పడిపోతామనే ఫీలింగ్. తల గిర్రున తిరుగుతున్నట్లు అనిపిస్తుంటుంది. ఈ సమస్యకు సర్వైకల్ స్పాండిలోసిస్ కూడా కారణం కావచ్చు. అంటే మెడ వెన్నుపూసలో మార్పులు రావడం వల్ల వివిధ రకాల లక్షణాలు కనిపిస్తాయి. అందులో వర్టిగో ఒకటి. ఈ సమస్య పురుషుల్లో తొందరగా, ఎక్కువగా వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వృద్ధులలో 90 శాతం పైన వెన్నుపూసలలో మార్పులు చూస్తాము. 40 ఏళ్లు దాటిన పురుషుల్లో వెన్నుపూసకు సంబంధించిన మార్పులు సర్వసాధారణమని పరిశోధనల్లో తేలింది. వెన్నుపూసలో మార్పుల వల్ల నరాల మీద ఒత్తిడి ఏర్పడి మెడనొప్పి వస్తుంది. మెడ పట్టి వేయడం, తలనొప్పి, కళ్లు తిరగడం, భుజాలు, చేతుల నొప్పి, తిమ్మిర్లు ఉంటాయి.

లక్షణాలు ఇలా ఉంటాయి

తలతిరగడం, మెడ పైభాగంలో నొప్పి రావడం, మెడ అటూ ఇటూ తిప్పలేకపోవడం, ముందుకు వంగినప్పుడు మెడలో నొప్పి ఎక్కువ కావడం, మెడ నుంచి భుజాల వరకు లాగినట్లు నొప్పి రావడం, క్రమంగా చేతులకు రావడం జరుగుతుంది. పైకి చూసే కళ్లు తిరగడం, ఛాతీ భాగంలో నొప్పి, సూదులు పొడిచినట్లుగా నొప్పి, కండరాల రిఫ్లెక్స్‌లో మార్పులు, మల మూత్ర విసర్జనలపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది.

హోమియో వైద్యం

హోమియోలో సర్వైకల్ స్పాండిలోసిస్‌కు కచ్చితమైన చికిత్స ఉంది. ఈ చికిత్సను ఓపికగా కొన్ని నెలలు తీసుకుంటే వెన్నుపూసలో జరిగే మార్పులను నివారిస్తూ కండరాలకు బలం చేకూర్చవచ్చు. ఆపరేషన్ వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. హోమియో మందుల వల్ల ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు. వ్యాధి పునరావృతం ఉండదు.

ADVT

మనకు తెలియని యానిమల్ వరల్డ్

సృష్టిలో మన దృష్టికి రాని ఎన్నో వింతలున్నాయి. మనకు తెలియని అద్భుతమైన ప్రాణి ప్రపంచం గురించి వింటే ఎవరైనా నోరెళ్ళ బెట్టాల్సిందే!

మనిషంత పొడుగు ఉండే తొండలు, సముద్ర తేళ్ళు, పాముల్ని సైతం మింగేయగల సాలీళ్ళు, శత్రుదాడిని ప్రతిఘటించేందుకు భయంకర రూపం దాల్చగల కప్పలు, 15 రకాలుగా అవతారాలు మార్చగల సముద్ర ఆక్టోపస్‌లూ, ఏడాదికోసారి తిండి తినే తేళ్ళు ఉన్నాయంటే మీరు నమ్ముతారా?

తరచి చూడాలేగానీ, సృష్టిలో పిపీలకం దగ్గర నుంచి బ్రహ్మాండం వరకు ఇలాంటి వింతలెన్నో! ప్రకృతిని వండర్‌గా భావించే వారికి ఇలాంటివి ఎన్నెన్నో కనిపిస్తాయి!

మన కళ్ల ముందు తిరిగే జంతువుల జీవితం గురించే మనలో చాలామందికి తెలియదు. మీకు తెలుసా? గుర్రాలు, ఆవులు నిలబడి నిద్రపోగలవు, జిరాఫీలయితే తలను వంచి తినలేవు. చేప కళ్ళు తెరిచే నిద్రపోతుంది. గొరైలకు నాలుగు ఉదరాలుంటాయి. ధృవపు ఎలుగుబంటి తెలుపు రంగులోనే ఉంటుందనుకుంటారు, కానీ కాదు, నలుపువి కూడా ఉంటాయి. ఇవన్నీ చాలామందికి తెలియనివే. ఇక ఇప్పుడు కొత్తగా అనేక అద్భుత జంతువులు వెలుగులోకి వస్తున్నాయి. వాటి గురించి చదివేయండి!

గడ్డకట్టే కప్పలు

గడ్డకట్టే చలిలో ఏ ప్రాణీ బతికి ఉండడం కష్టం. కానీ వుడ్‌ఫ్రాగ్స్ మాత్రం ఎంత గడ్డకట్టుకుపోయే చలిలో కూడా బతికి పోతాయి. చలికాలంలో ఘనీభవన రూపంలో మంచులో కూరుకుపోయి సజీవంగా ఉంటాయి. తిరిగి ఎండాకాలంలో యథారూపానికి వస్తాయి. ఇలా గడ్డకట్టుకుపోవడం వల్ల వాటి ప్రాణానికి ఏ హానీ జరగదన్నది జంతుశాస్త్రవేత్తల మాట. ఇంత అతిశీతల స్థితిని తట్టుకోవడానికి ఆ కప్పలు తమ కణజాలంలో యూరియా (ఒక రకమైన రసాయనిక సమ్మేళనం)ను సమీకరించుకుంటాయి. మరి దానికి ఆహారం ఎలా అంటారా కాలేయంలో ఉండే గ్లైకోజన్‌ను పెద్ద మొత్తంలో గ్లూకోజ్ (చక్కెర పదార్థం) గా మార్చుకుంటుంది. దీంతో దానికి ఆకలి వేయదు. పైగా ఈ యూరియా, గ్లూకోజ్‌లు రెండూ గడ్డకట్టి పాడై పోకుండా వాటి కణజాలాన్ని రక్షిస్తాయి.

భయంకరమైన కప్పలు

మధ్య ఆఫ్రికాలోని హెయిరీ ఫ్రాగ్, దక్షిణ జపాన్‌లోని ఆట్టోన్ కప్పలను హర్రర్ ఫ్రాగ్స్‌గా పిలుస్తారు. ఎందుకంటే శత్రుదాడి నుండి తప్పించుకునేందుకు ఈ కప్పలు భయంకర రూపం దాలుస్తాయి. హెయిరీ ఫ్రాగ్స్ తమ కాలివేళ్ల లోపలి ఎముకల్ని విరిచేసుకుని వాటినే గోర్లలా మార్చేసుకుని ప్రతిఘటనకు సిద్ధపడతాయి. ఆట్టోన్ ఫ్రాగ్స్ బొటనవేళ్లలో నిక్షిప్తంగా ఉండే పదునైన కత్తుల్లాంటి అవయవాల్ని బయటకు తీస్తాయి. దాంతో దాడికి వచ్చిన జంతువు తోక ముడవక తప్పదు.

అవతారాలు మార్చుకోగల ఆక్టోపస్!

అస్థిపంజరం లేని జీవి ఆక్టోపస్. దాని తెలివి అమోఘం. అవసరాన్ని బట్టి, శత్రువుల నుంచి రక్షణ పొందడానికి తన దేహాన్ని ఎలాగైనా మలుచుకోవడం దాని ప్రత్యేకత. అయితే 1998లో వెలుగులోకి వచ్చిన మిమిక్ ఆక్టోపస్ ఏకంగా తన దేహాన్ని 15 రకాలుగా రూపాంతరం చెందించగలదు. పాముగా, పీతగా, సముద్రపు గుల్ల, స్టింగ్‌రే, లయన్ ఫిష్, జెల్లీ ఫిష్ లాంటి సముద్ర జీవుల ఆకారాల్లోకి ఇది మారిపోగలదు. ఇలా రూపాంతరం చెందే ఆక్టోపస్‌ల కోసం శాస్త్రవేత్తలు తీవ్రంగా గాలిస్తున్నారు.

ఆ చేప రూపమే వేరప్పా!

ప్లాస్టిక్ సంచీల గురించి మనందరికీ తెలుసు. ఒక వైపు నుంచి చూస్తే రెండోవైపు కనిపిస్తుంది. అలాంటిదే చూడడానికి ఓ ప్లాస్టిక్ సంచిలా కనిపించే అరుదైన పల్చటి చేప 2004లో న్యూజిలాండ్ సముద్ర తీరంలో ఓ జాలరికి దొరికింది. నార్త్‌లాండ్‌కు చెందిన కరికరి పెనిన్సులా (ద్వీపకల్పం)కు దాదాపు 40 మైళ్ల దూరంలో స్టెవార్ట్ ఫ్రేజర్ అనే జాలరి వలలో పడిందీ అరుదైన చేప. అసలు అదేమిటో మొదట ఫ్రేజర్‌కి అర్థం కాలేదట. ప్లాస్టిక్‌లాగా పారదర్శకంగా ఉన్న ఈ జీవిలో కదలిక

జంతువుల సంతలు

జంతువులను అమ్మే సంతలు మనకందరికీ తెలుసు. ప్రాచీన కాలంలో రాజులు మేలు జాతి అశ్వాలను, ఈ సంతల్లోనే కొనేవారు. అలాంటి ఓ సంత ఇప్పటికీ ఆసియాలో ఉంది. అదీ మన దేశంలోనే ఉంది. మన ఖండంలో ఇదే అతిపెద్ద జంతువుల సంత. దేశ విదేశీ మేలు జాతి జంతువులు ఈ సంతలో మనకు కనిపిస్తాయి. మొదటిసారి చూసేవారికి ఇదో సంతలా కాక, ఒక అద్భుత జంతుప్రపంచంలా గోచరిస్తుంది. అదెక్కడో ఉందనుకుంటే పొరబాటే. బీహార్ రాష్ట్రంలోని సోనేపూర్ పట్టణ సమీప గంగా తీరంలో జరిగే ఈ సంత పేరు సోనేపూర్ క్యాటిల్ ఫెయిర్. ఏటా నవంబరు-డిసెంబరులో నెల రోజుల పాటు జరిగే ఈ సంతలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు దగ్గర నుంచి కుందేళ్లు, పక్షుల రకాలెన్నో క్రయవిక్రయాలకు సిద్ధంగా ఉంటాయి. దీన్ని సోనేపూర్ మేళా అని హరిహరక్షేత్ర మేళా అని కూడా పిలుస్తారు. ఈసంతకు ఎంతో చరిత్ర కూడా ఉంది. క్రీస్తుపూర్వం నుంచే దీన్ని నిర్వహిస్తున్నారు. చంద్రగుప్తమౌర్యుని కాలంలో ఇక్కడ నుంచి మేలుజాతి ఏనుగులను, అశ్వాలను కొనుక్కుని వెళ్లేవారని చెబుతారు. ఎటుచూసినా వేలాది జంతువులతో నిండిపోయే ఈసంత చూడ్డానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు.

కనిపించడంతో జీవశాస్త్ర నిపుణులు దాన్ని అత్యంత అరుదైన సముద్ర చేపగా గుర్తించారు. ఈ చేప చాలావరకూ పాక్షికంగా పారదర్శక గుణంతో ఒక పీపా ఆకారంలో ఉంటుంది. వీటిని సాల్ప్ అని కూడా పిలుస్తారు. సాధారణ చేపల్లానే ఇవి కూడా సూక్ష్మక్రిముల్ని, అతిచిన్నవైన ప్లాంక్‌టోన్ (పాచి) వంటివాటిని ఆరగిస్తాయి.

పాముల్ని తినే సూపర్ స్పైడర్లు

సాలీళ్ళ గురించి మనందరికీ తెలిసిందే. చిన్న గూడు కట్టుకుని తమ మానాన తాము బతికేస్తుంటాయి. అందులో కొన్ని విషపూరితమైన సాలీళ్ళు కూడా ఉంటాయి. అయితే ఆస్ట్రేలియాలో ఏకంగా పాముల్ని తినగలిగినంత పెద్ద సైజు సాలీళ్ళు కూడా ఉన్నాయి. ఇవి సూపర్ స్పైడర్స్ అన్నమాట. అర మీటరు పొడవున్న ఈ సాలీళ్ళు ఏకంగా పామును కూడా తేలిగ్గా మింగేయగలవు. ఇక ఆఫ్రికాకు చెందిన మడగాస్కర్ అడవుల్లో మరింత విచిత్రంగా భారీ సైజు సాలెగూళ్ళు కనిపిస్తాయి. ఇందులో నివసించే స్పైడర్లను డార్విన్స్ బార్క్‌గా పిలుస్తారు. ఈ స్పైడర్ సుమారు 30 చదరపు అడుగుల వైశాల్యంలో ఆకాశంలో 80 అడుగుల పొడవు మేర గూడును అల్లేస్తుంది. ఈ పట్టు దారం కెవ్లర్(కృత్రిమ నార)కు పదిరెట్లు నాణ్యమైనదిగా నిపుణులు చెబుతున్నారు.

ఆరు అడుగుల తేలు

ఆరడుగుల పొడుగు, చాకుల్లాంటి కాళ్లు, పెద్ద తల వింతైన ఆకారం... ఇదంతా ఓ తేలుకు సంబంధించిన వర్ణన అంటే నమ్మగలరా? మనిషంత పొడుగు ఉండే భయంకరమైన తేలు గురించి విన్నారా? ఇదో సముద్రపు తేలు. అయితే ఇప్పుడు దీని ఉనికి లేదు. కోట్ల ఏళ్ల క్రితం ఈ తేలు ఉండేది. అమెరికాలోని లోవాలో జరిపిన ఇటీవలి తవ్వకాల్లో దీని శిలాజాలు బయటపడ్డాయి. ఇప్పటి వరకు దొరికిన సముద్రపు తేళ్లలో ఇదే అతి పురాతనమైనది. 467 మిలియన్ ఏళ్ల క్రితం సముద్రంలో తిరుగాడే తేలు ఇది. జెయింట్ సీ స్కార్పియన్‌గా పిలిచే ఈ తేలు ఆరు అడుగుల పొడుగు ఉండేదట. రాతి మీద పూర్తిగా అతుక్కుపోయిన ఈ తేలు శరీర అవశేషాల్ని నెమ్మదిగా ఒలిస్తే 150 శిలాజాలు లభించాయి. ఈ సముద్రపు తేలును అసల పెంటెకోప్టెరస్ డెకోరహెన్సిస్ అంటారు. ప్రాచీన గ్రీకు కథల్లోని ఓ యుద్ధనౌక పేరు ఇది. ఈ సీ స్కార్పియన్ జీవులు ఇప్పుడున్న సాలీడ్లకు పూర్వీకులు. సమేదకనసే తేళ్ల అతిపెద్ద శిలాజాలాలు 2007లో దొరికాయి. పేరు జాకెలోప్టెరిస్ రెనానియే. దీని పొడవు 8.2 అడుగులు. వీటిల్లో దాదాపు 246 జాతులున్నట్లు గుర్తించారు.

మనిషి సైజు తొండ

భారీ సైజు ఉభయచరాలుగా రెండు సాలమాండర్స్ (తొండల వంటివి)ను శాస్త్రవేత్తలు కనుక్కున్నారు. వీటిల్లో ఒకటి చైనాలో ఉంటే, మరొకటి జపాన్‌లో ఉంది. ఇంతకీ వీటి ఆకారం ఎంతో తెలుసా? మనిషి అంత పెద్ద సైజువి. చైనాలో ఉన్న సాలమాండర్ ఆరు అడుగుల ఎత్తుంటే, జపాన్‌లో ఉండే సాలమాండర్ అయిదు అడుగులు ఉంటుంది. అయితే వీటి కళ్లు మాత్రం చిన్నగా ఉన్నా వాటి కదలికలు మాత్రం చాలా చురుగ్గా ఉంటాయి. ఇవి చిన్న సైజు డైనోసార్లను పోలి ఉంటాయి.

తోలు మందం సైబీరియా కుక్కలు

రష్యా సైబేరియన్ జాతి కుక్క హస్కీ చర్మ మందం చూస్తే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. మైనస్ 58 నుంచి మైనస్ 76 డిగ్రీల చలిని కూడా ఈ కుక్కలు తట్టుకుని బతుకుతాయి. ప్రపంచంలోనే అతి ఎక్కువ చర్మం మందం గల కుక్కలు ఇవేనని శాస్త్రవేత్తలు తేల్చేశారు. దీని చర్మం రెండు పొరలుగా ఉంటుంది. దీని లోపలి చర్మం మందంగా ఉంటే బయట చర్మం పలుచగా ఉంటుంది. ఆ పైన ఒంటికి రక్షణగా పొట్టిగా నిక్కబొడుచుకున్న వెంట్రుకలు ఉంటాయి. అందుకే దుర్భరమైన అంటార్కిటిక్ ప్రాంత శీతల వాతావరణం లోనూ ఈ కుక్కలు మనకు హుషారుగానే కనిపిస్తాయి.



ఏడాదికోసారి తినే తేళ్ళు

తేళ్లు ఒకసారి కడుపునిండా తిన్నాక కనీసం ఏడాది పాటు మరేమీ తినకుండా ఉండగలవట. ఈ విషయం పరిశోధకులు తేల్చి చెప్పారు. దీనికి ఈ సామర్థ్యం మూడు రకాల పద్ధతుల వల్ల వచ్చింది. జీవక్రియ స్థాయిలను నెమ్మదించుకోగలగడం, పెద్ద మొత్తంలో తినేసే శక్తి కలిగి ఉండడం. ఈ రెండింటితో పాటు మరొక అవయవం తేలుకు ఉపయుక్తంగా ఉంటోంది. అది హెపటోపాంక్రీస్. కాలేయం, క్లోమం రెండింటి విధులను నిర్వర్తించే శక్తి ఈ ఒక్కదానికే ఉండడం విశేషం. అందువల్లే కడుపునిండా తిన్నతర్వాత సంవత్సరం వరకూ కూడా ఏమీ తినకుండా ఉండగలదు.

గొర్రె బొచ్చు వరాహం

యూరప్‌కు చెందిన హంగేరియన్ జాతి వరాహం చూడటానికి గొర్రెలా ఉంటుంది. కారణం దానికి చర్మంపై పెరిగే బొచ్చే! దీనిచర్మంపై పెరిగే వెంట్రుకలు అచ్చం గొర్రె బొచ్చును పోలి ఉంటాయి. మంగాలిట్సా(మంగాలికా)గా పిలిచే ఈ పంది జాతి నిజానికి 19వ శతాబ్దం నుంచే వృద్ధి చెందింది. అప్పట్లో సంప్రదాయ హంగేరీకి చెందిన బకోనీ, జాలోంటాయి, లాంటి జాతులకు చెందిన పందులను సెర్బియా నుంచి దిగుమతి చేసుకున్న సుమాడియో జాతి పందులతో సంకరం చేయడంవల్ల మంగాలికా జాతి ఉద్భవించిందని పరిశోధకులు చెబుతున్నారు.

- సంతోషలక్ష్మి దహగాం

మంచుతల్పం

సలీం

నాకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారని తెలిసి మీనత్త ఇంటికొచ్చింది. ఆవిడ పేరు మీనాక్షి. బంధుత్వమేమీ లేదు. అమ్మకు స్నేహితురాలు.

"శృతికి బైటి సంబంధాలెందుకు చూడటం? మా అబ్బాయి వరుణ్ ఉన్నాడుగా. మరో వారంలో రెణ్ణెల్ల సెలవు మీద వస్తున్నాడు. వాణ్ణి చిన్నప్పటినుంచీ నువ్వు గమనిస్తూనే ఉన్నావుగా. అన్నయ్యతో కూడా మాట్లాడి ఏ విషయమూ చెప్పు. వాడు తిరిగి వెళ్ళేలోపల పెళ్ళి చేసి పంపిద్దామనుకుంటున్నాం" అంది అమ్మతో.

అమ్మ నవ్వి ఊరుకుంది తప్ప సమాధానమివ్వలేదు.

వెళ్ళబోతూ నా బుగ్గలు పుణికి "నా కొడుకుని చేసుకోవడం ఇష్టమేనా కోడలు పిల్లా" అంది. నేనూ సమాధానం చెప్పలేదు.

ఆమె వెళ్ళటం ఆలస్యం "చనువుంది గదాని ఎలా అడిగిందో చూడు. కష్టపడి పట్నం పంపించి ఇంజనీరింగ్ చదివించిన బంగారం లాంటి పిల్లని మిలట్రీ వాడికిచ్చి చేస్తామా? ఆశకైనా హద్దుండొద్దూ" అంది అమ్మ.

"నాకిష్టమే అమ్మా. నాన్నకు చెప్పి ఈ సంబంధం ఖాయం చేయండి" అనగానే అమ్మ షాక్ తిన్నట్టు కంపించి పోయింది. "నీకేమైనా పిచ్చా లేక దయ్యం పట్టిందా? స్పృహలో ఉండే మాట్లాడుతున్నావా? పరాచికాలా? ఇది పెళ్ళికి సంబంధించిన విషయం. పిల్లాటలు కాదు" అంటూ పెద్ద పెద్దగా అరవడం మొదలెట్టింది.

వరుణ్ నాకంటే రెండు మూడేళ్ళు పెద్ద. మా పక్క వీధిలోనే వాళ్ళిల్లు ఉండటంతో ఇరు కుటుంబాల మధ్య రాకపోకలు బాగానే సాగేవి. చిన్నప్పుడు వరుణ్ మాతో కలిసి ఆడేవాడు కాదు. ఎప్పుడు చూసినా వాళ్ళమ్మ కొంగు పట్టుకుని తిరుగుతూ ఉండేవాడు. "మా వాడికి చాలా సిగ్గు" అంటూ ఉండేది మీనత్త. సన్నగా, పొడవుగా, ఎవ్వరితో కలవకుండా తనపాటికి తనుండే వరుణ్ అంటే నాకెప్పుడూ ఇష్టం ఉండేది కాదు. కానీ ఇంటర్ పాసయ్యాక మిలట్రీలో చేరడాని కెళ్ళాడని తెల్సిన రోజు నుంచి మాత్రం అతను నా దృష్టిలో హీరో అయిపోయాడు.

నాలుగో తరగతిలో ఉన్నప్పుడు మాస్టారు చెప్తుంటే మొదటిసారి విన్నాను జై జవాన్ జై కిసాన్ అనే నినాదం. మా నాన్న రైతు. తన ఐదెకరాల పొలంలో పంట పండించేవాడు. ఉదయాన్నే లేచి రాగి అంబలో, జొన్న సంకటో తిని కండువా భుజానేసుకుని పొలానికెళ్ళేవాడు. మా పక్కింట్లో ఉండే బాబాయి ఇస్త్రీచేసిన ప్యాంటూ చొక్కా వేసుకుని స్కూటర్ మీద పట్నం వెళ్తుంటే నీరు గాయ పట్టిన పంచె, మాసిన



బనీనుతో తిరిగే నాన్న గుర్తొచ్చి సిగ్గుపడేదాన్ని, మా నాన్న రైతు అని చెప్పుకోడానికి మనసొప్పుకునేది కాదు. బాబాయి మా ఊరికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాలూకాఫీసులో గుమాస్తా ఉద్యోగం చేసేవాడు.

ఆ రోజు మాస్టారు చెప్పేది విన్నాక నాకర్థమైంది రైతు గొప్పతనమేంటో. మన దేశానికి వెన్నెముక రైతు. దేశానికి వెన్నుదన్ను మిలట్రీవాడు. ఇద్దరూ గొప్పవీరులే. రైతు ప్రకృతి వైపరీత్యాలతో నిరంతర యుద్ధం చేస్తూనే ఉంటాడు. కొన్నిసార్లు ఓడినట్టు కన్పించినా మొక్కవోని ధైర్యంతో మళ్ళా మొక్క మొలిపించే ప్రయత్నం చేస్తాడు. మిలట్రీ వాడికి భయం వేయదా అని చాలాసార్లు ఆలోచించేదాన్ని. ఎప్పుడు చావు ముంచుకొస్తుందో తెలీని యుద్ధ రంగంలో దేశం కోసం వీరోచితంగా పోరాడేవాళ్ళంటే నాకప్పటినుంచి విపరీతమైన గౌరవం. మా నాన్న కిసాన్ అని ఆరోజు

నవ్యవీక్లి- నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కథ

నుంచి గర్వంగా చెప్పేదాన్ని. మట్టితో మమేకమైన జీవితం కాబట్టి ఆయన బట్టల మీది మట్టి మరకలు నా కళ్ళకు నేల తల్లి అతని శ్రమకుమెచ్చి పెట్టిన ముద్దుల్లా కన్పించేవి.

నేను కిసాన్ కూతుర్ని కాబట్టి వీర జవాన్‌ని పెళ్ళి చేసుకుంటే జై జవాన్ జై కిసాన్ నినాదంలోని ఇద్దరు గొప్ప వ్యక్తులూ నా జీవితంలో ఉంటారని టీనేజ్‌లో కలలు కనేదాన్ని. ఇప్పుడు మీనత్త పెళ్ళి ప్రస్తావన తేవటంతో ఆ కలలకు రెక్కలు మొలిచాయి.

"మిలట్రీ వాడిని పెళ్ళి చేసుకోవడమంటే గాల్లో దీపం పెట్టడంతో సమానమే. అదెప్పుడైనా ఆరిపోవచ్చు" అని అమ్మా నాన్న మొదట్లో అభ్యంతరపెట్టారు. "మిలట్రీలో చేరినవారందరూ చనిపోరమ్మా. యుద్ధం అనేది వస్తే కొంతమంది చనిపోతారు అంతే" అని నచ్చ చెప్పాను. చివరికి నా బలవంతం వల్ల పెళ్ళికి ఒప్పుకున్నారు. వరుణ్ వచ్చిన వారంలోపలే పెళ్ళి జరిగిపోయింది.

"నాకు పెళ్ళి జరగటం కష్టమనుకునేవాడిని. మిలట్రీలో పన్చేసేవాడికి పిల్లనివ్వడానికి ఎవ్వరూ ఇష్టపడరు కదా. నువ్వే పట్టుబట్టి చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు చెప్పకుండానే నన్ను ప్రేమించి ఉంటావు. అవునా" అన్నాడు వరుణ్.

"నిన్ను ప్రేమించలేదు. నీ మిలట్రీ యూనిఫాంని ప్రేమించాను" అంటే "అదేమిటీ చాలా ఆశ్చర్యంగా ఉందే" అంటూ నమ్మలేనట్లు చూశాడు.

"తుపాకీతో గురిచూసి కాల్చడం బాగా నేర్చుకున్నావా?" అని అడిగితే ఎంత పెద్దగా నవ్వాడో. రకరకాల ఆయుధాలు ప్రయోగించడంలో శిక్షణ పొందాడట. "ఆరితేరానో లేదో తేల్చుకోడానికి యుద్ధ వాతావరణం లేదుగా. వాటిని శత్రు సైనికుల మీద ప్రయోగించే అవకాశం రాలేదు" అన్నాడు.

"మిలట్రీలో చేరకముందు మనుషుల్తో కలవడానికే సిగ్గు పడేవాడివి కదా. ఇప్పుడెలా ఉంటున్నావు?" అని అడిగా. నిజం చెప్పొద్దూ. ఈ ప్రశ్న అడగాలని పెళ్ళి నిశ్చయమైన క్షణం నుంచీ ఎదురు చూస్తున్నా.

“సెలవు పూర్తయి తిరిగెళ్ళాక బేస్‌క్యాంప్‌లో రెండు సంవత్సరాల పాటు ట్రెయినింగ్ ఇస్తారు. సియాచిన్లో పది వారాల పాటు డ్యూటీ చేయడం కోసం ఇచ్చే ట్రెయినింగ్ అన్నారట. అక్కడ మనుష్య సంచారమే ఉండదు. చివరికి ఆకాశంలో ఎగిరే పక్షులు కూడా కన్పించవట. క్యాంప్‌లో ఉండే పది పదిహేను మంది సైనికులూ, మంచూ, కొండ చరియలూ... అంతే. అలాంటిచోట బతకడానికి నా మనస్తత్వం బాగా సరిపోతుంది కదూ” అంటూ నవ్వాడు.

బేస్‌క్యాంప్‌కి తిరిగెళ్ళే రోజు “నువ్వు జాగ్రత్త” అంటూ వీడ్కోలు తీసుకుంటుంటే “నేను జాగ్రత్తగానే ఉంటాలే. మన దేశాన్ని జాగ్రత్తగా చూసుకో” అంటే ఎంతో గర్వంగా “నాకు అవకాశం రావాలే గానీ శత్రు సైనికుల్ని చీల్చి చెండాడనూ” అంటూ మీసం మెలేశాడు.

నాకు బాబు పుట్టిన ఆర్నెల్లకు సెలవుపెట్టి చూట్టానికొచ్చాడు. మంచు పర్వతాలలో భూమికి ఇరవైవేల అడుగుల ఎత్తులో మైనస్ నలభై డిగ్రీల చలిని తట్టుకుంటూ కాపలా కాయాల్సి వస్తోంది కాబట్టి దాన్ని తట్టుకునేలా మనసునీ శరీరాన్నీ ఉక్కుముక్కలా తయారు చేయడానికి ఇచ్చే ట్రెయినింగ్ కాబట్టి చాలా కఠినంగా ఉంటుందనీ, అందువల్లే సెలవు దొరకడం కూడా కష్టమైందనీ బాబు పుట్టిన వెంటనే ఎందుకు రాలేకపోయాడో సంజాయిషీ ఇచ్చుకున్నాడు. నా భర్త దేశసరిహద్దుని రక్షించడానికి వెళ్ళబోతున్నందుకు గర్వంగా అన్పించింది. “బాబుని చూసుకోవడానికి నేనున్నాను. నువ్వు నిశ్చింతగా ఉండి దేశ రక్షణ విషయం చూసుకో” అంటే “ప్రతి సైనికుడికి నీలాంటి భార్య ఉంటే ఎంత బావుంటుందో” అన్నప్పుడు అతని కళ్ళు చెమర్చడం నేను గమనించాను.

●●●

సియాచిన్ గ్లేసియర్... ఆపరేషన్ మేఘదూత్ తర్వాత మన దేశ ఆధీనంలో కొచ్చిన వేయి చదరపు మైళ్ళ మంచు ఎడారి.

కాళ్ళను బూట్లతో కప్పేసినా ఒంటినిండా ఉన్నితో చేసిన స్వెట్టర్లున్నా వెన్నులోంచి చలి పుట్టుకొస్తోంది. మా బెటాలియన్లో మొత్తం పది మంది ఉన్నాం. “వేడి వేడిగా టీ తాగితే బావుంటుందేమో” రెండు అరచేతుల్ని వేడి కోసం రుద్దుకుంటూ అన్నాడు ఖలీల్. అతని సొంతూరు చెన్నయ్ దగ్గర ఏదో పల్లెటూరని చెప్పాడు. పెళ్ళి కాలేదు. కసరత్తు చేసిన కడ్డీలాంటి శరీరంతో విద్యుత్ లాంటి చైతన్యంతో ఉండటం వల్లనుకుంటాను నాకు బాగా దగ్గరయ్యాడు. కాలేజీలో అతను రన్నింగ్‌లో చాంపియనట. ఇప్పటికీ మంచులో సైతం ఎంత వేగంగా నడుస్తాడో...

ఉదయారుణ కాంతులు మెల్లగా విచ్చుకుంటున్న సమయం.. తెల్లటి మంచుతల్పం మీద లేత ఎండ పడి సన్నటి మంటలా మెరుస్తోంది. క్యాంటీన్ అనబడే రాతి కట్టడంలో కెళ్ళాం. ముప్పయ్యేళ్ళ నాయర్ రెండు పెద్ద కప్పుల నిండా టీ ఇచ్చాడు. అతనికి ముందు పళ్ళు రెండు లేవు. ఏటవాలుగా ఉన్న కొండ చరియనెక్కుతున్నప్పుడు జారి బలంగా రాతికి కొట్టుకోవడం వల్ల రెండు పళ్ళు రాలిపోయాయట. అడగని వాళ్ళకు కూడా ఆ విషయం గొప్పగా చెప్పుకుంటాడు. అలా చెప్పుకోవడం కోసమని కట్టుడు పళ్ళు వద్దనుకుంటున్నాడు. అతను పలకరింపుగా నవ్వాడు. ఆ నవ్వు చిన్న పిల్లాడి బోసి నవ్వులా కన్పించింది. వంట చేయడం కష్టంగా ఉందిట. కిరోసిన్ స్టవ్ సరిగ్గా మండటం లేదట. ఎంతసేపు ఉడికించినా కూరలు, మాంసం ఉడకటం లేదట. ఆరు వారాలుగా ఆ ఉడికీ ఉడకని తిండి తినడం వల్లనేగా క్యాంపులో చాలామందికి అన్న హితవు పోయింది.

ఎండ కొద్దిగా ముదిరాక సన్నటి పలకలుగా కరిగే మంచుని పట్టడం కోసం సన్నాహాలు చేసుకుంటున్నాడు నాయర్. మాకు తాగడానికి నీళ్ళు అవే.

నేనూ, ఖలీల్ మా ఇద్దరి నడుముల్ని తాళ్ళతో కలిపి కట్టుకుని డ్యూటీకి బయల్దేరాం. బెటాలియన్లోని మిగతావాళ్ళు కూడా ఇద్దరేసి ముగ్గురేసి తాళ్ళతో కట్టుకుని తమకు నిర్దేశించిన స్థలాల దగ్గరకు బయల్దేరారు.

నేనూ ఖలీల్ అడుగులో అడుగువేస్తూ మెల్లగా నడుస్తున్నాం. మంచులో కాళ్ళు దిగబడిపోయి నడవటం కష్టంగా ఉంది. ఎక్కడ మంచులో పగుళ్ళున్నాయో తెలీని పరిస్థితి. ఆ పగుళ్ళలోకి కాలు జారితే కొన్ని వేల అడుగులు కిందకు జారిపోయి స్వర్గానికి పాకిపోవటం ఖాయం. అందుకే ఈ తాళ్ళు... ఒకరు జారిపోతే రెండో వ్యక్తి అతన్ని బైటికి లాగడానికి చేసిన ఏర్పాటు.

ఈ క్యాంపుకొచ్చి ఆరువారాలు... మొదటి వారమైతే అందరూ నరకం అనుభవించారు. తట్టుకోలేనంత చలి.. ఆహారం బదులు వేడి కోసం కడుపు నిండా రమ్ము పట్టించినా ఎముకల్ని కూడా కొరికేసే చలి... చర్మం పెళుసుగా మారి కొద్దిగా ఒరిపిడి తగిలినా చిట్లి రక్తం కారసాగింది. క్యాంపులోని పది మందిని తప్పించి ఎటుచూసినా వేల చదరపు అడుగుల మేర విస్తరించిన మంచు తప్ప మనుష్య సంచారం లేదు. పక్షి ఎగిరిన జాడ లేదు.

రెండు జర్మన్ షెపర్డ్ కుక్కలు మాత్రం ఉన్నాయి. అవి స్నిఫర్ డాగ్స్. మనుషులెవరైనా మంచులో కూరుకుపోవడమో లేక ఏ లోయలోకో జారిపోవటమో జరిగితే వాళ్ళని గుర్తించడానికి ఉపయోగపడే కుక్కలు.

ఆ ప్రాంతమంతా వేలచదరపు మైళ్ళు మంచు ఆవరించి ఉంది. పక్షులు కూడా ఎగరని ప్రదేశం. ఆక్సిజన్ చాలా తక్కువ. వాళ్ళిద్దరూ ఒకరి నడుముకు మరొకరు తాడు కట్టుకుని నడుస్తున్నారు. మంచులో కాళ్ళు లోతుగా దిగబడిపోతున్నాయి. ప్రమాదకరమైన నడక. పొరపాటున మంచు పగుళ్ళలో కాలు పడితే చాలా లోతుకి కూరుకుపోతారు. ప్రాణాలపై ఆశ వదులుకోవాల్సిందే. ఇంతకూ వాళ్ళెక్కడున్నారు? వాళ్ళకేం కావాలి?

క్యాంపు చుట్టూతా పెద్ద పెద్ద బండరాళ్ళు. కొన్ని ఏ మంచు తుఫానుకో దొర్లుకుంటూ వచ్చి దిగబడిపోయినవైతే మరికొన్ని సహజంగా కొండలోంచి మొలిచిన రాతి చత్రాలు... మంచులో ఇరుక్కుపోయిన రాకాసి పక్షుల్లా... మా కదలికల్ని అనుక్షణం గమనించడానికి హిమాలయ పర్వతం నియమించిన రాతి పత్తేదారుల్లా.

అంత ఎత్తులో ఆక్సిజన్ తక్కువగా ఉన్నా శృతి ఆలోచనలు వెచ్చగా నాలోకి ఊపిరిలూదుతున్న భావన.. ‘నేను జాగ్రత్తగానే ఉంటా, దేశాన్ని జాగ్రత్తగా చూసుకో” అన్న మాటలు చెవుల్లో పదేపదే ప్రతిధ్వనిస్తూ... నరనరాల్లోకి ఉత్తేజాన్ని నింపుతున్నాయి.

“ఇక్కడ మన అసలైన శత్రువు ఎవరో తెలుసా... పాకిస్తాన్ సైనికుడు కాదు. ప్రకృతి” అన్నాడు ఖలీల్. ఇద్దరం కొండ అంచున నిలబడి మర తుపాకుల్ని భుజానికి ఆనించి పెట్టి ఎవరైనా అక్రమ చొరబాటుదారుడు కన్పిస్తే వెంటనే కాల్చేయడానికి అప్రమత్తంగా ఉన్నాం.

“మన దేశం ఇక్కడ సైనిక స్థావరాలు ఏర్పాటు చేయడం మొదలెట్టాక ఇప్పటివరకు మూడు వేల మంది సైనికులు చనిపోయారు. శత్రువుల బుల్లెట్లు తగిలి కాదు. చలి పులి నోటికి చిక్కో. లోయల్లోకి జారిపోవటం వల్లనో, మంచు తుఫానులో చిక్కుబడో, అనారోగ్యం పాలు కావడం వల్లనో... మనం మిగతా నాలుగు వారాల డ్యూటీని పూర్తి చేసే వరకు బతికుంటామంటావా” అన్నాడు ఖలీల్.

ఖలీల్ మాట్లాడిన విషయాలన్నీ నాకు తెలీవని కాదు. ఏదో ఒకటి మాట్లాడకపోతే చలికి నోరు గిట్ట కర్చుకుపోయే ప్రమాదముంది. ఇంత ఎత్తున ఆర్మీ క్యాంపులు నిర్వహించడం కోసం ప్రభుత్వం కొన్ని వేల కోట్లు ఖర్చుపెడ్తోంది. ఇద్దరు బట్టనెత్తి వాళ్ళు దువ్వెనకోసం పోట్లాడుకునే చందంలా ఉంది. మనిషి మనుగడ అసాధ్యమైన ఈ మంచు మైదానం మీద ఆధిపత్యం కోసం ఇరువైపులా నెలకొన్న ఈ ఉద్రిక్త వాతావరణం ఏమిటి? ఇన్నికోట్ల ఖర్చెందుకు? అంటూ కొంతమంది విమర్శకు కూడా గురయిన సైనిక స్థావరాలివి.

“మనలో ఇక్కడి దారుణమైన వాతావరణ పరిస్థితిని తట్టుకుని నిలబడే శక్తి ఉందనే కదా అంత మందిలో మనల్ని మాత్రమే ఎన్నిక చేసి ట్రెయినింగ్ ఇచ్చి ఇక్కడికి పంపించారు. నాకు పూర్తి నమ్మకముంది. మనం మన పది వారాల డ్యూటీని సక్రమంగా నిర్వర్తించి బేస్ క్యాంప్ కెళ్ళిపోతాం” అన్నాను.

“ట్రెయినింగ్‌లో మనం ఎదుర్కొన్న పరిస్థితులకూ ఇక్కడ ప్రత్యక్షంగా అనుభవిస్తున్నదానికి

ఎంత తేడా ఉందో గమనించావా?” అన్నాడు.

నిజమే... పరిస్థితి దుర్భరంగానే ఉంది. కానీ దేశం కోసం తప్పదు. నేను సమాధానం ఇవ్వకుండా ఎదురుగా మహా సముద్రంలా విస్తరించి ఉన్న లోయను చూశాను. తెల్లటి మృత్యు కుహరం... కాలు జారితే చాలు... మంచు సమాధి ఖాయం. ఎన్నో యేళ్ళుగా ఈ స్థావరాన్ని రక్షిస్తూ మంచులో కప్పబడి పోయిన కొన్ని వందల మంది సైనికులు గుర్తొచ్చి మనసులోనే వాళ్ళకు శాల్యూట్ చేశాను.

“నీకు ఒంటరితనం అన్పించడం లేదా... డిప్రెషన్ మన క్యాంప్‌లో సగం మందిని లోపల్లోపలే దహిస్తున్న విషయం నాకు తెలుసు. నేనూ అందులో ఒకడిని. బైట చలి. లోపల గుండెల్ని కాల్చేసే మంట” అంటూ ఖలీల్ నావైపు చూసి నవ్వడానికి ప్రయత్నించి విరమించుకుని మౌనంలోకి ఒదిగిపోయాడు.

నాకు ఒంటరితనం అన్పించడం లేదు. నన్నల్లుకుపోతూ శృతి జ్ఞాపకాలు... మంచులా పరుచుకున్న ఆమె తెల్లటి దేహం... పదునెక్కిన ఎండలా చురుక్కుమనే ఆమె పెదాల వేడి... లోయ లోంచి లేస్తున్న మంచుతెరలా నన్ను కప్పేసే ఆమె బాహువులు... అన్నిటినీ మించి మంచు పర్వతం మీద నుంచి ప్రవహించే లావాలా నన్ను కరిగించి మరిగించే ఆమె ఆలోచనలు.

సాయంత్రం కొంతమంది డ్యూటీ దిగాక ఓ రాతి చత్రం ముందు క్యాంప్ ఫైర్ వెలిగించి దాని చుట్టూ చలి కాచుకుంటూ, రమ్ము తాగుతూ, పాటలు పాడుతూనో నృత్యం చేస్తూనో గడుపుతారు. నాకు పాటైనా, నాట్యమైనా శృతి స్మరణే. ఆ సన్నటి వెలుతురులో నేను రాతి పలక మీద శృతి పేరు, దాని పక్కన నా పేరు చెక్కటం మొదలెట్టాను. మేకుతో రాతిమీద సుత్తి పెట్టి కొడ్తూ అక్షరాలు తొలిచే ప్రయత్నం... అరచేతులు కదుములు కట్టేవి. కొన్నిసార్లు సుత్తి దెబ్బలు మేకు మీంచి జారి చేతి మీద తగిలేవి. ఒక్కోసారి రక్తం కారేది.

‘ఓ మనిషి తన భార్యని ఇంతగా ప్రేమిం చడం సాధ్యమా? నీ ఆలోచనల్లోని అణు వణువులో నిండి పోయిన ఆ స్త్రీమూర్తిని ఒక్క సారైనా చూడాలని ఉంది’ అనేవాడు ఖలీల్. శృతి పేరుతో పాటు నా పేరు చెక్కడానికి పూర్తిగా నెల రోజులు పట్టింది. దాన్ని ఫోటో తీసి భద్రంగా నా దగ్గర దాచుకున్నాను.

నా ఆలోచనల్ని భగ్నం చేస్తూ మాకు ఎడంవైపు తుపాకీ పేలిన మోతకు ఇద్దరం అప్రమత్తమై అటువైపు పరిగెత్తాం. మరిన్ని తుపాకీ శబ్దాలు... శత్రు సైనికులెవరో స్థావరం మీద దాడి చేశారు. దాదాపు పదిహేనుమంది వరకు ఉన్న ముష్కరమూక. ఇరువైపుల నుంచి గుళ్ళవర్షం... ఖలీల్ తొడలో బుల్లెట్ తగిలిందనుకుంటా. అతను యా అల్లా అంటూ కిందపడి పోయాడు. నేను నడుంకున్న తాడుని తెగ్గోసి ముందుకు పరిగెత్తాను. మా తుపాకులు నిప్పులు కక్కుతున్నాయి. శత్రు సైనికులు శలభాల్లా రాలిపోతున్నారు.

నన్నెవరో గట్టిగా పట్టి వెనక్కి నెట్టినట్టు తూలి విరుచుకు పడిపోయాను. బుల్లెట్ నేరుగా గుండెలోకి దిగబడినట్టుంది. మంచుతల్పం నన్ను ఆత్మీయంగా హత్తుకుంది. గుండెలోంచి వెచ్చటి రక్తం కారి మంచునిండా కుంకుమ పూలు చల్లినట్టు విస్తరిస్తోంది. శృతి నవ్వుతూ చేయి ఊపుతోంది. ‘దేశం కోసం ప్రాణాలర్పించే అదృష్టం ఎంతమందికి దొరుకుతుంది చెప్పు... ఆకాశంలో మెరిసే తారల్లో నువ్వు కూడా తారవై వెలిగి పోతావు. నేనిక్కడ నుంచి నిన్ను చూసి మురిసి పోతాను’ అంటోంది. మా బాబు గుర్తొచ్చాడు. వెన్న ముద్దలాంటి కుడిచేతిని చాపి నుదుటికి ఆనించుకుని గులాబీ రేకుల్లాంటి చిన్ని పెదవుల్తో ‘జైహింద్ నాన్నా.. జై జవాన్’ అంటున్నాడు. మృత్యువు తన చల్లటి కౌగిలిలోకి తీసుకోబోతున్న కొన్ని క్షణాల ముందు గమ నించాను. ఖలీల్ గాయపడిన కాలిని ఈడ్చుకుంటూనే తుపాకీని పేలుస్తూ శత్రుసైనికుల అంతు చూస్తున్నాడు. అదీ నా దేశ సైనికుడి తడాఖా. చివరిసారిగా ఆ వీర జవాన్‌కి మనసులోనే శాల్యూట్ చేశాను.

●●●

వరుణ్ మరణవార్త నాకు చేరినప్పుడు ఏడుపు రాలేదు. అతను హీరోగా నా మనసులో మరింత ఎత్తయిన పీఠమెక్కి కూచున్నాడు. మన సైనికులు శత్రుసైనికులు అందర్నీ తుద ముట్టించారన్న వార్త గుండెల్ని మంచు జడిలా చల్లగా తాకింది. మనవైపు నలుగురు అమరు లైనారట. అందులో వరుణ్ ఒకడన్న భావనకే గర్వంతో ఒళ్ళు గగుర్పొడుస్తోంది.

ఓ నెల తర్వాత ఖలీల్ నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. ఒక కాలు తుంటి నుంచి తీసేశారు. చంకల్లో కర్రల్తో నడుస్తూ... ఆరోజు వరుణ్ ఎంత వీరోచితంగా పోరాడాడో అతను కళ్ళకు కట్టినట్టు చెప్తుంటే నేను ప్రత్యక్షంగా చూసినంత ఉత్తేజానికి లోనయ్యాను.

“నువ్వంటే వరుణ్‌కి ఎంత ప్రేమో తెలుసా బెహన్? ప్రతి రోజూ ప్రతిక్షణం నీ గురించే ఆలోచించేవాడు. మాట్లాడటమంటూ జరిగితే నీ గురించే... మంచుని చూసినా నువ్వే, ఉదయించే సూర్యుడిని చూసినా నువ్వే, సాయంసంధ్యలోనూ నువ్వే... చివరికి వెచ్చదనం కోసం తాగే రమ్ములో కూడా నువ్వే కన్పిస్తున్నావని చెప్పేవాడు. నేను నిన్ను వెతుక్కుంటూ రావడానికి ఓ కారణముంది బెహన్. మిగతా సైనికులు క్యాంప్ ఫైర్ దగ్గర వెచ్చగా సేద తీరుతుంటే వరుణ్ మాత్రం ఓ బండ రాతి మీద నీ పేరు పక్కన తన పేరు చెక్కే పనిలో నిమగ్నమై ఉండేవాడు. దాన్ని పూర్తిచేయడానికి అతనికి ఎన్ని రోజులు పట్టిందో తెలుసా? పూర్తిగా నెలరోజులు! అరచేతుల్లోంచి రక్తాలు కారినా ఆపేవాడు కాదు. దాన్ని ఫోటో తీసి దాచి పెట్టుకున్నాడు. అదివ్వడానికే నేను వచ్చాను బెహన్. నీ అడ్రస్‌కి పంపవచ్చు. కానీ అంతగా మా వరుణ్ ప్రేమించిన అమ్మాయిని చూడాలనిపించి నేనే వచ్చాను” అంటూ నా చేతిలో ఓ ఫోటో పెట్టాడు. పెద్ద రాతి పలక మీద శృతి వరుణ్ అని లోతుగా చెక్కి ఉంది.

“ఇకముందు కొన్ని వందల బెటాలియన్లు అక్కడి క్యాంప్‌కి రక్షణ కవచంలా వెళ్ళొచ్చు. మంచు తుఫాన్లకి కొంత మేర కప్పబడి పోవచ్చు. కానీ కొన్ని వందల సంవత్సరాల వరకు మీ ఇద్దరి పేర్లు అక్కడ శాశత్వంగా శిలాక్షరాలుగా మిగిలిపోతాయి. నువ్వు చాలా అదృష్టవంతురాలివి బెహన్” అన్నాడు.

వరుణ్ చనిపోయాక మొట్టమొదటిసారి అప్పుడొచ్చింది ఏడుపు. తోసుకుంటూ... పర్వత శిఖరం మీంచి జారే హిమపాతంలా...

అప్పు చేసి కొన్నవేనట

ఉన్నట్టుండి రకూల్ హైదరాబాద్‌లో ఓ ఖరీదైన ఇల్లు, కారు కొనేసింది. వీటిని రకూల్ కొనలేదనీ, ఓ హీరో ఆమె మీద ప్రేమతో ఇచ్చాడని రూమర్లు బాగా హల్‌చల్ చేశాయి. వీటిమీద ఇంతకాలానికి రకూల్ నోరు విప్పింది. ఇంటినీ, కారునీ తాను లోన్ తీసుకుని మరీ కొనుక్కున్నానే తప్ప ఎవరూ తనకు గిఫ్ట్‌గా ఇవ్వలేదని స్పష్టం చేసింది. వాస్తవాలు తెలియకుండా ఇలాంటి రూమర్లు పుట్టిస్తే మాటలు పడ్డవారు ఎంత బాధపడతారో ఒక్కసారి కూడా ఆలోచించరా? అంటూ ఆవేదనతో ప్రశ్నిస్తోంది. తన గురించి ఇంట్లో వాళ్ళకి బాగా తెలుసు కాబట్టి సరిపోయింది కానీ లేకపోతే వాళ్ళు తనను అపార్థం చేసుకునే వారు కదా? అంటోంది కూడా!

కంతుగాడి కాశీయాత్ర

- శివసతీపురం శర్మ 12

తొమ్మిది అయింది అప్పటికి. అయినా పొగమంచు కమ్ముకుని ఉంది. దానిని చీల్చుకుని ఓ దాబాలోనికి ప్రవేశించింది మిత్రబృందం. కస్టమర్లు పెద్దగా లేరక్కడ. అయిదుగురు ఉన్నారంతే! ఆ అయిదుగురూ తెలుగువారే! టిఫిన్లు చేసినట్టున్నారు. కబుర్లలో పడ్డారు.

"పెద్దాడు ఇచ్చిందేమీ లేదు. అంతా చిన్నాడే ఇచ్చాడు. పెళ్ళాం చూస్తూండగా అయిదు వేలు, చూడకుండా అయిదువేలు మొత్తం పదివేలు ఇచ్చాడు. ఇచ్చి, యాత్రలు చేసుకుని రా అన్నాడు. అంటేనే మీతో వచ్చాను."

"చూసీ చూడకుండా పదో పరకో మీ చిన్నాడు ఇస్తున్నాడు. మా చిన్నాడైతే ఇవ్వడు సరికదా, యాత్రలకు వెళ్ళావు, నాకేం తెచ్చావు? అనడుగుతాడు. వాడి పెళ్ళాం సంగతి చెప్పక్కర్లేదు. ఇంకా మా పెద్దాడే నయం. మొన్న రైలు బయల్దేరుతుండగా వచ్చి చేతిలో ఓ మూడు వేలు పెట్టాడు. అదే పది వేలు అనుకున్నాను."

అయిదుగురూ స్త్రీలే! పిల్లలూ - పెట్టుపోతల గురించి చర్చించుకుంటున్నారు.

"ఏం కావాలి సార్?" మిత్రబృందాన్ని హిందీలో అడిగాడు సర్వర్.

"వేడిగా ఏం ఉన్నాయి?"

"పూరీ, సమోసా"

"అయితే ఆరు ప్లేట్లు పూరీ" చెప్పింది మిత్ర బృందం. ఓ టేబుల్ దగ్గరగా కూర్చుంది.

వేడి వేడిగా పూరీ, కూరా వచ్చాయి. రుచిగా లేవు గాని వేడివేడిగా ఉండడంతో తినేశారంతా. కాఫీ చెప్పారు. కాఫీ పర్వాలేదు. బిల్ చెల్లించి బయటికి నడిచింది మిత్రబృందం. ఎండ వచ్చిందప్పటికి.

"కాసేపు ఎండ కాచుకుందాం." అన్నాడు సుబ్బారావు.

"సరే కానీయ్" అన్నాడు కంతు. డాక్టర్‌బాబు సహా మగాళ్ళు ముగ్గురూ ఎండలో నిలబడితే దూరంగా రేగిచెట్లు కనిపించడంతో ఆడాళ్ళిద్దరూ అటుగా పరుగుదీశారు. ఎండ కాచుకుంటూ రాజేష్ కారును తుడుచుకోసాగాడు.

కాసేపటికి కొంగులో రేగిపళ్ళతో వాణి-నిర్మల వచ్చారు.

"బాగున్నాయి! తియ్యగా ఉన్నాయి." అంది వాణి. గుప్పెడు గుప్పెడు రేగిపళ్ళు పెట్టింది. ఆసరికి కారు తుడుచుకోవడం పూర్తయిందేమో!

"రండిసార్! బయల్దేరుదాం" అన్నాడు రాజేష్.

కారెక్కారంతా. బయల్దేరారు.

"బ్రహ్మ విష్ణు మహేశ్వరులు యజ్ఞాన్ని ప్రారంభించారు. తర్వాత ఏమైంది?" రేగిపండు చప్పరిస్తూ అడిగాడు డాక్టర్‌బాబు.

"తర్వాత ఏం జరిగిందంటే..." అంటూ చెప్పసాగాడిలా సుబ్బారావు.

"యజ్ఞం జరిగే ఏడురోజులూ కదలకూడదు కనుక యోగవిద్యను ఆశ్రయించాడు గయాసురుడు. ఆ విద్యతో కదలకుండా నిలిచాడు. అయితే ప్రతి రోజూ కోడికూతను వింటూ యజ్ఞం ప్రారంభించి ఎన్ని రోజులు అయిందన్నది మనసులో లెక్కపెట్టుకోసాగాడు. ఆరురోజులు గడిచిపోయాయి. ఇక మిగిలింది ఒక్క రోజే! ఏడవరోజు గయాసురుణ్ణి సంహరించేందుకు శివుడు కోడిరూపం ధరించాడు. ధరించి, తెల్లారుజాము కాకుండానే కూత కూశాడు. అమ్మయ్య! యజ్ఞం పూర్తి అయిందనుకున్నాడు గయాసురుడు. ఆనందంగా ఒళ్ళు విరుచుకున్నాడు. కదిలాడు. అది అవకాశంగా త్రిమూర్తులు అతనిని సంహరిస్తామన్నారు. త్రిమూర్తుల కుట్రను అర్థం చేసుకున్నాడు గయాసురుడు. శివుడు ఆడిన నాటకం కూడా తెలిసిపోయింది అతనికి. అయినా త్రిమూర్తుల చేతిలో మరణం ముక్తిదాయకం అన్నాడు. తలొగ్గాడు. అతని మీద జాలిపడి, వరం కోరుకోమన్నారు త్రిమూర్తులు.

బాగా ఆలోచించి గయాసురుడు ఏమన్నాడంటే...

తన దేహంలోని మూడు ముఖ్యభాగాలూ తన పేరున త్రిగయా క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాలన్నాడు. అలాగే ఆ మూడు క్షేత్రాల్లో త్రిమూర్తులు ముగ్గురూ నివసించాలన్నాడు. అంతటితో ఆగలేదు. ఆ మూడు క్షేత్రాలూ శక్తి నివాసాలు కూడా కావాలన్నాడు. మానవులు కర్మకాండలు ఆ క్షేత్రాల్లోనే నిర్వహించాలనీ, ఆ క్షేత్రాల్లో నిర్వహిస్తేనే పితృదేవతలకు మోక్షం కలగాలనీ కోరుకున్నాడు. అందుకు సరేనన్నారు త్రిమూర్తులు. సంహరించారతన్ని.

గయాసురుడి శిరస్సుగల ప్రదేశం అప్పుడు శిరోగయ అయింది. ఆ ప్రదేశాన్నే ఇప్పుడు మనం చూడబోతున్నాం. అది విష్ణునివాసం. ఫల్గుణనది ఉందక్కడ. ఆ తీరంలోనే విష్ణుపాదాలయం ఉంది. ఇక్కడ పితృదేవతలకు పెట్టే శ్రాద్ధాన్నే 'గయాశ్రాద్ధం' అంటారు. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన మంగళ గౌరీదేవి ఆలయం కూడా ఉందిక్కడ."

"అయితే మనకిప్పుడు గయలో విష్ణుపాదాలయం, మంగళగౌరీ ఆలయం రెండూ చూపిస్తాడు రాజేష్." అన్నాడు కంతు.

"అవున్సార్" అని నవ్వాడు రాజేష్.

"పిండప్రదానాలు చేస్తారా సార్?" అడిగాడు.

"చెయ్యం" అన్నారు కంతూ, వాణీ ఏకకంఠంతో. అస్థి విసర్జనప్పుడు గంగదగ్గర జరిగిన గోలంతా గుర్తు చేసుకున్నారిద్దరూ. పండిట్‌ల పాల పడకూడదనుకున్నారు. వారికి వంతపాడారు నిర్మల, డాక్టర్ బాబు.

"నాకైతే మా పెద్దలకి పిండప్రదానం చెయ్యాలని ఉంది." అన్నాడు సుబ్బారావు.

"చేసుకో" అన్నాడు డాక్టర్‌బాబు.

"ఫల్గుణనదిలో మునిగి, సుబ్బారావు తర్పణాలు వదులుతోంటే... నేను ఎంచక్కా ఫోటోలు తీస్తాను." అంది నిర్మల.

"ఏదైనా నిర్మలకు నేనంటే అభిమానం." మెచ్చుకున్నాడు సుబ్బారావు.

"నది ఎక్కడ ఉంది సార్! ఎప్పుడో ఎండిపోయింది." చెప్పాడు రాజేష్.

"అందుకా ఫోటోలు తీస్తానన్నావు?" నవ్వుతున్న నిర్మలని ముఖం ముడుచుకుని చూశాడు సుబ్బారావు.

"మిగతా గయాసురుడి కథ చెప్పలేదు. చెప్పు చెప్పు" అడిగాడు డాక్టర్‌బాబు.

"నేను చెప్పను! నాకు తెలీదు." అన్నాడు సుబ్బారావు.

"సుబ్బారావుకి కోపం వచ్చిందోచ్" అంది వాణి. నవ్వింది.

చౌరస్తాను దాటి మలుపు తీసుకున్నాడు రాజేష్. కారాపాడు. గయ చేరుకున్నామని తెలుసుకున్నారంతా. కారాగిందో లేదో వచ్చి పడిపోయారు పండిట్‌లు. తెల్లని పంచె-లాల్చీ ధరించి, పైన ఓవర్‌కోటు వేసుకుని, పాన్ నములుతూ వచ్చీ రాని తెలుగులో మాట్లాడసాగారు.

"ఏ ఊరు?"

"ఏంవట్లు?"

"గోత్రం ఏమిటి?"

"అయిదువేలకైతే తండ్రి, తాత, ముత్తాత మూడు

తరాలకు పిండప్రదానం చేస్తాం. అదే పదివేలిస్తే గతించిన అన్ని తరాలకూ పిండప్రదానం చేస్తాం. భోజనం ఫ్రీ."

"అన్నదమ్ములకు, అక్కచెల్లెళ్ళకు, తల్లి తరపు వారికి కూడా పిండప్రదానాలు చేయొచ్చు. ఒకొక్కరికీ అయిదువందలు."

"మేము పిండప్రదానాలు చెయ్యం." చెప్పింది వాణి.

"నేను చేస్తాను" అన్నాడు సుబ్బారావు. అన్నదే ఆలస్యం, అతన్ని పట్టుకు పోయారు పండిట్‌లు. కటకటాల ఇంట్లోనికి తోడుకుని పోయారు. పిండప్రదానానికి అయిదువేలు, తర్పణానికి మూడు వేలు, మంత్రానికీ, భోక్తలకీ రెండు వేలంటూ పది వేలు ఇమ్మన్నారు. స్నానానికి తువ్వాలూ, కట్టుకునేందుకు పంచా తెచ్చుకోమన్నారు.

"ఈ ప్రదానాలకీ, తర్పణాలకీ టైమెంత పడుతుంది?" అడిగాడు సుబ్బారావు.

"మీకు ఎంత టైములో కావాలి?" ఎదురు ప్రశ్నించాడు పండిట్.

"అంతా మీ టైంని బట్టే ఉంటుంది. గంటంటే గంటసేపు జరిపిస్తాం. పదినిముషాలంటే పది నిముషాల్లో జరిపిస్తాం." అన్నాడు ఇంకో పండిట్.

"ముందు పైకం చెల్లించి రిసీట్ తీసుకోండి." తొందర చేయసాగారు. సుబ్బారావుకి నచ్చలేదది.

"పైకం తీయండి, పైకం" అని పైపైకి వస్తోంటే, వారందరినీ తప్పించుకుని మిత్రబృందాన్ని కలుసుకున్నాడు సుబ్బారావు. పరిగెత్తుకుని వచ్చాడేమో! ఆయాసపడసాగాడు.

"ఏమైంది? ఎందుకంత ఆయాసపడుతున్నావు?" అడిగారు.

పండిట్ల బాధ పడలేక మిత్రబృందం పిండప్రదానాలు చేయకూడదని నిర్ణయించుకుంది. కానీ గయలో అడుగుపెట్టగానే పండిట్లు వారిని చుట్టుముట్టి పితృకర్మలు చేయకపోతే సర్వనాశనం అయిపోతారంటూ శాపనార్థాలకు దిగారు. కంఠు కూడా రెచ్చిపోయాడు. దాంతో గొడవ పెద్దదైపోయింది. మిత్రబృందంపై దాడికి దిగారు వాళ్ళు. సరిగ్గా అప్పుడే వాళ్ళ మధ్యకి త్రిశూలం పట్టుకుని అతను రంగ ప్రవేశం చేశాడు. ఇంతకీ ఎవరతను?

"అమ్మో! ఈ పండిట్లతో వేగలేం. డ్రాపై పోయాను. నేను కూడా పిండప్రదానం చెయ్యను. పదండి పోదాం." అన్నాడు సుబ్బారావు.

"డబ్బు తప్ప మరో మాట లేదిక్కడ. ఛీఛీ" అన్నాడు.

"ఇదేం దోపిడీరా బాబూ! ఎక్కడా చూడలేదు." అన్నాడు. తలపట్టుకుని నిల్చున్నాడు.

"అయితే ఎవరూ ఎలాంటి పిండప్రదానాలూ చేయరు కాబట్టి, ఎంచక్కా విష్ణు ఆలయం, ఆ తర్వాత మంగళగౌరీ ఆలయం చూసుకుని, దొరికిన చోట లంచ్ చేసి, కాశీకి తిరిగి వెళ్ళిపోదాం." అన్నది నిర్మల.

"ఓకే" అన్నాడు కంఠు.

కారెక్కారంతా. కిలోమీటరు దూరం ప్రయాణించారో లేదో కారాపేశాడు రాజేష్. ఆలయం ఏదో వచ్చి ఉంటుందని కిందికి దిగి చూస్తే 'ఆంధ్రభోజన హోటల్ అని తెలుగులో రాసి ఉన్న బోర్డు కనిపించింది. కారాగడంతో హోటల్‌లోని పండిట్ పరిగెత్తుకుని వచ్చాడు.

"చెప్పండి, ఎంత మందికి లంచ్ ఏర్పాటు చెయ్యాలి? పప్పు, కూర, సాంబారు, మజ్జిగ... ప్లేట్ డెబ్బయి రూపాయలు." అన్నాడు.

"ఆరుగురికి ఏర్పాటు చేస్తే చాలు." చెప్పాడు కంఠు.

"సరే! కార్యక్రమాలు చేసుకుని రండి! భోజనం చేద్దురుగాని." అన్నాడు పండిట్.

"ఒంటిగంటకు తీసుకురా." రాజేష్ చెప్పాడు.

సరేనని అక్కణ్ణుంచి బయల్దేరారంతా. అదిగో అది విష్ణు ఆలయం అంటే ఇదిగో ఇక్కడ కారాపేశాడు రాజేష్. గుంపుగా వస్తున్న కంఠువాళ్ళని చూసి అక్కడ కూడా పరిగెత్తుకుని వచ్చారు పండిట్‌లు. పాతపాటే పాడారు.

"మేము ఎలాంటి కార్యక్రమాలూ చెయ్యం" అన్నారు కంఠువాళ్ళు. దేవుణ్ణి చూసుకుని వెళ్ళిపోతామన్నారు. వినరే! పితృకర్మలు చేయనప్పుడు గయ ఎందుకు వచ్చారంటూ గొడవకి దిగారు పండిట్‌లు. పగిలీ, పాగల్ అంటూ తిట్లలోకి దిగారు.

"వెయ్యి రూపాయలు ఇచ్చి అయినా చేసుకోండి. చేసుకోలేదంటే... సర్వనాశనం అయిపోతారు." అని శాపనార్థాలు పెట్టారు.

"పిచ్చిపిచ్చిగా మాట్లాడకు" రెచ్చిపోయాడు కంఠు. ఓ పండిట్ కంఠం పట్టుకుని వెనక్కి నెట్టాడు. అంతే! గొడవ ముదిరిపోయింది. నలుగురైదుగురు పండిట్‌లు కంఠుని పట్టుకుని కొట్టబోయారు. వాణి అడ్డుకున్నదప్పుడు. చండీలా పడింది వారి మీద. ఓ పండిట్ చేయి పట్టుకుని కరిచేసింది.

గోలగోలగా మూగారంతా. పండిట్‌లను సమర్థిస్తూ కొందరు, ఇంకొందరు కంఠువాళ్ళను సమర్థిస్తూ... కేకలేసుకోసాగారు. గొడవ సద్దుమణగడం లేదు.

కారులో కూర్చునే ఉన్నాడు రాజేష్. బయటికి రాలేదు.

"ఏంటయ్యా ఇది? బయటికి రావేంటి? సంబంధం లేనట్టుగా కారులో కూర్చుంటావేంటి? దిగు." అరిచాడు కంఠు. దిగాడు రాజేష్. బతిమలాడుతున్నట్టుగా అన్నాడిలా.

"సార్! ఇవాళ మీరొస్తారు. రేపు రారు. కాని నేను మాత్రం రోజూ ఇక్కడికి రావాలి. వస్తాను. ఇది నా బతుకు. నేను గొడవపడితే నాకు బతుకు పోతుంది. పండిట్‌లు నన్ను గయ పొలిమేరల్లోకి కూడా రానీయరు. దయచేసి అర్థం చేసుకోండి."

కంఠుతో మాట్లాడుతూ ఉండగానే రాజేష్ మీద చేయి చేసుకున్నాడు ఓ పండిట్.

"ఇది వారణాసి కాదు గయ! జాగ్రత్త" అని హెచ్చరించాడు. తమ గురించి చెడుగా చెబుతున్నాడని అనుకున్నాడేమో! కోపంతో ఊగిపోసాగాడు ఆ పండిట్. రాజేష్ ఎదురు చెప్పలేదు. పైగా తప్పు చేసిన వాడిలా తల వంచుకున్నాడు.

సుబ్బారావు భయంతో వణికిపోతున్నాడు. నిర్మల అతన్ని దగ్గరగా తీసుకుని నిలబడి ఉంది. డాక్టర్ బాబు, వాణి పెద్దగా నోరు చేసుకుని వాదిస్తున్నారు. గొడవ తెగేలా కనిపించడం లేదు. భయం భయంగా ఉందంతా. ఏమీ పాలుపోవట్లేదు కంఠుకి. అంతలో బైరాగి వచ్చాడక్కడికి. చేతిలో త్రిశూలంతో చిత్రంగా వచ్చాడు. పొద్దున గంగ ఒడ్డున కనిపించినప్పుడు అతని చేతిలో ఎలాంటి ఆయుధమూ లేదు. ఇప్పుడు త్రిశూలం ఉంది. ఆకాశంలోంచి ఊడిపడ్డట్టుగా పండిట్‌ల మధ్య దూకాడు బైరాగి. చేతిలోని త్రిశూలాన్ని చూపించి అందరినీ చెదరగొట్టాడు. బెదరగొట్టాడు.

"యాత్రికుల మీద చేయి చేసుకుంటే చంపేస్తా." అన్నాడు. రోడ్డు మీద త్రిశూలాన్ని బలంగా రాసి నిప్పులు రేపాడు. ఆ నిప్పులకీ, బైరాగి కోపానికీ పండిట్‌లుసహా గొడవకి దిగిన ప్రతి ఒక్కరూ జారుకున్నారు అక్కణ్ణించి.

"పదండమ్మా! ఆలయానికి పదండి. దైవదర్శనం చేయిస్తాను." అన్నాడు బైరాగి. మిత్రబృందాన్ని వెంటబెట్టుకుని ముందుకు నడిచాడు.

పొద్దున గంగ అవతలి ఒడ్డున ఉండిపోతానన్న బైరాగి, అఘోరా అని కంఠుకి అనుమానం. ఆ అనుమానంతోనే బైరాగి అక్కడ ఉండిపోతాడనీ, తమతో రాడనీ అనుకున్నాడు కంఠు. అప్పుడు అతని అనుమానం నిజమైంది. బైరాగి రాలేదు. ఇప్పుడు గయకి వచ్చాడు. ఎందుకు వచ్చాడు? వచ్చి తమను చేరదీశాడెందుకు? ఏమిటిదంతా?

కంఠుకి ఆందోళనగా ఉంది. అతని ఆందోళనను గమనించినట్టుగా అన్నాడిలా బైరాగి.

"ఎక్కువగా ఆలోచించకు బాబూ! అనుమానం పెనుభూతం."

(సశేషం)

31

మృత్యుంజయుడు

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

“అందుకు దోహదం చేసిన అంశం మరొకటి ఉంది. అది నా కులం! నేను బ్రాహ్మణుడిని. ధీరేంద్రుడు నా సోదరి పుత్రుడన్న మాటను లోకం సులభంగా నమ్మింది. వేషభాషలూ తగినట్టుగానే ఉంటూ వచ్చాయి. నిజం చెప్పాలంటే జీవంతకుడి క్రూరత్వం ధీరేంద్రుడి జన్మ రహస్యాన్ని కాపాడింది!” మార్తాండుడు అన్నాడు.

“మహారాణి వారి ముందుచూపూ, మీ ముందుచూపూ, మీ పెంపకం రాజ్యానికి ఎంతో మేలు చేశాయి ఆర్యా!” వీరధర్మ అన్నాడు. “ఒక రహస్యం అడగవచ్చా?”

‘అడుగు నాయనా. ఇప్పుడు రహస్యాలు అవసరం లేదుగా!”

“మీరు బ్రాహ్మణులు. క్షత్రియులకు యోగ్యమైన, అవసరమైన విద్యలో మీ శిష్యుడిని తీర్చిదిద్దారు. అది ఎలా సాధ్యమైంది ఆర్యా?”

వీరధర్మతో పాటు తోటలో నడుస్తున్న మార్తాండుడు ఆగి, వీరధర్మ వైపు చిరునవ్వుతో చూశాడు. “వీరధర్మా, ‘ఇదం బ్రాహ్మ్యం - ఇదం క్షాత్రం!’ అన్న పురాణ పురుషుడు ఒకరు ఉన్నారు. ఆయనెవరో నీకు తెలుసా?”

“భగవాన్ పరశురామ దేవులు..”

“ఆయనను ఆదర్శంగా తీసుకున్నాను. నా తండ్రి శిక్షణలో యుద్ధ విద్యలు నేర్చుకున్నాను. ఆయన యుద్ధ రంగంలో ప్రళయ కాల ప్రచండ మార్తాండుడే! గదా, ఖడ్గ, బాణ, మల్ల యుద్ధాలలో నా తండ్రి నన్ను తీర్చిదిద్దారు. పరశురాముడే మా వంశానికి ఆరాధ్య దైవం. మా తాతగారూ, ముత్తాతగారూ ఒక చేతిలో ఖడ్గం, ఒక చేతిలో గంటం పట్టారు. ఖడ్గ విన్యాసం; కవితా విలాసం వాళ్ళకు ఇష్టమైన క్రీడలు! నేను గంటం పట్టలేదు!

క్షేత్రయోచితమైన యుద్ధ విద్యలతో బాటు నేను మన ధీరేంద్రుడికి రాజనీతి శాస్త్రంలో, ఆర్థిక శాస్త్రంలో కూడా శిక్షణ ఇచ్చాను. ఆ అంశాలలో నాకు ఆచార్య చాణక్యుడు ఆదర్శం! జీవంతకుడు సర్వనాశనం చేసి, భ్రష్టు పట్టించిన రాజ్యానికి అవసరమైన అర్హతలన్నీ ఉన్న ఒక మంచి పాలకుణ్ణి ఇచ్చానన్న తృప్తి మిగిలింది నాకు!” మార్తాండుడు ముగిస్తూ, వీరధర్మ చేతిని పట్టుకున్నాడు.

“మన అశ్వాలు రెండూ తోటలో విహరిస్తున్నాయి. మనం పర్ణశాలలో విశ్రాంతి తీసుకుందాం...రా!” అన్నాడు.

•••

జరిగిన కథ

వైశాలిక రాజ్య యోధుడు వీరధర్మ. సంపూర్ణాయుస్సు సాధించే లక్ష్యంతో అన్వేషణకు బయలుదేరతాడు. ఎన్నో కష్టాలు, అనుభవాలు చవిచూస్తూ చివరకు చిరంతనయోగిని ప్రసన్నం చేసుకుని మరణ రహస్యం గ్రహిస్తాడు. పునరాలోచనలో పడతాడు. మదగజనగరంలో సింహగాయత్రీ మంత్ర ప్రభావంతో జీవంతకుడి దుష్పరిపాలన అంతం చేస్తాడు. గిరిజ, గిరికలను దేవుడిచ్చిన సోదరీమణులుగా స్వీకరించి వారిని కొత్త రాజు ధీరేంద్రకిచ్చి వివాహం జరిపిస్తాడు. ఇంతలోనే సామంతులు ఏకమై ఆ రాజ్యంపై యుద్ధం ప్రకటిస్తారు. సైనిక బలగం లేని రాజు నిస్సహాయుడైపోవడంతో, ఉపాయం పన్ని అతడికి బాసటగా నిలిచి ఒంటరిపోరుతో శత్రువులను గెలిచి తిరిగి వారిని సామంతులుగా మారుస్తాడు వీరధర్మ.

ఆ తర్వాత....

ఇద్దరూ పర్ణశాలలో కూర్చున్నారు. పిచ్చుకలూ, చిలుకలూ యధేచ్ఛగా తిరుగుతున్నాయి. మార్తాండుడు తేనెతో కలిపిన నిమ్మరసాన్ని వీరధర్మకు ఇచ్చాడు.

“ఆర్యా...తమ ధర్మపత్నిగారు..” వీరధర్మ అన్నాడు.

“లేదు. నేను స్వీకరించలేదు. నేను బ్రహ్మచారిని” మార్తాండుడు అన్నాడు.

“అయితే మీ వంశం...”

“తామరతంపరగా, వెదురు పొదలా విస్తరిల్లుతోంది. నాకు నలుగురు సోదరులు. నలుగురూ గృహస్థులే!” మార్తాండుడు చిరునవ్వుతో అన్నాడు.

“మీ ఆశ్రమం చాలా ప్రశాంతంగా ఉంది” వీరధర్మ అన్నాడు.

మార్తాండుడు తల పంకించాడు. “నాయనా, ఒక కోరికతో నిన్నిక్కడికి తీసుకు వచ్చాను.”

“కోరికా..?!”

“ఔను. నువ్వు సుఖంగా, తీర్చగలిగిన కోరికేలే!” మార్తాండుడు చిన్నగా నవ్వాడు. “నువ్వు ఎక్కడివాడివి? ఇక్కడికి ఎందుకు వచ్చావు? సింహదేవత ప్రసన్నం నీకు ఎలా లభించింది? అందుకు నువ్వు చేసిన సాధన ఏమిటి? ధీరేంద్రుడు ఇవ్వజూపిన రాజ్యరక్ష పదవిని స్వీకరించనన్నావు. అంటే నీకు మరేదో లక్ష్యం ఉంది! అదేమిటి?”

“ఆర్యా...”

“నీ గురించి అన్నీ తెలుసుకోవాలన్న కుతూహలం నాలో కలిగింది. నీ అర్ధనగ్న శరీరానికి చింతాకంత గాయం కూడా కాకుండా రక్షించుకుంటూ నాలుగు రాజ్యాల యోధుల్ని అవలీలగా ఓడించావు. అసాధారణమైన యుద్ధ నైపుణ్యం నీది. నిన్ను కన్న తల్లిదండ్రులు

నవ్యవీక్లీ-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

ప్రథమ బహుమతి పొందిన నవల

మహాపుణ్యాత్ములు! వాళ్ళెవరు? నీకు యుద్ధ విద్యలో శిక్షణ ఇచ్చిన ఆ మహానిపుణుడూ, సాధకుడూ ఎవరు? ఇవన్నీ నాలో కుతూహ లాన్ని రేకెత్తించిన అంశాలు. నీ గురించి నువ్వు చెప్పాలి, నేను వినాలి!"

"ఆర్యా..."

"అవి రహస్యాలా, వీరధర్మా?" మార్తాం డుడు ప్రశ్నించాడు. "నీలోనే దాచుకుని ఉంటే, దాచుకునే శాశ్వతంగా ఉంచుకోవాలనుకుంటే... చెప్పవద్దు! అలాంటి నియమం వుందా?"

"నిజం చెప్పాలంటే...లేదు ఆర్యా! నా సుదీర్ఘ ప్రయాణంలో మీలాంటి ఆర్యులు నాకు దర్శనం అనుగ్రహించారు. వాళ్ళకు నా చరిత్ర పూర్తిగా విన్నవించుకున్నాను. వాళ్ళ ముందు ఏ అంశాన్నీ రహస్యంగా ఉంచుకోలేదు" వీరధర్మ అన్నాడు. తన గురించి పెద్దలకు చెప్పాలి. తప్పదు. వాళ్ళ నుండీ వినాలి. తప్పదు. ఆ 'వినడం'లో తనను గమ్యస్థానానికి చేర్చే దారి దొరుకు తుందేమో!"

"అయితే నాకు..." మార్తాండుడు చిరు నవ్వుతో అన్నాడు.

"విన్నవిస్తాను. నేను వీరతిలకం వంశానికి చెందిన వాడిని. ఈ తరంలో ఆ వంశంలో నేనొ క్కడినే పురుషుడిని. నా తల్లి హేమాంగిని. తండ్రి ధర్మవీరుడు. ఇద్దరూ అనంతకాంతిలో కలిసి

పోయారు. మా అమ్మకు తీవ్రమైన అనారోగ్యం చేసింది..." వీరధర్మ ప్రారంభించాడు.

●●●

కథనం ముగించిన వీరధర్మ అందించిన తాళపత్రాన్ని చదివి, నిశితంగా చూసి, మౌనంగా తిరిగి ఇచ్చివేశాడు మార్తాండుడు.

"అతి దారుణమైన శాపం నాయనా ఇది.." సాలోచనగా అన్నాడాయన. "ఆగ్రహం తెప్పించిన వ్యక్తిని శపించడం, శిక్షించడం సహజం; సాధారణం. భావితరాలలో జన్మించే వాళ్ళనూ శాపానికి బలి చేయడం ఘోరం!" మార్తాండుడు అన్నాడు.

"అంత ఘోరమైన శాపాన్ని ఆహ్వానించడానికి మా వీరతిలక వంశంలో ఎవరు ఏ అపరాధం చేశారో, ఎవరిలో ఆగ్రహజ్వాలను మండించారో అర్థం కావడం లేదు..."

"తెలుస్తోందిగా, నాయనా!! మూడు తరాలు... అంటే వందసంవత్సరాలు గడిచాయి. నీ ముత్తాత గారి సమయంలో ఈ శాపం మీ వంశ వృక్షం మీద వాలింది!"

"ఆ అవకాశం ఉంది..."

"శాపం పరిహరించబడాలన్న తలంపుతో నువ్వు చేస్తున్న ప్రయత్నం నాకు నచ్చింది. అయితే మరొక అసాధారణ సంకల్పం నన్ను కలవరపెడుతోంది.." మార్తాండుడు అన్నాడు.

"మృత్యుంజయత్వమా, ఆర్యా?" వీరధర్మ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు.

"ఔను! మన భారతీయ పురాణ వచనాల ద్వారా, ఏడుగురు మహనీయులు చిరంజీవులున్నట్టు వింటున్నాం! వాళ్ళందరివీ అదృశ్య రూపాలు-అవి అనంత దివ్య సాధనలో మునిగిపోయి, ఆ విధంగా సాధన-ఆనందాన్ని పొందుతూ ఉండిపోయిన తేజోరూపాలు కావచ్చు. శారీరకమైన అనుభవాలతో, మాటలతో ఆ రూపాలకు పనిలేదు. ఈ మర్త్యలోకంతో అంటే మరణం అనే మార్పుకి లోబడి జీవించే మానవులైన మనం ఉన్న ఈ లోకంతో - వాళ్ళకు పని లేదు! మరణాన్ని జయించిన మానవులుగా వాళ్ళు పొందే అనుభూతి మనకు అర్థం కాదు! మనకు సహజగుణాలైన అవసరాలైన 'ఆహార నిద్ర భయ మైథునాలు' వాళ్ళకి ఉండవు అని

వీరధర్మ పరాక్రమం, సమయస్ఫూర్తి చూసి అబ్బురపడ్డాడతడు. అతన్ని తన ఆశ్రమానికి ఆహ్వానించి మాటల్లో పెట్టాడు. తనకు ఒక కష్టం వచ్చిందనీ, దానిని పరిష్కరించాలనీ పరోక్షంగా వీరధర్మకు అర్థమయ్యేట్టు చెప్పాడు. వెంటనే బయలుదేరాలన్నాడు. వీరధర్మ అందుకు అభ్యంతరం చెప్పకుండా బయలుదేరాడా? మృత్యువును జయించాలనే అసలు లక్ష్యాన్ని అతడు విస్మరించాడా?

నా విశ్వాసం. అంటే చిరంజీవులైన తేజో మూర్తులుగా, అదృశ్య రూపులుగా ఉన్న ఆ మహా పురుషులకు ఆహారం అవసరం ఉండదు. నిద్ర ఉండదు. భయం అనేది ఉండదు. స్త్రీలతో లైంగికానుభవం ఉండదు!

అది ఒక ఛాయాజీవితం అని మనం అనుకోవచ్చు! సకల ఆనందాలనూ మించిన సర్వోత్తమ ఆనందం సాధన ఆనందం అని అనుకోవాలి. వాళ్ళు అనుక్షణమూ అనుభవించే ఆనందం ఆ మహత్తరానందమే అని నా ఆలోచన. నువ్వు కోరుకుంటోందీ ఆ మహత్తర, అలౌకిక ఆనందమే అయితే-ప్రయత్నించడం మంచిదే! ఈ సృష్టిలో అసాధ్యం ఏదీ లేదు; కష్టసాధ్యం కావచ్చు. నిన్ను మృత్యుంజయుడిగా చేయగలిగింది మృత్యుంజయుడైన మహాదేవుడు ఒక్కడే! ఆయనే మహేశ్వరుడు! ఆయన తలచుకోవాలి. నీ సంకల్పం నెరవేరాలంటే ఆయన సంకల్పించాలి; తలచుకోవాలి. భగవంతుడు తలచుకోవాలంటే, భక్తుడు తపస్సు చేయాలి! 'అసాధ్యాలన్నీ తపస్సుతో మాత్రమే సుసాధ్యాలు' అన్నాయి శాస్త్రాలు!" మార్తాండుడు తన చిన్న ఉపన్యాసం ముగించాడు.

వీరధర్మ మౌనంగా ఆయన వైపే చూస్తూ ఉండిపోయాడు. అతనికి పర్వత శిఖరం మీద చిరంతనయోగి చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి.

పర్ణశాల ద్వారం వెలుపల అడుగుల చప్పుడు. ఇద్దరూ తలలు తిప్పి చూశారు. పాతికేళ్ళ యువకుడు గుమ్మంలో నిల్చున్నాడు.

"ఆచార్య దేవులకు అభివాదం.." అంటూ నమస్కరించాడు.

"ఏమిటి నాయనా ఇలా వచ్చావు?" మార్తాండుడు అడిగాడు.

"రాజధానికి వెళ్ళి మీరు ఆశ్రమంలో ఉన్న సంగతి తెలుసుకుని, ఇలా వచ్చాను. ఒక విషయం విన్నవించాలి. అది మీరు మాత్రమే ఆలకించాలి.." యువకుడు వినయంగా అన్నాడు.

"వీరధర్మా కూర్చో. ఇప్పుడే వస్తా..." అంటూ లేచాడు మార్తాండుడు.

వీరధర్మలో ఆలోచనా తరంగాలు స్పందిస్తున్నాయి. మార్తాండ మహాశయుడు ఒక కోణం మాత్రమే వివరించాడు. మృత్యువును జయించి, అలౌకిక జీవితంలోకి ప్రవేశిస్తే ఎలా ఉంటుందో వివరించాడాయన. చిరంతన యోగి, మృత్యువును జయించి, లౌకిక జీవితంలో ఉండిపోతే ఆ అనుభవం ఎలా ఉంటుందో చెప్పాడు!

ఆ హీరోయిన్ పేరు అందుకే చెప్పలేదట!

బాపుబొమ్మ ప్రణీతకు దురదృష్టం నీడలా వెంటాడుతూనే ఉంది. చేయక చేయక చాలా రోజులకి ఒక్కసినిమా చేస్తే అందులో ఆమెకు గుర్తింపు దక్కుతుందా? లేదా అన్న అనుమానం టాలీవుడ్ జనాలకు కలుగుతోంది. ఇటీవల జరిగిన 'బ్రహ్మోత్సవం' సినిమా ఆడియో వేడుకలో మహేష్‌బాబు సమంత, కాజల్ గురించి ఒకే ఒక్క లైనులో చెప్పుకొచ్చాడు కానీ, ప్రణీత గురించి ఏమీ మాట్లాడలేదు. దానికి కారణం ప్రణీత ఆ వేడుకకు ఆలస్యంగా రావడమే అంటున్నారు సినీ జనాలు. కార్యక్రమం మొదలైన తరువాత 40 నిమిషాలు ఆలస్యంగా ప్రణీత వచ్చింది. ఆమె ఆలస్యం యూనిట్ మొత్తానికి కోపం తెప్పించింది. ఈ కారణంగానే మహేష్ ప్రణీత గురించి మాట్లాడకుండా ఉండి ఉంటాడని అంటున్నారు.

అక్కడ అలౌకికమైన సాధన ఆనందం. ఇక్కడ ఆనందాలూ, ఆవేదనలూ, అనారోగ్యాలూ కలగలుపుగా అంది వచ్చే అనుభవం! తను దేనిని ఎంచుకోవాలి? ఆలోచనల అదృశ్య దండయాత్రను తట్టుకోలేకపోతున్న వీరధర్మ లేచి, పర్ణశాలలో అటూ ఇటూ తిరగడం ప్రారంభించాడు. 'మృత్యుంజయుడుగా రూపొందవద్దు' అంటూ పరోక్షంగా చెబుతున్నారా, ఇద్దరూ? మార్తాండ మహాశయుడు మహేశ్వరుడి గురించి తపస్సును పేర్కొన్నాడే మరి? ఎవరు ఎన్ని చెప్పినా సరే-తను చేసుకున్న సంకల్పానికే కట్టుబడి ఉంటాడు! సంకల్పం సిద్ధిస్తే...భావి జీవిత విధానాన్ని అదే నిర్ణయిస్తుంది!

•••

మార్తాండుడు పర్ణశాలలోనికి తిరిగి వచ్చాడు. ఆయన నడకలో ఏదో అలసట కనిపిస్తోంది. ముఖంలో ప్రశాంతత లేదు. ఏదో ఆందోళన లీలగా గోచరిస్తోంది. దగ్గరగా వచ్చి, వీరధర్మ ముఖంలోకి చూశాడు.

“నాయనా వీరధర్మా, నువ్వు నాతో నా స్వస్థలానికి రావాలి.”

వీరధర్మ ప్రశ్నార్థకంగా చూశాడు. “మీ స్వస్థలం ఇది కాదా, ఆర్యా?”

“కాదు. భుజంగపురం. ఇక్కడినుంచీ జవనాశ్వం మీద అయితే సూర్యోదయం నుండీ సూర్యాస్తమయం దాకా ప్రయాణించవలసినంత దూరం...”

“ఆర్యా, అదోలా ఉన్నారు...మీ వాళ్ళలో ఎవరికైనా ఏదైనా ఆపద...” వీరధర్మ అన్నాడు.

“ఉన్నట్టుండి విరుచుకుపడిన ఆపద కాదు, నాయనా. వివరాలు తరువాత వివరిస్తాను. మనం తక్షణం బయలుదేరాలి.”

“ఒక మనవి. అపార్థం చేసుకోకండి. నా ప్రయాణంలో ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది. భుజంగపురంలో అలాంటి విపరీతమైన ఆలస్యం జరగదుగదా?”

మార్తాండుడు నిట్టూర్పు విడిచాడు. “అక్కడికి వెళ్ళాక చెబుతాను, నాయనా. ఒక్కటి మాత్రం చెప్పగలను. అక్కడ ఇప్పుడు యుద్ధ వాతావరణం లేదు..”

“ఆర్యా, నా లక్ష్యం ఏమిటో మీకు తెలుసు. దానిని సాధించే యత్నంలో నేను ముందుకు సాగాలి. ఆలస్యం అయితే...”

“నువ్వు ప్రయాణించాలనుకుంటున్న దిశ ఏది? దారి ఏది?” మార్తాండుడు అడ్డు తగిలాడు.

“దిశ ఉత్తరం. దారి..తెలీదు...ముందుకు సాగిందే దారి! ఇప్పటి దాకా నా ప్రస్థానం అలాగే సాగింది!” వీరధర్మ కంఠంలో నిరుత్సాహం పలికింది.

మార్తాండుడు చిరునవ్వు నవ్వాడు. “భుజంగపురం ఇక్కడికి ఉత్తరం వైపే ఉంది. నీ ప్రస్థానం నువ్వు ఉద్దేశించిన దిశ వైపే సాగుతుంది. దయచేసి నా అభ్యర్థనను కాదనకు వీరధర్మా. నిన్ను రమ్మంటున్నందుకు ఒక కారణం చెబుతాను. ఇన్నాళ్ళు మదగజ నగరంలో నీ దగ్గరగా మెలిగాకే నీ ఉనికి ఏదో ధైర్యాన్ని ఇస్తోందనిపిస్తోంది. ఏవో ధైర్య తరంగాలు నీ నుండి ప్రసరిస్తున్న భావన కలుగుతోంది!”

“ఆర్యా...”

“పొగడ్తకాదు, వీరధర్మా. ఒక అనుభూతి! ఒక సృష్టి రహస్యం చెబుతాను విను! మనిషి వేసే ప్రతీ అడుగూ అతన్ని గమ్యం వైపే తీసుకెళ్తుంది. అది ఏ దిశలో వేసేదైనా సరే! నాతో మా నగరానికి నీ ప్రయాణం 'దారి మళ్ళింపు' కాదు. కొనసాగింపు అనుకో...” అంటూ మార్తాండుడు వీరధర్మ చేతిని పట్టుకున్నాడు. “నా ఆహ్వానాన్ని అంగీకరించు నాయనా!”

“మీ మాటలు నా లక్ష్యానికి సంబంధించి, నాలో ఏదో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తున్నాయి. మీరు పెద్దలు. మీ ఆహ్వానాన్ని ఆజ్ఞగా భావిస్తున్నాను.” వీరధర్మ చిరునవ్వుతో అన్నాడు.

మార్తాండుడు చిరునవ్వు నవ్వాడు. “సంతోషం నాయనా! నా పిలుపులో స్వార్థం ఉంది. ఒక్కొక్కసారి స్వార్థంలో 'పరార్థమూ', 'పరమార్థమూ' కూడా దాగి ఉంటాయంటారు పెద్దలు. నా స్వార్థం నీకు మేలు చేయాలని ఆశిస్తున్నాను!”

“స్వార్థంలో పరార్థం; పరార్థంలో పరమార్థం - బాగుంది. కొత్తగా ఉంది. గొప్పగా ఉంది! బయలుదేరండి!” వీరధర్మ నవ్వుతూ అన్నాడు.

•••

వీరధర్మ అశ్వమూ, మార్తాండుడు అధిరోహించిన అశ్వమూ ఊహించని వేగంతో దూసుకెళ్తున్నాయి. సూర్యోదయం నుండీ, సూర్యాస్తమయం దాకా సాగాల్సిన ప్రయాణం అనుకున్న సమయానికన్నా ముందుగానే గమ్యానికి దగ్గరవుతోంది. మార్తాండుడికి వార్త తెచ్చిన యువకుడు ఎప్పుడో వెనుకబడిపోయాడు. అతనిది అంత మేలు జాతి గుర్రం కాదు.

దూరాన, ఎత్తైన ప్రదేశంలో ఆలయాల గోపురాలూ, భవంతుల పైభాగాలూ, గాలిలో యధేచ్ఛగా ఎగురుతున్న ఎర్రటి పతాకాలూ కనిపిస్తున్నాయి.

“నాయనా, గోపురాలూ, మేడల పైభాగాలూ, పతాకాలూ కనిపిస్తున్నాయి కదా! అదే భుజంగపురం...” మార్తాండుడు బిగ్గరగా అన్నాడు.

“మన ప్రయాణం వేగంగా సాగినట్టుంది!” వీరధర్మ అన్నాడు.

“నీ సువేగుడు జవనాశ్వం ధర్మా! నీ అశ్వంతో స్నేహం చేసిన నా అశ్వం దాని వేగాన్ని అందిపుచ్చుకుంది!” మార్తాండుడు అన్నాడు.

సూర్యుడు భుజంగపురం సౌధాగ్రాల వెనక అస్తమిస్తున్నాడు. ఆయన నిష్క్రమణాన్ని గమ

నవ్యవీక్లి-నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కవిత

మధ్యాహ్నం వచ్చిన వాన

ఆదివారం మధ్యాహ్నం
అన్నం పూటుగా తినేసి
ఆవులింతల చిటికెలు వేస్తున్న వేళ
కుండల్తో కుమ్మరిస్తున్నట్టు వచ్చేసింది వాన-
అరుదుగా వచ్చిన అతిథిలా
అలాటి వానని వాచ్ చెయ్యడం-
వారేవ్వా! ఏంవి డిలైటూ!!
వాన్లో తడుస్తూ కాట్ వాక్ చేస్తున్న గేదెల
నిమిలీత నేత్రాల్లో ఎన్నెన్ని డ్రీమ్సో!
కన్నులు ఇంతలుండ తెరవెవ్వరి వేడెదు భూసురేంద్ర
అనడుగుతున్నట్టు లేవూ వాటి పెద్ద పెద్ద కళ్లు?
తడుస్తున్న అమ్మాయిల పరుగుల్లో నటన భయం
చిరునవ్వుల చిద్విలాసంగా లాస్యం చెయ్యటం లేదూ?
వాళ్లకిమాత్రం ఉండదా ఏంవిటి వానలో
తడవాలని?
ప్రతి మనిషిలోనూ ఓ బఫెలో ఉందని నా నమ్మకం
లేకపోతే యింత మొండిగా ఎలా బతుక్కు
రాగలుగుతున్నాం?
వానరావడమే అరుదైపోయిన వేళల్లో-
వానవస్తే హర్షించకుండా యెలా ఉండగలం?
కురవ్వే వానా - కుండల్తో దిమ్మరిస్తున్నట్లు

తాపాల్తో మాడిపోతున్న మా బతుకులు
చల్లబరచడానికి

-ఎ.వి.రెడ్డిశాస్త్రి
సెల్:98483 75179

నించి చీకట్లు నెమ్మది నెమ్మదిగా ప్రత్యక్షమవుతున్నాయి.

మార్తాండుడు తన అశ్వం వేగాన్ని నియంత్రించాడు. సువేగుడు తన పరుగును నడకగా మార్చుకుంది.

"నగరానికి ముందు ఆదిశేషుల వారి ఆలయం ఉంది. సమీపంలో నది ఉంది. ఆ నది పేరేమిటో తెలుసా? 'భుజంగ ప్రయాతం' అంటే సర్పం నేల మీద మెలికలు తిరుగుతూ ప్రయాణం చేసినట్టు, వయ్యారాలూ పోతూ మెలికలు తిరుగుతూ ప్రవహించేది అని అర్థం!"

"అయితే ఆ నది చూడముచ్చటగా ఉంటుంది, ఆర్యా!" వీరధర్మ అన్నాడు.

"చూస్తావుగా! అన్నట్టు నదిలో స్నానం చేశాక, ఆదిశేష దేవుడిని దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో నిద్రించాలి మనం..?" మార్తాండుడు అన్నాడు.

"ఆలయంలో నిద్రా! దేనికి?" వీరధర్మ ప్రశ్నించాడు.

"ఈ ప్రాంతానికి చెందని పరదేశీయులు ఎవరైనా సరే, తప్పనిసరిగా పాటించాల్సిన నియమం అది. ఒక ఆచారం. అది ఆదిశేషుడి ఆదేశం అని ప్రతీతి. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న విశ్వాసం!"

"అలాగే చేద్దాం. ఆర్యా, నదిని సమీపిస్తున్నట్టున్నాం. చుట్టూ ప్రశాంతంగా ఉంది. కాసేపు నడుద్దాం" అంటూ వీరధర్మ గుర్రం దిగాడు.

మార్తాండుడు కూడా గుర్రం దిగి నడక ప్రారంభించాడు. కాసేపట్లో వంపులు తిరిగి, స్వచ్ఛంగా ప్రవహిస్తున్న నది ప్రత్యక్షమైంది.

"నమస్తే దేవదేవేశ!
నమస్తే ధరణీధర!
నమస్తే సర్వనాగేంద్ర!
ఆదిశేష నమోస్తుతే!"

ఆలయ అంతర్భాగంలో ఆదిశేషుడి శిలా విగ్రహం కనిపించగానే గొంతెత్తి స్తోత్రం చేశాడు మార్తాండుడు. చేతులు జోడించిన వీరధర్మ తల పైకెత్తి, బ్రహ్మాండమైన పరిమాణంలో ఉన్న శేషదేవుడి విగ్రహాన్ని చూస్తూ ఉండిపోయాడు.



తెల్లటి రాతితో చెక్కిన ఎత్తైన మూర్తి. చుట్టలుగా చుట్టుకున్న శరీరం మీద నుండీ ఎత్తుగా, వెడల్పుగా విచ్చుకున్న పడగ!

"విగ్రహం ఎత్తు నూట ఎనిమిది అడుగులు. ఇంత బృహత్ ప్రతిమ భారత దేశంలో మరెక్కడా లేదు!" మార్తాండుడు అన్నాడు.

"ఆలయంలో దీపాలు వెలిగించలేదు; గమనించావా?"

"ఔను...దీపస్థంభాలూ, ప్రమిదలూ, జ్యోతులూ... లేవు.." వీరధర్మ పరిశీలనగా చూస్తూ అన్నాడు.

"అయినా, ఆలయంలో కాంతి తాండవిస్తోంది! ఆ కాంతి ఎక్కడిదో తెలుసా?" మార్తాండుడు అన్నాడు. "ఆదిశేషుడి మహా శీర్షం మీద నవరత్నాలు ఉంటాయని విన్నావా? ప్రతిష్ఠ జరిగిన పావన ముహూర్తాన ఆదిశేషుడు స్వయంగా విచ్చేసి, తన పడగ మీద ఉన్న నవరత్నాల కాంతిని విగ్రహ శీర్షం మీద నిక్షిప్తం చేశాడని ప్రతీతి. స్థల పురాణం చెబుతున్న మహాద్భుతం అది. సూర్యాస్తమయం కాగానే ఆ అప్రాకృతమైన 'అనంత' కాంతి ఆలయాన్ని ఆవరిస్తుంది!"

"అద్భుతం!" వీరధర్మ అన్నాడు. "ఆర్యా, చుట్ట చుట్టిన శరీరభాగం మీద, పడగ అడుగుభాగాన శ్వేత వర్ణంలో ఒక సర్పం కదులుతోంది! అది..."

"కనిపించిందా నాయనా, నీకు!" మార్తాండుడు ఉద్రేకంతో, వణికే కంఠంతో అన్నాడు. "అదృష్టవంతులకు, ఆదిశేష భగవానుడి అనుగ్రహం లభించిన వాళ్ళకు సాక్షాత్కరించే చల ప్రతిమ నాయనా అది! శిలా విగ్రహంగా ఉన్న అర్చ్యామూర్తి 'అచల మూర్తి' అంటే - చలనం లేని ప్రతిమ. నీకు కనిపిస్తున్న శ్వేత సర్పం చల ప్రతిమ- అంటే చలనం కలిగిన ప్రతిమ! నీ జీవితం ధన్యం! నీ జన్మ సార్థకం!"

"ఓం ఆదిశేషాయనమః!" వీరధర్మ అప్రయత్నంగా తనలోంచీ పుట్టుకొచ్చిన ఆదిశేష అష్టాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఉండిపోయాడు.

"ఇంత వరకూ ఆదిశేష దేవుడి చల ప్రతిమ దర్శనానికి ఈ మార్తాండుడు నోచుకోలేదు నాయనా!" మార్తాండుడు అన్నాడు. "నీది మహత్తరమైన అదృష్టం!"

●●●

"వీరధర్మా, భుజంగ పురికి అటు వైపునున్న భుజంగ ప్రయాత నదికి అవలి గట్టున ఉన్న 'విప్ర విదిశ' అనే అగ్రహారానికి వెళ్ళాలి. నా జన్మ స్థలమూ, మన గమ్యమూ అదే!" ఉదయం స్నానాదికాలు ముగించి, ఆదిశేషుడి ఆలయం నుండీ బయలుదేరే ముందు, అన్నాడు మార్తాండుడు.

"ఆర్యా, మీకు వర్తమానం అందజేసిన యువకుడు.."

"రాత్రే విప్రవిదిశకు చేరుకుని ఉంటాడు. మన ఆగమన వార్తను అందజేసి ఉంటాడు" మార్తాండుడు అశ్వాన్ని అధిరోహిస్తూ అన్నాడు.

నగర ముఖ ద్వారాన్ని దాటి అశ్వాలు రెండూ భుజంగపురం ప్రధానవీధిలోకి ప్రవేశించాయి. వీధిలో తారసిల్లిన పౌరులందరూ మార్తాండుడికి నమస్కారాలు చేస్తూనే ఉన్నారు. కొందరు తారసిల్లగానే గుర్రాన్ని ఆపి, ఆప్యాయంగా పలకరిస్తున్నాడాయన...

భుజంగపుర ప్రాకారాన్ని దాటి, కందకంలా ప్రవహిస్తున్న భుజంగప్రయాత నదిని సమీపించారు. నది మీద ఉన్న సన్నటి రాతి వంతెన నగరాన్నీ, అగ్రహారాన్నీ కలుపుతున్న శిలాహస్తంలా ఉంది. వంతెన దాటగానే మార్తాండుడు అశ్వాన్ని దిగేశాడు. వీరధర్మ అతన్ని అనుసరించాడు. ఇళ్ళ అరుగుల మీద కూర్చున్న విద్యార్థులు బిగ్గరగా, స్పష్టంగా వేద మంత్రాలు వల్లె వేస్తున్నారు, గురువుల పర్యవేక్షణలో...

మార్తాండుడిని చూడగానే చాలా మంది బ్రాహ్మణులు ఆయన్ను చుట్టుముట్టేశారు. క్షేమ సమాచారాల వివరాలతో ఉక్కిరిబిక్కిరి చేసేశారు.

"నాయనా మార్తాండా, మదగజనగరంలో నరరూప రాక్షస పాలన అంతమైందట కద! శిష్యుడిని రాజుని చేశావట కదా!" ఒక వృద్ధ బ్రాహ్మణుడు అన్నాడు.

"ఆ ఘనత నాది కాదు ఆచార్యా. ఇదిగో యీ వీరకిశోరానిది! నామధేయం వీరధర్మ! ధర్మం తప్పని వీరుడు!" మార్తాండుడు వీరధర్మను పరిచయం చేస్తూ అన్నాడు.

"ఈ యువకిశోరం పరాక్రమం గురించీ ఆ నోటా యీ నోటా విన్నాం!" వృద్ధ విప్రుడు అన్నాడు.

"చతురాననాచార్యులు మీ కోసం ఎదురు చూస్తున్నారు!" ఒక విప్రుడు మార్తాండుడిని హెచ్చరించాడు.

అగ్రహారంలోని ఆప్తులను పలకరిస్తూ, వాళ్ళకీ, వీళ్ళకీ వీరధర్మను పరిచయం చేస్తూ చకచకా నడవసాగాడు మార్తాండుడు. రంగవల్లులతో అందంగా, శుభ్రంగా ఉన్న వీధిని మెప్పుగా చూస్తూ, అతన్ని అనుసరించాడు వీరధర్మ. గుర్రాల గిట్టల ధ్వని లయబద్ధంగా వాళ్ళను అనుసరిస్తోంది.

(ఇంకా వుంది)

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో సోరియాసిస్ సమస్యకు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
Founder Chairman
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

ప్రపంచ జనాభాలో 'సోరియాసిస్ వ్యాధి ప్రాబల్యం నేడు 3% వరకు ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. సోరియాసిస్ వ్యాధి రోగి మరణానికి దారి తీయదు కానీ సోరియాసిస్‌కు గురైన రోగి సంవత్సరాల తరబడి ఈ జబ్బుతో బాధ పడటం వలన ఇది సామాజిక రుగ్మతకు, మానసిక అశాంతికి దారి తీస్తుంది. చాలామంది చర్మరోగులు సోరియాసిస్‌ను ఒక సాధారణ చర్మవ్యాధిగానే భావిస్తారు. కానీ ఇది మన శరీరంలో ఉండే రోగనిరోధక వ్యవస్థ వికటించడం వలన వచ్చే చర్మవ్యాధి అన్న సంగతి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ జబ్బును కేవలం పై పూతలతో పూర్తిగా నయం చేయలేము.

సోరియాసిస్ అనేది దీర్ఘకాలికంగా కొనసాగే ఆటోఇమ్యూన్ వ్యాధి. అనగా మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ఒక్కోసారి పొరబడి చర్మకణాలపై దాడి చేయడం వలన జరిగే పరిణామాల వల్లనే 'సోరియాసిస్' వస్తుంది. ఇది ఒకరి నుండి ఒకరికి వ్యాపించే అంటువ్యాధి కాదు. ఈ వ్యాధి ఏ వయసు వారికైనా వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా మన చర్మం రెండు పొరలతో నిర్మితమై ఉంటుంది. బయటి పొరను ఎపిడెర్మిస్ అని, లోపలి పొరను డెర్మిస్ అని అంటారు. సుమారు నెలరోజులకు ఒకసారి డెర్మిస్‌లో తయారైన కొత్తకణాలు ఎపిడెర్మిస్‌లోకి చేరుకుంటాయి. కానీ సోరియాసిస్ వ్యాధిలో కణాలు తయారయ్యే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. తయారైన కొత్తకణాలు చర్మం పై భాగానికి ఎప్పటికప్పుడు వచ్చేస్తుంటాయి. ఈ ప్రక్రియలో అధికంగా వచ్చేసిన కణాలు పేరుకుపోయి బిళ్ళల మాదిరిగా తయారవుతాయి. ఇవి చూడటానికి వెండిరంగు పొలుసుల వలే కనిపిస్తాయి. సోరియాసిస్ వ్యాధి ఎక్కువగా మోచేతులు, మోకాళ్ళు, తల, వీపు, అరిచేతులు, అరికాళ్ళు, ఉదరంపై ప్రభావాన్ని చూపిస్తుంది. సోరియాసిస్‌తో బాధ పడుతున్న 15 శాతం మందిలో ఆర్థరైటిస్ లక్షణాలు కూడా కనిపిస్తాయి. దీనినే 'సోరియాటిక్ ఆర్థరైటిస్' అని అంటారు.

కారణాలు: జన్యుపరమైన కారణాల వలన లేదా మానసిక ఒత్తిడి వలన గానీ ఈ వ్యాధి రావచ్చునన్న విషయం అనుభవపూర్వకంగా అంగీకరించబడింది. శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో ఏర్పడిన అసమతుల్యతల కారణంగా కూడా ఈ వ్యాధి రావచ్చు మరియు దీర్ఘకాలికంగా కొన్ని రకాల మందులు ఎక్కువగా వాడటం కూడా సోరియాసిస్‌కు కారణం కావచ్చు.

లక్షణాలు: చర్మం ఎర్రబడటం, సాధారణం నుండి తీవ్రమైన దురద, చర్మం పై పొర వెండిరంగు పొలుసులుగా ఊడిపోవడం, సోరియాసిస్ తలలో ఉన్నప్పుడు పొలుసులు రాలడంతోబాటు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారినప్పుడు చర్మంపై పగుళ్ళు ఏర్పడటంతో పాటు రక్తస్రావం అవుతుంది. సోరియాసిస్ గోళ్ళను ప్రభావితం చేయటం జరిగితే అవి పెళుసుబారి దృఢత్వాన్ని కోల్పోయి త్వరగా విరిగిపోతాయి. ఈ వ్యాధి తీవ్రంగా ఉన్నప్పుడు కీళ్ళు ప్రభావితమై, తద్వారా కీళ్ళ నొప్పులు మొదలవుతాయి.

నిర్ధారణ పరీక్షలు: సిబిపి, ఈఎస్ఆర్, స్కిన్ బయాప్సీ మరియు సోరియాసిస్ కీళ్ళను ప్రభావితం చేసినప్పుడు ఎక్స్‌రే మొ॥ పరీక్షలు చేయించాలి. సాధారణంగా అనుభవజ్ఞులైన డాక్టర్లు రోగి చర్మ లక్షణాలను నిశితంగా పరిశీలించిన మీదట రోగనిర్ధారణ చేస్తారు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: చాలా మంది సోరియాసిస్ రోగులు ఆతృతతో వైద్యులను, వైద్యవిధానాలను త్వరితకాలంలో మార్చేస్తూ ఉంటారు. ఇది సరైన పద్ధతి కాదు. సోరియాసిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి క్రమం తప్పకుండా కొంత కాలం పాటు వైద్యం తీసుకుంటేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ సిమిలిమం విధానం ద్వారా సోరియాసిస్ రోగి వ్యక్తిత్వాన్ని పరిగణనలోకి తీసుకుని, తద్వారా వికటించిన అతని రోగనిరోధక వ్యవస్థను సరిచేసి ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా సోరియాసిస్‌ను సంపూర్ణంగా నయం చేయవచ్చు.

నా పేరు రమేష్. Patient ID. KKPUA96. నేను గత కొన్నేళ్ళుగా సోరియాసిస్ వ్యాధితో బాధ పడుతున్నాను. ఈ సమస్యకు గాను అల్లోపతి, ఆయుర్వేదం... ఇలా రకరకాల పద్ధతుల్లో చికిత్స తీసుకున్నా కూడా ఎలాంటి మార్పు రాలేదు. నా వ్యాధిని చూసి నా స్నేహితుడొకరు హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌ను సంప్రదించమని సలహా ఇచ్చాడు. మర్నాడు T.V ప్రకటన చూసి, వెంటనే హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వైద్యులను సంప్రదించాను. వారు నా సోరియాసిస్ వ్యాధికి 2-3 సం॥ల చికిత్స తీసుకోవాలని సూచించారు. వారి సూచన మేరకు కాన్స్‌టిట్యూషనల్ మందులు వాడిన 6 నుండి 8 నెలల లోపునే నా ఒంటి మీద ఉన్న సోరియాసిస్ మచ్చలు 95% వరకు తగ్గిపోయాయి. శీతాకాలమైనప్పటికీ వ్యాధి తీవ్రత ఎక్కువ కాకుండా నా వ్యాధి త్వరగా నయమైంది. ఇన్ని సం॥లుగా ఎవ్వరూ ఇవ్వలేని చికిత్స నాకు హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వద్ద లభించినందుకు చాలా సంతోషంగా ఉంది. నా సోరియాసిస్ సమస్య పరిష్కరించినందుకు గాను హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌కు నా ధన్యవాదములు.

ఉచిత కన్సల్టేషన్ **955 000 1188 / 99**

www.homeocare.in

మే 25వ తేదీ వైన్ డే సందర్భంగా...

వైన్ అంటే డివైన్ లాంటిది...!

వైన్ అంటే డివైన్ లాంటిది
ఎంత తాగితే అంత బలం
అంటాడు బ్రహ్మానందం ఒక సినిమాలో! ఆ పాత్ర తెలియక చెప్పిందో, అమాయకంగా చెప్పిందో, తను రోజూచేసే పనినే అలా చెప్పిందోగానీ వైన్ మాత్రం ఒక రకంగా అలాంటిదే అంటున్నారిప్పుడు!! మరీ అంత ఆశ్చర్యపోకండి. వాళ్ళంటే అనుండొచ్చుగానీ దేనికైనా పరిమితులుంటాయిగా మరి! ఆ డివైన్ కమామీషేంటో చదవండి.

మందుబాబులం మేము మందుబాబులం..
మందుకొడితె మాకు మేమే మహారాజులం..
అంటూ మందుతాగి చిందేసినా...

మద్య నిషేధం అని బోర్డులు పెట్టినా ప్రభుత్వానికి వచ్చే లాభాల చిట్టాలో మందుబాబుళ్ళ ద్వారా వచ్చే లాభాలే ఎక్కువ. బాధ, నిస్పృహలో ఉన్నప్పుడో, సంతోషంతో మనసు తైతక్కలాడినప్పుడో చాలా మంది పార్టీ చేసుకోవడానికి కావాల్సింది మందే! ఈ మందులో వైన్ అనేది ఒక రకం. ఈ

వైన్ అతిగా తాగడంవల్ల అనర్థాలున్నప్పటికీ మితంగా తాగితే దానివల్ల లభించే ప్రయోజనాలూ లేకపోలేదు. అందుకేనేమో వైన్‌కు ఉన్న ప్రాధాన్యం గుర్తించే కాబోలు యేటా మే 25వ తేదీని వైన్ డేగా పాటిస్తారట! ఈ సందర్భంగా వైన్ తాగడం వల్ల వచ్చే లాభనష్టాలేంటో తెలుసుకుందాం పదండి!

గ్లాసు రెడ్‌వైన్ తాగితే..

గంటసేపు వ్యాయామం చేయడం వల్ల శరీరానికి లభించేశక్తిని ఒక్క గ్లాస్ రెడ్‌వైన్ తీసుకోవడం వల్ల పొందవచ్చునని ఇటీవలి పరిశోధనలో వెల్లడైంది! కెనడాలోని ఆల్బెర్టా యూనివర్సిటీకి చెందిన జాసన్ డైక్ బృందం దీనిపై అధ్యయనం చేసి ఆశ్చర్యకరమైన ఫలితాలు వెల్లడించింది. ద్రాక్షలో ఉండే రెజ్వరాట్రోల్ అనే యాంటీ ఆక్సిడెంట్‌ను రెడ్‌వైన్‌లో గుర్తించిన డైక్ అండ్ కో అది హృదయ, కండర సంబంధ కార్యకలాపాలను మెరుగు పరుస్తుందని పరిశోధనల్లో తేలింది. తద్వారా గ్లాసు రెడ్‌వైన్‌తో లభించే శక్తి గంటపాటు ఎక్సర్‌సైజులు చేస్తే ఉత్పన్నమయ్యే శక్తితో సమానమని ఈ పరి శోధకులు తేల్చి చెప్పేశారు!

మతిమరుపు ఉంటే..

మతిమరుపు, మాటలు అర్థంకాకపోవడం, ఆహారం తీసుకోకపోవడం వంటి లక్షణాలతో బాధపడే వారికి రెడ్‌వైన్ ద్రాక్ష, చాక్లెట్లు తగు మోతాదులో తినిపిస్తే ఉపశమనం ఉంటుందని తేలింది. మతిమరుపు నివారణకు వాడే ఔషధాలవల్ల శరీర బరువు పెరగడమే కాకుండా కడుపు ఉబ్బరం, తరచూ విరేచనాలు వంటి దుష్ప్రభావాలు ఉంటాయని లండన్‌కు చెందిన ఆర్.స్కాట్ ట్యూనర్ బృందం తన పరిశోధనలో పేర్కొంది. ఈ ఔషధాల బదులు రెడ్‌వైన్, మతిమరుపు విరుగుడుకు భేషుగ్గా పని కొస్తుందట. ఏ మనిషికైనా రక్తంలోని ఎబెటా 40 అనే బయోమార్కర్ వల్ల మతిమరుపు సంభవిస్తుంది. దీని నివారణకు రెడ్‌వైన్ తాగితే మంచి దట! రెడ్‌వైన్, డార్క్ చాక్లెట్లలో ఉండే రెజ్వరాట్రోల్ అనే పదార్థం రోగి శరీరానికి ప్రతి రోజు అందేలా చేస్తే దీర్ఘకాలంలో ఆ రెజ్వరాట్రోల్ రక్తంలో ఉండే ఈ బయోమార్కర్‌ను బలహీన పరిచి, మెదడుకు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుందని పరిశోధనలో వెల్లడైంది.

ఎర్రద్రాక్ష వైన్‌తో యవ్వనం

నిత్య యవ్వనం కోరుకునే వారికి లండన్ పరిశోధకులు శుభవార్త చెబుతున్నారు. వైన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వయోభారాన్ని అడ్డుకుంటాయి! ఈ యాంటీఆక్సిడెంట్స్ మనిషిని యవ్వనంగా ఉంచుతాయి. ఎర్రద్రాక్షతో తయారయ్యే మద్యంలో యవ్వనాన్ని జ్వలింపజేసే కారకాలున్నాయట. ఎర్రద్రాక్షల్లో ఉండే రెజ్వరాట్రోల్ అనే పదార్థం అందుకు తోడ్పడుతుందట. ఒక గ్లాసు ఎర్రద్రాక్ష వైన్ రోజూ తాగితే అది నవయవ్వనంగా ఉండేందుకు దోహదపడుతుందని అంటున్నారు. ఇంకా దీనిపై

పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ పరిశోధనలు పూర్తిస్థాయిలో విజయవంతమైతే ఇక ఈ వైన్ అమ్మకాలు ఎడాపెడా జోరందుకుంటాయి.

వైన్ సేవనం ఆరోగ్యకరం!

ఎర్రద్రాక్షతో తయారయ్యే మద్యం గుండెకు మంచిది, జీవితకాలాన్ని కూడా పొడిగిస్తుంది. అంతే కాదండోయ్ అందులో ఉండే రెజ్వెరాట్రోల్ అనే పదార్థం క్యాన్సర్ వ్యతిరేక కారకంగా పనిచేస్తుంది. రెడ్‌వైన్ కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది, దానివల్ల ఊబకాయ సమస్య ఉండదు. రక్తపోటు సాధారణ స్థాయిలో ఉండేలా చేస్తుంది. రక్తపోటును తగ్గిస్తుంది, మిగతా ఆల్కహాల్ డ్రింక్స్ అన్నింటిలోకెల్లా చక్కెర మోతాదు కూడా ఇందులో తక్కువే. ఇది బీర్ కన్నా కూడా లైటర్ ఛాయిస్.

వైన్‌తో సౌందర్యం

సౌందర్యానికి వైన్ అద్భుతంగా ఉపయోగపడుతుంది. రెడ్‌వైన్‌లో ఉండే స్ట్రాంగ్ యాంటీ ఆక్సిడెంట్స్ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్స్, ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్స్‌తో అందమైన చర్మ సౌందర్యాన్ని అందిస్తుంది. ప్రతి రోజూ వైన్ తాగితే సూర్యరశ్మి కారణంగా కలిగే చర్మ వ్యాధులను దూరం చేసుకోవచ్చు. సూర్య కాంతి ప్రభావంతో మానవ శరీరంపై ఉండే కణజాలాలు ఆహుతి అవుతుంటాయని అయితే వైన్ తయారీలో ఉపయోగించే ద్రాక్షపళ్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ అనే రసాయనం కణాలు విధ్వంసం కాకుండా కాపాడుతుందని తేలింది. సోలార్ రేడియేషన్ ప్రభావాన్ని శరీరంపై పడకుండా నిరోధించగలిగే రసాయనాలు కలిగి ఉండటమే కాకుండా చర్మ సంరక్షిణిగా ఉండే క్రీములకు సహాయ కారకాలుగా వైన్ పనిచేస్తున్నట్లు పరిశోధనలో తేలింది.

అతి ఎప్పుడూ ప్రమాదకరమే

రెడ్‌వైన్ అనగానే ఆరోగ్యానికి మంచిదనుకునే వారే ఎక్కువ. అది నిజమే కానీ రెడ్‌వైన్ కూడా పరిమితంగానే తీసుకోవాలంటున్నారు అధ్యయనవేత్తలు. దీన్ని రెడ్, పర్పుల్ రంగుల్లో ఉండే ద్రాక్షపళ్ల నుంచి తయారు చేస్తారు. ఈ వైన్‌తో మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. వివిధ రకాల పరిశీలనలు చెబుతున్నదేంటంటే రెడ్‌వైన్‌తో సహా అన్ని రకాల ఆల్కహాల్ డ్రింకులు పరిమితంగా తాగితేనే గుండెకు మంచిది. రెండు లేదా మూడు డ్రింకులకు మించి తాగకూడదు. అలాగే రకరకాల వైన్‌లలో ఉండే పోలిఫెనాల్ కంటెంట్ ఒకే తీరులో ఉండదు. ఏ రకమైన ద్రాక్షపళ్లతో ఆ వైన్ తయారు చేశారన్నదాని బట్టి వాటి పరిమాణం వైన్లో ఉంటుంది. కాబట్టి ప్రతి వైన్ మీకు కావల్సినన్ని ఆరోగ్యకరమైన యాంటాక్సిడెంట్లు ఇస్తాయనుకుంటే పొరబడ్డారన్న మాటే. ఏవైన్ అయినా మగవాళ్లయితే రెండు డ్రింకుల (ఎనిమిది ఔన్సులు)లకు మించి తాగకూడదు. ఇక ఆడవాళ్లయితే రోజుకు ఒక డ్రింక్ (నాలుగు ఔన్సులు) తీసుకోవాలి. దీనికి మించి తీసుకుంటే హృద్రోగ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అధిక రక్తపోటు తలెత్తవచ్చు, స్ట్రోక్ రావచ్చు. ఆల్కహాల్ ఎక్కువ తీసుకోవడం వల్ల కాలేయం జబ్బు, బహిష్టు సమస్యలు, కండరాలు, నరాలు తెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా లేకపోలేదు.



మెరిసే చర్మం కోసం

వైన్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ (రెజ్వెరాట్రోల్)తో సహా పోలిఫెనోల్స్ అధికంగా ఉంటాయి. అందుకే చర్మ సంరక్షణకు వైన్ ఉపయోగిస్తారు. వైన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చాలా శక్తిమంతమైనవిగా పనిచేసి ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పనిచేసి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మొటిమలను నియంత్రిస్తుంది. రెజ్వెరాట్రోల్‌తో సహా పోలిఫెనోల్స్ చర్మం మీద ఏర్పడే మంటను తగ్గిస్తుంది. అంతేకాదు ఇది మొటిమలకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్ డ్యామేజ్‌ను అరికట్టడానికి వ్యతిరేకంగా పోరాడుతుంది. మొటిమలు లేని చర్మ సౌందర్యాన్ని అందిస్తుంది. డ్రై రెడ్‌వైన్‌ను చర్మంపై నేరుగా ఉపయోగించవచ్చు. ఇది చర్మానికి మంచి టోనింగ్‌గా మృదువైన చర్మ సౌందర్యాన్ని అందిస్తుంది. అలాగే ముఖం మీద మొటిమల తాలూకు రంధ్రాలను తొలగిస్తుంది.

ఎందులో ఎంతెంత ఆల్కహాల్?

పార్టీ అంటే పీకల్లోతు తాగేయడం కాదు ఎందులో ఎంత ఆల్కహాల్ ఉంటుంది? ఏ వైన్ మంచిది? అనే విషయాలు కూడా తెలుసుకోవాలి. మరి ఎందులో ఏముందో తెలుసుకోండి.

వైన్

రెడ్ వైన్‌లో 14 శాతం ఆల్కహాల్ ఉంటే, వైట్ వైన్‌లో 12 శాతం ఉంటుంది. ఒక గ్లాస్ రెడ్‌వైన్‌లో 150 క్యాలరీలు, వైట్‌వైన్‌లో 120 క్యాలరీల శక్తి ఉంటుంది. వైన్‌లో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. రెడ్‌వైన్‌లో ఫెనొలిక్ యాసిడ్లు, పోలీఫెనాల్స్ ఎక్కువగా ఉంటాయి.

బీర్

బీర్‌లో ఆల్కహాల్ 3 నుంచి 8 శాతం వరకు ఉంటుంది. క్యాలరీస్ ఎక్కువగా ఉంటాయి. లైట్ బీర్ల కంటే స్ట్రాంగ్ బీర్లలో మరిన్ని ఎక్కువ క్యాలరీస్ ఉంటాయి. ఒకగ్లాస్ బీర్‌లో 150 క్యాలరీలు ఉంటాయి. అదే లైట్ బీర్‌లో 100 క్యాలరీలు ఉంటాయి. ఒక గ్లాసు స్ట్రాంగ్ బీర్‌లో 13 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటే లైట్ బీర్‌లో ఏడు గ్రాములు మాత్రమే ఉంటాయి.

వైన్‌తో స్నానం

స్నానం దేనితో చేస్తారు? ఏంటీ! ఆ మాత్రం తెలియదా? అనుకుంటున్నారా? నీళ్లతోనే కదా చేస్తాం. మహా అయితే పాలతో కూడా చేస్తాం. అంతకు మించి స్నానం వేటితో చేస్తారు అనుకుంటున్నారా అక్కడే పప్పులో కాలేశారు. డబ్బులుండాలే కాని వైన్‌తో కూడా స్నానం చేయవచ్చు. తాగడానికే కాదు స్నానం చేయడానికి కూడా వైన్ ఉపయోగిస్తున్నారు జర్మనీ వాసులు. వైన్‌తో నింపిన స్విమ్మింగ్ పూల్స్‌లో సేద తీరుతూ అప్పుడప్పుడు లోపలికి కూడా పంపిస్తున్నారు. ఇలా వైన్ బాత్ చేయడం వల్ల చర్మం కాంతివంతమవడమే కాకుండా మృత కణాలు తొలగిపోతాయట. అంతేకాదు రెడ్‌వైన్‌తో తల స్నానం చేయడంవల్ల వెంట్రుకలు బలంగా, సిల్కీగా ఉంటాయని చుండ్రు కూడా పోతుందని చెబుతున్నారు.

కాక్‌టైల్స్

కాక్‌టైల్ అంటే మిక్స్‌డ్ ఆల్కహాల్. ఇందులో ఆల్కహాల్ పర్సెంటేజ్ బీర్, వైన్‌ల కన్నా ఎక్కువగానే ఉంటుంది. ఇందులో కలిపే రమ్ము, ఐస్‌ను బట్టి క్యాలరీలు మారుతుంటాయి. ఒక గ్లాస్ రెగ్యులర్ మార్గరీటాలో 370 క్యాలరీలు, పినా కొలడాలో 430 క్యాలరీలు, బ్లడీ మ్యారీలో 127 క్యాలరీలుంటాయి.

హార్డ్ లిక్కర్

ఇందులో ఆల్కహాల్ చాలా ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. 30 ఎంఎల్ వోడ్కాలో 70 క్యాలరీలు, టెకీలా, బోర్బన్, ఐరిష్ విస్కీల్లో 69 క్యాలరీలు, జిన్‌లో 65 క్యాలరీలు ఉంటాయి.

షాట్స్

షాట్స్ అనేవి కూడా హార్డ్ లిక్కర్‌ల లాంటివే. వీటిల్లో కూడా ఆల్కహాల్ శాతం ఎక్కువగానే ఉంటుంది. ఒక షాట్ టకీలాలో 97 క్యాలరీలుంటాయి. ఐదు షాట్ల టకీలా తీసుకుంటే 485 క్యాలరీలు ఉంటుందన్నమాట. అంటే ఇది మూడు గ్లాసుల బీరు. ఆరుగ్లాసుల రెడ్‌వైన్‌తో సమానం. 60 ఎమ్ఎల్ విస్కీ, వోడ్కా షాట్‌లో 145 క్యాలరీల ఆల్కహాల్ ఉంటుంది.

- సంతోషిలక్ష్మి

తలమీద ఉన్న గడ్డిమోపును వరండాలో దించి తలమీద ఉంచుకున్న గుడ్డను తీసి ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ అలసటగా ఇంట్లోకి అడుగు పెట్టింది రమణి.

అత్తమ్మ లోపలెక్కడో ఉన్నట్టుంది. కూతురు, మూడేళ్ళ లలిత వెల్లకిలా పడుకుని చూరువైపు చూస్తూ తనలోతానే ఏవో మాట్లాడుకుంటూ నవ్వుకుంటూ ఆడుకుంటోంది. పక్కనే పలక, బలపం ఉన్నాయి. కాసేపలా చూసి చటుక్కున లేచి కూర్చుని ఏదో రాసి మళ్ళీ పడుకుని చూరువంక చూస్తూ, ఏదో ఆలోచిస్తూ, ఏవేవో విన్యాసాలు చేస్తున్న కూతురువంక ఆప్యాయంగా చూసింది రమణి. అందంగా, అమాయకంగా, ఈ ప్రపంచం గురించి అసలేమీ పట్టనట్టుగా ఆడుకుంటూ ఉంది. ఏ బాదరబందీ లేని ఈ చిరుప్రాయం ఎంతో అందమైనది, మరెంతో విలువైనదని ఆ వయసులో ఎవరికీ తెలియదు. తెలుసుకోలేరు కూడా. ఆ వయసు దాటాకే దాని విలువ తెలుస్తుంది.

ఐదో తరగతి దాకా చదువుకున్న రమణి పరిస్థితుల కారణంగా ఆపైన చదవలేక పోయింది. తమ ఊళ్ళో కేవలం ప్రాథమిక విద్య మాత్రమే లభించింది. సెకండరీ విద్య కోసం పక్కనున్న పల్లెకు వెళ్ళాల్సి రావడంతో చదువు అక్కడితో ఆగిపోయింది. ఆడపిల్ల ఐదు మైళ్ళ దూరం నడిచి వెళ్ళి రావడం అయ్యేపని కాదని ఆమె తల్లిదండ్రులు బడి మానిపించేశారు. ఆ తరువాత ఐదారేళ్ళకు పెళ్ళిచేసి ఈ ఊరికి పంపేశారు. తనకెలాగూ చదువు అబ్బలేదు. కనీసం తాను చదువుకున్నంతవరకైనా తన కూతురు నేర్చుకోవాలని ఆ వయసులోనే అమ్మాయిచేత పలక, బలపం పట్టించింది. ఆ పల్లెలో ఉండేది ఒకే ఒక చిన్న బడి. అందులో తరగతికి పదిమంది లెక్కన సుమారు అరవై మంది పిల్లలు.

స్ఫూర్తి

ఎస్. ఘటికాచలరావు

ముగ్గురు అయ్యావార్లు. సాధారణంగా పల్లెల్లో ఐదో ఏటనే బడికి పంపిస్తారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేందుకు అదే కనీస వయసు. అందువల్ల ప్రస్తుతం తన కూతురును బడికి పంపే వీలు కూడా లేదు. అలాగని తాను పని చేసే చోటుకు తీసుకెళ్ళలేదు.

తన భర్త సంపాదన వల్ల కుటుంబం గడవదు. ఆ చిన్న పల్లెటూళ్ళో తానుగా మరేదైనా పని కల్పించుకుని చేద్దామన్న ఉద్దేశంతో ఊళ్ళోని కొంతమంది మోతుబరి రైతులకున్న పశువుల కొట్టాల్లోకి గడ్డి జేరేసే పని ఎంచుకుంది. పక్కనే ఉన్న అడవిలోకెళ్ళి గడ్డి కోసుకు వస్తుంది. మోపుకు పది రూపాయలు లెక్కన అమ్ముతుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కోస్తే ఓ పది మోపులవుతాయి సుమారుగా. భర్త వ్యవసాయ కూలీ. తను కూడా సూర్యోదయానికి ముందు వెళ్తే పొద్దు వాలాకే వస్తాడు ఇంటికి.

వంటింట్లోకెళ్ళి ఒకగ్లాసు మంచినీళ్ళు తాగి



తన
బిడ్డ పెద్ద ఆఫీసరు కావాలి.
ఊరోళ్ళు తన బిడ్డను చూసి
ఆశ్చర్యపోవాలని ఆశించిందామె. తన
బిడ్డకు ఇంకా స్కూలుకెళ్ళే వయసు రాలేదు.
ఇంట్లోనే తనకు తెలిసిన చదువు, కథలు, పెద్ద
బాలశిక్ష నేర్పిస్తోందామె. అది చూసి
ఆశ్చర్యపోయాడు ఆ ఊరి పెద్ద. గడ్డికోసుకుని
బతికే ఆడదానికి ఇంత ముందుచూపా!
అనుకున్నాడు. వెంటనే అతనో నిర్ణయానికి
వచ్చాడు. ఏమిటా నిర్ణయం? అతడేం
చేయాలనుకున్నాడు?

వచ్చి కూతురు పక్కనే కూర్చుంది. రోజూ మధ్యాహ్నం నుంచి ఇంటి పట్టునే ఉంటుంది.

'అమ్మాయిని బాగా చదివించాలి. పెద్ద చదువు చదివి కలెక్టర్ కావాలి. ఎప్పుడో పుష్కరానికి ఒకసారి అన్నట్టుగా అక్కడికి వచ్చి వెళ్ళే అలాంటి అధికారులవంక నోరెళ్ళ బెట్టుకుని చూస్తుంటారు ఆ గ్రామ ప్రజలు. వాళ్ళంతా పెద్ద చదువులు చదివుంటారు. తమకా చదువులు చదివే వసతి లేదు. పెద్ద చదువులు చదవాలంటే కచ్చితంగా పట్నం వెళ్ళాల్సిందే. తన కూతురును కూడా అందరూ అంత ఆశ్చర్యంగా చూడాలి. చదువంటే కేవలం అక్షరం ముక్కలు నేర్చుకోవడం కాదు. జ్ఞానం సంపాదించాలి. అప్పుడే పది మందికి మంచి చేయగలుగుతాం..?"

అలా ఆలోచిస్తూండగా బైట వాకిలివద్ద ఎవరో వచ్చినట్టనిపించి లేచి వెళ్ళింది రమణి. పెద్దకాపు రఘురామయ్య నిలబడి ఉన్నాడు. ఆయన ఊర్లో ముఖ్యుల్లో ఒకడు. మంచి పేరున్న వ్యక్తి. శాంత స్వభావుడు. జనం కష్టసుఖాలు అర్థం చేసుకునే మనిషి.

"ఏంటయ్యా ఇలా వచ్చారు?"

"రేపు కొత్తగా మరో అరడజను గేదెలు వస్తాయి చావిడికి. రెండు మూడు మోపులు ఎక్కువ కావాలి" అన్నాడు భుజం మీది కండువా సరి చేసుకుంటూ.

"మీరింత దూరం రావాలాయ్యా?"

"బళ్ళో చిన్న పనుంటేనూ, అదే దారి కదాని వచ్చాను."

అంతలోనే రమణి వెనుకనే వచ్చి నిల్చుంది ఆమె కూతురు, చేతిలో పలకతో సహా.

పాపను చూసి "పాపకెన్నేళ్ళు" అనడిగాడు చిన్నగా నవ్వుతూ.

"మూడేళ్ళు"

"అప్పుడే పలక పట్టేసిందే" అన్నాడు నవ్వుతూ.

"ఈ వయసుకే స్కూల్లో చేర్చుకోరు కదయ్యా. ఎంతసేపూ ఆటలెందుకని నాకు తెలిసింది చెప్తున్నాను. ఇలా చేస్తే, బళ్లో చేరాక కాస్తంత సులభంగా ఉంటుందని..?"

ఆమె ఆలోచనలకు ఆశ్చర్యపోయాడు. "మంచిదే. కానీ ఆడుకునే వయసులో ఆడుకోవాలి, చదువుకునే వయసులో చదువుకోవాలి. తెలిసిందా?"

"అందుకే ఆట మాదిరిగానే నేర్పిస్తున్నాను. చెప్పే విషయాలు కథల్లా చెప్తే అది పిల్లకూ చదువులా అనిపించదు. ఏదినేర్చుకున్నా ముందు నానుంచే నేర్చుకుంటుంది పిల్ల. అందువల్ల నాకు తెలిసినవన్నీ నేర్పిస్తున్నాను. ఇప్పటికీ నోటిమాటగానే అక్షరాలు నేర్పిస్తున్నాను. అక్షరాలు రాయించడం ఇంకా మొదలు పెట్టలేదు"

మరింతగా ఆశ్చర్యపోయిన రఘురామయ్య తల పంకించి ముందుకు కదిలాడు.

మనసులో ఏదో కొత్త ఆలోచన మొలకెత్తింది. బడివైపు వెళ్ళాలనుకున్నా అతను ప్రస్తుతం ఆ పని మానుకున్నాడు. అయితే కొత్తగా మొలకెత్తిన

ఆలోచన మాత్రం మానలేదు.

అడుగులు ఇంటివైపుకు మళ్ళాయి. ఆలోచనలు కొత్త పుంతలు తొక్కాయి.

'చిన్న వయసులోనే బడికి పంపడం సిటీ కల్చర్. అయితే ఆ ఆలోచన ఇప్పుడీ పల్లెటూళ్లో ఈ అమ్మాయి మనసులో వచ్చింది. వెరీగుడ్' అనుకున్నాడు.

'పట్నంలోని కార్పొరేట్ స్కూళ్ళల్లో రేటును బట్టి అప్పుడే పుట్టినవాళ్ళను కూడా చేర్పించుకుంటారన్న అతిశయోక్తి కథనాలు చాలా విన్నాడు. అదేమంటే అడ్వాన్సు బుకింగట. చిన్నప్పట్నుంచే పిల్లలు బాగా చదివేందుకు అవకాశం కల్పిస్తారట. కేవలం అక్షరాలు నేర్పించి, పై తరగతులకు పోను పోను వాళ్ళను ర్యాంకులు సంపాదించుకునే యంత్రాల్లా తయారు చేయడమే ముఖ్యోద్దేశంగా మారింది. చదువంటే కేవలం అక్షరాలు నేర్వడం మాత్రమే కాదని జ్ఞాన సముపార్జన అని ఎవరూ అర్థం చేసుకోవడం లేదు. ఉమ్మడి కుటుంబాల ఊసే లేకపోవడం వల్ల తలెత్తిన వైపరీత్యాల కారణంగా ఈ కాలపు తల్లిదండ్రులు కళ్ళు మూసుకుపోయి ప్రవర్తిస్తుండడంవల్లే ఒకరి బలహీనతే మరొకరి బలం అన్నట్టు తయారైంది పరిస్థితి. తల్లిదండ్రుల బలహీనతను క్యాష్ చేసుకునేందుకే పుట్టగొడుగుల్లా మొలుచుకొస్తున్నాయి స్కూళ్ళు. ఏమాత్రం ప్రమాణాలు పాటించకుండా అగ్గిపెట్టె సైజు గదుల్లో స్కూళ్ళు నిర్మించి కేవలం ఎల్‌కేజీలో చేర్చుకోవడానికి వేల రూపాయలు గుంజుతారు. మరికొన్ని స్కూళ్లల్లో ఇప్పుడు ప్రీకేజీ అని కూడా ప్రారంభించారు. ఇంకా ముందుగా చేర్చుకోవాలంటే ప్లే స్కూళ్ళట. అదేమంటే పిల్లలను ఆటాడిస్తారట. ఇంట్లో తల్లిదండ్రులకు కన్నపిల్లలను ఆడించే తీరుబడి ఉండదట. అందువల్ల వాటిల్లో చేర్పిస్తారట. ఆడంబర జీవితం కోసం అర్రులు చాస్తూ అవసరానికి మించి సంపాదించి ఆ తల్లిదండ్రులు ఏం బావుకుంటారో ఎవరికీ అంతుబట్టదు. అదేమంటే పెరుగుతున్న ధరలకు ఎంత సంపాదించినా తక్కువేనన్న దిక్కుమాలిన మూర్ఖపు వాదన వినిపిస్తారు. భావి తరాలను నిర్మించే నిర్మాణాత్మకమైన బాధ్యత ముఖ్యంగా తల్లులమీదే ఉందన్న విషయం చాలామంది విస్మరిస్తున్నారు. పిల్లల పెంపకం భారం అవుతుందన్న మాట చాలామంది నోట విన్నాడు కూడా. బాధ్యతను భారం అనుకోవడం కన్నా దౌర్భాగ్యం మరొకటి లేదు. పిల్లలు మొట్టమొదట అనుకరించేది తమ తల్లులనే. వాళ్ళ ప్రవర్తనకు బీజం పడేది అక్కడే. రమణిలాంటి అల్పాదాయ వర్గంలో ఆలుమగలిద్దరూ పనికి వెళ్ళడంలో అర్థం ఉంది... కానీ చదువుకున్న బుద్ధిహీనులు...?'

లెక్కలేనన్ని ఆలోచనలు వరదలా మెదడును కమ్మేయగా అంతలోనే దిశ మారి పట్నంలోని కొడుకూ కోడలూ గుర్తొచ్చారు. ఎంతగా వద్దన్నా పట్టుదలతో తను కూడా ఉద్యోగంలో చేరింది. భార్యకు వంతపాడాడు పుత్రరత్నం.

'పల్లెలో ఉండే ఇంత ఆస్తిని వదులుకుని పట్నంలో ఎవరి పంచనో పడి పని చేసే ఖర్మ ఏమిట్రా' అంటే 'చదివిన చదువెందుకు? అంతమాత్రానికే చదివించారెందుకు?' అని ఎదురుప్రశ్న వేసి నోరు మూయించేశాడు. అప్పుడే, చదువైతే చదివాడు గానీ జ్ఞానం సంపాదించాడా అంటే ఆలోచించాల్సి వచ్చింది. ఇల్లు చేరుకునేసరికి సాయంత్రం ఐదు గంటలు. అదే సమయంలో ఆడిటర్ నరసింహమూర్తి వచ్చాడు. అతని చేతిలో ఏవో కాగితాలు.

"ఏంటయ్యా అది?"

"సర్, ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ దాఖలు చెయ్యాలి, ఇక నాలుగు రోజులే ఉంది. అన్నీ ఒకసారి చూసి సంతకం చేస్తే రేపే ఇచ్చేస్తాను."

అతని చేతిలోనుంచి కాగితాలు అందుకున్నాడు రఘురామయ్య.

గత ఏడెనిమిదేళ్ళుగా అదే ఆడిటర్ తన లెక్కలన్నీ చూస్తున్నాడు. మంచి నమ్మకస్థుడు. సరైన సమయంలో సరైన సలహాలిచ్చి పనులు చక్కబెడుతుంటాడు. ప్రభుత్వానికి పన్ను రూపంలో చెందాల్సింది తప్పకుండా ఇచ్చి తీరాలంటాడు. అదే సమయంలో తమకేదైనా రాయితీలు వచ్చేవిధంగా ఉంటే తప్పకుండా అవి సరైన మార్గంలో ఉపయోగించుకుని లాభపడ్డంలో ముందుండి పని చేస్తాడు.

"ఇప్పుడే చూసెయ్యాలా?"

"రాత్రి లోపల చూసి సంతకం చేసి రేపు ఉదయం ఇచ్చినా ఫర్వాలేదు. మధ్యాహ్నం బస్సుకు వెళ్ళి సాయంత్రం లోపల ఆఫీసులో ఇచ్చేస్తాను"

"రాత్రిదాకా ఎందుకు? ఇప్పుడే చూసేస్తాను. ఓ పది నిమిషాలు కూర్చో"

ఒక్కొక్కటిగా అన్ని కాగితాలూ చూసి తృప్తిగా తలాడించాడు.

మొత్తం ఆదాయం పాతిక లక్షల దాకా ఉంది. ఏవేవో రాయితీలు అవీ ఇవీ పోను దాదాపుగా నాలుగు లక్షల పన్ను కట్టాల్సినట్టు చూపించాడతను. పన్నులో చాలాభాగం ముందస్తు అంచనాతో కట్టి ఉన్నందున మిగతా కొంతమొత్తం మాత్రం చెక్కు రాసివ్వాలని నరసింహమూర్తి చెప్పడంతో వెంటనే చెక్కు రాసిచ్చాడు రఘురామయ్య.

సంతకం చేసే ముందు అసంకల్పితంగా ఆ ఫారంలో ఉన్న ఒక చోట అతని దృష్టి నిలిచింది. 'ఎడ్యుకేషన్ సెస్-3 శాతం' అని చూపించి ఉంది.

మధ్యాహ్నం నుంచీ అతని మనసునిండా బడి గురించిన ఆలోచనలు ఉండటంతో అది చూడగానే ఏదో ఒకరకమైన ఉత్సుకత చోటు చేసుకుంది.

"ఇదేమిటి?" అనడిగాడు అదే ఉత్సుకతతో.

నిజానికి అతనెప్పుడూ ఇంత తీరికగా ఓపికగా ఆ కాగితాలన్నీ చూడలేదు. ఎక్కడ సంతకం పెట్టాలి, ఎంత కట్టాలి అన్న రెండు ప్రశ్నలకు మాత్రం ఆడిటర్ వద్దనుండి సమాధానం రాబట్టుకుని దాని ప్రకారం నడుచుకుంటాడు. అంతేకాక పన్ను విషయంలో మాత్రం ఎప్పుడూ ఆలస్యం చెయ్యలేదు.

"గత కొన్నేళ్ళుగా వేస్తున్నారండీ. మనం కట్టే పన్నులో కొంతభాగం విద్యాభివృద్ధి కోసం ఖర్చు చేస్తారట. అంటే కొత్తగా స్కూళ్ళు మంజూరు చెయ్యడం లాంటి పనులు, స్కూళ్ళల్లో మౌలిక వసతులు కల్పించడం వంటి పనులు చేయిస్తారు"

అదేదో మంచిదిగానే అనిపించింది. తాను కట్టే పన్నుమీద, మూడు శాతం అదనంగా కట్టాలన్నమాట. మొత్తం నాలుగు లక్షల పన్నులో దాదాపుగా పన్నెండు వేలు ఎడ్యుకేషన్ సెస్ అని చూపించారు. అంటే తన వంతుగా ప్రభుత్వానికి ప్రతిఏటా దాదాపు పన్నెండువేలు విద్యాభివృద్ధి నిధి కింద చేరుతుందన్నమాట.

ఏదో ఒక చిన్న తృప్తి కలిగింది మనసులో. అదే సమయంలో అతని మనసులో మరో ఆలోచన కలిగింది. 'తనకు వచ్చే పాతిక లక్షల ఆదాయంలో ఖర్చులుపోను మిగిలే లాభంలో ఎంతోకొంత తనవంతుగా తనే ఎందుకు విద్య కోసం ఖర్చుపెట్టకూడదు?'

ఈ ఆలోచన రాగానే ఒక్కసారి నిటారుగా కూర్చున్నాడు. పట్నంలో అనేక చోట్ల జరిగే దోపిడీ వ్యాపారంలా కాకుండా నిజాయితీగా ఏదైనా చెయ్యగలిగితే బాగుంటుంది.

ఒక స్థిరమైన ఆలోచన వచ్చినవాడిలా తల

ఇక ప్రియాంక కనిపించదా?

బాలీవుడ్ *హీరోయిన్లు చాలామంది హాలీవుడ్ సినిమాల్లో నటించారు కానీ అక్కడే ఎక్కువ కాలం మాత్రం ఉండిపోలేదు. వీరికి భిన్నంగా ప్రియాంక భారతీయ సినిమాల్లో కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు బాలీవుడ్ జనాలు అక్కడ వరుస ఆఫర్లతో దూసుకుపోతూ యమ బిజీగా ఉన్న ప్రియాంక న్యూజిలాండ్‌లో ఇల్లు కొనుక్కునే ఆలోచనలో ఉంది. దాన్ని సాకారం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందట కూడా! మరో రెండు మూడు సంవత్సరాల వరకూ ప్రియాంక హాలీవుడ్‌లోనే సినిమాలు చేయవలసి ఉండడంతో అక్కడ ఓ ఇల్లు ఏర్పాటు చేసుకుని తల్లిని తనతో తీసుకువెళ్ళే ఆలోచనలో ఉందట! సో...మరో రెండు మూడు సంవత్సరాల వరకూ ప్రియాంక బాలీవుడ్‌లో వరుసపెట్టి సినిమాలు చేయకపోవచ్చని బాలీవుడ్ జనాలు అంటున్నారు.*

పంకించి మరుసటిరోజు ఉదయం పది గంటల ప్రాంతానికి బడికి వెళ్ళాడు రఘురామయ్య. ఆ సమయంలో కూడా పిల్లలు చాలా తక్కువగా ఉన్నారు. ఉన్న ముగ్గురు టీచర్లలో ఒకరే ఉన్నారు. అడిగితే మిగతా ఇద్దరు ఇకమీద వస్తారని చెప్పాడు. రఘురామయ్య అక్కడే ఒక కుర్చీలో కూర్చున్నాడు. సుమారు పదకొండు గంటలైనా ఆ మిగతా ఇద్దరు టీచర్లు వచ్చిన జాడలేదు.

ఆ గ్రామానికి మూడేళ్ళ క్రితమే కొత్తగా ప్రాథమిక పాఠశాల మంజూరై ప్రారంభించబడింది. ఆడిటర్ చెప్పినదాన్ని బట్టి చూస్తే ప్రభుత్వ పథకంలో భాగంగానే ఈ బడి మంజూరైనట్టుంది. అయితే దాని పనితీరు మాత్రం సంతృప్తికరంగా అనిపించలేదతనికి. రావలసిన ఉపాధ్యాయులు సమయానికి రాకుండా విద్యార్థుల కాలాన్ని కూడా వృథా చేస్తున్నారు. తానేమీ సర్పంచ్ కాదు. ఒక పెద్దమనిషిగానే ఆ సమస్యను సరిచెయ్యాలి.

ఈ లెక్కన రమణి కూతురే నయం. ఇంట్లోనే కూర్చుని తల్లి చెప్పిన నాలుగు ముక్కలు నేర్చుకుంటూ తన మానాన తాను ఆడుకుంటూ, ఇక్కడుండే విద్యార్థులకంటే ఆ పిల్లే చదువు బాగా నేర్చుకుంటోందేమో అనిపించింది.

లేచి బయటికి వచ్చి ఇంటిముఖం పట్టిన రఘురామయ్య మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతానికి మళ్ళీ బడికి వెళ్ళాడు. అప్పుడు కూడా తను ఉదయం చూసిన ఆ మాస్టారు మాత్రమే అక్కడున్నాడు. మిగతా ఇద్దరి గురించి అడిగితే వచ్చేస్తారండీ అంటూ సమాధానమిచ్చాడు. ఆ నెలలో మొదటి వారమది.

ఇంటికి వెళ్తూ దారిలో ఏదో ఆలోచన వచ్చిన వాడిలా రమణి ఇంటి ముందాగాడు రఘురామయ్య. ఆ సమయంలో ఇంటి బయటే ఉన్న రమణి అతన్ని చూసి చేతులు జోడించి నమస్కరించింది.

"నువ్వు మీ అమ్మాయికి ఏదో నేర్పిస్తున్నానంటున్నావు. అదేమిటో చెప్పగలవా"

"నేను ఐదో క్లాసు దాకా చదువుకున్నానయ్యా. కాబట్టి బడిలోకి చేర్చేలోపు చిన్న క్లాసుల్లో నేను చదువుకున్నదంతా అమ్మాయికి నేర్పుదామనుకుంటున్నాను. కేవలం అక్షరం ముక్కలు మాత్రమే నేర్పితే సరిపోదు. పెద్ద బాలశిక్షలో ఉన్న చిన్న చిన్న కథలు కూడా చెప్పి పరిస్థితులను బట్టి ఎలా నడుచుకోవాలో నేర్పుతున్నాను."

"మంచి పని చేస్తున్నావు. ఇదే పని మీ అమ్మాయికి మాత్రమే కాకుండా నీకు తెలిసిన వాళ్ళందరి పిల్లలకూ నేర్పించొచ్చుగదా"

అయోమయంగా చూసింది. "వాళ్ళందరూ అలా అనుకోవాలి గదయ్యా"

"వాళ్ళందరినీ తెచ్చి చేర్పించే పూచీ నాది. మీకోసం ఒక చిన్న గది కట్టిస్తాను. పిల్లలందరినీ అక్కడ చేర్చి ఆటాడించి, నీకు తెలిసింది నేర్పించు. ఎలాగూ ఐదేళ్ళయ్యాక స్కూల్లో చేరి ఆ పైన నేర్చుకోవాల్సినవన్నీ నేర్చుకుంటారు."

రమణికి ఏం చెప్పాలో తోచలేదు.

"పిల్లల మంచి అలవాట్లకు పునాది చిన్నతనంలోనే పడాలి. కేవలం అక్షరాలు నేర్చుకుంటే సరిపోదు. మీ అమ్మాయికి నేర్పే ఆ మంచి అలవాట్లే మిగతా పిల్లలకూ నేర్పమని అడుగుతున్నాను. అంతా మన గ్రామం పిల్లలే. మనకు తెలిసిన, మన చుట్టుపక్కల మనుషులే. నువ్వు మీ అమ్మాయికేం నేర్పుతావో మీ అమ్మాయితోబాటు వాళ్ళు కూడా నేర్చుకుంటారు. అందరికీ మంచి జరుగుతుంది."

రమణి ఇంకా ఆలోచనలోనే ఉంది.

"జీతం కింద ఎంతో కొంత ముట్టజెపుతానులే" చటుక్కున తలెత్తి చూసింది.

"నా పిల్లకు నేర్పించడానికి జీతం తీసుకోవాలా అయ్యా"

చెళ్ళున చరిచినట్లైంది అతనికి. కంగారుపడి "నా ఉద్దేశం అది కాదమ్మా. ఈ పని నిత్యం చెయ్యాల్సి వస్తే దీనికోసమనే కొంత ఎక్కువ సమయం కేటాయించాలి. అప్పుడు నీ గడ్డిమోపు ఆదాయం పడిపోతుంది గదా. దాన్ని సరిగట్టడానికి అన్నానంతే"

అయినా ఆ మాటలు ఆమెకు రుచించినట్టు కనిపించలేదు. అనవసరంగా ఆమె మనసు నొప్పించానేమో అనిపించింది రఘురామయ్యకు. అయినా తానేమీ తప్పుగా అన్నట్టు అనిపించలేదు. తన మాటల్లో ఎంతో కొంత న్యాయం ఉంది.

"మనూళ్ళో స్కూలు కూడా సవ్యంగా నడుస్తున్నట్టు అనిపించడం లేదు. దాన్ని సరిచెయ్యాలి. అయితే అదంత త్వరగా అయ్యేపని కాదనుకుంటాను. నేను సర్పంచిని కాదు. ఊళ్ళో ఒక బాధ్యత గల వ్యక్తిగా సర్పంచ్, ఇంకా మిగతా పెద్దమనుషుల సహాయ సహకారాలతోనే ఈ సమస్యను సరిచెయ్యాలి. దానితో సంబంధం లేకుండా పట్నంలో లాగానే చిన్నవయసులోనే పిల్లల్ని స్కూలుకు పంపే ఆలోచన ఇది. ఇంట్లో పెద్దోళ్ళ పనికెళ్తే చిన్న పిల్లలను ఎక్కడో ఓచోట వదిలి వెళ్ళేకన్నా నీ దగ్గర వదిలి వెళ్తే వాళ్ళకు ఆట, పాట, చదువు అన్నీ వస్తాయని ఆలోచించి ఈ మాటలంటున్నాను. నేనిచ్చే డబ్బు నువ్వు తీసుకోకపోయినా ఇవ్వడం నా వంతు. ఎందుకంటే ఇది మన ఊరి పిల్లలందరి కోసం నేను చెయ్యాలనుకుంటున్న ఒక చిన్న మంచి పని" అన్నాడు ఎట్టకేలకు.

రమణి నుంచి ఏవిధమైన సమాధానమూ రాలేదు.

"ఆలోచించుకుని ఒక మంచి నిర్ణయం నాకు చెప్పు. సాధ్యమైనంత త్వరలో మన స్కూలు కూడా సరిచేస్తాను" అని స్థిరంగా ఇంటివైపు అడుగులు వేశాడు రఘురామయ్య.

●●●

మరుసటి రోజు ఉదయం పదకొండు గంటలకు ఎవరో ఇద్దరు పెద్ద మనుషులు ఆ బడికి వచ్చారు. ఆ సమయంలో కూడా బడిలో ఒక్క మాస్టారు మాత్రమే ఉన్నాడు. అయితే క్రితం రోజు ఉన్న మాస్టారు కాదతను.

ఆ మాస్టారు "ఎవరు కావాలండీ?" అనడిగాడు.

"మా అబ్బాయిని బళ్ళో చేర్పించాలి.." అన్నాడు మాట నాన్చుతూ.

ఆ మాస్టారు వచ్చిన వాళ్ళను ఎగాదిగా చూసి "మీదే ఊరు?" అనడిగాడు.

"ప్రస్తుతానికి ఈ ఊరే. ఇక్కడే పొలాలు కొన్నాం. వ్యవసాయం చేసుకుంటాం"

వాళ్ళిద్దరి ముందు రెండు కాగితాలు తోసి "వాటిని పూర్తి చేసిచ్చి, పిల్లాణ్ణి తీసుకుని రేపు రండి. ఇవాళ కుదరదిక"

"ఇవాళెందుకు కుదరదండీ. టైమింకా పదకొండు గంటలే కదా"

నోబెల్ కథలు

నోబెల్ బహుమతి పొందిన రచయితల కథలు

జి. లక్ష్మి అనువాదాలు

వారం వారం మీకోసం

వచ్చేవారమే ప్రారంభం

"కుదరదంటే కుదరదంతే. రేపు రండి" అంటూ పేపరులో తలదూర్చాడతను.

"ఇక్కడ అయ్యవార్లెంతమందండీ"

"ముగ్గురు. ఏం? ఎందుకు?"

"అబ్బే ఏం లేదండీ. వాళ్ళనూ చూసి పలకరించి నమస్కారం పెట్టి పోదామని..?"

వాళ్ళిద్దరూ కదల్లేదు. చిరాకుగా ముఖంపెట్టి "చెప్పానుగా. రేపు రండి" అన్నాడు.

"ఇవాళ మంచి రోజని చెప్పారు..."

"మంగళవారం మంచిది కాదని చాలామంది అంటారు. అలాగని వారాల్లోనుంచి దాన్ని తీసెయ్యగలమా? అమెరికా వాళ్ళు పదమూడో నంబరు మంచిది కాదంటారు. నంబర్లలోనుంచి దాన్ని తీసెయ్యగలమా. అన్నీ మంచి రోజులే. కాబట్టి రేపు రండి, మరేం ఫర్వాలేదు" గొప్ప మాటన్నట్టుగా ముఖం పెట్టాడు. అయితే వచ్చిన వాళ్ళు కదల్లేదు.

అటూ ఇటూ చూసి వాళ్ళ దగ్గరగా వచ్చి "మరో గంటాగి నేను కూడా కాస్త అవసరమైన పనిమీద వెళ్తున్నాను. ఇవన్నీ బైటికి చెప్పాల్సిన విషయాలు కావు. అర్థం చేసుకోవాలి అంతే. వెళ్ళండి" అన్నాడు మాస్టారు గొంతు తగ్గించి.

'ఓ' అన్నట్టుగా ఆ ఇద్దరూ కనుబొమలు పైకెత్తి వెనక్కు మళ్ళారు.

మరో రెండ్రోజుల తరువాత మరొక వ్యక్తి ఒక పిల్లాణ్ణి తీసుకొచ్చాడు బడిలో చేర్పించేందుకు. ఆ రోజున ఇద్దరు మాస్టార్లు ఉన్నారు.

"చూడు పెద్దాయనా. ఇక్కడ స్కూల్లో చేర్పిస్తే మీవాడి చదువేం కాను, భవిష్యత్తేం కాను? పక్కన టౌన్లో మంచి స్కూళ్ళున్నాయి. అక్కడ చేర్పించ రాదూ. కాస్త డబ్బు ఖర్చైతే అయింది. మనకు పిల్లాడి భవిష్యత్తే కదా ముఖ్యం" అన్నాడు కుర్ర మాస్టారు.

"మా వాడేమీ పెద్ద చదువులు చదవక్కర్లేదండీ. నాలుగక్షరాలు చదువుకుని, ఆ ఎరువుల బస్తామీదున్న పేరు చదివి, మా ఊరికి వచ్చే వెళ్ళే బస్సుల మీదున్న పేర్లు చదివితే చాలు. ఆ మాత్రం చదువుకు ఈ స్కూలు చాలండీ"

"నీ మంచి కోరే చెప్తున్నాను. మా స్కూలే ఉంది కావాలంటే. తర్వాత నీ ఇష్టం"

"మరి మీరెందుకు సార్ ఇక్కడ?"

"ఇది నాకు పార్ట్ టైం జాబ్ లాంటిది. టౌన్లో మా స్కూలు పని చూశాకే ఇక్కడి పని. వారానికి నాలుగు రోజులైనా రావాలిక్కడికి. లేకుంటే జీతం దొరకదు. అదే ఇబ్బంది. ఏం చేద్దాం" ఆ మాటలంటున్నపుడు అతని ముఖంలో ఎక్కడలేని ఇబ్బంది కనిపించింది.

"ముగ్గురమున్నాం. ఎలాగోలా మేనేజ్ చేస్తామనుకో" తరువాత గొణుక్కున్నాడు.

రెండు మూడు వారాల వ్యవధిలో సుమారు పది మంది పెద్దలు వచ్చి ఆ స్కూల్లో తమ పిల్లలను చేర్పించేందుకు బడి వివరాలు సేకరించి వెళ్ళారు. ఆ సమయంలో కూడా ముగ్గురు టీచర్లూ లేకపోవడం, వచ్చినవాళ్ళు దాన్నే పనిగట్టుకుని ఆరా తీయడం అక్కడున్న టీచర్లకు కాస్త ఇబ్బందిగా మారింది. దాని ఫలితం త్వరలోనే చూశారు.

ఒకటో తారీఖు ట్రెజరీలో జీతాలు తీసుకుంటూ ముగ్గురూ బిత్తరపోయారు.

సగం నెలకే జీతం వచ్చింది. అందులో ఒకడికైతే పదిరోజులకే వచ్చింది. మిగతాదంతా అనధీకృత సెలవు (అనాథరైజ్డ్ లీవ్)గా చూపించి ఉంది. అదే విషయం అడిగితే వాళ్ళకు సమాధానం దొరకలేదు. అదే సమయంలో అక్కడ రఘురామయ్య ప్రత్యక్షమవడంతో ఉలిక్కిపడ్డారు.

అతని చేతిలో ఏదో ఒక కవరుంది. "ఇది మీకే" అంటూ అందించాడు.

డీఈవో సంతకంతో ఉందా కాగితం- "ఇకముందు మీ ముగ్గురూ టౌన్లోని మీ స్కూలును మాత్రం చూసుకోండి. ఆ పల్లెల్లో వేరే వాళ్ళకు పోస్టింగ్ ఇచ్చాం. యువర్ సర్వీసెస్ ఆర్ టర్మినేటెడ్" అదీ అందులోని సారాంశం.

"ఇదన్యాయం" అంటూ అరిచారు ముగ్గురూ. అందులో కండువా వేసుకున్న పెద్దమనిషి, పట్నంలో స్కూలు ఓనర్, అతనయితే మరీ దిగాలు పడిపోయాడు. పదిరోజుల జీతం అందింది అతనికే.

"ఏదన్యాయం? బడికి నామం పెట్టి మీ సొంత స్కూలు పనులు చూసుకోడానికి మీకు ప్రభుత్వం జీతం ఇవ్వాలా? పల్లెల్లో పిల్లలకు చదువు చెప్పమని మిమ్మల్ని నియమిస్తే ఇక్కడ వీళ్ళ చదువులు చెడగొట్టి అక్కడ మరెవర్నో ఉద్ధరిస్తారా? చెరపకురా చెడేవన్న సామెత చిన్నప్పుడు నేర్చుకున్నది మర్చిపోయారా? చదువు చెప్పకుండా పిల్లలను చెడగొట్టింది చాలక నీతోటి వాళ్ళను కూడా చేర్చి చెడగొట్టావు. బుద్ధిగా ఉద్యోగం చేసుకునే వాళ్ళను రెచ్చగొట్టి వాళ్ళపని వాళ్ళను చెయ్యనివ్వకుండా చేశావు. ఒరేయ్ కండువా! ఎప్పుడైతే నీ బుద్ధి వక్రీకరించిందో అప్పుడే అయ్యవారన్న గౌరవాన్ని కోల్పోయావు. చేసిన నిర్వాకం చాలిక, వెళ్ళండి అందరూ' అంటూ గదిమాడు.

అదే సమయంలో అక్కడ కనిపించిన మరో ఇద్దరు పెద్దమనుషులను కూడా స్కూలుకి వచ్చి వాగ్వాదం చేసిన వాళ్ళుగా గుర్తించారు. ఆరా తీస్తే వాళ్ళు డీఈవో సహాయకులని తేలింది. రఘురామయ్య అభ్యర్థన మేరకు డీఈవో ఆదేశించిన మీదట వాళ్ళే వచ్చి తమ అటెండెన్స్ తీసుకుని వెళ్ళారని తెలిసింది.

వీళ్ళు ముగ్గురూ తయారుచేసి పంపిన హాజరు పట్టీని తోసిపుచ్చి సహాయకులు ఇచ్చిన నివేదిక మేరకు వాళ్ళ పని దినాలు లెక్కగట్టి తదనుగుణంగా జీతాలు వచ్చేలా చేశాడు డీఈవో. వచ్చిన పెద్ద మనుషులు తమ పిల్లలను బడిలో చేర్పిస్తారనుకున్నారే గానీ తెర వెనుక ఇంత తతంగం ఉందని ఏమాత్రం పసిగట్టలేకపోయినందుకు తమను తామే నిందించుకుంటూ గత్యంతరం లేక ముఖాలు వేలాడదీసుకుని బయటికి నడిచారు ఆ టీచర్లు.

●●●

రమణి ఉదయం అడవికి వెళ్ళడం మానుకుంది. ఇప్పుడు మధ్యాహ్నం భోజనం చేశాక వెళ్ళి పొద్దు వాలేముందే గడ్డి కోసుకుని వచ్చేస్తుంది.

ఉదయాన్నే పొలం పనికోసం వెళ్ళే ఆడవాళ్ళు తమ ఐదేళ్ళలోపు బిడ్డలను రమణివద్ద వదలి వెళ్ళడం ప్రారంభించారు. మధ్యాహ్నం మూడింటి కల్లా మళ్ళీ పిల్లలను తీసుకెళ్ళిపోతారు. పల్లెలో కూడా పట్నం లాగానే అది చిన్న క్రెష్‌ను తలపించింది.

అది సహృదయంతో ప్రారంభించిన ఒక సేవా కార్యక్రమమేననీ దాన్లో లాభాపేక్ష ఏమాత్రం లేదనీ, వ్యాపార దృక్పథం కానేకాదనీ అందరికీ తెలుసు. ఎందుకంటే వాళ్ళెవరూ తమ పిల్లల్ని వదిలి వెళ్ళేందుకు పట్నంలో క్రెష్‌లకు ఇచ్చినట్టు డబ్బులు ఇవ్వడం లేదు. ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకూ తమ పిల్లల ఆహార అవసరాలకు తగినట్టు తామే ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అత్యవసరంగా అనిపిస్తే దానిక్కావలసిన నిధి ఏర్పాట్లు రఘురామయ్య తన బాధ్యతగా స్వీకరించాడు.

పల్లెలో అక్షర కుటీరం వెలిసింది.

ప్రాథమిక విద్య కేవలం అక్షరాలు మాత్రమే కాదు, జీవితాన్ని నేర్పిస్తుంది. జీవితపు నిర్మాణానికి కావలసిన పునాది అక్కడే పడుతుంది. ఆ తరువాతి విద్య జీవించడానికి కావలసిన విద్య నేర్పుతుంది. రమణి తాను నేర్చుకున్న పిట్ట కథలు, పొడుపు కథలు, పంచతంత్రం లాంటి అనేక రకాలైన నీతి కథల ద్వారానే కాక పెద్దబాల శిక్ష వంటిపుస్తకాల సహాయంతోనూ పిల్లల జీవితానికి కావలసిన దిశానిర్దేశానికి మార్గం వేసింది.

సెల్: 90031 41474

ఆటో ఇమ్యూన్ డిజార్డర్

శరీరంవ్యాధులబారినపడకుండా కాపాడటానికీ, పోరాడటానికీ ఒక రక్షణ వ్యవస్థ ఉంటుంది. ఆ రక్షణ వ్యవస్థ పొరబడి తన సొంత శరీరంపైనే దాడిచేసే థైరాయిడ్ సమస్యలు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, తెల్లమచ్చలు, సోరియాసిస్ వంటి వ్యాధులువస్తాయి. అందుకే వీటిని ఆటోఇమ్యూన్ వ్యాధులంటారు. **కారణాలు:** బ్యాక్టీరియా, వైరస్, కెమికల్స్, వాతావరణ కాలుష్యం. వంశపారంపర్యంగా కూడా ఇది వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. **లక్షణాలు:** కండరాలనొప్పి, నీరసం, జ్వరం, అలసట. కీళ్ళనొప్పులు, చర్మం, రక్త కణాలు, రక్తనాళాలు వంటి భాగాలు ఎక్కువ ప్రభావానికీ లోనవుతాయి. **వ్యాధి నిర్ధారణ:** ఆటోయాంటీ బాడీస్ టెస్టులు, సిబిపి, సీరియాక్టివ్ ప్రోటీన్, ఈ.ఎస్.ఆర్. సిబిపి, ఎరిత్రోసైట్ సెడిమెన్‌టేషన్‌రేట్.

కొన్నిరకాల ఆటోఇమ్యూన్ వ్యాధులు: రుమటాయిడ్ ఆర్థరైటిస్: ఇదొక ఇన్‌ఫ్లమెటరీఆర్థరైటిస్, జీవక్రియలలో ఏర్పడే అసమతూల్యతవలన తలెత్తే ఈ ఆటోఇమ్యూన్ డిసీజ్, శరీరంలో ఇరు ప్రక్కలలో ఉండే కీళ్ళకు సమాంతరంగా వ్యాప్తి చెందుతుంది.

థైరాయిడ్ సమస్యలు: యాంటీబాడీస్ శరీరంలో తయారగుట వల్ల థైరాయిడ్ గ్రంథికి వ్యాపిస్తాయి. ఇది కొన్ని నెలలనుంచి కొన్ని సంవత్సరాలు పడుతుంది. రేడియేషన్ చికిత్స ఇచ్చినప్పుడు థైరాయిడ్ గ్రంథి దెబ్బతిని హైపోథైరాయిడిజం రావచ్చు. హైపర్ థైరయిడ్ వచ్చినప్పుడు గ్రేవ్స్ డిసిజ్ అంటారు. **లక్షణాలు:** మలబద్ధకం, డిప్రెషన్, నీరసం, అలసట, వెంట్రుకలు రాలిపోవడం, గోళ్ళు విరగడం, కాళ్ళు, చేతులు వాయడం, గొంతుబొంగురుపోవడం. **వ్యాధి నిర్ధారణ:** టీ,టీ4, టీఎస్‌హెచ్ పరీక్షలు, లిపిడ్‌ప్రొఫైల్, సిబిపి, ఎల్.ఎచ్.టీ. ప్రోలాక్టిన్ మొదలైన పరీక్షలు చేయించుకోవాలి.

సోరియాసిస్: సోరియాసిస్ అనేది దీర్ఘకాలపు చర్మ వ్యాధి. ఇది పొలుసుల మాదిరిగా వచ్చే చర్మవ్యాధి. దురద, ఎర్రమచ్చలు శరీరమంతా వ్యాపిస్తాయి. ఈ వ్యాధి స్త్రీ పురుషులకు సమానంగా వస్తుంది. సోరియాసిస్ వ్యాధి ఎక్కువగా మోచేతులు,మోకాళ్ళు, తల, వీపు, అరిచేతులు, అరికాళ్ళు, ఉదరంపై, మెడ, నుదురు, చెవులు మొదలైన ప్రాంతాల్లో వ్యాపిస్తుంది. **లక్షణాలు:** చర్మం ఎర్రబడటం, జుట్టు రాలిపోవడం, కీళ్ళనొప్పులు, చర్మం పొడిబారినప్పుడు, చర్మంపై పగుళ్లు, ఏర్పడంతో పాటు రక్తస్రావం అవుతుంది. **నిర్ధారణపరీక్షలు:** స్కిన్‌బయోప్సి, ఈఎస్ఆర్, సిబిపి, ఎక్స్‌రే. **డయాబెటీస్:** టైప్-1 డయాబెటీస్ అనేది ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌లో మరో డయాబెటీస్ అనగా షుగర్‌వ్యాధి. ఇది ఏ వయసులోనైనా రావచ్చు. ప్రస్తుతం భారతదేశంలో ప్రతి వంద మందిలో 14 మంది డయాబెటీస్ బారిన పడుతున్నారు. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి లోపం వల్ల జరుగుతుంది. వంశపారంపర్యంగా కూడా ఇది రావచ్చు. ఇప్పుడు 20-30 ఏళ్ళ వారిలో సైతం కనిపిస్తోంది. డయాబెటీస్ రెండు రకాలుగా ఉంటుంది. టైప్ 1, టైప్ 2.

టైప్ 1. 20 సంవత్సరాల లోపు వారిలో వచ్చే వ్యాధి. ఇది ఆటోఇమ్యూన్ డిసిజ్‌గా చెబుతారు. ఇది చిన్నపిల్లలో కనిపించే సమస్య కనుక అది వారి మానసిక, శారీరక పెరుగుదల మీద చాలా ప్రభావాన్ని చూపుతుంది.

టైప్-2. డయాబెటీస్ 20 సంవత్సరాలు పైబడిన వారిలో కనిపిస్తుంది. ఏటా 5.1 మిలియన్ల మంది డయాబెటీస్ వల్ల మరణిస్తున్నారు. 2030 వరకు ప్రపంచంలోని ప్రతి ఇద్దరిలో ఒకరు డయాబెటీస్ బారిన పడే అవకాశం ఉందని అంచనా. టైప్-1, టైప్-2, టైప్-3 డయాబెటీస్ కుడా ఉంది ఇది జెస్టేషనల్ డయాబెటీస్ ముఖ్యంగా గర్భిణుల్లో కనిపిస్తుంది.

డా. మురళి అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

లక్షణాలు. ఆకలి, నీరసం, దాహం ఎక్కువగా ఉండటం. అతిమూత్రం, కళ్ళుమసకగా కనిపించడం, బరువు తగ్గడం, తలనొప్పి, గుండెదడ, చెమటలు పట్టడం, గాయాలు నయం కాకపోవడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు రావడం. **నిర్ధారణ పరీక్షలు.** ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్‌డియల్ బ్లడ్ షుగరం, గ్లూకోజ్ టాలరెంట్ టెస్ట్, యూరిన్ షుగర్ లెవల్, రావడమే షుగర్ లెవల్, బ్లడ్ యూరియా లెవల్స్, సిరమ్ పరీక్షలు.

హోమియోచికిత్స. హోమియో వైద్యవిధానంలో వ్యాధి లక్షణాలు, మానసిక, శారీరక స్థితిగతులు, ఆహార వివరాలను పరిగణలోకి తీసుకొని చికిత్స అందించడ్ జరుగుతుంది. ఆటోఇమ్యూన్ డిజార్డర్స్ అన్నింటికీ హోమియోలో మంచి మందులు ఉన్నాయి. వీటితో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ఇది అనుభవజ్ఞులైన హోమియో వైద్యుని పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే ఆటోఇమ్యూన్‌డిసిజ్‌ను సమూలంగా నయంచేయువచ్చు. మన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడం వ్యాధి మూలాలకు చికిత్స చేస్తూ వ్యాధి తిరగబడకుండా చికిత్స చేయడం హోమియోపతి యొక్కప్రాధాన్యం.

www.starhomeo.com
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక
✆ 90300 64224

అశ్మరీకి అవసరమైన వైద్యం

అశ్మరీ అనేది మూత్రసంబంధ వ్యాధులలో ఒకటిగా చెప్పుకోవచ్చు. అంటే మూత్రంలో రాళ్ళు పడటం వంటిసమస్య. గడిచిన ఇరవై సంవత్సరాలకాలంలో ఎంతో మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఇంకా పడుతూనే ఉన్నారు. అయితే ఈ వ్యాధికి ఆయుర్వేదం సరైన వైద్యమని అంటున్నారు ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ లక్ష్మీ. అశ్మరీవ్యాధి గురించి, దానికి సంబంధించిన లక్షణాలు, చికిత్స గురించి ఆమె వివరిస్తున్నారు.

సాధారణంగా 20 నుంచి 40ఏళ్ళ మధ్య వయసు ఉన్న వారిలో ఈ అశ్మరీవ్యాధిఎక్కువగా కనిపిస్తుంది. ఆయుర్వేద శాస్త్రం చెబుతున్న వివరాల ప్రకారం 'అశ్మరీ' అంటే రాళ్ళు అనిఅర్థం. మూత్రసంబంధ వ్యాధులలో అశ్మరీ ఒకటి. దీన్నే రీనల్ కాలిక్యులై అని కూడా అంటారు. మన శరీరంలోని కొన్ని భాగాల్లో రాళ్లు ఏర్పడుతుంటాయి. ప్రధానంగా కిడ్నీలలో, మూత్రాశయంలో, మూత్రనాళాల్లో ఏర్పడతాయి. అయితే కిడ్నీలలో తయారైన రాళ్లు మూత్ర విసర్జనద్వారానే బయటకు వెళ్తాయి. మూత్ర విసర్జన క్రియలో ప్రధాన పాత్ర వహించేది కిడ్నీలే కాబట్టి మూత్రవిసర్జకసమస్యలుఏర్పడతాయి.

మూత్రవిసర్జనలో సమస్యలు ఏర్పడితే విపరీతమైన ఇబ్బందికి గురికావల్సి ఉంటుంది. అందుకే అశ్మరీ వ్యాధికి చికిత్స చేయించుకోవటం కన్నా అది రాకుండా జాగ్రత్తలు తీసుకోవటం ఉత్తమం.

వ్యాధికారకాలు: 1.అధికమాంసాహారం తీసుకోవడం. 2. ద్రవపదార్థాలు తక్కువగా తీసుకోవడం. 3. పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం. 4. అధిక మానసిక ఒత్తిడి, బీపీ అధికంగా ఉండటం. అశ్మరీ ఏర్పడటానికి తోడ్పడేపదార్థాలు.అంటే మెగ్నీషియం, సిట్రేట్, ఫాస్పేట్స్, ఆక్సిలేట్స్, కొన్నిరకాల డయూరిటిక్స్, యాంటీయాసిడ్స్ వాడకం అధికమైనపుడు మరియు మూత్రంలో పీహెచ్ మార్పు వచ్చినప్పుడు, గౌట్ వ్యాధితో బాధపడే వారిలో కూడా అశ్మరీ ఏర్పడటానికి ఎక్కువ అవకాశాలుంటాయి.

లక్షణాలు: అశ్మరీని తీవ్రమైన తరువాత గుర్తిస్తారు చాలామంది. ఎందుకంటే వ్యాధి చాలావరకు ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనపడకుండానే ఏర్పడుతుంది. క్రమంగా తీవ్రత పెరుగుతుంది.

1. మూత్ర విసర్జనలో మంట, ఏదో అడ్డు పడినట్టు ఉండటం, నొప్పి 2. మూత్రంలో రక్తం పడటం. 3. వాంతి రావటం లేదా వచ్చినట్లు అనిపించడం. చలితో జ్వరంరావటం. అసౌకర్యంగా అనిపించటం కడుపులో నొప్పి, నడుంనొప్పి, ఈ నొప్పినడుం వెనుకభాగం నుండి ఉదర కిందిభాగం వరుకు ఉంటుంది.

జాగ్రత్తలు: ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా మంచినీరు, బార్లీనీరు ఎక్కువగాతాగాలి. మాంసాహారం, పాలకూర, టమేటా, క్యాబేజీ, పాల పదార్థాలు విటమిన్ - సి,డి. ఉన్న పదార్థాలు తగ్గించాలి. ఆల్కహాల్, కాఫీ, టీలు, మసాలా పదార్థాలు, నూనేపదార్దాలు తక్కువగా తీసుకుంటే మంచిది. ఒత్తిడి, ఆందోళన తగ్గించుకోవాలి, దిన చర్యలో మార్పులు ఉండేలా చూసుకోవాలి.

చికిత్స: ఆయుర్వేదంలో ఈ అశ్మరీ సమస్యలకు ప్రత్యేక ఔషద చికిత్సలు ఉన్నాయి. ఈ చికిత్సా కాలం అశ్మరీ సమస్య తీవ్రత మీద ఆధారపడి ఉంటుంది. చికిత్సను ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో తీసుకున్నట్లయితే అశ్మరీ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును.

డా. లక్ష్మీ M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT
✆90300 85456
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక
www.starayurveda.com

సినీ నారాయణీయం

(ఎమ్మెస్ నారాయణ జీవితచిత్రం) 18

మద్రాసులో రంగరాజపురంలో ఉంటూ, మెస్‌కి డబ్బులు పెట్టుకొని, వారం రోజులో, ఐదు రోజులో సెలవు పెట్టి, కథ రాసుకోవడం....

అలా మూడు నెలలు తాతినేని రామారావుగారి దగ్గర ఈ ఇంగ్లీష్ కథని తెలుగు కథగా రచించా. వాళ్ళు కథ రాయమనడం ఒక క్వాలిఫికేషన్‌గా భావించి రెచ్చిపోయి పూర్తి చేశా. ఆ కథ పూర్తయింది. ఫైలు రామారావుగారికి ఇచ్చాను. చదివారు. కథ చాలా బాగుందయ్యా. మంచి నేటివిటీ తెచ్చావు. చక్కటి కథ అన్నారు.

అదే నాకు చిత్రపరిశ్రమలో పునాదిరాయి

అలా ఆరు నెలలు గడిచిపోయాయి. ఆ తరువాత ఆ పుస్తకం అలాగే ఉండిపోయింది. ఆ ఖుద్‌గర్జ్ సినిమాని తమిళంలో అన్నామలై అనే టైటిల్‌తో రీమేక్ తీశారు. అన్నామలైని తెలుగులో కొండవీటి రాజా అని తీశారు. కొండవీటి రాజాని ప్రాణ స్నేహితులని తీశారు. నా ఫైలు నా దగ్గరే ఉండిపోయింది. మొత్తం ప్రపంచం అంతా ఆ కథని సినిమాగా తీసేశారు. కొండవీటి రాజాని చూసినప్పుడు నేను రాసిన కథే చాలా బాగుందనిపించింది నాకు.

నా పిండాకూడు సెన్స్

తరువాత ఇంకా పలానా వ్యక్తికి అని కాకుండా, వినయ్‌కుమార్‌గారి ఆధ్వర్యంలో పాపం ఆ షెల్టర్ ఇచ్చారు కాబట్టి అక్కడ ఉంటూ ఎవరు దొరికితే వారికి కథలు చెప్పటం మొదలుపెట్టా. ఈ ప్రాసెస్‌లో దిడ్డి శ్రీహరిరావుగారని ఒక ప్రొడ్యూసర్ తగిలారు. దాసరి నారాయణరావుగారితో స్వర్గం నరకం సినిమా తీశారు. మీరు ఏమైనా నవలలు రాశారా? అని ఒక ఆయన అడిగారు. నేనొక సీరియల్ రాశాను. భీమవరం టౌన్ బేస్డ్ 'గాండీవం' అనే పత్రికలో ప్రతి వారం అదొచ్చేది. దాని పేరు 'కెరటాలు నవ్వుతున్నాయి'. ఏం పేరు అన్నాడు. కెరటాలు నవ్వుతున్నాయి అని చెప్పా. కెరటాలు నవ్వడమేంటయ్యా. సింహం నవ్వింది అనే సినిమా వచ్చింది. సింహం నవ్వ లేదు. సింహం నవ్వుద్దా. దానికి అసలు నవ్వొచ్చా. ఇట్లా విమర్శించడం మొదలుపెట్టాడు. నేను చెప్పాను. అదొక పొయిటిక్ సెన్స్ అన్నా. నా పిండాకూడు సెన్స్. మీరు పైకి రారు ఇలాంటివి పెట్టుకుంటే అంటూ నిందాస్తుతిగా మాట్లాడాడు. ఆయన సినిమా తీయడయ్యా అనవసరంగా ఆయన దగ్గరకు వెళుతున్నావు అని అప్పటికే నాకు చాలామంది చెప్పారు.

సరే ఇంక ఈయనతో అనవసరం అనుకుని, ఒక క్వశ్చన్ వేశా. స్వర్గం నరకం అనే సినిమా తీశారండి. హిట్ అయ్యింది. ఎప్పుడు వెళ్ళారు మీరు ఆ రెండు ప్లేస్‌లకీ అన్నా. రెండు ప్లేస్‌లకీ వెళ్ళడం ఏంటీ అన్నాడాయన. మరి వెళ్ళాలి కదా స్వర్గానికన్నా వెళ్ళాలి. నరకానికి అన్నా వెళ్ళాలి కదా అన్నా. అంటే దాసరి నారాయణరావుగారు చూపెట్టారు కదా. దాంట్లో స్వర్గం అంటే ఇది, నరకం అంటే ఇది అనీ, కాబట్టి అదొక సెన్సే కదా. ఇది కూడా ఒక సెన్సే అండీ. కెరటాలు నవ్వుతున్నాయంటే, ఆ గోదావరి కెరటాలు చిన్న కెరటాలు ఒక సరస్సులోని కెరటాలు స్మూత్‌గా అలా వస్తుంటాయి. కాబట్టి ఒక దరహాసంతో పోలుస్తాం. అదే సముద్ర కెరటాలు ఉన్నాయనుకోండి. వికటాట్టహాసంతో పోలుస్తాం. అదొక పొయిటిక్ సెన్స్ అని చెప్పేసి, అంతటితో ఆ చాప్టర్ క్లోజ్ చేశా.

మూడేళ్ళు స్టడీ లీవు

అలా ఆరు నెలలు గడిచిపోయింది. చాలా మంది చిన్న చిన్న డైరెక్టర్లకి నేనే మందు ఇప్పించడం, బిరియానీలు ఇప్పించడం చేసేవాణ్ణి. నేనిక్కడ అప్పుచేసి పట్టుకెళ్ళిన డబ్బులు అక్కడలా ఖర్చుపెట్టడం... ఎలా అయినా రచయిత నవ్వాలని పట్టుదలతో ఇండస్ట్రీ చుట్టూ తిరగడం ఇలా మూడు సంవత్సరాలు గడిచిపోయింది. గడిచిన తరువాత ఇది కాదు మార్గం. మీరు ఇక్కడే ఉండాలి. మీరు భీమవరంలో కాపురం చేస్తూ చెన్నైలో గాలం వేస్తే చేప పడదు అని మూర్తి గారు చెప్పారు. సరే అన్జెప్పేసి సెలవు ఎలా పెట్టాలో తెలియదు. అందుకని మా కాలేజీ సెక్రటరీ మింటే పద్మనాభంగారికి ఈ కథలన్నీ చెప్పాను. మొత్తానికి నా తపన ఆయనకి అర్థమైంది. సరే ఓ పన్జేయవయ్యా, స్టడీ లీవ్

పెట్టుకో అన్నారు. అప్పుడు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో పీహెచ్‌డీకి అప్లైచేసి, నేను స్టడీ లీవ్ పెట్టాను. మూడు ఏళ్ళు పెట్టుకున్నా. నో పే. కానీ ఉద్యోగం ఉంటుంది.

పేపర్‌మిల్ సుబ్బరాజు స్నేహం

ఇంకా చెన్నై వెళ్ళకముందే కాలేజీలో లెక్చరర్‌గా ఉంటూ, సినిమాల కథలు రాసుకుంటూ చెన్నై ఎలా వెళ్ళాలి? ఎక్కడ ఉండాలి? అని అనుకుంటుండగా ఎవరో చెప్పారు సుబ్బరాజు అని వేంద్రలో ఉన్న డెల్టా పేపర్ మిల్స్‌లో కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. అతన్ని కలవమన్నారు. అతని ఆధ్వర్యంలో అక్కడ నాటకాలు వేస్తున్నారు. అప్పుడు మా అబ్బాయి విక్రం చిన్నవాడు. అతని చేత బ్రేక్ డాన్స్ వేయించాలని అతన్ని అడిగాను. అతను వెంటనే అదెంతపని అంటూ ఏర్పాట్లు చేశాడు. ఆ సాన్నిహిత్యంతో మద్రాసు వెళ్ళడానికి, అక్కడ పరిచయాలకు సహాయం చేయమని అడిగా. అతను దగ్గరుండి మద్రాసు తీసుకువెళ్ళి తన దగ్గర, తన మిత్రుల వద్ద కొన్ని రోజులు ఉండే ఏర్పాట్లు చేశాడు. తెలిసున్నవారికి పరిచయం కూడా చేశాడు. అలా పరిచయం అయిన స్నేహం ఇప్పటి వరకూ సాగింది. అతను నాకు, నేను అతనికి పరస్పరం సహకరించుకోవడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

డబ్బుసాయం చేసిన రేడియో మెకానిక్

మీకు ఇంకో సీక్రెట్ చెప్తా. ఇప్పటి వరకూ ఏ ఫ్రెండుతోటి నాకు ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్ లేదు. నాకు డబ్బులిచ్చిన వాళ్లు ఇద్దరే ఇద్దరు. నేను కాలేజీలో పాఠాలు చెబుతూ సాయంత్రం అయ్యేటప్పటికి నా అటెండర్ సోమయ్యని తీసుకుని ఒక బెల్ట్ షాపుకెళ్ళిపోయేవాణ్ణి. బార్‌లో కూర్చోడానికి డబ్బుల్లేవు. ఆ బెల్ట్‌షాపుల్లో కథలు చెప్పేవాణ్ణి. కథలు తప్పా వాళ్ళతోటి ఏమీ చెప్పలేదు. ఎప్పుడూ ఐదారు సంవత్సరాలు సినిమా పరిశ్రమకెళ్ళి చెప్పే స్టోరీలు తప్పా ఏమీ చెప్పలే. ఎప్పుడూ ఒకళ్ళ గురించి విమర్శలు లేవు నా దగ్గర. ఎవడన్నా ఏదన్నా చెప్పినా, ఊరుకోవయ్యా అని కథలు చెప్పేవాణ్ణి. ఇలా చెప్తూండగా మరి రేపు శనివారం వెళుతున్నారా, ఈ కథ చాలా బాగుందన్నాడు. రేపు ఒక్క వారం వెళ్ళటం లేదన్నా. ఏం అన్నాడు. డబ్బుల్లేవురా. కనీసం రెండు వందలు కావాలి వెళ్ళి రావటానికి. నెక్స్ట్ వీక్ వెళతాను అన్నా. ఊ, సర్లెండి అన్నాడు. మళ్ళీ కథలేవో మాట్లాడుకుంటున్నాం. ఈ పక్కనే రేడియో మెకానిక్ ఒకాయన ఉన్నాడు. తడిక ఒకటి అడ్డుంది. ఆయన నేను ఊదరగొడుతున్న స్టోరీలు అన్నీ విన్నాడు. ఆయన పేరు రామారావు. మేం వెళ్ళిపోతుంటే ఆయనొచ్చాడు. కూర్చోండి అన్నాడు. సోమయ్యగారు మీరు కూడా తాగండి అన్నా. నాకు తాగుడు అలవాటులేదు అన్నాడు. రేపు మీరు మద్రాసు వెళ్ళండి సార్. కాదండీ డబ్బుల్లేవు కదా. అది వినే వచ్చానండీ, డబ్బులివిగో. ఈ రెండు వందలు ఉంచండి అన్నాడు. కాలేజీలో జాయినయిన కొత్త. అసలాయన డబ్బివ్వడమేంటని. ఇచ్చి మీరెళ్ళి కథ చెప్పి రండి అన్నాడు. రేడియోలు బాగు చేసుకుంటూ నా కథ విని బాగుందనడం, ఎంత గొప్పతనం. ఆయనకి నచ్చే

ఎం.ఎస్.గారు లెక్చరర్‌గా ఉండే రోజులలోనే నాకు పరిచయం. తరువాత మద్రాసు వచ్చినప్పుడు నా రూమ్‌లో కూడా కొన్ని రోజులు గడిపారు. అప్పటినుంచీ చివరివరకూ మా స్నేహం కొనసాగింది. ఓసారి కళ్ళకు ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి నా దగ్గర అంత డబ్బు లేదు. నా తటపటాయింపు గమనించి ఏభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన మనస్సు గొప్పది. స్నేహితులకు సహాయపడడంలో ముందుండే వారు. ఆయన దగ్గర మేకప్‌మేన్‌గా ఉండే ఓ కుర్రోడికి పెళ్ళి కోసం మరో ఏభై వేలు ఇచ్చిన దాత. ఎన్నో గుప్తదానాలు కూడా చేసేవారు. ఆయన లేని లోటు తీరనిది.
-ఎం.ఎస్.గారి మిత్రుడు సుబ్బరాజు

సింది. సామాన్యమైన ఆడియన్స్‌కి నచ్చిందంటే డెఫినెట్‌గా సక్సెస్ అవుతుందని నా ఉద్దేశం. బెల్ట్ షాపులో నా స్నేహితులకి చెప్పే కథలు విని పక్కనే ఒక రేడియో మెకానిక్ వచ్చి మీ దగ్గర డబ్బులు లేకపోతే నేనిస్తానండి అని మనకిచ్చి పంపించాడు. అంటే అంతకంటే అదృష్టం ఏముంటుందండీ.

ఘోస్ట్ రైటర్నయ్యా

ఇలా కథలు చెప్పుకుంటూ తిరుగుతుంటే పరుచూరి గోపాలకృష్ణగారు కబురు పెట్టారు. ఆయన దగ్గరకు వెళ్ళా. జాస్తి మాధవరావుగారని వారి బంధువు. అప్పుడు దూరదర్శన్ చానల్ ఒక్కటే ఉండేది. అప్పుడు అందులో సీరియల్స్ వచ్చేవి. 13 ఎపిసోడ్‌లు. కాబట్టి ఏదైనా ఒక 13 ఎపిసోడ్‌లు ఈయనకు రచించి ఇవ్వు. నా పేరు పెట్టుకుంటారు. నీకు డబ్బులిస్తారు అని చెప్పి ఆయనకు ఘోస్ట్‌రైటర్‌గా నాకు పని అప్పచెప్పారు. అప్పజెపితే నేనేం చేశాను. జాస్తి మాధవరావుగారు నాకొక రూం తీసిచ్చారు. అది రేలంగి గారి అవుట్ హౌస్. ఆ అవుట్ హౌస్‌లో ఉండటమే ఒక భాగ్యంగా భావించి ఆ రూంలో ఉన్నాను. అద్దె 700 రూపాయలు చొప్పున ఈయన అద్దెకి తీసుకున్నారు. రెమ్యునరేషన్ కింద అద్దె నేనిస్తానయ్యా అన్నారు. ఇకనుంచి చెన్నైలో నాకో రూం ఉంది. నేనే వండు కోవడం, అప్పుడప్పుడు వండుకునేవాడిని. మామూలుగా వెళ్ళి హోటల్లో తినేస్తాను. మద్రాసులో తిండి చాలా చీప్ అండ్ బెస్ట్. ఆ పరిస్థితుల్లో మెస్ కార్డులకు 400 రూపాయలు పెడితే గడిచిపోయేది.

నేను ఈయనకి 13 ఎపిసోడులు సీరియల్ రాసిచ్చా. దాని పేరు నారీ మణిహారం. దీన్ని నేను ఎప్పుడైతే రాశానో చిత్రపరిశ్రమకి అదే నాకు పునాది. అక్కడినుంచే నేను పుట్టాను. అక్కడినుంచే నేను పెరిగాను.

మాజీ అబార్షన్!

ఆ సీరియల్‌లో స్త్రీ జీవితాన్ని 13 దశలుగా రాశా. భారతదేశంలో స్త్రీ జీవితం గర్భంలో ఉండగానే ప్రారంభం అవుతుంది. పుట్టిన తర్వాత చిన్న పిల్ల, తర్వాత కుమారి, యవ్వన వతి, వివాహవతి, ప్రౌఢ, సంసారి, వేశ్య, ఆఖరికి తలలో నాలుకలా ఊరవతల ఉండే ఒక ముస లమ్మ... అక్కడ దాకా 13 దశలు రచించాను దాని పేరు నారీ మణిహారం. ఇప్పటికీ కూడా అది మంచి సబ్జెక్టే. ఆల్ టైం సబ్జెక్ట్ అది. దీంట్లో మొదటి ఎపి సోడ్‌లోనే సినిమా పరిశ్రమ నన్ను రచయితగా గుర్తించింది. ఒక చంద్రమోహన్‌లాంటి ఎంప్లాయ్ భార్య గర్భవతి. హాస్పిటల్‌కి తీసుకెళ్లి ఆడపిల్లా, మగపిల్లాడా టెస్ట్ చేయండి అని అడుగుతాడు లేడీ డాక్టర్‌ని. టెస్ట్ చేయమంటే, ఆ డాక్టర్ టెస్ట్ చేసి ఆడపిల్ల అని చెబుతుంది. అయితే అబార్షన్ చేసెయ్యండి నా భార్యకి అంటాడు. అతని తల్లి ఆ మాటలు వింటుంది. విని కళ్ళు తిరిగి పడిపోతుంది. ఆ తల్లికి ఏమ యిందో చూడమంటాడు. ఆ ముసలమ్మని చూసి ఈవిడ నా కొడుకుని కోడలిని బయటకి వెళ్ళ మనండి అంది. బయటకి వెళ్ళిపోతారు. ఏంటండి మీ జబ్బు అంటుంది. ఏంలేదండీ నాకు మీరు 'మాజీ అబార్షన్' చేసి పెట్టాలి అంటుంది. 'మాజీ అబార్షన్' అంటే ఏంటీ అంటుంది డాక్టర్. ఆడపిల్ల పుడుతుందని తెలుసుకుని ఆ బిడ్డని చంపేసే కొడుకు అని ముందే తెలిసిఉంటే నేను వీణ్ణి కనకపోయేదాన్ని. అబార్షన్ చేయించుకునే దాన్ని. నాకు చంపే హక్కు ఉంది. కాబట్టి వీణ్ణి చంపేసెయ్యండి అని అడుగుతుందన్నమాట. ఈ సెంటెన్స్ మాజీ అబార్షన్ అనేటటువంటిది బాగా నచ్చి పరుచూరి గోపాలకృష్ణ గారు 'ఎంఎస్ మంచి కవి' అని వాళ్ళందరికీ చెప్పారు.

(ఇంకావుంది)

-కూనపరాజు కుమార్
సెల్: 99899 99599

డేర్ డెవిల్

-మధుబాబు

30

'ఈ ప్రపంచాన్ని సృష్టించిన భగవంతుడికి వేల వేల ప్రణామాలు. మహాసుల్తాన్‌కి ప్రమాదం తప్పిపోయింది' మహదానందంగా చెప్పాడు ఒక అనుచరుడు.

ఊపిర్లు బిగపట్టి విపరీతమైన కుతూహలంతో చెవులురిక్కించి మరీ వింటున్నారు దాసోబు వెనుక ఉన్న వారందరూ. ఆనందం అణుచుకోవటం అసాధ్యమైపోతున్నట్టు గొల్లున అరిచారు ఒక్కసారిగా.

'మూయండిరా నోళ్ళు ముదనష్టపు మొద్దుల్లారా... ముందు అందరూ మూసుకోండి గట్టిగా' ఎర్రబడిన మొఖంతో గంయ్‌మన్నాడు దాసోబు.

బిక్కచచ్చిపోయారు అందరూ. తెల్లమొఖాలతో అతనికేసి చూశారు.

'అదేంటి హుజూర్. మన రక్షణలోకి తీసుకున్న మనిషి. మనం వైద్యం చేయించిన మనిషి బతికి బట్టకడుతున్నాడంటే సంతోషించాలి కదా!' ఆశ్చర్యంగా అడిగాడు ప్రధాన అనుచరుడు.

'ఏంటిబే సంతోషం? ఎందుకుబే సంతోషం? లేచి నిలబడేందుకు అవసరమైన ఓపిక రాగానే ఎగురుకుంటూ జుబ్బా నగరానికి పోతాడు. పేరు పేరునా మన గురించి వివరంగా చెప్పి సైనికుల్ని పంపకం చేస్తాడు. వాళ్ళు వచ్చి మన తలలు నరికి బల్లేలకు గుచ్చి మరీ ఎడారిలో పాతి పెడతారు. అందుకు సంతోషించాలా? పండగ చేసుకోవాలా?' కచ్చగా అడిగాడు దాసోబు.

సమాధానం ఇవ్వటం చేతకాలేదు ప్రధాన అనుచరుడికి. నిజమే. లేచి నిలబడే ఓపిక వచ్చిన

జరిగిన కథ

జుబ్బా కొండల్లో నిక్షిప్తమైన నిధికోసం జుబ్బా రాజ్య మహాసుల్తాన్ అన్వేషిస్తూ ఉంటాడు. ఫిలోలజిస్టు జాబిల్లికి పురాతన లిపిలో ఉన్న పత్రాలిచ్చి అధ్యయనం చేయమంటాడు మహాసుల్తాన్. అతడి సోదరుడు రహంతుల్లా నిధిని కాజేసేందుకు జాబిల్లిని కిడ్నాప్ చేస్తాడు. అతడి చెరనుంచి తప్పించుకున్న జాబిల్లి ఘనీసుల్తాన్‌కు దొరికిపోతుంది. గూఢచారి శ్యామ్‌సుందర్, నఫీజు, జాబిల్లిని బంధించిన ఘనీ సుల్తాన్ బృందం, దాసోబు బృందం, మహాసుల్తాన్ వేర్వేరు మార్గాల్లో జుబ్బా కొండలవైపు వస్తారు. జాబిల్లి జాడ కనిపెట్టి ఆమెను శత్రువుల బారి నుంచి కాపాడతాడు నఫీజు. జుబ్బాకొండల నిధికి సంబంధించిన మ్యాప్‌లో కీలకమైన జాడలను గుర్తుపట్టి ఆ ప్రాంతానికి చేరుకుంటారు జాబిల్లి, నఫీజు.

ఆ తర్వాత....

మరుక్షణం జరిగేది అదే.

ఒకనాటిది కాదు తమ వైరం. తరతరాల నుంచీ గట్టిగా మాట్లాడితే జుబ్బాకొండలు పుట్టినప్పటి నుంచీ అలా కొనసాగుతూనే వస్తోంది. ఒంటికి తగిలిన ఒకటి రెండు దెబ్బలకు వైద్యం చేయించినంత మాత్రాన మాసిపోతుందా?

'పోయింది హుజూర్.. మాయమైపోయింది' దాసోబుకి కోపం అధికం అయిపోతుందని కూడా చూసుకోకుండా బిగ్గరగా అరిచాడు. కబురు తీసుకువచ్చిన వారిలో రెండో అనుచరుడు.' నా చెవులతో నేనే స్వయంగా విన్నాను. దాసోబుకి అంగీకారం అయ్యేపక్షంలో తన సైన్యంలో పెద్ద పదవి ఇచ్చి, మనం కుదురుగా జీవించటానికి స్థలాలు కూడా కేటాయిస్తానన్నాడు. నేను విన్నాను' అని కూడా చెప్పాడు.

దాసోబు మొఖంలో చకచకా మారిపోయాయి భావాలు. క్రూరంగా చూస్తున్న కళ్ళల్లో ఏదో తడి... పెదవులు స్వల్పంగా వణికాయి. శబ్దం మాత్రం బయటికి రాలేదు.

'తప్పిపోయింది హుజూర్. నిలబడిన ప్రదేశంలో కూర్చోకుండా, కూర్చున్నచోటులో పడుకోకుండా, పొట్టలు నింపుకోవడానికి తోడేళ్ళ మాదిరి జనాన్ని దోచుకుంటూ బతకవలసిన కర్మ మనకి తప్పిపోయింది. పిచ్చిపట్టిన వాళ్ళమాదిరి ఇసుకగుట్టల మధ్య తచ్చట్లాడవలసిన అవసరం ఇకమీదట లేదు. అందరి మాదిరిగానే హాయిగా ఆనందంగా...' ఆపైన మాటలు వెలువడలేదు ప్రధాన అనుచరుడికి మూగబోయింది అతని కంఠం. కళ్ళ వెంట జలజలా క్రిందికి జారాయి వెచ్చటి కన్నీటి బొట్లు.

'ఊరుకో బే... ఊరుకో... కావాలని తెచ్చి పెట్టుకున్న వైరం కాదు. ఎప్పుడో ఎందుకో జరిగిపోయింది.

తమ తండాలు సుఖంగా, స్థిరంగా ఒకచోట జీవించడానికి స్థలాలు ఇస్తానని మహాసుల్తాన్ ఇచ్చిన హామీని అనుచరుల నుండి తెలుసుకున్న ఎడారి దొంగల నాయకుడు విస్మయానికీ, ఆనందానికీ గురయ్యాడు. వెంటనే సుల్తాన్ దగ్గరకు బయలుదేరాడు. ఈ లోపు జాబిల్లిని పట్టుకునేందుకు ఘనీసుల్తాన్, అతడి మనుషులూ రెండోవైపు బయల్దేరారు. జాబిల్లి ఏమైపోయింది? నిధి దాచిన ప్రదేశాన్ని ఆమె కనిపెట్టిందా?

ఇంతకాలం తర్వాత అది సమసిపోతున్నదంటే... అంతకంటే కావాల్సింది ఏముంది? ఊరుకో..' అతి కష్టం మీద గొంతు పెగల్చుకుని అతని భుజం తడుతూ అన్నాడు దాసోబు.

'మనం వెంటనే మన వాళ్ళ దగ్గరికిపోయి ఈ మాట అందరికీ చెప్పాలి. మన పెద్దలు సంతోషిస్తుంటే చూడాలి' అన్నాడు ప్రధాన అనుచరుడు.

'పదండిరా అందరూ కదలండి' అని ఆజ్ఞ ఇవ్వబోతూ, చటుక్కున ఆగిపోయాడు దాసోబు.

అతని అనుచరుల్లో ప్రధాన అనుచరుడు ఒక్కడికే అర్థమైంది అతను ఎందుకు అలా ఆగిపోయాడో.

'మనం అవతలికిపోతే ఈ ఘనీసుల్తాన్ రెచ్చిపోతాడు. మన కళ్ళుకప్పి తనే ఆ నిధిని..' అంటూ తను కూడా మాట ఆపాడు మధ్యలోనే.

ఈసారి అందరికీ సమఝైపోయింది అతని అనుమానం ఏమిటో.

'మహాసుల్తాన్ మాట మన్నించి అక్కడికి వచ్చింది ఘనీసుల్తాన్‌కి టోకరా ఇచ్చి తప్పించుకున్న జిలేబి. మహాసుల్తాన్‌కే ఆ నిధిని వెతికిపెట్టటం ఆమె లక్ష్యం. ఇప్పుడు తాము ఆ సుల్తాన్ పక్షం అయితే నిధి ఎవరికి చెందుతుంది?

'మబ్బుపట్టినంత మాత్రాన వర్షం వస్తోందనుకోవటం వట్టి భ్రమ. తరతరాల నుంచీ ఎవరికీ కనిపించని ఆ నిధిని తలచుకుంటూ లొట్టలు వేయటం కంటే, కంటి ముందుకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవటం చాలా మంచిది' అన్నాడు ఆ గుంపులో వెనుకగా నిలబడి ఉన్న అనుచరుడు ఒకతను.

వెంటనే వచ్చేసింది సంతోషం దాసోబుకి. 'శహభాష్‌గా చెప్పావు. అలాగే చేద్దాం..' అంటూ నోరు తెరుచుకుచూస్తున్న ఘనీసుల్తాన్ వైపు తిరిగాడు.

'ఇప్పుడు మేము మహాసుల్తాన్ మనుషులం. జుబ్బా కొండల్లో ఉంటుందనుకుంటున్న నిధి మా సుల్తాన్‌కే చెందాలి. నువ్వు నీ తట్టాబుట్టా సర్దుకుని ఘాడీకి వెళ్ళిపో' అన్నాడు.

'అన్యాయం స్నేహితుడా.. అక్రమం. ఇంత కష్టం పడిన తర్వాత నోటి ముందు రొట్టె ముక్క లాక్కోవడం మహాపాపం' కీచు కంఠంతో ప్రొటెస్ట్ చేశాడు ఘనీసుల్తాన్.

ఎంతోసేపు ఆలోచించలేదు దాసోబు. పది క్షణాలు మాత్రమే. పెదవులు బిగించి 'అచ్చా. నీ మాటల్లో నిజాయితీ ఉంది. నీకు రెండే రెండు రోజులు వ్యవధి. ఈ లోపు నీ పని పూర్తిచేసుకో. మేము మా సుల్తాన్‌సాబ్‌తో మాట్లాడిన తర్వాత, ఆయన గనుక మమ్మల్ని ఈ నిధి కోసం పంపించినా, నీకు మస్కాకొట్టి మాయం అయిన జిలేబీని వెతికి పట్టుకోమని చెప్పినా, నీ పని గల్లంతు అయిపోతుంది. అర్థం అయిందా?' అన్నాడు.

తల ఊపటానికి క్షణం కూడా ఆలస్యం చేయ

లేదు ఘనీసుల్తాన్. 'పదండిరా... వెదుకులాటకు వెంటనే కదలండి' అంటూ తన మనుషులకు ఆర్డర్ ఇచ్చాడు.

పరుగులాంటి నడకతో గుట్టల దగ్గరికి బయలు దేరారు వాళ్ళందరూ. తమ వాహనాలను అదిలించి తమ తండాలు విడిదిచేసిన ప్రదేశానికి ప్రయాణ మయ్యారు దాసోబు జనం.

●●●

సింహం తల సూటిగా ఒంటె మూపురాన్ని చూస్తోంది. ఒంటె మూపురం వెనుక నిట్టనిలువుగా పోగుపడి ఉంది ఒక ఇసుక గుట్ట.

నిఠారుగా నిలబడి నడుము మీద చేతులు వేసుకుని కళ్ళు గట్టిగా మూసుకుంది జాబిల్లి.

మహాసుల్తాన్ తనకు ఇచ్చిన పుస్తకంలోని విశే షాలు గుర్తుచేసుకోవటానికి ఆమె అలా నిలబడిందని అర్థమవుతూనే ఉంది నఫీజుకి. ఎందుకనో అతని చూపులు ఆమె మొఖంమీద నిలబడలేదు. చిన్నగా చిన్నచిన్నగా క్రిందికి దిగి నాజూకుగా ఉన్న ఆమె నడుము మీదికి వచ్చాయి.

ఏదో తెలియని వేడిమి తన ఒంట్లోకి ప్రవేశించిన అనుభూతి వెంటనే కలిగింది అతనికి.

భుజాలకు హేండ్‌బ్యాగ్ తగిలించుకుని వయ్యా రంగా నడిచే లలనామణుల్ని, నడుములు ఊపు కుంటూ నడిచే నారీమణుల్ని ఎంతోమందిని చూసి ఉన్నాడు అతను. అప్పుడు ఎప్పుడూ అతనికి కలుగలేదు ఆ అనుభూతి. ఇప్పుడు ఎందుకు కలుగుతోంది?

'నువ్వు ఏం చూస్తున్నావో నాకు తెలుసు. కాని చూడవలసింది మాత్రం అది కాదు.' ఉన్నట్లుండి హెచ్చరించింది జాబిల్లి.

సిగ్గు. దారుణమైన సిగ్గు. భయంకరమైన సిగ్గు నఫీజుని ఆవరించుకుంది. 'నీతో పెట్టుకోవటమంత బుద్ధి తక్కువపని ఇంకోటిలేదు. నన్ను వదిలేయ్' అంటూ గిరుక్కున వెనుతిరిగాడు దూరంగా వెళ్ళిపోవటానికి.

అతను ఊహించలేదు. అమితమైన వేగంతో కదిలి, చటుక్కున అతని కాలర్ పట్టుకుంది జాబిల్లి.

'పాడు చూపులు చూడటమే కాదు. ప్రతి మాటకు పెడార్థాలు తీయటం కూడా నీకు చాలాబాగా వచ్చని తెలిసిపోయింది. నోరు మూసుకుని నేను చెప్పిన చోటు వెతుకు..." ఒంటె మూపురం వెనక్కి చూపిస్తూ చాలా కరుకుగా హెచ్చరించింది' ట్రయాంగిల్ మాదిరిగా ఉండే పల్లపు ప్రదేశం కావాలి మనకి'.

అప్పుడు కూడా మాయం కాలేదు నఫీజుని ఆవరించుకున్న సిగ్గు. ఆమె వైపు చూడను కూడా చూడకుండా అటుకేసి పోయాడు.

గాలులు బలంగా వీచినప్పుడు గాలితో పాటుగా పైకి లేచిన ఇసుక రేణువులు ఒంటె మూపురం మాదిరిగా ఉన్న ఆ బండరాయికి తగిలినప్పుడు తయా రైంది పెద్దగుట్ట.

'దీన్ని తవ్విపోస్తే దానికింద ఏదో ఒకటి ఉండటానికి అవకాశాలు తక్కువ. గుట్టలు గోతులమీద ఏర్పడవు' ఎంతో అనుభవం ఉన్న స్పెషలిస్టు మాదిరి చెప్పాడు. వెనక్కి చూడకుండా.

'నేను వెతకమని చెప్పానుగానీ, ఆ గుట్ట క్రింద చూడమని చెప్పలేదు. కాస్తంత నీ బుర్ర ఉపయోగించు. ఎదుటివాళ్ళ మాటల్లో అర్థాన్ని పరిశీలించు' అన్నది జాబిల్లి.

భర్త కోసమే భారీ పార్టీ

బాలీవుడ్ సొట్టబుగ్గల సుందరి ప్రీతీ జింతా లేటు వయసులో మనసుకు నచ్చిన విదే శీయుణ్ణి గుట్టుచప్పుడు కాకుండా పెళ్ళా డేసింది. పెళ్ళయితే చేసుకుంది కానీ, స్నేహి తులు, సన్నిహితుల టార్చర్ నుంచి మాత్రం తప్పించుకోలేకపోయింది. రహస్యంగా పెళ్ళి చేసుకోవలసిన అవసరం ఏమిటి? నీ మొగుణ్ణి మాకు చూపించకుండా ఎందుకు దాచావు? వంటి ప్రశ్నలు వేస్తూ ప్రీతితో ఆడుకుంటు న్నారట! దాంతో ఆ బాధ నుంచి తప్పించు కోవడానికి ఓ భారీ పార్టీ ఇవ్వబోతోంది. పార్టీకి బాలీవుడ్‌లో దాదాపు అందర్నీ పిలవ బోతోంది. పనిలో పనిగా టాలీవుడ్ నుంచి కూడా కొందరు ప్రముఖులకు ఆహ్వానాలు అందబోతు న్నాయి.

అంతకు ముందున్న దానికంటే పది రెట్లు అధికం అయిపోయింది సిగ్గు నఫీజుకి. అక్కడే నిల బడితే ఆమె నోటివెంట ఇంకా ఇంకా ఎటువంటి మాటలు వెలువడతాయోనన్న భయంతో గబగబా ముందుకు పోయాడు.

వందగజాల దూరం పోయేటంత వరకూ అతన్ని ఆవరించుకునే ఉన్నది బిడియం. ఉన్నట్లుండి మటుమాయం అయిపోయింది.

'కమాన్ జాబిలీ... ఇటు వచ్చేయ్..' ఎక్సయిట్‌మెంట్‌ని అణచుకోవటం చేతకాక బిగ్గరగా అరిచాడు.

పరుగు పరుగున వచ్చింది ఆమె. ప్రశ్నార్థకంగా చూసింది.

మరో వందగజాల దూరంలో ఉన్న ఇంకో ఎత్త యిన కొండ గుట్టవైపు చేయి చూపించాడు నఫీజు. ఆ గుట్ట మధ్య భాగంలో నల్లగా కనిపిస్తున్న ఒక నీడను పాయింట్ అవుట్ చేశాడు.

'పల్లపు ప్రదేశం అని క్లియర్‌గా ఉంది పుస్త కంలో. గుహ అని లేదు. గుహకి గోతికి తేడా చాలా ఉంటుంది కదా. నేను అర్థం చేసుకోవటంలో పొర పాటు పడ్డానంటావా?' గుండెలమీద చెయ్యి వేసు కుంటూ అస్పష్టంగా అడిగింది ఆమె.

ఆమె చెప్పిన త్రికోణాకారంలోనే ఉంది నఫీజు చూపిస్తున్న నీడ. బండరాళ్ళ మధ్యన ఉన్న ఒక గుహ అది.

'గొయ్యో... గుహో... ఏదో ఒకటి... ఇప్పటికిప్పుడు మనకి కనిపిస్తున్నది అది ఒక్కటే. పోయిచూస్తే ఒక పని అయిపోతుంది. కౌజు పిట్టను కాల్చుకు తిన టానికి సరైన చోటు. కడుపులు నిండిన తర్వాత ఆలో చిద్దాం' అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడ కుండా, తను వదలకుండా వెంటతెస్తున్న పిట్ట శరీరంతో పాటు అటుకేసి పరుగు మొదలు పెట్టాడు.

'ఆగు.. అంత స్పీడు వద్దు. మనకి కావాల్సింది అదే అయితే. ఆ తర్వాత చాలా పెద్ద ట్రబుల్ ఫేస్ చేయాలి...' అని హెచ్చరిస్తూ అనుసరించింది జాబిల్లి.

ఎత్తుగా ఉన్న ఆ గుట్ట మీది గుహ దగ్గరికి పోతున్న సమయంలో తమకోసం ఆ ప్రదేశా లన్నిటినీ జల్లెడ పడుతున్న ఘనీసుల్తాన్ జనానికి గానీ, దాసోబు అనుచరులకుగానీ కనిపించడం జరిగితే, ఎటువంటి సిచ్యుయేషన్ ఫేస్ చెయ్యవలసి వస్తుందో నఫీజుకి బాగా తెలుసు. అందుకే జాబిల్లి హెచ్చరికను కొంచెంగా కూడా పట్టించుకోలేదు.

ముప్పావు గంటకు పైగానే పట్టింది ఆ నీడ దగ్గరికి చేరుకోవటానికి. జాబిల్లి కోరుకున్నట్టు సరిగ్గా త్రికోణాకారంలోనే ఉన్నది ఎంట్రెన్స్.

ఆ ముందుభాగంలో పిచ్చిపిచ్చిగా పెరిగి ఉన్న ఎండు పొదల్ని గబగబా ఊడ పీకి లోపలికి విసిరేశాడు. జాబిల్లిని లోపలికి పంపి, తను గుహ వెలుపలే ఆగి, దగ్గర ఉన్న ఎడారి కౌజుని డ్రెస్సింగ్ చేశాడు.

'మంట వేయటం పూర్తి అయిపోయి ఉంటుంది. పొగ బయటికి రాకుండా మంట వేసిందంటే తను పెద్ద తోపు కిందే లెక్క వేసుకోవచ్చు' అనుకుంటూ లోపలికి పోయి మొఖం మీద ఎవరో లాగిపెట్టి కొట్టినట్టు అదిరి పడ్డాడు.

మంట వేయలేదు జాబిల్లి. మూడు మూరల ఎత్తున్న ఒక బండరాయి మీదికి ఎక్కి కథక్ డాన్సు చేస్తోంది.

'నీకసలు బుద్ధి ఉందా? ఆ బండ వద్దని చెప్పాను కదా. వినిపించుకోకుండా నన్ను

లోపలికి నెట్టావ్. ఇప్పుడు చూడు.' అతన్ని చూడగానే డాన్సు ఆప కుండానే అడిగింది జీరపడిన కంఠంతో.

బెత్తెడు పొడవున్నాయి అవి. ఎడారి ఇసుక గుట్టల మధ్యన ఉండే రాతి బండల కింద బ్రతుకుతూ ఉంటాయి. చిటికెన వేలంత లావుగా ఉంటాయి వాటి కొండేలు. రేగు ముల్లు మాదిరి కనిపిస్తుంది ఆ కొండె చివర్లో ఉండే ముల్లు. శరీరానికి తగిలిన మరు క్షణం బర్రున బయటికి వస్తుంది విషం... ఆ బాధను భరించటం మానవ మాత్రుడికి సాధ్యపడదు.

ఎడారి తేలు.. ఒంటరిగా జీవించదు. గుంపుగా బతుకుతూ ఉంటాయి. ఒక్కొక్క గుంపులో కనీసం నూట పాతికకు పైనే ఉంటాయి.

అటువంటి గుంపులు రెండు కొండరాయి మీదికి ఎక్కిన జాబిల్లిని టార్గెట్ చేస్తున్నాయి. బురబుర లాడుతూ పైకి వస్తున్న వాటికి అందకుండా ఎగిరెగిరి పడుతోంది ఆమె. పాదాలతో వాటిని కిందికి నెడుతోంది.

చీలమండలవరకు కవర్ చేసే లెదర్ పాదరక్షల్ని ధరించి ఉండటంవల్ల సేవ్ అవుతున్నది ఆమె.

'ఏదో ఒకటి చేయ్ నఫీజు. నన్నువెంటనే తప్పించు' శిలా విగ్రహం మాదిరి నిలుచుండి పోయిన అతన్ని మరోసారి హెచ్చరించింది జాబిల్లి.

డ్రెస్సింగ్ చేసి అపురూపంగా పట్టుకు వచ్చిన పిట్టను కిందకు వదిలేశాడు నఫీజు. కింది నుంచి రెండు గులక రాళ్ళు తీసుకుని రాపాడించడం మొదలు పెట్టాడు.

రెండు నిమిషాలు పట్టింది అతనికి నిప్పు రవ్వల్ని సృష్టించటానికి. జాబిల్లి వదిలేసిన ఎండు పొదలు అంటుకోవటానికి మరో నిమిషం అవసరమైంది.

మంటలే కాకుండా పొగల్ని కూడా వెలువ రించడం మొదలుపెట్టాయి ఆ పొదలు. గుహలో నుంచి బయటికి పోతున్న పొగను పట్టించుకోలేదు అతను. భగ భగలాడుతున్న మండల్ని నేలమీద ఈడుస్తూ ముందుకు పోయాడు.

కథక్ డాన్సు చేస్తున్న హ్యూమన్ బీయింగ్‌ని ఎటాక్ చేయటం కంటే, తమకు అందుబాటు ఎత్తులో ఉన్న పెద్ద మనిషిని కసితీరా కుట్టి చంపటం తేలిక అనుకుని కాబోలు, ఆబగా అతని వైపు దూసుకు రాబోయి మంటల వేడిమి తగలడంతో బెంబేలెత్తి పోయాయి తేళ్ళగుంపులు. కిచకిచమని కెక్కిరిస్తూ గుహలోపలి భాగంలోకి పారిపోయాయి.

'తేళ్ళు కుట్టి చంపుతాయని మాత్రమే నాకు తెలుసు. శబ్దాలు చేస్తాయని తెలియదు. అవి నిజం గానే శబ్దాలు చేస్తాయా?' కొండరాయి మీది నుంచి కిందికి దూకి, అతని దగ్గరకి వస్తూ అడిగింది జాబిల్లి.

'నాకు కూడా సరిగ్గా తెలియదు గాని, నోరు అంటూ ఉన్న ఎటువంటి ప్రాణి అయినా చిన్నదో పెద్దదో ఏదో ఒక శబ్దం చేయక తప్పదని మాత్రం తెలుసు. గుహ ముందు కిందికి వదిలేసిన పిట్ట బాడీని మంటల మీదికి లాగుతూ చెప్పాడు నఫీజు.

'అయితే చీమలకు కూడా నోరు ఉంటుంది కదా. అవి కూడా ఏమైనా చప్పుళ్ళు చేస్తాయా?' నేలంతా సేఫ్‌గానే ఉందని నిశ్చయించుకుని బాసిపట్టు వేసుకుని కూర్చుంటూ అడిగింది జాబిల్లి.

'చిన్నప్రాణం. నోరు కూడా చిన్నగానే ఉంటుంది. శబ్దం కూడా అదే ప్రపోర్షన్‌తో' అంటూ ఉలిక్కిపడి ఆమె మొఖంలోకి చూశాడు నఫీజు.

'యస్. ఇప్పుడు నువ్వు నా మాటలు సరిగ్గా క్యాచ్ చేశావు. మహాసుల్తాన్ నాకు ఇచ్చిన పుస్తకంలో ఈ త్రికోణపు గుర్తు తర్వాత చీమ బొమ్మ ఉంది' మంటల మీది పిట్ట మాడి పోకుండా అటూఇటూ టర్న్ చేస్తూ చెప్పింది జాబిల్లి.

'ఇప్పుడు మనం అవతలకి తరిమింది చీమల్ని కాదు. తేళ్ళని. ఎడారి తేళ్ళు అవి. కుడితే సరాసరి పైకి పోవటమే' చిన్న కంఠంతో చెప్పాడు నఫీజు.

'నాకు కళ్ళున్నాయి మిస్టర్. తేళ్ళు, మండ్ర గబ్బలు కుడితే ఏమౌతుందో తెలుసు. నువ్వు విడ మరిచి చెప్పాల్సిన అవసరం లేదు' విసురుగా అంది జాబిల్లి.

'నిజమే. మరి చీమలు కుడితే?' పిట్ట బాడీలో నుంచి ఒక భాగాన్ని ఊడతీసి ఆమెకు అందిస్తూ అడిగాడు నఫీజు.

'అదే నఫీజు. అదే నాకు సమఝవటం లేదు. తేళ్ళు పాముల్ని వదిలి చీమనే ఎందుకు ప్రస్తావించినట్టు?' ఉప్పుసప్పులేని ఆ చప్పిడి ముక్క నములుతూ అడిగింది ఆమె.

'ఆ చదువేదో చదివింది నువ్వు. నేను కాదు' తను కూడా ఇంకో భాగాన్ని తీసుకుంటూ అన్నాడు నఫీజు.

'ఎంతవరకు చదివావు?' సడన్‌గా సబ్జక్టు మార్చి అడిగింది జాబిల్లి.

'పెద్ద చదువేం కాదు. కాలేజీలో చేరాను. పరీక్షలు ఇంకో పది రోజులు ఉన్నాయనగా పోలీసులు పట్టుకున్నారు' అన్నాడు నఫీజు.

ఎందుకు పట్టుకున్నారో తెలుసుకోవటానికి ఆమె ట్రై చేస్తుందని భావించాడు అతను. నిజం చెప్పాలో, కల్పి తాలను వల్లించాలో తెలియక మధనపడుతూ ఉండగా..

'ఇట్సాల్‌రైట్. ఒక్కోసారి జీవితంలో కొన్ని సిచ్యుయేషన్స్ చాలా ఘోరంగా ఉంటాయ్. ది థింగ్ టు డూ ఈజ్ నాట్ టు కమిట్ ది సేమ్ మిస్టేక్' గంభీరంగా అన్నది జాబిల్లి.

తన బతుకు ఎంత చండాలమైనదో పెద్ద పెద్ద మాటలతో వర్ణించి వేధించకుండా ఆమె చాలా లైట్ తీసు కోవటం నఫీజుకి మింగుడు పడలేదు.

'త్రికోణ ప్రదేశం కనిపించింది. ఇక్కడినుంచి ఎటు పోవాలి? చీమల్ని వెదుక్కుంటూ వెళ్ళవలసిందేనా?' అడిగాడు తన కన్‌ఫ్యూజన్ కప్పి పెట్టుకోవటానికి. 'ఎటు పోవాలో తెలియదు. చీమ బొమ్మ మాత్రం ఉంది' చెప్పింది ఆమె.

మంటల్నిచూసి గుహ లోపలి భాగంలోకి పరారైన తేళ్ళు కళ్ళ ముందు మెదిలి వళ్ళు జలదరించి నట్లయింది నఫీజుకి.

'లోపలికి మాత్రం వద్దు. ఈ గుహకి పై భాగంలోనో, పక్క భాగాల్లోనో వెతుకుదాం' చీమలు చీకటి ప్రదేశాల్లో ఎక్కువసేపు ఉండవు. వాటికి వెలుగు కావాల్సిందే' అంటూ పొగలు విడుస్తున్న పొద మంటల్ని పాదాలతో అదిమి చల్లార్చేశాడు.

'ఆకలి తీరింది. కాసిని నీళ్ళు తాగితే చాలా బాగుంటుంది. నీళ్ళ కోసమైనా మనం గుట్టని గాలించాల్సిందే' అంటూ లేచి బయటికి బయలుదేరబోయి ఎగిరి దూకాడు వెనక్కి.

'ఏమైంది?' అతను వెల్లకిలా పడిపోకుండా పట్టుకుంటూ అడిగింది జాబిల్లి.

'ఏమవ్వాలో అదే అయింది. మనం మంట చేసి సృష్టించిన పొగ ఘనీసుల్తాన్‌కి, ఆ దాసోబుకి కనిపించింది. వచ్చేస్తున్నారు వాళ్ళు' అలజడిగా అన్నాడు నఫీజు.

అతని భుజం మీది నుంచి చూసింది జాబిల్లి.

'పదండి. త్వరగా పదండి. ఆలస్యం చేస్తే మరోసారి తప్పించుకోవచ్చు' అని హెచ్చరిస్తున్న ఘనీ సుల్తాన్ కంఠం వినవచ్చింది చాలా క్లియర్‌గా. పరుగు పరుగున వస్తున్న అతని చంచాలు కూడా కనిపించారు.

'నఫీజు. నో అదర్ వే. బయటికిపోతే దొరికి పోతాం' కంపిస్తున్న కంఠంతో చెప్పింది అతనికి.

'లోపలికి పోతే తేళ్ళకు దొరికిపోతాం. మంటల్ని చూపించి బెదిరించినందుకు కచ్చతో రగులుకుపోతూ ఉంటాయి' అన్నాడు నఫీజు. అనటం అయితే అన్నాడు గాని, అక్కడే ఆగలేదు. గుహలోపలి భాగంలోకి పరుగు మొదలు పెట్టాడు.

బయటినుంచి చూస్తే పాతిక అడుగుల వైశాల్యం కూడా ఉండదనిపించే ఆ గుహ పెద్ద సొరంగం మాదిరి చాలా దూరం విస్తరించి ఉందని రెండే రెండు నిమిషాల తరువాత తెలిసి వచ్చింది అతనికి.

●●●

'జుబ్బా కొండల్లో నిధి అంటూ ఉంటే, అది నా ఒక్కడికే చెందుతుందని నేను ఎన్నడూ ఎవరికీ చెప్పలేదు. ఈ నీరు ఈ గాలి, ఈ నేల అన్నీ నా ప్రజలందరికీ చెందుతాయి. ఆ నిధి మీద కూడా అందరికీ అధికారం ఉంటుంది' శ్యామసుందర్ భుజాలను ఆసరాగా చేసుకుని లేచి నిలబడుతూ గంభీరంగా అన్నాడు మహా సుల్తాన్.

'మీరు కూడా నా ప్రజలే అని అనుకుంటున్నాను కాబట్టి ఆ సంపద కూడా మీదే..' అన్నాడు ఆ తర్వాత.

జుబ్బా కొండల్లో సమావేశం అవటానికి వచ్చిన దాసోబు దాయాది తండాల మెంబర్లు అందరూ చప్పట్లు కొట్టారు. పెద్దపెద్ద గొంతుకలతో సుల్తాన్‌కి జయజయధ్వానాలు చేశారు.

పెదవులు విప్పి చిన్నిపాటి మాట కూడా మాట్లాడకుండా సుల్తాన్ పక్కన నిలుచుని ఉన్న

తెలుగులో సంతోషంగా లేదట!

పంజాబీ భామలు ఎందరో టాలీవుడ్‌ని ఏలి, దున్నేస్తూ ఉంటే 'బంగారం' హీరోయిన్ మీరాచోప్రా మాత్రం తెలుగులో తనకు సంతోషంగా లేదని అంటోంది. తెలుగులో నటిస్తుంటే సంతృప్తిగా లేదనీ, డబ్బు తీసుకున్నాను కాబట్టి నటిస్తున్నాను అన్న భావన కలుగుతోందని చెప్పుకొచ్చింది. అదే బాలీవుడ్‌లో అయితే మాతృ భాషలో నటిస్తున్న అనుభూతి కలుగుతోందట! అసలు ఈ అమ్మడు తెలుగులో ఎన్ని సినిమాలు చేసింది? బాలీవుడ్‌లో ఎన్ని సినిమాలు చేసింది? ఇవేవీ పట్టించుకోకుండా తెలుగులో అవకాశాలు రావడం లేదు కాబట్టి తెలుగులో నటిస్తే సంతోషంగా లేదు అనడం ఎంతవరకు న్యాయం? అంటూ టాలీవుడ్ జనాలు మండిపడుతున్నారు. అందమూ అంతంత మాత్రమే... నటన కూడా అదే రేంజ్‌లో ఉండే మీరా చోప్రా గురించి మన వాళ్ళు ఎప్పుడో మరిచి పోయినా టాలీవుడ్‌ను మాత్రం మీరా మరిచి పోన ట్టుంది. అందుకే అలాంటి పనిలేని స్టేట్‌మెంట్లు ఇస్తోంది అంటున్నారు సినీ జనాలు.

శ్యామ్‌సుందర్ కనులతోనే లెక్కపెట్టాడు వారందరినీ.

చిన్నాచితక, ముసలీ ముతక వయస్సు గల వాళ్ళు నాలుగు వందల మందికి కొంచెం అటూ ఇటూగా ఉన్నారు. కత్తులు, బరిశెలు, తుపాకులు పట్టుకుని అవసరమైతే పోరాటాలు చేయగల సమర్థులు రెండు వందలకు కొంచెం ఎక్కువగానే కనిపిస్తున్నారు.

ఎడారి ఎండలను కొంచెంగా కూడా లక్ష్యపెట్టని బండ రాళ్ళవంటి ఆ పర్సనాలిటీలను చూసి, మహా సంతోష పడి పోతున్నాడు సుల్తాన్ బాడీగార్డు.

జుబ్బా నగరంలో చాలామంది సుల్తాన్‌సాబ్‌కి విశ్వాస పాత్రులు ఉన్నారు. సైనికుల్లో కూడా ప్రాణాలు ఇచ్చే పని మంతులున్నారు. ఇప్పుడు గనుక మనం వాళ్ళని వెంట బెట్టుకుని నగరానికి పోగలిగితే విజయం మనదే. ఆ పాపి రహంతుల్లా దుస్తులు తడుపు కుంటూ దూరంగా పారిపోయి తీరతాడు' ఉద్రేకం నిండిన కంఠంతో చెప్పాడు శ్యామ్‌సుందర్‌కి.

జుబ్బా సిటీ మీద యుద్ధానికి పోవటం అతను చెప్పి నంత తేలిక కాదేమోననిపించింది శ్యామ్‌సుందర్‌కి.

రహంతుల్లా పిచ్చివాడు కాదు. తనను అనుస రించటానికి సిద్ధపడిన వారికి అవసరమైన ఆయు ధాల్ని సిద్ధం చేసే ఉంటాడు. అవి తప్పకుండా ఆధునిక మైనవే కావచ్చు.

పాతకాలపు ఆయుధాలు పట్టుకుని బయలు



దేరిన దాసోబు జనం అతని సైనికుల ముందు ఎంత సేపు నిలబడగలరు?

'పదండి హుజూర్. వెంటనే ప్రయాణం మొదలు పెట్టండి. మిమ్మల్ని మీ సింహాసనం మీద కూర్చోబెడతా మని నేను భగవంతుడి మీద ప్రమాణం చేస్తున్నా. ఉద్రేకం నిండిన కంఠంతో ఎనౌన్స్ చేశాడు' దాసోబు.

'వద్దు దాసోబూ. వద్దు. అతి తొందరపాటు అస్సలు పనికిరాదు. ఆలోచించకుండా అడుగు కదిపితేసర్వ నాశనం అయిపోతుంది' వెంటనే అడ్డుకున్నాడు శ్యామ్ సుందర్.

'మా దమ్ము ధైర్యాన్నే శంకిస్తున్నారా మీరు?' కోరగా అడిగాడు దాసోబు.

'అవి మీకు పుష్కలంగానే ఉన్నాయని నాకు తెలుసు. మీకు తెలియంది ఏమిటంటే రహంతుల్లా దమ్ము. అతని దగ్గర ఎంత మంది ఉన్నారో, వారి దగ్గర ఎటు వంటి ఆయుధాలున్నాయో తెలుసుకోకుండా యుద్ధా నికి పోతే ఓటమి తప్పదు. అసలు అతను గనుక ఆ నిధిని స్వాధీనం చేసుకుని ఉంటే ఓటమి ఒక్కటే కాదు. ఈ భూమి మీద మీ ఆనవాళ్ళు కూడా కనిపించ కుండా పోతాయి' గంభీరంగా అన్నాడు శ్యామ్‌సుందర్.

'ఆ నిధి అతనికి చిక్కలేదు శ్యామ్‌సాబ్' అన్నాడు దాసోబు.

కనులు చిట్లించి చూశాడు శ్యామ్‌సుందర్.

అంతవరకూ దాచి ఉంచిన రహస్యాన్ని అప్పుడు అతను అలా చూసినప్పుడు బయట పెట్టాడు దాసోబు.

ఘనీసుల్తాన్‌కి చిక్కినట్లే చిక్కి జాబిల్లి మటు మాయమైపోయిందనే మాట మహా సంతోషాన్ని, అంతకు మించిన ఆదుర్దాని కలిగించింది శ్యామ్ సుందర్‌కి.

అతనికి ఒక్కడికేకాదు. స్థిరంగా నిలబడి ఉన్న మహాసుల్తాన్ కూడా తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు.

'నా మూలంగా కష్టాలకు గురైంది ఆ బిడ్డ. నా సింహాసనం గురించి తర్వాత ఆలోచిస్తాను. ముందు ఆమెను వెతికి పట్టుకోవాలి' కచ్చితమైన కంఠంతో ఎనౌన్స్ చేశాడు.

మహాసుల్తాన్‌కి విధేయుడిగా ఉంటానని ప్రమాణం చేశాడు దాసోబు. అప్పటికప్పుడు తన వారం దరినీ కలుపుకుని మళ్ళీ జాబిల్లిని వెతకటానికి ప్రయా ణమై తీరాలి. కాని ఒక్క అడుగు కూడా అవతలికి వేయ కుండా తల వంచుకుని నిలబడ్డాడు,

'ఏమైంది నీకు? ఏమిటి సంగతి?' ఆశ్చర్యంగా అడిగాడు శ్యామ్‌సుందర్.

'రెండు రోజులు వ్యవధి ఇచ్చాను ఆ ఘనీ సుల్తాన్‌కి. రెండు రోజుల లోపల అతన్ని అడ్డు కోవడం కుదరదు. ఆ పిల్లను అతను వెతికి పట్టు కున్నా కూడా నేను కాదని అడ్డు చెప్పలేను' తల ఎత్త కుండా చెప్పాడు.

'ఈ లోపు అతనికి నిధి లభిస్తే?' అసహనంగా అడిగాడు శ్యామ్‌సుందర్.

'అతని అదృష్టంగా భావించబడుతుంది'.

'రహంతుల్లా సైనికులు మన సుల్తాన్ కోసం ఇంకా వెతుకుతూనే ఉన్నారు. నిధితో పాటుగా ఆ ఘనీసుల్తాన్ వాళ్ళ కంటపడితే?' మరో మాట అడి గాడు శ్యామ్‌సుందర్.

'ఆ పని జరిగే పక్షంలో మేం కల్పించుకుంటాం. వాళ్ళ దగ్గర్నుంచి ఆ నిధిని స్వాధీనం చేసుకుని సుల్తాన్ సాబ్‌కి అప్పగిస్తాం' తడుముకోకుండా చెప్పాడు దాసోబు.

మాయమైపోయింది శ్యామ్‌సుందర్ మనసులో అడుగు పెట్టిన అసహనం. 'ఓ.కే దాసోబూ. మంచి మాట మహా పసందుగా మాట్లాడావు. నీ అను చరుల్ని సిద్ధంగా ఉండమని చెప్పు. రహంతుల్లా సైని కుల మీద ఒక కన్నువేసి ఉంచాలి. నిధితో పాటు మా అమ్మాయిని కూడా క్షేమంగా తీసుకురావాలి' అన్నాడు.

అతని మాటలకు పాజిటివ్‌గా తల ఊపబోయి - ఉన్నట్లుండి చాలా అనుమానంగా చూశాడు దాసోబు.

'మీ ఉద్దేశం ఏమిటి? నిధితో పాటుగా ఘనీ సుల్తాన్ వాళ్ళకి దొరికిపోతాడనా?' అడిగాడు.

'పిచ్చి దాసోబూ... నువ్వు ప్రాక్టికల్‌గా ఆలో చించటం నేర్చుకోవాలి. పురాతన కాలపు నిధులు ఎక్కడ పడితే అక్కడ కనిపించవు. ఎవరికి పడితే వారికి లభించవు. మీ అందరి మాటల్ని బట్టి చూస్తుంటే మీ అందరికీ ఆశలు రేకెత్తిస్తున్న ఆ నిధి ఏదో చాలా పెద్ద మొత్తంలోనే ఉంటుందని నాకు అనిపిస్తోంది. చేతుల్లో పెట్టుకుని, జేబుల్లో దాచుకుని, చిన్న చిన్న మూటల్లో భద్రపరచుకునేది కాదు అది. తరలించటానికి పెద్దపెద్ద వాహనాలు అవసరమవుతాయి. అటువంటి వాహనాలు ఈ ఎడారిలో ప్రయాణం చేస్తే అది రహస్యంగా జరగదు. కచ్చితంగా అందరికీ తెలిసి పోతుంది' అన్నాడు శ్యామ్‌సుందర్.

మౌనంగా తల ఊపాడు దాసోబు. ఉన్నట్లుండి తన అనుచరులవైపు తిరిగాడు. 'పదిమంది బయలు దేరండి. రహంతుల్లా సైనికుల జాడ గమనించి వారిని కని పెట్టుకుని ఉండండి' ఆజ్ఞ ఇచ్చాడు.

ఫ్రెష్‌గా కనిపిస్తున్న వాహనాలను ఎంపిక చేసుకుని అప్పటికప్పుడు ఎడారిలోకి పరుగులు తీయిం చారు అతను ఎంపిక చేసిన అనుచరులు.

'హుజూర్. మీరు ఒంటరిగా ఈ గుడారంలో ఉండవలసిన అవసరం లేదు' మా తండాలు విడిది చేసిన లోయలోకే పోదాం' వినయంగా మహా సుల్తాన్‌కి చెప్పాడు దాసోబు.

తాము, తమవారు తప్ప పరాయి వారెవరూ అడుగు పెట్టకూడదని అతను అప్పుడు ఎప్పుడో చెప్పిన మాటలు వెంటనే గుర్తుకు వచ్చాయి శ్యామ్ సుందర్‌కి.

'జుబ్బా పాలకులతో విరోధం ఉన్నప్పటి నియమం అది. ఇప్పుడు విరోధం సమసిపోయింది కాబట్టి పట్టిం పులు అనవసరం' అతని అనుమానం గమనించి వెంటనే చెప్పాడు దాసోబు తండాలో ఒక వృద్ధుడు.

'అసలు మీరందరూ ఒకచోట సమావేశం జర పాలనే నియమం ఎందుకు విధించబడింది? సమా వేశమై ఏం చేస్తారు? ఎవరెవరు ఎంత సంపా దించారో లెక్కలు చెప్పుకోవటానికా? పెళ్ళి వయసు వచ్చిన వారికి జోడీలు వెతికి పెట్టటానికా?' నవ్వుతూ అడిగాడు శ్యామ్‌సుందర్.

'వెళుతున్నాం కదా, మీకే తెలుస్తుంది' తను కూడా నవ్వుతూనే చెప్పాడు ఆ వృద్ధుడు.

గుంపులు గుంపులుగా మహాసుల్తాన్ దగ్గరకు ఎలా వచ్చారో, అదే మాదిరి గుంపుకట్టి జుబ్బా కొండల మధ్య ఉన్న ఒక లోయ దగ్గరికి బయలుదేరారు దాసోబూ, అతని తండాల జనం అందరూ.

వంద అడుగుల వెడల్పు మాత్రమే ఉంది లోయ లోకి పోయే దారి. చుట్టూ ఐదారొందల అడుగుల ఎత్తు న్నాయి కొండలు.

పూర్వకాలంలో మహామహాకాయులు తమ శరీరాల్ని చల్లబరుచుకోవటానికి తయారు చేసుకున్న పెద్ద స్విమ్మింగ్ పూల్ వంటి నీటి గుంట ఒకటి ఆ లోయలో కనిపిస్తోంది.

దాని ఒడ్డున నిటారుగా నిలబడి ఉన్నది జేగురు రంగులో ఉన్న కొండరాయి. మెత్తటి తివాచీలు పరిచి ఉన్నాయి దానిచుట్టూ. ఎడారి గడ్డితో తయారుచేసిన పెద్ద పెద్ద బుట్టల్లో నోరు ఊరించే తీపి పదార్థాలు నింపబడి ఆ తివాచీల మీద కనిపిస్తున్నాయి. గుట్టలు గుట్టలుగా వచ్చి ఆ పదార్థాలను ఆరగిస్తున్నాయి నల్లగా నిగనిగమెరిసిపోతున్న చీమలు అనేకం!

(ఇంకా వుంది)

సురభి

భలే రోడ్డు

చల్లచల్లని రేయిలో నదీవిహారం... ఓహ్ తలచుకుంటేనే అందమైన అనుభూతులు తలుపు తడుతున్నాయి కదూ! అయితే ఎక్కువగా నదీ తీర ప్రాంతాలను, ఆ చుట్టుపక్కల ఉన్న ప్రకృతి దృశ్యాలను ఆస్వాదించాలంటే మోటార్ బోట్స్‌లోనే వెళ్ళాల్సి వచ్చేది. కానీ చైనాలో ఆ నది అందాలను వీక్షించాలంటే మాత్రం మోటార్ బోట్స్ అవసరం లేదు. చక్కగా నడుచుకుంటూ వెళ్లవచ్చు.

చైనాలో యువానెన్ (xuanen) అనే ఆ నగరంలో నదిపై పాదచారుల కోసం కాలిబాట నిర్మించారు. అది కూడా నది మధ్యలో నుంచి వెళుతుంది బాట. నదికి ఇరుపక్కల ఉన్న సుందర దృశ్యాలను తనివితీరా ఆస్వాదించవచ్చు. కావలసినంతసేపు గడిపి సెల్ఫీలు తీసుకోవచ్చు. నది మధ్యలో వంతెన, భలే ఉంది కదూ!

కుక్కల పండగ

ప్రపంచంలో అత్యంత విశ్వాసమైన జంతువు ఏదంటే ముందుగా గుర్తొచ్చేది శునకమే! స్నిపర్ డాగ్స్‌గా, పెట్స్‌గా మనుషుల జీవితంలో అవొక భాగమైపోయాయి. అలాంటి కుక్కల కోసం ఒకరోజును డెడికేట్ చేశారు ఆ దేశ ప్రజలు. ఆ రోజు తమ పెంపుడు కుక్కలకు పూజలు చేస్తారు. ఈ వింత ఆచారం గురించి తెలుసుకోవాలంటే నేపాల్ వెళ్ళాల్సిందే!

నేపాలీల ముఖ్యమైన పండుగల్లో 'తిహర్' ఒకటి. ఈ పండగ సందర్భంగా నేపాల్ వాసులు తమ పెంపుడు కుక్కలను పూజిస్తారు. మన దీపావళిని పోలి ఉండే ఈ పండగను నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో రెండోరోజును కుక్కల కోసం కేటాయించారు. దీన్నే 'కుకుర్ తిహర్'గా వ్యవహరిస్తారు. మనుషులకు అత్యంత విశ్వాసపాత్రమైన ఈ నాలుగుకాళ్ళ జీవిని ఈ సందర్భంగా గౌరవించుకుంటారు. ఆచారం కొత్తగా ఉంది కదూ!



రోడ్డే లేని నగరం

ఆ ఊరికి వెళ్ళాలంటే బస్సులుండవు. కార్లలో వెళ్ళాలంటే కుదరదు. ఎందుకంటే ఆ ఊరికి రోడ్డుమార్గమే లేదు మరి!

పెరూ దేశ అడవులలో ఉన్న ఐకిటోస్ అనే ఈ నగరానికి వెళ్లాలంటే రోడ్డు మార్గం లేదు. ఇక్కడ సుమారు అయిదు లక్షలమంది నివసిస్తున్నారు. ఈ నగరానికి చేరుకోవాలంటే విమానంలో వెళ్ళాలి లేక పడవలో వెళ్ళాలి. ఒక పక్క అమెజాన్ అడవి, మరోపక్క నది ఈ నగరాన్ని చుట్టి ఉంటాయి. దీనికి రోడ్డు మార్గమే లేదు. ప్రపంచంలోనే రోడ్డు మార్గం ద్వారా చేరుకోలేని అతిపెద్ద నగరం ఇదొక్కటేనట! నిజంగా విశేషమే కదూ!

అమ్మమ్మల బడి

ఆ ఊళ్లో ఉన్న ముసలీ ముతకా రోజులో రెండు గంటల పాటు ఇళ్ళల్లో దర్శనమివ్వరు. అదీ ఆడవాళ్ళు మాత్రమే. మీ అమ్మమ్మ లేదంటే మీ నానమ్మ ఎక్కడికెళ్ళిందని ఎవరినైనా చిన్నపిల్లలనడిగితే, వాళ్ళు నవ్వుతూ బడికెళ్ళారు' అని చెబుతారు. ఇప్పుడీవయసులో బడికా? అని ఆశ్చర్యపోవడం అడిగిన వాళ్ళ వంతు!

మహారాష్ట్రలోని థానేలో పంగానే అనే ప్రాంతంలో యోగేంద్ర బంగార్, మోతీరాం దలాల్ చారిటబుల్ ట్రస్ట్ ఓ స్కూలును ప్రారంభించింది. ఆ స్కూలు ప్రత్యేకంగా అమ్మమ్మలు, నానమ్మల కోసమే! 'ఆజిబైచిశాల' అంటారు దాన్ని. నిరక్షరాస్యులైన అవ్వల కోసం ఏర్పడిన మొట్టమొదటి స్కూలు. ప్రతిరోజు రెండు గంటలపాటు సాగుతుంది వారి చదువు. అంతేకాదండోయ్, వారికి యూనిఫామ్ కూడా ఉంది. ప్రతి ఒక్కరూ గులాబీ రంగు చీర కట్టుకురావాల్సిందే స్కూలుకి! అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రారంభించిన ఈ బడిలో ఇప్పటికైతే 28 మంది దాకా చదువుకుంటున్నారు. చదువు లేకపోవడంవల్ల ఏం కోల్పోయామో తమకు తెలుసనీ, ఇప్పుడు చదువుకుంటుంటే చాలా ఉత్సాహంగా ఉంటోందని చెబుతున్నారు ఆ అమ్మమ్మలు, నానమ్మలు! మరి వాళ్ళకు ఆల్ ది బెస్ట్ చెబుదామా!

-నర్మద వాసిరెడ్డి

ఉరకలై గోదావరి

-శ్రీకాంతి

‘ఉరకలై గోదావరి ఉరికె నా ఒడిలోనికి... సొగసులై బృందావని విరిసె నా సిగలోనికి జత వెదుకు హృదయానికి శృతి తెలిపె మురళీ, చిగురాకు చరణాలకి సిరిమువ్వ రవళి రసమయం జగతీ!

మధురమైన కంఠస్వరంతో కళ్ళు మూసుకుని, పాటలో తాదాత్మ్యం చెందుతూ పాడుతున్నాడతడు. తోటి విద్యార్థులతో పాటుగా లెక్చరర్స్ కూడా ఆ పాటలో లీనమై పోయి వింటున్నారు. అవును.. గండుకోయిల స్వరం అతనిది. అంతకు మించి నేర్చుకోవాలన్న తపన, భావయుక్తంగా పాడాలన్న తాపత్రయం అతని స్వంతం. ఆంధ్రా యూనివర్సిటీ యం.టెక్ విద్యార్థుల వనభోజన మహోత్సవం, కార్తీకమాసం సందర్భంగా ఏర్పాటు చేసుకున్నారు వాళ్ళంతా.

పాట పూర్తికావటంతోనే హర్షధ్వానాల వెల్లువ కురిసిందక్కడ. విజిల్సూ.. గోలగోలగా వన్స్‌మోర్ అంటూ చప్పట్లూ... కేకలూ...

“థాంక్ యు, థాంక్ యు!’ తన భావోద్వేగాలను అణచుకుంటూ చుట్టూచూశాడు. అబ్బాయిలంతా అడ్మైరింగ్‌గా చూస్తుంటే, అమ్మాయిలంతా ఆరాధనతో చూస్తున్నారు. పరీక్షగా అమ్మాయిల వైపు చూశాడు. తనకి కావలసిన కళ్ళు... అవిగో... మిలమిలలాడిపోతూ మెరిసిపోతున్నాయి. ఆ కళ్ళలో ఆనందం తాండవం చేస్తోంది. బహుశా అది తనకి మాత్రమే అర్థమవుతుందేమో! తీయని నిట్టూర్పు వెలువడింది అతని కంఠం లోంచి.

“నీ గానం అద్భుతం సాకేత్! లంచ్ బ్రేక్ తర్వాత మరిన్ని పాటలు పాడాలి సరేనా? గాళ్స్ అండ్ గైస్ నౌ సమ్ గేమ్స్... ఓకే?” అందరినీ లేవదీస్తూ స్పూన్స్ ఆటకి రెడీ చేశారు ప్రభాకర్ సార్.

సాకేత్ కనులు ఆమె కోసం వెదికాయి. ఆమె అమ్మాయిల గుంపులో కలసిపోయి చాటుగా అతన్నే గమనిస్తోంది. ‘మదిలో తీయని తీపి.. అబ్బా’ అనుకుంటూ తానూ గేమ్ కోసం సిద్ధమయ్యాడు సాకేత్.

ఆడినన్ని ఆటలు ఆడి, పాడినన్ని పాటలు పాడి, నవ్వినన్ని జోక్స్ చెప్పుకుని, ఉసిరిచెట్టు కింద మృష్టాన్న భోజనం పులిహోరా, బూరెలతో సహా ఆరగించి, సాయంత్రం స్నాక్స్, తేనీటి సేవనం తరువాత అంతా తిరుగుముఖం పట్టారు కాలేజీబస్‌లో.

సాకేత్ మనసంతా చిత్రమైన అనుభూతి. తన సఖి మీదనే అతని కళ్ళు. తన చూపులు ఆమెను వెంటాడుతున్నాయని ఆమెకు తెలుసు. అయినా దాగుడు మూతలు ఆడుతుంది. పెదవి విప్పి పలకరించదు కానీ తానంటే ఆమెకు ఇష్టమని అనిపిస్తూ ఉంటుంది. ఎందుకో మరి ఈ భావనకు మాత్రం లాజిక్ లేదు. తను పాడిన పాటలకు ఆమె ఎంతో ఎంజాయ్ చేసిందని తన మనసుకు తెలుస్తూనే ఉంది. తన వెనుకనే ఆమె చూపులు తారాడుతూ, మృదువుగా పూలరేకుల్లా గుచ్చుకుంటూ ఉంటాయి.

‘ఏమిటి సాకేత్ ఆలోచనలు? ఏదీ, ఒక్కపాట

పాడు!" కిషోర్ సార్ అడిగారు. బస్ వేగంగా పోతోంది. కొంతమంది దారిలో దిగిపోయారు. కొంతమంది సిటీ వరకూ వస్తున్నారు.

"చాలా పాడాను కదా సర్.." మొహమాటంగా అన్నాడు సాకేత్.

"పాడటం నీకు పాషన్, వినటం మాకు ఇష్టం. ఊ... కానీ.. ఏదైనా భావగీతం.. మంచి రొమాంటిక్ మెలోడీ... ప్లీజ్.." ప్రభాకర్‌సార్ అన్నారు.

'పాడరా..' చెప్పాడు పక్కనే కూర్చున్న మిత్రుడు వినీల్. మళ్ళీ గొంతు సవరించుకున్నాడు సాకేత్.

"ఒక వేణువు వినిపించెను అనురాగ గీతికా..

ఒక రాధిక అందించెను నవరాగ మాలికా.."

పాట పూర్తవుతూ ఉండగా తన స్టాప్‌లో దిగాలి కాబట్టి అయిష్టంగా లేచింది అతని నాయిక. ఒక్కక్షణం ఆమె కనులు అతని కనులతో మంతనాలాడాయి. తడబడిన అతని మనసు పాటను శ్రుతి తప్పించింది. ఒక్క క్షణంలో పాటా పేసి "గొంతు చాలా స్ట్రెస్ అయింది సర్.. మై అపాలజీస్" అన్నాడు బస్ దిగబోతున్న ఆమె వైపే చూస్తూ... ఆమె కళ్ళు దిగులుగా అతన్నే చూస్తుండగా బస్ దిగింది. బస్ దిగిన ఆమెవైపే కిటికీలోంచి చూస్తూ ఉండిపోయాడు సాకేత్. క్షణాల్లో బస్‌వేగం పుంజుకుని ఆమెను దాటేసి దూసుకుపోయింది.

'ఆ సోగకళ్ళు, చూస్తున్నకొద్దీ చూడాలనిపించే ఆ ముఖారవిందం...అనన్య, ఐ లవ్ యూ... నిన్ను పొందే భాగ్యశాలి ఎవడో!' అనుకున్నాడు అసూయగా.

●●●

'తప్పు తప్పు. తాను ఎక్కువగా ఆలోచించకూడదు అతని గురించి...క్లాసులు అయిపోయాక, ఒంటరిగా కూర్చొని ఆలోచిస్తోంది అనన్య. అతని చూపులు ఆమెను గిలిగింతలు పెడుతున్నాయి. అతని పాట చెవుల్లో మళ్ళీ మళ్ళీ సన్నాయి రాగాలు వినిపిస్తోంది. ఇప్పుడు ఇక్కడికి సాకేత్ వస్తే? ఆలోచనలు తెగటం లేదు. వెంటనే తండ్రికిచ్చిన మాట గుర్తొచ్చింది.

చదువంటే ఎంతో ప్రాణం తనకు. డిగ్రీతో చదువు ఆపించేసి పెళ్లి చేసేస్తానని తన తండ్రి అంటే ఎంతో బతిమాలి, ప్రేమ వ్యవహారాల జోలికి పోనని తండ్రికి మాటిచ్చి మరీ పీజీలో జాయిన్ అయింది తాను. ఒక్క మూడు నెలల్లో చదువైపోతుంది.

'వెనకాల ఏదో సవ్వడి. ఎవరో ఉన్నారు. వెనక్కి తిరిగి చూసింది అనన్య. సాకేత్ వెనక బెంచీలో కూర్చుని తననే తదేకంగా చూస్తున్నాడు. వెంటనే కంగారుగా లేచి బయటికి వెళ్ళబోయింది.

"ప్లీజ్ అన్నూ, నీ చంద్రబింబాన్ని చూడనివ్వు, నా తనివితీరా.." ఆమె ఎదురుగా వచ్చి నిలుచున్నాడు సాకేత్.

"అరె, ఇదేమిటి? ప్లీజ్ నన్ను వెళ్ళనివ్వండి" తడబడుతూ అడిగింది.

పిచ్చివాడిలా ఆమె ముఖంలోకే చూస్తూ ఉండిపోయాడు సాకేత్. నిజంగా చంద్రబింబమే. గుండ్రని ముఖంలో కలువ మొగ్గల్లాంటి కళ్ళు... చక్కని తీరుగా ఉన్న సన్నని ముక్కుకు తళతళ మెరిసే పుడక... చెవులకు ఊగే హేంగింగ్స్.

"మార్వలెస్.." అతని పెదాలు కదిలాయి.

"అన్నూ... నా మనసులోని మాటను ఇప్పటికీ బయటపెట్టలేకపోతే, నేను నిజంగా పిచ్చివాడినే అవుతాను. ఐ లవ్ యూ... నువ్వంటే నాకు ప్రాణం...పిచ్చి" అతని చేతులు ఉద్రేకంగా ఆమెను చుట్టేశాయి.

అతని పెదవులు ఆమె అధరాలపై పువ్వు మీద వాలిన తుమ్మెదలా వాలాయి. తన అర చేతుల్లో ఆమె ముఖాన్ని ఇముడ్చుకుని, తన ప్రేమలోని గాఢత అంతా ఆమె గ్రహించేలా పెదవుల మీద, చెక్కిళ్ళ మీద, నుదుటి మీద, తల మీద పిచ్చిగా ముద్దాడాడు.

అనన్యకి మతిపోయినట్టు అయింది. భయంతో గజగజ వణికిపోయింది. "ప్లీజ్ సాకేత్, నన్ను వదలవూ?" దీనంగా వేడుకుంది. ఆమె ముఖమంతా మనసులోని అలజడితో చెమట పట్టేసింది. అది చూసి కలవరపడిన సాకేత్ గబుక్కున ఆమెను వదిలి పెట్టాడు.

"ఐ... అయామ్ సారీ అన్నూ.."

ఆమె వెళ్ళబోతూ ఉంటే చేయిపట్టుకుని ఆపాడు సాకేత్.

"జా... జాగ్రత్తగా వెళ్ళు..." స్వప్నావశిష్టుడిలా పలికాడు.

వాలిపోయిన కనులతో బయటకు నడిచింది అనన్య. ఇప్పుడామె కన్నుల్లో సిగ్గులే కాదు, సంతోషపు మెరుపులు కూడా.

•••

"నాకు ఆస్ట్రేలియాలో జాబ్ రావటం, నీకు వెంటనే వీసా రావటం మన అదృష్టం కదూ?" గగన సీమలో ఎగురుతున్న విమానంలో పక్కనే కూర్చున్న అనన్య చేయి నిమురుతూ అన్నాడు సాకేత్. వాళ్ళిద్దరికీ ముందు రోజే రిజిస్టర్ ఆఫీసులో వివాహం జరిగింది.

"అవును.. కానీ ఆంటీ ఒప్పుకున్నట్టుగా మా అమ్మానాన్న కూడా ఒప్పుకుని ఉంటే బాగుండేది" ఆమె కళ్ళు చెలమలయ్యాయి.

"అయ్యో... అన్నూ.. వద్దురా.. నేను లేనా నీకు? అమ్మానాన్నా మనల్ని క్షమిస్తారు తప్పకుండా! ఏడవకు... నువ్వు బాధపడితే నేను భరించలేను. మనల్ని వారు తప్పక ఆదరిస్తారు. ప్రేమ పేరుతో మీ అమ్మానాన్నలకు దూరం చేసినందుకు నన్ను తిట్టుకోకు. రాబోయేకాలం మనకు మంచిదే.." ఆమె భుజంచుట్టూ చేయివేసి దగ్గరకు తీసుకున్నాడు సాకేత్. తలపంకిస్తూ అతని భుజాన తల వాల్చింది అనన్య.

కొన్ని గంటల అనంతరం...

సిడ్నీ ఎయిర్‌పోర్ట్‌లో కాలుపెట్టారు ఇద్దరూ. టాక్సీ చేసుకొని, తన స్నేహితుడి అన్న ఇంటికి వెళ్ళాడు సాకేత్, అనన్యతోపాటుగా. ముందుగానే అన్నీ మాట్లాడుకోవటం వలన తనే వీళ్ళకి తమ పక్కనే ఇల్లు చూసి పెట్టాడు సాంబశివ. ఫర్నిష్డ్ హౌస్ కావటంతో వీళ్ళకి ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. సాంబశివ భార్య సుమతి, సాకేత్ వాళ్ళ ఫ్లాట్‌లోనే మొదటిరాత్రి ఏర్పాట్లు చేసింది.

పగడాల్లా మెరిసిపోతున్న ఆమె పెదవులపై దాడిచేశాడతడు. ఆమె మెత్తని దేహాన్ని ఆరాటంగా నలిపేస్తూ శయ్యమీదకు జేర్చాడు. మైనపు ముద్ద తన ఆకృతినీ, అస్తిత్వాన్నీ మార్చుకున్నట్టు అతని చేతుల్లో కరిగిపోతోందామె.

•••

పాల నురుగులాంటి తెల్లని చీర, జాకెట్ ధరించిన అనన్య నిజంగానే ఆకాశంలోంచి నేలకు జారిన నెలవంకగా ఉంది. బారెడు వాలుజడకు అరవిరిసిన మల్లెలమాల చుట్టి, జడపైన మూడు మూరల మల్లెపూలు పెట్టింది సుమతి. మీగడ రంగులోని అనన్య తనూలత, ఏవేవో సోయగాలతో హొయలు పోతోంది. ఎర్రని తిలకం ఆమె నుదుట కొత్త అందాలను రచియిస్తోంది. ఆ ఫాలభాగంపై ఉండుండీ వాలుతున్న ముంగురులు తెల్లగులాబీ మీద వాలుతున్న తుమ్మెదలను తలపిస్తున్నాయి. రెండు చేతులకూ తెలుపు, ఎరుపు కాంబినేషన్‌లో గలగలలాడే మట్టిగాజులు.. చెవులకు, మెడలో ధరించిన ఎర్రని కెంపుల ఆభరణాలు ఆమె లజ్జారుణిమకు భాష్యాన్నిస్తున్నాయి. పాదాలకు ధరించిన మువ్వల మంజీరాలు ఇద్దరి మనసుల్లో జనిస్తున్న కోర్కెలకు తాళం వేస్తున్నట్టు ఘల్లుఘల్లుమని మోగుతున్నాయి. తనవాడైన సాకేత్ దగ్గరకు చొరవగా వెళ్ళలేక, తలవంచుకొని సిగ్గుతో నిలబడిపోయింది అనన్య.

"ఓహ్ లవ్లీ... ఎంత బాగున్నావు అనన్య.. మైడియర్ అన్నూ! నుదుట బొట్టు పెడితే ఇంత సౌందర్యమా?" ధవళవస్త్రాలు ధరించిన సాకేత్, ఆ నవమన్మథుడిని తలపిస్తున్నాడు. ఆమె చేయిని అందుకుని, తన పక్కనే మంచం మీద కూర్చోబెట్టుకున్నాడు. ఆమె చేతివేళ్ళను తన వేళ్ళతో పెనవేశాడు. భుజం మీద చేయివేసి నిమిరాడు. లేత నడుమును తన బలమైన హస్తంతో చుట్టేసి, ఒడిలోకి లాక్కున్నాడు. ముంగురులను సవరిస్తూ ముందుకు వంగి, ఆమె ముఖాన్ని ముద్దులతో ముంచెత్తాడు. పూలజడలోని మల్లెపూలను ఆఘ్రాణిస్తూ, అవి రెచ్చగొడుతున్న కోర్కెలు మనసును అణువణువూ ఊపేస్తుంటే, పగడాల మాదిరి మెరిసిపోతున్న పెదవులపై దాడి చేశాడు. ఆమెను గాఢంగా మరింత గాఢంగా హత్తుకుంటూ, ఆమె మెత్తని దేహాన్ని ఆరాటంగా నలిపివేస్తూ శయ్యమీద పరుండజేశాడు.

అనన్య మనస్సూ, శరీరమూ లయ తప్పుతున్నాయి. మైనపు ముద్ద తన ఆకృతిని, అస్తిత్వాన్ని మార్చుకుంటున్నట్టు అతని చేతుల్లో కరిగిపోతోంది. ఆమెలోని స్త్రీత్వం మేలుకొని, తమకంతో అతనిలోని పురుషత్వాన్ని సవాలు చేసింది. తనకు తెలియకుండానే అతని నడుము చుట్టూ చేతులు వేసి అధాటుగా తన మీదకు లాక్కుంది. పున్నమి నాడు ఉధృతంగా పొంగే కడలివంటి తన ఎదభాగాన్ని, అతని ముఖంతో నొక్కుకుంది. నరనరంలోనూ కోరికల ఝరులు చెలరేగుతుంటే, నున్నని అతని చెంపమీద మునిపంటితో కొరికింది. "ఊ.." తీయని బాధతో మూలిగాడు సాకేత్. అనన్య నడుము ఒంపులో నఖనక్షత్రాన్ని గుచ్చాడు తనకు తెలియకుండానే.

"అన్నూ... ఇది కలకాదు కదా... నువ్వు నా సొంతమే కదా... ఐలవ్‌యూ... నిన్ను నాలో దాచేసుకుంటాను. నీలోని నిధులన్నీ దోచేసుకుంటాను" ప్రణయవల్లరిలో ఏవేవో పలవరిస్తూ మెల్లమెల్లగా ఆమె వలువలను తొలగించాడు. సిగ్గుతో ముడుచుకుపోతున్న ఆమె, ఎగసిపడుతున్న యవ్వనపు అలల అలజడిని అధిగమించలేక, ఏం చేయాలో తెలియక, శృంగార వనవిహారంలో

కాజల్ మరీ అంత కమర్షియలా?

కాజల్‌ది బిజినెస్ మైండ్ అన్న సంగతి తెలిసిందే! సినిమాలో లిప్‌లాక్‌లకీ, ఎక్స్‌పోజింగ్‌కీ అమ్మడు అదనంగా అడుగుతూ ఉంటుంది. ఒక సినిమా ఒప్పుకున్న తరువాత దర్శకుడు ఏం చెబితే అది చేయాల్సిందే! కానీ కాజల్ మాత్రం పై రెండింటికీ ఒక్కో రేటును ఫిక్స్ చేసింది. దాంతో ఆమె కోరికను తీర్చలేక కొందరు ఆమెతో సినిమాలు చేయడం మానుకున్నారు. కొద్దిగా ఆలస్యంగా కళ్ళు తెరిచిన కాజల్ తన కోర్కెల చిట్టాలో కొన్నింటిని వదులుకుంది. అలా ఇప్పుడిప్పుడే సినిమాలు చేజిక్కించుకుంటోంది. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే...'బ్రహ్మోత్సవం' గురించి ట్విట్టర్‌లో ప్రచారం కల్పించమని పివిపి సంస్థ కాజల్‌ను అడిగింది. కాజల్‌కు ఎఫ్‌బి తప్ప ట్విట్టర్ లేదట! కొత్తగా ఓపెన్ చేయాలంటే కాస్త ఎక్కువ అవుతుందని చెప్పిందట! కాజల్ మనసును అర్థం చేసుకున్న పివిపి సంస్థ కొంత ముట్టజెప్పి కాజల్ చేత ట్విట్టర్ ఓపెన్ చేయించిందట! ఇక్కడ ఎంతో కొంత కాదు, పివిపి సంస్థ కాజల్‌కు భారీగానే సమర్పించుకోవలసి వచ్చిందని సినీ జనాలు అంటున్నారు. 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అన్న సామెతను గుడ్డిగా ఫాలో అయిపోతూ ట్విట్టర్‌కు డబ్బులు గుంజే ఏకైక హీరోయిన్ కాజల్ మాత్రమే అని వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

అతను వేయబోయే ముందడుగు కోసం కనులు మూసుకుని, నిరీక్షించసాగింది.

వైణికుడు ఎంతో ఇష్టంగా తన వీణను తాకినట్టు, వేణు ధరుడు తన మురళిలోని ప్రతీ రంధ్రాన్నీ ప్రేమతో అన్వేషించినట్టు "ఆమె పాదం నుంచి శిరం దాకా ప్రతీ భాగాన్ని తన పెదవులతో పలకరిస్తూ ముందుకు పయనించాడు సాకేత్. ఆమెకు ముద్దులో తీపిని తెలియజేశాడు. మర్ధనంలో వెచ్చదనాన్ని పరిచయం చేశాడు. తాకీ తాకనట్టు చేసే స్పర్శలోని కవ్వింపుతో సరస్సులోని అలలని కదిలించినట్టు ఆమెను కల్లోల పరిచాడు.

అతని స్పర్శకూ, చర్యలకూ, చేష్టలకూ, ప్రతి స్పర్శను, ప్రతి చర్యను, ప్రతి చేష్టను అందిస్తూ, తాను ఆనందిస్తూ... అతను తన చెవిలో చెబుతున్న ప్రణయోక్తులను ఆస్వాదిస్తూ, తానూ వాటికి జవాబు చెబుతూ, సాకేత్ చేతుల్లో పరవశించి పోసాగింది అనన్య. విచ్చుకున్న సుమం, తుమ్మెద రాజుకు తనను తాను అర్పించినట్టు తనలోని ప్రతీకణాన్ని వికసింపజేసుకొని మనసును, దేహాన్ని అర్పించుకుంది ఇష్టంగా..

క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా మారిపోయాయి. ఆమె అతనుగా, అతనే ఆమెగా వెరసి ఇద్దరూ ఒక్కటిగా అయిపోయారు. కూజితాలతో, ముద్దుల చప్పుడుతో ఆమె కదులుతుంటే మువ్వలు చేసే శ్రావ్యమైన సవ్వడితో... ఆ గదిలో ప్రణయగీతం పల్లవించింది.

అలాంటి కొన్నిలక్షల క్షణాల తరువాత విశాలమైన అతని వక్షం మీద తల పెట్టుకుని, అలసిన శరీరంతో, నిండిన మనసుతో ఎంతో తృప్తిగా నిదురలోనికి జారింది అనన్య! కోట వంటి అతని బిగి కౌగిలిలో.

●●●

మర్నాడు ఆలస్యంగా నిద్రలేచారు ఇద్దరూ. గత రాత్రి తాలూకు తీయని అనుభవం, ఒక పరిమళంలా మనసును అందుకుంటూ ఉండగా... సుమతి వాళ్ళ ఇంటికి వెళ్లాలనుకున్నారు, ఆ దంపతులకు థాంక్స్ చెప్పాలని.

కొత్తచీర కట్టుకోవాలని సూట్‌కేసు తెరిచి, గంధం రంగు పట్టుచీరను బయటికి తీసింది అనన్య. చీర మడతల్లోంచి ఒక వెల్వెట్‌బాక్స్, ఒక ఉత్తరం బయటపడ్డాయి. బాక్స్ తెరచి చూస్తే అందులో ఒక డైమండ్ నెక్లెస్! తండ్రి ఆ లేఖను తన స్వహస్తాలతో రాశాడు. అనన్య గుండెల్లోంచి దుఃఖపు వెల్లువ.

అశ్రువులు అడ్డుపడుతూ ఉంటే, వాటిని తుడుచుకొని, ఉత్తరం చదివింది.

'అమ్మా, నువ్వు నా కూతురివి మాత్రమే కాదురా, నా కన్నతల్లివి...

నిజానికి నీకేం కావాలో అది అందించాల్సిన బాధ్యత నిన్ను ప్రేమించే తండ్రిగా నాది. కానీ ఈ ఇంటి సంప్రదాయాలు, ఆచారాలను నేను కాదనలేను. నీ మనసులో ఎవరున్నారో నాకు తెలుసమ్మా. నీ పెళ్ళి ఏర్పాట్లు, ప్రయాణ సన్నాహాలు కూడా నాకు తెలుసు. నీవు సాకేత్‌ని చేసుకోవటానికి నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. అందుకే నిన్ను అడ్డుకునే ప్రయత్నం చేయలేకపోయాను. మీ అమ్మ నీ పెళ్ళికోసం కొన్న నెక్లెస్‌ని నీకు కానుకగా ఇస్తున్నాను.

సగటు తండ్రిలా కాకుండా నేను విభిన్నంగా ఉన్నందుకు నీకు ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ నాకు సంతృప్తిగా ఉంది. ప్రేమను గెలిపించినందుకు.. 'ప్రేమ'ను బ్రతికించినందుకు మీ ఇద్దరికీ నా ఆశీస్సులు అందజేస్తున్నాను.

మీ కడుపున బిడ్డ పుట్టగానే వచ్చేయండి. నా గుండెల్లో పెట్టుకుంటాను మిమ్మల్ని...

అల్లుడూ... చూడు నా ఇంటి మహలక్ష్మిని నీకిచ్చేశాను. నా ఇంటి వెన్నెల ఇక నీ జీవితంలో నిండబోతున్నది. దాన్ని నీ ప్రాణంలా చూసుకుంటావు కదూ?

అన్నా తల్లీ, నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను.

ప్రేమతో.. నీ తండ్రి".

ఉత్తరం పూర్తి అయ్యేసరికి తన దుఃఖాన్ని, ఉద్వేగాన్ని భరించలేని అనన్య, కడలి ఒడిని దరి చేరటానికి ఉరకలేసే గోదారిలా పరుగున వచ్చి భర్త ఎదపై వాలిపోయింది. నవ్య

మనమీదేసర్రోయ్! సరసి



ఇల్లూ ఆఫీసూ రెంటినీ హేండిల్ చేసేదెలా?

భార్యా, భర్త ఇద్దరూ ఉద్యోగం చేస్తే గానీ ఇల్లు గడవని కాలమిది. మరి వాళ్ళిద్దరూ ఉద్యోగస్థులైతే అటు ఇంటి పనీ, ఇటు ఆఫీసు పనీ రెంటినీ ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో అర్థం కాక చాలామంది భార్యాభర్తలు తెగ ఇబ్బంది పడిపోతూ ఉంటారు. వీటితో పాటు సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల, సమయానికి ఆఫీసు పనీ, ఇంటిపనీ పూర్తి చేసుకోలేక సతమతమవుతారు. వీటన్నింటికీ తోడు భాగస్వామితో కాస్త సమయమైనా గడపలేకపోవడం వారిద్దరి మధ్య ఉండే అతి పెద్ద సమస్య.

ఇలా ఒకరితో ఒకరు తమ సమయం గడప లేకపోవడంతో అవగాహనాలోపం వస్తుంది. చిన్న విషయాలకే ఇద్దరి మధ్యా గొడవలు, లేనిపోని అనుమానాలు ఇద్దరి మధ్య తలెత్తడం వంటి సమస్యలు చోటు చేసుకుంటాయి. ఇదే పద్ధతి రోజూ సాగితే ఆ అనుబంధం విచ్ఛిన్నం కాక తప్పదు. కాబట్టి ఆఫీసూ-ఇల్లూ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు. మరి ఈ రెంటినీ హేండిల్ చేయగల మేనేజింగ్ స్కిల్స్ ఏమిటో, అదెలాగో ఓ లుక్కేద్దామా!

పద్ధతి ప్రకారం చేస్తేనే ఈజీ

ఏపనైనా సరే ఓ పద్ధతి ప్రకారం చేస్తేనే అనుకున్న సమయానికి సక్రమంగా పూర్తి అవుతుంది. కాబట్టి ఉద్యోగం చేసే దంపతులు ఓ ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి. నిద్రలేచిన దగ్గర నుంచి మళ్లీ పడుకునే వరకు ఇంటిపనులకు, బయట పనులకు ఎంత సమయం కేటాయించాలో ముందే డిసైడ్ చేసుకోవాలి. ఈ విషయంలో కేవలం సింగిల్ డెసిషన్ పనికిరాదు. భార్యాభర్తలిద్దరూ కలిసి కూర్చుని చర్చించుకుంటే బాగుంటుంది. అలాగే ఇంటిపనులు అనగానే ఆడవాళ్ళు మాత్రమే చేయాలనే భావనతో ఉంటారు చాలామంది మగవాళ్ళు. అలా అనుకోకుండా ఇల్లాలికి భర్త సహకరిస్తే సమయాన్నీ, శ్రమనీ మరింత ఆదా చేసిన వారవుతారు. ఇలా ఒకరికొకరు తోడుగా అన్నింట్లో ఉంటే కలిసి మాట్లాడుకోవడానికి ఎక్కువ సమయం దొరుకుతుంది.

అర్థం చేసుకోవాలి!

ఇద్దరూ కలిసి పనిచేస్తున్న సమయంలో ఒకరినొకరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని సందర్భాల్లో ఆఫీసులోనే కాక ఇంటికొచ్చాక కూడా ఆఫీసు పనులు చేయాల్సి రావచ్చు. అంత మాత్రానికే ఇంటిపనులేవీ పట్టవు అంటూ దీర్ఘాలు తియ్యడం, విసుగుతెచ్చుకోవడం లాంటి పనులు చేయకూడదు. ఇలాంటి సందర్భాలు రోజూ ఉండవు కాబట్టి విషయాన్ని సీరియస్‌గా తీసుకోకుండా అర్థం చేసుకోవడానికి యత్నించాలి. ఒకవేళ నిత్యం ఇలాంటి సమస్యే ఎవరైనా ఎదుర్కొంటున్నట్లయితే భాగస్వామిని కూర్చొబెట్టి సమస్యని ఉన్నది ఉన్నట్టు చెప్పాలి. మనసులో ఏవిధమైన భావనలు కలుగుతున్నాయో విపులంగా చెప్పాలి.

ఒత్తిడి వల్లనే

రోజంతా ఆఫీసులో పనిచేసి కష్టపడి ఒత్తిడివల్ల అలిసిపోతారు. ఇంటికొచ్చాక ఇంటి పనుల ఒత్తిడి దానికి జత కలుస్తుంది. ఇలాంటి ఒత్తిడి, దంపతుల మధ్య లైంగికాసక్తిని తగ్గించేస్తోందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది.

ఈ ఒత్తిడి, వివిధ రకాల పనులతో అలసిపోయిన కారణంగా, శరీరం విశ్రాంతి వైపు మొగ్గుచూపిస్తుంది. ఈ అలసట, ఒత్తిడి వల్ల దంపతులిద్దరిలోనూ క్రమంగా లైంగికేచ్ఛ, శృంగార కోరికలు తగ్గుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏ మాత్రం విరామం దొరికినా శారీరక అలసట తీర్చుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారట. ఇలాంటి కారణాలు దంపతుల మధ్య అనుబంధాన్ని క్రమంగా క్షీణింపచేస్తున్నాయి. ఒత్తిడి సహజమే కానీ దాన్ని అధిగమించే విధంగా ఇద్దరూ ఉమ్మడి చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. ఇద్దరూ కలిసి మాట్లాడు కోవడం, కాసేపు బయట కెళ్లి రిలాక్సవడం, వీలు చిక్కినప్పుడల్లా కొత్త ప్రదేశాలను చుట్టేసి రావడం, ఇద్దరూ కలిసి వ్యాయామం చేయడం ఇద్దరూ మరింత దగ్గరగా ఉండేందుకు ప్రయత్నించడం వంటి పనుల వల్ల ఒత్తిడి తగ్గిపోయి కొత్త ఉత్సాహం ఉరకలెత్తుతుంది. ఇది ఇద్దరి మధ్య ఉండే అనుబంధానికే కాదు, వారి భవిష్యత్తుకు కూడా చాలా మంచిది.

అలా సూటిగా చెప్పకుండా, డొంక తిరుగుడుగా మాట్లాడే మాటలు, చేసే వ్యాఖ్యలు అపార్థాల్ని సృష్టిస్తాయి. జీవిత భాగస్వాముల మధ్య ఉన్న నమ్మకాన్నీ, అనుబంధాన్నీ ఈ డొంకతిరుగుడు మాటలు బీటలు వారుస్తాయి.

ఏకాంతంగా ఎక్కడికైనా

రోజూ ఇంటిపనులు, ఆఫీసు పనులతోనే సమయం సరిపోతుంటే ఇద్దరికీ సమయం దొరకడం గగనమైపోతుంది. అలాంటప్పుడు ఎక్కువ సమయం ఎలా గడపాలి? అని అనుకుంటున్నారా? మరి శని, ఆదివారాలున్నది అందుకోసమే కదా! వారాంతపు సెలవుల్ని వృతిథా చేసుకోకుండా ఇద్దరూ కలిసి గడపడం వైపే మొగ్గు చూపాలి. అయితే ఉమ్మడి కుటుంబంలో ఉన్నా, లేకపోతే పిల్లలు పుట్టిన తర్వాత అయినా ఇలా ఏకాంతంగా గడిపేందుకు అందరికీ సమయం కుదరకపోవచ్చు. అలాగని చెప్పి నిర్లక్ష్యం చేస్తూ ఉండడం కూడా తగని పనే. ఇందుకోసం మన కంటూ ఒక ప్రత్యేకమైన సమయాన్ని లేదా నెలకి కనీసం ఒకరోజును కేటాయించుకోవాలి.

ఎప్పుడు బయటకి వెళ్లినా పిల్లల్నీ, కుటుంబ సభ్యుల్ని తీసుకెళ్లకుండా అప్పుడప్పుడూ దంపతులిద్దరే వెళ్లి వచ్చేలా ప్లాన్ చేసుకోవాలి. ఫలితంగా మీకు ఆనందంగా గడిపినట్లూ ఉంటుంది. ఇంటి పని, ఆఫీసు పనుల ఒత్తిడి నుంచి రిలాక్సయినట్టూ ఉంటుంది.

మన అనే భావనతో డబ్బుకి ముకుతాడు

ఉద్యోగస్థులైన దంపతుల మధ్య డబ్బు విషయంలో తగాదాలు వస్తుంటాయి. నా డబ్బు నావాళ్లకిస్తానని, లేదా భర్తకు జీతం తక్కువని, భార్యకి ఏమీ కొనివ్వట్లేదని ఇలా చిన్న చిన్న విషయాలకే ఏవో వాదులాడుకుంటుంటారు. అలా కాకుండా మనది అని అనుకుంటే సమస్య తగ్గే అవకాశం ఉంది. పని బ్యాలెన్స్ చేసుకోవడానికి ఇద్దరూ కలిసి ఎలా ప్రణాళిక వేస్తారో వచ్చే జీతాన్ని కూడా బ్యాలెన్స్ చేసుకోవడానికి ఇద్దరూ కలిసి కూర్చొని చర్చిస్తే మేలు. ఇలా డబ్బు విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే సంసారం సాఫీగా సాగిపోతుంది. లేకుంటే లేనిపోని అనర్థాలు, అపార్థాలే.

చిరాకు పడకుండా

ఆఫీసులో పనిచేసింది కాకుండా కొందరు ఇంటికి కూడా ఆఫీసు పని తెచ్చుకుని చేస్తుంటారు. మరి కొందరేమో అర్ధరాత్రిళ్లు కూడా కాల్స్ అటెండ్ చేస్తూ ఉంటారు. చేస్తున్న పని అత్యవసరమైనదీ త్వరగా పూర్తి చేయాల్సిందీ అయితే అలా ఇంటికి తెచ్చుకుని చేయడం సమంజసమే కానీ కొందరు పనిని త్వరగా పూర్తిచేయాలనే అత్యుత్సాహంతో అవసరం ఉన్నా లేకున్నా ఇంటి దగ్గర కూడా పని చేస్తుంటారు. దాంతో ఆఫీసులో ఎదురయ్యే ఒత్తిడి, ఇంట్లో పనిచేస్తున్నప్పుడు ఎదురయ్యే ఒత్తిడి అన్నీ కలగలిసి ఇంట్లో పిల్లలపైనా, భాగస్వామిపైనా విసుగు, చిరాకులకు దారితీస్తుంది. మరికొందరైతే మాట్లాడుకోవడానికి ఏవీ లేవన్నట్లు ఆఫీసు విషయాలన్నింటినీ ఇంటికి తీసుకొచ్చి చెప్పేస్తుంటారు. ఆసమయంలో ఆఫీసులో జరిగిన కోపతాపాలను కూడా ఇంట్లో పిల్లలపైనా, భాగస్వామిపైనా చూపిస్తుంటారు. అసలే కలిసి గడిపే సమయం ఇద్దరికీ తక్కువంటే ఇంకా అందులో మళ్ళీ ఆఫీసు విషయాలపైనే చర్చించుకోవడం వల్ల వ్యక్తిగత విషయాలు మాట్లాడుకోవడానికి సమయం ఎక్కడ సరిపోతుంది? కాబట్టి ఆఫీసు పనుల్నీ, ఆఫీసు విషయాల్ని అతి ముఖ్యమైతే తప్ప వీలైనంత వరకు ఇంట్లోకి తీసుకురాకుండా ఉండటం ఉత్తమం. ఫలితంగా అటు ఆఫీసు పనుల్ని చక్కబెట్టుకోవచ్చు, ఇటు ఇంట్లో వారితో సమయం గడపవచ్చు.

వీటికి దూరంగా ఉండండి

కొంతమందికి ఆఫీసు ఈ-మెయిల్స్, కాల్స్, మెసేజ్‌లు ఓ సమయం సందర్భం అంటూ లేకుండా వస్తుంటాయి. వాటిని తప్పని సరైతేనే అటెంప్ట్ చేయండి. లేకుంటే ఇంటికి వచ్చినా సరే ఇంట్లో వారితో సమయం గడపలేక ఆఫీసు పనుల్లోనే మునిగిపోయే అవకాశం ఉంది. మరికొందరేమో ఖాళీ దొరికితే చాలు కాల్స్, మెసేజ్‌లు, ఆటలు, టీవీ అంటూ అవసరం ఉన్నా లేకపోయినా గ్యాడ్జెట్స్‌తోనే కాలం గడిపేస్తుంటారు. దీనివల్ల ఇంట్లోవారికి మీపై కోపం చిరాకు పెరిగే అవకాశం ఉంది. ఇది మీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని క్రమంగా క్షీణింపజేస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. కాబట్టి ఇంట్లో కుటుంబంతో ఉన్నపుడన్నా వాటికి దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులకు వీలైనంత దగ్గరవ్వడానికి ప్రయత్నించాలి.

పోటీ పడకుండా ఉండాలి

ఇద్దరివీ వేరువేరు ఉద్యోగాలైతే పర్వాలేదు కానీ, ఒకే రకమైన ఉద్యోగం చేసే కొంతమంది దంపతుల్లో కెరీర్ దృష్ట్యా ఒకరికొకరు పోటీ పడుతుంటారు. ఒకస్థాయికి వెళ్లే వరకు ఇది మంచిదే కానీ ప్రతి విషయంలో పోటీ పడడం వల్ల గెలవాలన్న కోరికతో ఒకరిపై మరొకరికి అసూయా ద్వేషాలు పెరిగిపోతాయి. ఈ ప్రభావం కేవలం ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం మీదే కాదు, కెరీర్ పైనా పడుతుంది. దీనివల్ల ఇద్దరూ సంతోషంగా ఉండలేరు. పైగా కెరీర్ పరంగా ఒత్తిడికి లోనవ్వాల్సి వస్తుంది. అందుకే కెరీర్‌లో ముందంజలో ఉన్నా ఎదుటివారిని అభినందించడం, నా భాగస్వామి గొప్ప విజయం సాధించిందని సంతోషపడడం, వారి సలహాలు తీసుకోవడం వంటివి చేస్తుంటే ఇద్దరి మధ్య బంధం బలపడుతుంది. మన కెరీర్ గురించి ఇంట్లో చర్చించుకోవాల్సి వచ్చినప్పుడు, అందుకు కొంత సమయం కేటాయించి, తర్వాత వ్యక్తిగత విషయాలకు మిగిలిన సమయం కేటాయించడం ఉత్తమం.

- నివేదిత



కామరూప

6

-డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి సెల్: 98852 97983

డాక్టర్ శ్రీమతి ఒక కేసు గురించి పానల్ డిస్కషన్ ఏర్పాటుచేసింది. డాక్టర్లు అందరూ సమావేశమయ్యారు. గర్భిణీ స్త్రీ కేసు. స్క్రీనింగ్‌లో డౌన్ సిండ్రోమ్ బేబి అని తేలింది. అదీ కేసు.

"ఆ! ఎందుకండీ మెడికల్ టెర్మినేషన్ బెస్ట్".

"ఎన్నో నెల?"

"అయిదు"

"అదిగాదు విషయం, ఆవిడ, అదే ఆ దంపతులు గుంటూరు ప్రాంతం నుంచి వచ్చారు. దే వాంట్ టు రిటైన్, బేబీ సంగతి అక్కడే కన్ఫర్మ్ అయింది" అంది శ్రీమతి.

"ఓవ్!"

"మరివారికి డౌన్‌సిండ్రోమ్ బేబీ ఫీచర్స్, ఇబ్బందులు తెలిసే..."

"అవును, అన్నీ తెలుసు. ఇది జెనెటిక్ డిజార్డర్ అన్న సంగతి కూడా తెలుసు".

"మరి తెలిసే సిద్ధపడ్డారన్నమాట."

"ఇంతకుముందు కన్సీవ్ అయినప్పుడు కూడా ఇదే సిట్యుయేషన్! ఐదో నెలలోనే టెర్మినేషన్ చేయించుకున్నారట. ఈసారి మాత్రం ససేమిరా వీలులేదు, కంటిన్యూ అవుదామని వారి నిర్ణయం".

"అయితే ఇంకేం, వారి ఖర్మ."

"అది కాదు, మన దగ్గరకొస్తే మేలు జరుగుతుంది. మంచి టీం ఉంది అక్కడ అని అన్నారుట, ఆశగా వచ్చారు".

"వాట్ బెస్ట్ వుయ్ కెన్ డూ" దాక్షాయిణి కల్పించుకొని అడిగింది.

"వారికి పూర్తి అవగాహన కల్పించి, అప్పటికీ వారు అదే నిర్ణయంతో ఉంటే, మనం సిద్ధమవుదాం. లేటెస్ట్ టెక్నలాజికల్ టెలీమెడిసిన్ సలహాలు ఉండనే ఉన్నాయి కదా?"

"పీడియాట్రీషియన్, శ్రీమతి గారు, చైల్డ్ సైకాలజిస్ట్ కలిసి దంపతులకు అవగాహన కల్పించే ఏర్పాట్లుచేసి, తర్వాత మనం మరలా డిస్కషన్ ఏర్పాటు చేసుకుందాం" అని నిర్ణయించారు.

దంపతుల్ని లోనికి పిలిపించారు. ల్యాప్‌టాప్‌లో కొందరు డౌన్‌సిండ్రోమ్ శిశువుల ఫోటోలు ఒక్కొక్కటి పక్కనే ఉన్న స్క్రీన్‌మీద చూపిస్తున్నారు వారికి. దంపతులు ఆసక్తిగా చూస్తున్నారు.

ఫోటోలు చూపించడం అయ్యాక "అవి కాన్పు తర్వాత పిల్లల ఫోటోలు గదమ్మా, మరి మాకు ఎందుకు గర్భం తీసివేయాలన్నారు" అని గర్భిణీ స్త్రీ ప్రశ్నించింది.

అలా సూటిగా అడిగిన ప్రశ్నకు అవాక్కయ్యారు అందరూ.

"అది కాదమ్మా! ఒక్కొక్క బిడ్డలో ఒక్కొక్క అవలక్షణం ఉంటుంది. కొందరిలో అన్నీ ఉండవచ్చు, కొందరిలో కొన్ని ఉండవచ్చు, అదీగాక ఇంటలెక్చువల్ ఎబిలిటీ తగ్గి ఉంటుంది ఎదుగుదల మందగిస్తుంది..." అలా లక్షణాలను చెప్పుకుంటూపోతోంది శ్రీమతి.

"అమ్మా కాకి పిల్ల కాకికి ముద్దు అన్నారు కదా మనవాళ్లు".

"సరే అయితే, అదే మీ నిర్ణయం అన్నమాట".

"అమ్మా మీమీద ఎంతో గొప్ప నమ్మకం పెట్టుకుని వచ్చాం. ఇక మా అదృష్టం. మంచి పండు అయినా కుక్క మూతి పిందె అయినా ఈ చెట్టుదే గదా!"

ఇంత వివరంగా చెప్పినా కూడా బెదరక, ముందుకు సాగాలనే నిర్ణయం తీసుకోవడం నిజంగా వారికి ఆశ్చర్యంతోపాటు, ఆసక్తిని పెంచింది. తమ ఇంటర్నల్ డిస్కషన్‌లో వివిధ పాయింట్లను ఎనలైజ్ చేసుకున్నారు.

నానోటెక్నాలజీలో విశేష పరిశోధనలు చేస్తున్న



నవ్యవీక్లి-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి పొందిన నవల

డాక్టర్ కె.వి.జి.కె.మూర్తి గారిని కూడా ఇందుకో సమ్మె సంప్రదించాలని శ్రీమతి సలహా ఇచ్చింది. స్వర్ణభస్మం మీద ఆయన విశేష పరిశోధనలు చేస్తున్నారని, బయోసింథసిస్ ద్వారా నానో పార్టికల్స్ ఆసక్తి రేపే ఫలితాలను ఇస్తున్నాయని పరిశోధకులు ప్రకటిస్తున్నారు. కావున స్వర్ణ భస్మం, ఎవెరువా బిలింబితో మిళితం చేసి వాడితే జెనెటికల్ సమస్యలు కొంతమేర తీరుతున్నాయని మూర్తి గారు పరిశోధనల్లో ప్రకటించారు. ఈ సమస్యకు దానివల్ల ఉపయోగం ఉంటుంది అని డాక్టర్ శ్రీమతి సలహా ఇచ్చింది. అందరూ అంగీకరించారు.

•••

దాక్షాయిణి అంతరంగంలో రామచంద్రుడికి ఒక్కక్షణం దగ్గరై మరో క్షణం దూరమై ఎక్కడో మనసు మూల చెమ్మగిల్లుతోంటే సన్నటి రోదనా స్వరం.

“రామ్, ఎందుకనో ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్, ఎందుకో ఏమో” అంది దాక్షాయిణి.

“ఏమైందీ రోజు”.

“రోజూ కాదు ఈ రోజు”

“ఈ రోజే, ఏమైంది?”

“ఏదో తెలియని చీకటి.... మరోక్షణం మాయా కాంతి... వెల్తురనే చీకటి!”

“ఏమిటి? ఏమైంది ఈ రోజు? ఇలా...”

“రామ్ ఎక్కడి స్నేహాలు ఇవి. నిజంగా అద్భుతమేనేమో! అసలు ఈ నీలాంబరి ఎవరు? ఎక్కడి నించి వచ్చింది? ఇప్పుడు నిన్ను ఆమె ‘ఫోన్’ చేసుకుంటోంది. నీ బిడ్డకు తానే తల్లిగా భావిస్తోంది”.

ఆ మాటతో గతుక్కుమన్నాడు రామచంద్రుడు. అతని ముఖంలో ఫీలింగ్స్ మారిపోయాయి.

“గమనించాను. ఆ సంఘర్షణ భరించలేకే నేను అరవిందాశ్రమం వెళ్లింది”.

“అది నీకు తెలుసు, తనకు కాదుగదా?”

అయినా ఆమె భావనను ఇప్పుడు కాదనకూడదు.

ఆమె ఇప్పుడు దౌహృది. ఆలోచనలు, ఫీలింగ్స్ అన్నీ పాజిటివ్‌గా ఉండాలి. గర్భస్థ శిశువు మీద ఆ ఇంపాక్ట్ ఉంటుంది.

“నేనేం చేయాలి?”

“బీ కూల్” అంటూ, “హాస్పిటల్ వ్యవహారాల్లో కొంచెం కాన్‌సన్‌ట్రేట్ చేయి. ఇన్సూరెన్స్ వ్యవహారాలు స్ట్రీమ్‌లైన్ చేయాలి, ఆడిటర్స్‌తో మాట్లాడాలి. టర్నోవర్ టాక్స్ వ్యవహారాలు నాకు కొత్త, తెలీదు. కొద్ది రోజులు వాటి సంగతి చూడు” అంది దాక్షాయిణి.

“అన్నీ మంచి స్వింగ్‌లో ఉన్నాయి కదా. ఆ వ్యవహారాలు నాకు మాత్రం ఏం తెలుసు. ఆడిటర్స్ చూసుకుంటారు. అయినా వారితో మాట్లాడతా” అన్నాడు రామచంద్రుడు.

ఇంతకీ తన మూడ్ ఎందుకు డిస్టర్బ్ అయిందో దాక్షాయిణి చెప్పలేదు. అయినా మరలా అడగలేదు. సంభాషణ మారిపోయింది.

నీలాంబరికి రొటీన్ చెకప్ జరుగుతోంది. అన్నీ నార్మల్‌గానే ఉన్నాయి. బేబి పెరుగుదల, అన్నీ బాగానే ఉన్నాయి. ఇంక డిశ్చార్జ్ చేయవచ్చని అన్నారు. రమ్య ఆరోగ్యస్థితి తృప్తికరంగానే ఉందని, స్కాన్ తీశాక ఫీటల్ హార్ట్ పరిస్థితి బాగానే ఉందని, ఎలాంటి అవాంతరాలు లేవని, రొటీన్ మందులు వాడమని చెప్పారు.

రమ్య పుట్టింటి వారు వచ్చారు. కొద్దిరోజులు తమ ఇంటికి తీసుకువెళ్లి సీమంతం పండుగ చేసుకుని తీసుకు వస్తామని అన్నారు.

రమ్య కళ్లు మూసుకోగానే మానసికంగా ఒంటరితనంలోకి వెళ్లిపోయింది. ఏకాంతాన్ని అభిలషిస్తున్నది. రవి తనను తాకుతున్న స్పర్శను గుర్తు చేసుకుంటూ పులకరిస్తోంది. స్కైప్‌లో అతను చెప్పిన ఊసులకు భాష్యం వెతుక్కుంటోంది.

అతను దగ్గరగా లేకపోవటం, ఏదో ఒక అసంతృప్తి ఆమె మనస్సుని, శరీరాన్ని నెమ్మదిగా దహించి వేస్తున్నాయి. తనకి అన్నీ ఉన్నాయి, ఎక్కడా ఏ లోటూ లేదు. అయినా ఏదో అసంతృప్తి! తను దగ్గర లేడని! అంతలోనే రవి ఆలోచనలు, ఆమెను దగ్గరగా లాక్కున్న అనుభూతి, పరవశం ఎంతో హాయిగా అనిపిస్తోంది.

“ఇక్కడ విచిత్ర పరిస్థితిలో ఉన్నాం. రమ్యకు ఇక్కడ సీమంతం చేస్తే నీలాంబరికి కూడా చేయాలి. అది గందరగోళం సృష్టిస్తుంది. అందుకని రమ్యని వారి పుట్టింటికి పంపించేయడం మంచిది” అంది వసుంధర.

“నిజం. నాకూ అదే మంచిది అనిపిస్తోంది” అంది సీత.

రామచంద్రుడు “సరే” అన్నాడు.

మంచిరోజు చూసి రమ్యను వారితో పంపించారు. జాగ్రత్తలు అన్నీ చెప్పింది దాక్షాయిణి.

రవి ఇక్కడ లేడే అన్నవేదన రమ్యని పీడిస్తోంది. ప్రతి రోజూ స్కైప్‌లో మాట్లాడుతున్నా, ఇక్కడ భౌతికంగా లేకపోవటం కొంచెం విచారంగా అనిపించింది. అది గమనించిన వసుంధర, రమ్యను పుట్టింటికి వెళ్ళేందుకు ప్రోత్సహించింది.

“సీమంతం రోజుకు వస్తాన”ని చెప్పింది వసుంధర.

సీమంతం గురించి, రమ్య పుట్టింటికి వెళ్లిన సంగతి నీలాంబరికి తెలిసింది. సీతని వివరాలు అడిగింది.

వివరాలు చెప్పింది సీత.

“మరి మీ బిడ్డకు సీమంతం పండుగ చేయరా?” సడన్‌గా అడిగింది నీలాంబరి, సీతను.

సమాధానం ఏం చెప్పాలో తెలీక, “ఆ...

జరిగిన కథ

తల్లి కోరిక మేరకు అమెరికా నుండి తిరిగొచ్చి ఆసుపత్రి ప్రారంభిస్తాడు డాక్టర్ రామచంద్రుడు. ప్రియురాల్ని త్యాగం చేసి తల్లి చెప్పిన అమ్మాయినే పెళ్లాడి అడ్జస్ట్ అయిపోతాడు. కాలేజీ రోజులనాటి ప్రియురాలు దాక్షాయిణి అతడికి అండగా నిలుస్తుంది. రామచంద్రుడు అతడి తమ్ముడు రవి భార్యలకు కృత్రిమ పద్ధతిలో పిల్లలు కలిగేలా విజయవంతంగా ఏర్పాట్లు చేస్తుంది దాక్షాయిణి. ఈలోపు రామచంద్రుడు తనకు ఎదురైన డైలమా నుంచి బైటపడేందుకు అరవిందుని ఆశ్రమాన్ని సందర్శించి ప్రశాంతతను నింపుకుని వస్తాడు. ఆ తరువాత...

వస్తున్నా!" అంటూ ఎవరో పిలిచినట్లు వెళ్లింది సీత.

అదే విషయాన్ని వసుంధరకు చెప్పింది సీత. ఎందుకొచ్చిన గొడవ. గర్భిణి కోర్కెలు తీర్చాలి! అంటూ సణిగింది వసుంధర.

"అదేమంత ఇష్యూకాదు, చేద్దాం. నేను ముందే ఊహించా. నీలాంబరి చురుకైంది" అంది దాక్షాయిణి.

ఈ విచిత్ర పరిస్థితికి సీతకు మతిపోయినంత పని అయింది.

సీత, వసుంధర భోజనాల సమయంలో నీలాంబరికి చెప్పారు. "వైద్యకారణాల రీత్యా కుటుంబ సభ్యుల మధ్యనే సీమంతం వేడుక చేసుకుందాం" అంది వసుంధర.

నీలాంబరి ముఖం సంతోషంతో వికసించింది.

"చాలా సంతోషమండీ, మీ బిడ్డకు వేడుక జరిగి సంతోషంగా ఉండాలనేదే నా ఆశ".

"మంచిదేనమ్మా, శుభం" అంది వసుంధర.

•••

రామచంద్రుడు ఎదురుపడినప్పుడు పలకరిస్తూ, మాటల మధ్యలో నీలాంబరివైపు చూసినప్పుడు తన చీరకట్టును గమనిస్తున్నట్లు అనిపించడంతో అప్రయత్నంగా నీలాంబరి తన నడుము సర్దుకుంటుంది. ప్రతిసారి రామచంద్రుడి కళ్లు తనను పరిశీలిస్తున్నట్లు భావిస్తుంది నీలాంబరి.

"అలా కళ్లప్పగించి చూడకపోతే ఏం? తనకెంత ఇబ్బందిగా ఉంటుందో గదా? కనీసం దగ్గరకు తీసుకుని తడమవచ్చు గదా?" అనుకుంది నీలాంబరి.

నీలాంబరిలో ఒక రకమయిన స్వతంత్ర భావం వచ్చేసింది. మాతృత్వఛాయలు పొడచూపుతున్నాయి. ఏదో తెలియని సాధికారత ఏర్పడింది. అంతా తను మానసికంగా ఏర్పరచుకున్నదే!

రామచంద్రుడిని తన సోల్‌మేట్‌గా భావిస్తూ ఇలాగే ప్రేమలో ఆకర్షణ కలిగి వీలైతే రహస్యంగా తమకు కావాల్సినది పొందుతారు. లేకుంటే మనసును అణిచి వేసుకుంటారు అనుకుంది.

తన పరిస్థితి అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న కొద్దీ ఆమెకు అంతా అయోమయం, గందరగోళంగా అనిపించింది.

ఎక్కడో ఏదో లోపం ఉంది. అదేమిటో అర్థం కావడం లేదు. తానున్న పరిస్థితుల్లోనా? తన ఆలోచనల్లోనా? ఆమెకు తెలుసు తన మనసుకి నచ్చిన దారిలో వెళ్లాలని ఉన్నా వెళ్లలేని అశక్తత. ఏదో ఒక ఆలంబన కావాలని అనిపించింది నీలాంబరికి.

•••

గెలరియా మాల్ దగ్గర గ్రోసరీ తీసుకుంటూ ఉండగా, "హే"అన్న పలకరింపుతో తలెత్తి చూసింది శోభ. ఎదురుగా రవి నవ్వుతూ కనిపించాడు. పక్కనున్న వ్యక్తిని "దిస్ ఈజ్ శేఖర్, మై హజ్బెండ్" అంది శోభ.

"హాయ్" ఇద్దరూ విష్ చేసుకున్నారు.

"ఇక్కడేనా మీరు కూడా"

"యా"

"పదండి, కాఫీ తాగుదాం" అంటూ కాఫీ హౌస్ వైపు దారి తీశాడు శేఖర్.

వీకెండ్ కావటం వలన రష్ ఎక్కువగానే ఉంది. ఎదురుగా టేబుల్స్, కుర్చీలున్నాయి. ఎదురెదురుగా కుర్చీల్లో కూర్చున్నారు. మూడు కాఫీలు తెచ్చింది శోభ.

శేఖర్ పెద్దగా ఏమీమాట్లాడలేదు, ఏదో మూడీగా ఉన్నాడు, ఆలోచిస్తూ డిప్రెసివ్‌గా ఉన్నాడనిపించింది రవికి.

"మీరు ఒక్కరే గదా! లంచ్ అయినాక వెళుదురు. దగ్గరే మా హౌస్, రండి" అంటూ ఆహ్వానించింది శోభ.

శేఖర్ని కూడా పిలవమన్నట్టు చూసింది.

"రండి" అన్నాడు ముక్తసరిగా.

వీకెండ్...

శేఖర్ కంపెనీలో అటార్నీవర్కులో ఎంప్లాయి రిలేషన్స్‌లోని సమస్యలు పరిష్కరించాలన్నట్టుగా చాలా ప్రశాంతంగా ఆలోచిస్తున్నట్టుగా ఉంటాడు.

శోభ మంచి మాటకారి.

"మీరు ఎయిర్‌పోర్టులో కలవడం ఆశ్చర్యం. మాల్‌లో కలవటం అదృష్టం" అంది.

"మీ అదృష్టాన్ని అంతగా పొగడకండి".

"నిజం, నమ్మండి. మీరు నా సోల్‌మేట్"

ఆ మాటకు ఒక్క క్షణం నిర్ఘాంతపోయాడు రవి. ఎందుకో అలా అనిపించింది. దేశం కాని దేశంలో ఆపద్బాంధవుడిలా కనిపించారు. ఆయన షిజోఫ్రినిక్, చాలా జాగ్రత్తగా డీల్ చేయాల్సి వస్తుంది.

"ఎయిర్‌పోర్టులో సుకుమారంగా, అందంగా కనిపించిన శోభలో ఇన్ని కల్లోల తరంగాలు ఉన్నాయా?" ఆశ్చర్యపోయాడు రవి.

అందరికీ లంచ్ ఏర్పాటుచేసింది. శేఖర్‌కి ఏవో నాలుగైదు రకాల మందులు ఇచ్చింది.

వేసుకున్నాడు. ముందుగానే భోజనం పూర్తి చేసి తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు.

"ఇది మా నిత్యవేడుక, మా వీకెండ్ ఇంతే"

"ఐ పిటీ యూ శోభా"

"ప్చ్... ఏం చేస్తాను, భోజనం కానీండి"

మిమ్మల్ని బాధపెట్టి ఉంటాను కానీ మిమ్మల్ని చూసిన దగ్గర నుంచీ వదలబుద్ధి కాలేదు. సోల్ మేట్ కదా మీరు" అంటూ నవ్వింది.

రవి అయోమయంగా ముఖం పెట్టాడు.

కొసరి కొసరి అడిగి అడిగి వడ్డించింది.

భోజనాలు అయ్యాక వెళ్లి శేఖర్‌ను చూసి వచ్చింది. అప్పటికే డీప్‌గా నిద్రలోకి జారిపోయి గురక పెడ్తున్నాడు.

"రండి బాల్కనీలో కూర్చుందాం, మంచి బ్రీజ్ వస్తుంది" అంటూ బాల్కనీలోకి తీసుకువెళ్లింది.

గ్రీనరీ ఆకర్షణీయంగా ఉంది. మేఘావృతమై ఉంది వాతావరణం.

"మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను."

"ఒకరకంగా, కానీ పైకి నవ్వుతూ కనిపించే మీలో ఇన్ని అఘాతాలున్నాయా?" అని ఆశ్చర్యం కలిగింది.

ఆమె చెక్కిలిపై కన్నీళ్ల ధారాపాతమవుతున్నాయి. తుడుచుకుంటున్నది. ఆగలేదు. ఏడుపు మొదలైంది. లేచి ఆమెకు దగ్గరగా వెళ్లాడు రవి. తల మీద చేయివేశాడు. తన వేలితో కన్నీరు తుడుస్తున్నాడు. ఆమె అతని మీదకి వొరిగిపోయింది. అతన్ని చుట్టేసుకుని బిగ్గరగా ఏడ్చేసింది. ఇంకా దగ్గరకు తీసుకొని నుదుటి మీద ముద్దు పెట్టాడు.

ఆ సినిమాలు మానేస్తుందట!

కుర్రాళ్ళకి ఈ వార్త బాధకరమే! ఎందుకంటే సన్నీలియోన్ అలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చింది కనుక! పోర్న్ సినిమాలతో సన్నీకి తెగ పేరొచ్చిన సంగతి తెలిసిందే! ఈ సినిమాలే ఆమెను బాలీవుడ్‌లో హీరోయిన్‌ని చేశాయి. ఇప్పుడిప్పుడే సన్నీకి అక్కడ స్టార్ హీరోల పక్కన నటించే అవకాశాలు వస్తున్నాయట! అందుకని అడల్ట్ కంటెంట్ ఉన్న సినిమాలు చేయకూడదని నిర్ణయించుకుందట! ఏదైనా మంచి కథ దొరికితేనే చేస్తుందట! ఈ మాట కుర్రాళ్ళకి బాధాకరమే! అయితే మంచి కథ దొరికితే అంటూ మెలిక పెట్టింది కదా! ఏడాదికో సినిమా అన్నా చేయకపోతుందా? అంటున్నారు బాలీవుడ్ జనాలు.

అంతే, అమాంతం అతని మీదకు ఒరిగి పిచ్చిగా ముఖమంతా ముద్దుల వర్షం కురిపించింది శోభ?

ఇద్దరూ అలసిపోయి విడిపోయారు.

"నా మనసులోని సంఘర్షణ ఇట్లా బయటికి వచ్చేసింది. దయ ఉంచి ఏమీ అనుకోవద్దు" ప్రాధేయంగా అంది.

ఆ ఇద్దరు స్త్రీలు అన్నదమ్ముల పట్ల ఒకే తీరుగా ప్రవర్తిస్తున్నారు. గర్భం దాల్చిన సరోగసీ మదర్ అన్నయ్యతో మమేకమైపోవాలని గాఢంగా కోరుకుంటుండగా, మరోవైపు తమ్ముడికి విమానాశ్రయంలో పరిచయమైన వివాహిత యువతి కూడా అదే ఆలోచన చేస్తోంది. మరి ఆ ఇద్దరు యువతులపట్ల అన్నదమ్ములు ఇద్దరూ ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? వారి ఆలోచనా విధానాలు ఏ తీరుగా ఉన్నాయి?

"ఇటురా!" అంటూ చేతులు చాచాడు. ఆమె వచ్చి ఒదిగిపోయింది.

నిర్జీవంగా, నిర్లిప్తంగా మారిన తన మనస్సుకు కొత్త జీవశక్తి! ఆశ రేపిన రవి రాక శోభని మరేమీ ఆలోచించనీయడం లేదు. అందిన అపురూప అవకాశం ఆమెను వివశురాల్ని చేసింది. తన బెడ్‌రూమ్‌లోకి నెమ్మది నెమ్మదిగా కౌగిలింతలోనే తీసుకెళ్లింది.

"శేఖర్...!"

"ఇక ఇప్పుడల్లా లేవడు, రా డియర్" అంటూ అతన్ని బాహుబంధం చేసింది.

●●●

మెడలోని దండ గుచ్చుకున్నట్లు అనిపించింది, నెమ్మదిగా లేచి మెడలో దండ, మంగళసూత్రం, చెవుల దుద్దులు తీసి పక్కన పెట్టింది. ఆలస్యమవుతున్నదని రవి మరీ బిగించాడు.

"ఇప్పుడు నీ జీవితం నా చేతుల్లో ఉంది... కదూ, ఔనా?" రకరకాల ఆలోచనలతో, అతని భద్రమైన కౌగిలింతలో ఒదిగిపోయింది శోభ.

●●●

కాలం ప్రవహిస్తూనే ఉంది. మనుషుల రూపురేఖలు మారుతున్నాయి. ఆందోళనలో నీలాంబరి మనసు కాలిపోతున్నది. దాక్షాయిణి వచ్చి పలకరింపుగా నుదుటిపై చేయి ఉంచింది. ఆ స్పర్శ నీలాంబరికి ఎంతో హాయినిచ్చింది. బొట బొటా కన్నీళ్ళు కార్చింది నీలాంబరి. భుజం తడుతూ, "ధైర్యంగా ఉండు, అంతా సవ్యంగా జరుగుతుంది" అని ఓదార్పుగా అంది దాక్షాయిణి.

●●●

"మీరు కూడా థియేటర్‌లో ఉండండి."

"నేను కూడా ఉంటాను, శ్రీమతి గారు కూడా ఉంటుంది. మేం జాగ్రత్తగా చూసుకుంటాం. ప్లీజ్, ధైర్యంగా ఉండు" అంది దాక్షాయిణి.

నీలాంబరి ఫుల్‌టర్మ్‌కు సమీపిస్తుండడంతో అంతా ఎలర్ట్ అయ్యారు. ముందుగానే హాస్పిటల్‌లో చేర్పించే ఏర్పాట్లు అయినాయి. వసుంధర, సీత, నీలాంబరిని అంటి పెట్టుకుని ఉన్నారు.

రొటీన్ పరీక్షలు పూర్తి చేశారు. సిజేరియన్ సెక్షన్ నిర్ధారణ అయింది. డాక్టరు శ్రీమతి కూడా ఎటువంటి టూర్లు, ప్రోగ్రాములు లేకుండా జాగ్రత్త పడింది.

రమ్య ఆరోగ్య పరిస్థితి గురించి తరచూ వాకబు చేస్తూనే ఉన్నారు.

డాక్టర్ శ్రీమతి ఆధ్వర్యంలో నీలాంబరి సిజేరియన్ సెక్షన్ విజయవంతంగా ఎటువంటి కాంప్లికేషన్ లేకుండా జరిగింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. హాస్పిటల్‌లో పండుగ వాతావరణం కనిపించింది.

●●●

నాలుగవ రోజు సుబ్రమణ్యాన్ని పిలిచి, ఒక్క రోజు మీడియా సమావేశం ఏర్పాటుచేయమని మరీ మరీ కోరింది వసుంధర.

కాదనలేక తామిద్దరం మాత్రమే ఉండే విధంగా ఏర్పాటు చేసుకున్నారు.

గది అంతా చీకటి, చాలా త్వరగా గంభీర వాతావరణం నెలకొంది.

"వసూ, వసూ, ఇప్పుడు నీలో ఆందోళన లేదు కదా? సంతోషమే కదా? నరసింహం గారి దగ్గరకు అందరూ వెళ్లి రండి. ఏ సంకోచాలు, సందేహాలు వద్దు. ఆయన ఆశీస్సులు తీసుకొని రండి. అంతా బాగుంటుంది. ఆయన కర్మయోగి".

ఆమె కళ్ల వెంట కన్నీళ్ళు ధారాపాతంగా స్రవిస్తూనే ఉన్నాయి.

వసుంధర శిరస్సు వంచి నమస్కరించింది.

వసుంధర స్వయంగా ఒక ఉత్తరం రాసి, కృతజ్ఞతలు, క్షమాపణలు తెలుపుకుంటూ తాము త్వరలో వచ్చి ఆయన దర్శనం చేసుకుంటామని అందుకు అవకాశం ఇవ్వవలసిందని కోరుతూ ఆ లెటరు సుబ్రమణ్యానికి ఇచ్చి వ్యక్తిగతంగా వెళ్లి రమ్మని పంపింది.

●●●

శ్రియమ్ హాస్పిటల్స్ పనితీరు అందరికీ ఆదర్శవంతంగా తయారయింది. సెల్ఫ్ డిసిప్లిన్ అందరిలో రూపు దిద్దుకుంది. ప్రతి సెక్షను ఎంతో పరస్పర సహాయ సహకారాలతో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాతావరణం ఎంతో ఆకర్షణీయంగా ఉంటోంది.

ప్రతిరోజు నియమబద్ధ టైమ్‌లో కాకుండా సర్‌ప్రైజ్‌గా దాక్షాయిణి ఒంటరిగా అన్ని విభాగాలను పర్యవేక్షిస్తూ అందరినీ ఎలర్ట్‌గా ఉంచుతుంది. ఆర్థిక లావాదేవీలు అన్నీ ఎలక్ట్రానిక్ పరికరాలతోనే, దాన్ని రాత్రివేళ మానిటర్ చేసి, దాక్షాయిణి చూశాక బ్యాంక్‌లో జమచేయడం రామచంద్రుడికి పరిపూర్ణ తృప్తి ఏర్పడింది. ఒకరోజు అకౌంట్స్ అన్నీ దాక్షాయిణి ద్వారా వసుంధరకు చూపించి, ఆమె అభినందనలు పొందారు.

'ఇది నీ వల్లనే జరిగింది' అని దగ్గరగా తీసుకొని అభినందించింది. దాక్షాయిణిని దగ్గరకు తీసుకునేటప్పటికి ఎందుకో ఆమె శరీరం బాగా వేడిగా అనిపించింది.

"ఏం దాక్షాయిణీ, ఇంత వేడిగా ఉంది, జ్వరమా?"

"ఏమీ లేదండీ, నేను గమనించనే లేదు. కొంచెం గ్యాస్ట్రిక్ అప్‌సెట్ అయింది, అంతే" అంది.

టెంపరేచర్ చెక్ చేస్తే వంద డిగ్రీలు ఉంది. తనకే ఆశ్చర్యం వేసింది.

శ్రుతి నిజం చెబుతోందా? అబద్ధం చెబుతోందా?

మొన్నటికి మొన్న ఓ వ్యక్తి ఫోటో 'ఇన్‌స్టాగ్రామ్'లో పోస్ట్ చేసి, ఇతడే నా హజ్బెండ్ అంటూ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్ బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్‌లలో పెను దుమారాన్నే లేపింది. శ్రుతి మెచ్చిన ఇతగాడు ఎవరు? ఏ రంగానికి చెందిన వాడు అని చాలా మంది సెర్చ్ చేశారు. ఎవరెన్ని తిప్పలు పడినా నాకేంటి? అనుకుందేమో సుమారు ఎనిమిది గంటల పాటు మౌనంగా ఉండి, ఆ తరువాత 'జస్ట్ ఫన్' అంటూ మరో ట్వీట్ చేసింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఆమె అభిమానులతో పాటు ఆమె తండ్రి కమల్‌హాసన్ కూడా కూతురి పనికి కంగారు పడ్డాడట! చివరికి శ్రుతి ట్వీట్‌తో కొంత ఉపశమనం కలిగినా, తన కూతురు నిజం చెబుతోందా? అబద్ధం చెబుతోందా? అన్న అనుమానం లోకనాయకుడికి కలిగింది. ఈ అనుమానం శ్రుతి తండ్రికి మాత్రమే కాదు, చాలామంది అభిమానులకూ కలిగింది. వీరందరి అనుమానాలు తీరాలంటే శ్రుతి మరోసారి రంగంలోకి దిగాల్సిందే అంటున్నారు సినీ జనాలు.

"రెండు రోజులు రెస్ట్ తీసుకోమ్మా. ఎంత శ్రమ పడ్డావో బిడ్డవు" అంటూ తమ రూములోకి తీసు కెళ్లింది.

"ఏమిటిది? నాకు చెప్పలేదేం? బాగోలేకపోతే చెప్పక్కరలేదా?" కసురుకున్నాడు రామచంద్రుడు.

మౌనంగా ఉండిపోయింది.

రొటీన్ చెకప్స్ అన్నీ చేయించాడు. నార్మల్‌గానే ఉన్నాయి. రెండు రోజులు టెంపరేచరు రెండు గంటలకొకసారి నోట్ చేస్తున్నారు. రాత్రి వేళలో కొంచెం ఎక్కువగా ఉండటం రామచంద్రుడు గమనించాడు. విరేచనాలు, నొప్పి తగ్గక పోవటంతో గ్యాస్ట్రో ఎంట రాలజీ ప్రొఫెసర్ అభిప్రాయం తీసుకుందామని ఆయన అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు.

ఆయన ఎగ్జామినేషన్ అయ్యాక ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబిఎస్)గా నిర్ధారించి కొన్ని మందులు సూచించారు. కంప్లీట్ రెస్ట్‌లోనే ఉండ మన్నారు.

●●●

'తక్కువ కాలం పరిచయంలో నిజంగా రవి



నుంచి తానేం కోరుకుంటోంది' తనను తాను సూటిగా ప్రశ్నించుకుంది శోభ. తనకు ఆలంబన ఇచ్చే వ్యక్తి ఇక్కడ అవసరం అని తన మనసులో కలుగుతున్న ఊహను బట్టి తను ఏం కోరుకుంటు న్నదో తెలుస్తున్నది.

పొరపాటు జరిగిందేమో అని ఆమె ఆలోచిం చడం మొదలెట్టింది. నా ప్రవర్తన అతన్ని రెచ్చ గొట్టిందా?

ఒక పని చేయాలని మనసుకి తీవ్రంగా అని పించినప్పుడు ఆ చేస్తున్న పని ఒప్పే అనిపించేలా మన మనస్సు చాలా కన్వీనియంట్‌గా, తెలివిగా మనకు నచ్చేలా చేస్తుంది. ఆలోచనారహితంగా ఆవేశపరులు ఆ ట్రాప్‌లో తెలిసో తెలీకో పడిపో తారు. కొద్ది సేపటికో కొద్ది కాలానికో కళ్లు తెరు స్తారు. ఆ స్థితిలోకి వచ్చాడు రవి.

ఇలాంటి స్థితిలో తాను కూరుకుపోగలనని ఊహించలేదు. ఈ పరిస్థితులు ఇక్కడివరకూ వచ్చేదాక తానెలా కళ్లు మూసుకుని ఉండగలిగాడో ఆ క్షణాన అర్థం కాలేదు.

రెండు రోజులు శేఖర్‌తో ఉండడానికి ప్రయత్నం చేసి, పూర్తిగా పరిస్థితులను గమనించాడు రవి. అతని హెల్త్ పేపర్స్‌ను పరిశీలించాడు. హెల్త్ కౌన్సెలర్స్ దగ్గరకు తను కూడా వెళ్లి డ్రగ్స్ తగ్గించ మని, ఇప్పుడు చాలా ఆరోగ్యంగా ఉన్నాడని రిక్వెస్ట్ చేశాడు. ఒక మంచి స్నేహితుడిగా శేఖర్ భావిం చాడు. ఏదో కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టి నట్టుగా అనిపించింది. ముగ్గురూ టెంపుల్స్‌కు వెళ్లడం, కొందరు స్నేహితుల ఇళ్లకు వెళ్లటం రొటీన్‌కు డిఫరెంట్‌గా ఉండడంతో శేఖర్‌లో ఆత్మవిశ్వాసం పెరిగింది. ప్రొఫెషనల్‌గా మోటివేషన్ అంకురిం చింది. ముగ్గురూ సంతోషించారు. రవి మీద అమిత మైన విశ్వాసం కుదిరింది ఇద్దరికీ.

శేఖర్ చేత రోజూ ప్రాణాయామం, సూర్య నమస్కారాలు చేయించటం ప్రారంభించాడు. ఏదో నూతనశక్తి ఆవిర్భవిస్తున్నట్టు శేఖర్ ఫీల్ అవు తున్నాడు.

రవి సూచనలను పాటిస్తున్నాడు. కాలిఫోర్నియా దగ్గరలో మౌంట్ వాషింగ్టన్‌లో పరమహంస యోగానంద్ సెంటర్ ఉంది. అక్కడ కొద్ది రోజులు ఉండమని, ఆరోగ్యం క్రియాయోగంతో మెరుగవు తుందని సూచించాడు.

రవిని వెంటనే ఇండియాకు రమ్మనమని రమ్య రోజూ చెపుతున్నది. కాన్పు సమయానికి వెళ్లాలని నిశ్చయించుకొని ఇల్లు, కారు అమ్మే ప్రయత్నాలలో ఉన్నాడు.

సంతృప్తి అనేది కూడా ఒక భావన. ఎన్ని ఉన్నా ఇంకా ఏదో ఏదో కావాలనే కోరుకుంటుంది మనసు. అది చెప్పిన మాట వినటం మొదలు పెడితే ఆ దాహం తీరనిదే అవుతుంది. దొరికిన దానితో తృప్తి చెందకపోతే మనసుకి శాంతి, ప్రశాంతి ఉండవు.

విచక్షణ పనిచేస్తున్న కొద్దీ యదార్థ జీవన దృశ్యం కనిపిస్తోంది.

రవి సూచన ప్రకారం 'యోగానంద మెడిటే షన్ సెంటర్'లో రెండు వారాలు ఉండేందుకు అంగీకారం పొంది కాలిఫోర్నియా వెళ్లారు ఇద్దరూ.

రవి కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. ఇండియా తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నప్పుడు పరమ హంస యోగానంద్ సెంటర్ నుంచి ఎంతో ఉత్సా హంతో వెనుతిరిగారు శేఖర్, శోభ. మంచి ఫ్లవర్ బొకే ఇచ్చి పాదనమస్కారం చేశారు ఇద్దరూ.

తాను తిరుగు ప్రయాణమవుతున్నానని జాగ్ర త్తలు చెప్పి ఇండియా వస్తే కలుద్దామని చెప్పాడు రవి. కళ్ల వెంట అశ్రుధారలు, కృతజ్ఞతాభావంతో నమస్కరిస్తూ చేతులు ముకుళించారు.

●●●

రవి వస్తూనే యుఎస్ నుండి తెచ్చిన ఒక గోల్డ్ చైన్, జస్ట్‌బోర్న్ బేబి డ్రస్సు ప్యాకెట్ వదిన సీతకు అందించాడు. హాస్పిటల్‌కు రామచంద్రు డితో కలిసి వెళ్లి బేబీని చూసి వచ్చాడు.

"హాస్పిటల్ నుంచి వచ్చాక జన్మశౌచం పూర్తి అయ్యాక అందరూ వెళ్లి లక్ష్మీనరసింహం గారి దర్శనం చేసుకుందాం. రమ్య డెలివరీ టైమ్‌లోగా వెళ్లిరావటం జరగాలి" అంది వసుంధర.

అందుకు అనుగుణంగానే ప్రయాణ ఏర్పాట్లు అయ్యాయి. ముందుగా రవి, సుబ్రమణ్యం బయ ల్దేరి వెళ్లారు. శిశువుకు సహాయంగా ఒక నర్సు, నీలాంబరి, దాక్షాయిణి, సీత, రామచంద్రుడు వసుంధరతో బయల్దేరి వెళ్లారు.

అందర్నీ చూసి లక్ష్మీనరసింహంగారు ఆనంద భరితుడైనాడు. ఇంట్లోనే అందరికీ భోజనం ఏర్పాట్లు జరిగాయి.

లక్ష్మీనరసింహంగార్ని కుర్చీలో కూర్చోబెట్టారు. రామచంద్రుడు, సీత కూర్చొని ఆయన పాదాలు కడిగి పూలతో పూజచేసి పట్టుబట్టలు ఆయనకు సమర్పించి, పట్టు బట్టలు ధరించాక, మెడలో పూలదండ వేశారు. ఒడిలో శిశువును జాగ్రత్తగా పడుకోబెట్టుకుంది వసుంధర. అక్షింతలు లక్ష్మీనర సింహం గారికి అందించింది. ఆయన ధ్యానిస్తూ అక్షింతలు శిరస్సుపై ఉంచారు. టేబుల్‌పై ఉంచిన లక్ష్మీనరసింహం లాకెట్‌తో ఉన్న బంగారు దండను మెడలో ధరింపచేయమని వసుంధరను ఆశీర్వ దించి ఇచ్చాడు. ఆమె సంతోషంగా శిశువు మెడలో అలంకరించింది. అందరూ చప్పట్లు చరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

బిడ్డను లక్ష్మీనరసింహం గారికి అందించారు దంపతులు. వసుంధర, నీలాంబరి సాష్టాంగ నమ స్కారం చేశారు. భోజనాలు అయ్యాక బయల్దే రుతూ, వసుంధర ఆగి ఆగి నమస్కారం చేస్తూ, "నన్ను క్షమించాను అని అనండి, తృప్తిగా వెళ్తాను" అంది.

"నీవేం తప్పు చేశావు? పిచ్చిదానా?"

"అట్లాకాదు" అంటూ భోరున ఏడ్చేసింది.

భుజాలు పట్టి లేపుతూ, "నా చెల్లెలులాంటి దానివి, నా కూతురు లాంటి దానివి నా పూర్తి ఆశీ స్సులు ఎప్పుడూ ఉంటాయి" అని కళ్లు తుడిచి దగ్గ రగా తీసుకుని తల మీద తడిమి వదిలాడు. సంతోషంగా కదిలింది వసుంధర.

దాక్షాయిణిని దగ్గరగా పిలిచాడు. "డాక్టరమ్మా నీ ఆరోగ్యం జాగ్రత్త, కొంచెం శ్రద్ధతీసుకో" హెచ్చరి కగా అన్నాడు. ఆమె ఆయన కళ్లలోకి సూటిగా చూసింది.

"ఏమీ అనుకోకు" అంటూ తన తర్జని వేలిని అటూ ఇటూ కదిలించాడు.

సెలవు తీసుకొని అందరూ బయల్దేరారు.

(ముగింపు వచ్చేవారం)

ఆరోగ్యమే మహాభాగ్యం

టమోటాలతో తంటా?

ఆరోగ్యప్రదాయినిగా భావించే టమోటా వలన కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు అంటున్నారు నిపుణులు. పరిమితికి మించి వంటలలో టమోటా ఉపయోగించడం వలన కచ్చితంగా అనారోగ్యానికి గురికావలసి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. టమోటాను అతిగా తీసుకోవడం వలన విటమిన్లు అధిక మొత్తంలో శరీరానికి అంది తలనొప్పి, వికారం, మూత్రపిండాలలో నొప్పి వంటివి వచ్చే అవకాశాలు ఎక్కువ అని వారు చెబుతున్నారు. టమోటా విత్తనాల్లోని లికోపిన్ మగవారిలోని ప్రొస్టేట్ గ్రంథిని అసమానతలకు గురిచేస్తుంది. అంతే కాకుండా కొన్ని సందర్భాలలో ప్రొస్టేట్ క్యాన్సర్ రావడానికి కూడా కారణం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవే కాకుండా మరికొన్ని ఆరోగ్య సమస్యలకు టమోటా కారణం అవుతుందన్న విషయం కూడా పరిశోధనల ద్వారా రుజువైంది. రోజువారీ వంటకాలలో ఎక్కువ మోతాదులో టమోటాలు ఉపయోగించకుండా ఉంటేనే మంచిదని వారు సూచిస్తున్నారు. రెండు లేదా మూడు టమోటాలు మాత్రమే వాడాలని వారు చెబుతున్నారు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారు టమోటాకు పూర్తిగా దూరంగా ఉండాలని అంటున్నారు. గ్యాస్ట్రిక్ సమస్యతో బాధ పడేవారు దీన్ని తీసుకోకూడదని సలహా ఇస్తున్నారు.

ముల్లంగి మంచిదే!

ముల్లంగి అంటే పిల్లలే కాదు కొందరు పెద్దలు కూడా ఇష్టపడరు, కొద్దిగా వగరుగా, ఓ విధమైన వాసనతో ఉండే దీన్ని కొందరయితే అస్సలు దగ్గరకి రానీయరు. భోజనప్రియులు ఇంతగా ద్వేషించే ముల్లంగి ఆరోగ్యపరంగా చాలా మంచిదనీ, దీన్ని ఆహారపదార్థాల ద్వారా తీసుకోవడం వలన చాలా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న విషయం ఇటీవల నిర్వహించిన అధ్యయనాల్లో వెల్లడైంది. పొట్ట, కాలేయ సమస్యలతో బాధపడే వారికి ఇది మంచి మందుగా పనిచేస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వలన మొలల సమస్య నుంచి చాలా వరకూ తప్పించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. మూత్ర సంబంధమైన ఇన్‌ఫెక్షన్లతో బాధపడేవారు, కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ముల్లంగి రసం తీసుకుంటే చాలా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. కిడ్నీలను శుభ్రపరచడంలో దీన్ని మించింది లేదని వారు అంటున్నారు. బరువు తగ్గే క్రమంలో ఉన్న వారు ముల్లంగిని ఏదో రూపంలో ప్రతిరోజూ తీసుకోవడం వలన తక్కువ కాలంలోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని వారు సూచిస్తున్నారు.

మధుమేహాన్ని అదుపులో ఉంచే చాక్లెట్

ఊబకాయులు, మధుమేహ వ్యాధి గ్రస్థులు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలనీ, ముఖ్యంగా చాక్లెట్లు అస్సలు తినకూడదన్నది చాలా మంది అభిప్రాయం. ఈ అభిప్రాయం తప్పు అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్థులు ప్రతి రోజూ వంద గ్రాముల డార్క్ చాక్లెట్ తిన్నట్టయితే మధుమేహాన్ని చాలా వరకూ అదుపులో ఉంచుకోవచ్చు అన్న విషయం ఇటీవల నిర్వహించిన పరిశోధనలో వెల్లడైంది. చాక్లెట్ తయారీలో ఉపయోగించే కోకో అనే పదార్థం మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి తోడ్పడుతుందని వారు అంటున్నారు.

పద్దెనిమిది సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన సుమారు పన్నెండు వందల మంది మీద పరిశోధనలు నిర్వహించారు. మధుమేహ వ్యాధిగ్రస్థులు ప్రతిరోజూ వంద గ్రాముల డార్క్ చాక్లెట్‌ను తీసుకున్నట్టయితే లివర్‌లోని ఎంజైమలు అభివృద్ధి చెంది మధుమేహం అదుపులో ఉంటుందని వీరు చెబుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్థులు నిరభ్యంతరంగా చాక్లెట్ తినవచ్చని వారు స్పష్టం చేస్తున్నారు. రోజుకు సుమారు 30 గ్రాముల చాక్లెట్ తీసుకుంటే మెదడు చురుకుగా పనిచేస్తుందన్న విషయం మరొక పరిశోధనలో వెల్లడైంది.

అతిగా చూస్తే మెల్లకన్నే!

ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలు కూడా స్మార్ట్ ఫోన్‌ని తెగ ఉపయోగించేస్తున్నారు. ఆడుకునే సమయంలో కూడా స్మార్ట్ ఫోన్ ఉపయోగించే పిల్లల సంఖ్య తక్కువేం కాదు! ఈ స్మార్ట్ ఫోన్ సరదా వారి కంటికి తీవ్ర హాని చేస్తుందని ఎక్కువ సేపు స్మార్ట్ ఫోన్ చూసే పిల్లలకు మెల్లకన్ను వచ్చే ప్రమాదం పొంచి ఉందని దక్షిణ కొరియా పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఐదు సంవత్సరాల నుంచి పన్నెండు సంవత్సరాల పిల్లల మీద వీరు పరిశోధనలు నిర్వహించారు. వీరు ప్రతిరోజూ రెండు నుంచీ మూడు గంటల పాటు స్మార్ట్ ఫోన్ చూసేలా చర్యలు తీసుకున్నారు. రెండు నెలల అనంతరం వీరి కంటి చూపును పరిశీలించారు. వీరిలో చాలా మంది కంటిచూపులో తేడాలు రావడమే కాకుండా ఎక్కువ మందికి మెల్లకన్ను రావడాన్ని గమనించారు. చిన్న పిల్లల చేతికి స్మార్ట్ ఫోన్‌లు ఇవ్వకూడదనీ, ఇచ్చినా వారు కంటికి కనీసం 20నుంచి 30 సెంటిమీటర్ల దూరంలో ఫోన్ స్క్రీన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వీరు సూచిస్తున్నారు. పిల్లలు రోజులో 30 నిమిషాలకు మించి స్మార్ట్ ఫోన్ స్క్రీన్ చూస్తే కంటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

-అవినాష్

మాటే మంత్రం వాక్కే భూషణం

"నీ ఆలోచనలే నీ మాటలు కావాలి... నీ మాటలే చేతలుగా మారాలి.. నీ చేతలే అలవాట్లవ్వాలి. నీ అలవాట్లే నీ శీలంగా రూపుదిద్దుకోవాలి. అదే నీ భవిష్యత్తు కావాలి. పైవన్నీ సరైన మార్గంలో ఉన్నప్పుడే విజయం నీదవుతుంది. వీటిలో ముఖ్యమైనది మాట. నీ ఆలోచన నీ నోటి గడప దాటేముందు 'విచక్షణ' ఉండాలి. అలా విచక్షణతో మాట్లాడేవాళ్ళే విజయాన్ని చేజిక్కించుకుంటారు"

-స్వామి వివేకానంద

"మాటల కోటలు గట్టి, మహరాజులా మసలునొకడు/మాట చేటలతో మనసు చెరిగి పోవునొకడు/మాటల బాటలు వేయునొకడు, మాటల పాటలు రాయునొకడు/మాటలేనిదే కవితలేదు, మాట లేనిదే గానం లేదు/ మాట లేక నాగరికత లేదు; మాట లేక నవ్యత లేదు/ మాట లేక చైతన్యాకృతి లేదు; మాట లేక వెలుగులేదు/ విశ్వాన్ని నడిపించునది వాక్శక్తి; వాగ్రక్తి; వాక్శుద్ధి..."

●●●

పై కవితలో 'మాట' శక్తి ఏమిటో తెలుస్తోంది. 'మాట' మనిషికి వరం. అందంగా పద్ధతి ప్రకారం మాట్లాడగల శక్తి సామర్థ్యాలు మనిషివే.

వాగ్భూషణం

రేడియోలో వచ్చే ఒక సంస్కృత శ్లోకం ఒక్కసారి గుర్తు చేసుకుందాం'.

"కేయూరాణ న భూషయన్తి పురుషం హారాన చంద్రోజ్వలా/నస్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజా/

వాణ్యేకా సమలం కరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే/క్షేయన్తేఖలు భూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్"

బంగారు హారాలు ధరించడం, తలలో పూలు పెట్టుకోవడం, సుగంధద్రవ్యాలు వాడటం, పన్నీటితో స్నానం చెయ్యడం మనిషికి అలంకారాలు కావు. సంస్కారవంతమైన 'మాట' మాత్రమే నిజమైన అలంకారం. మిగిలినవన్నీ నశించిపోయేవే అని దీని భావం.

సమాజంలో 'వాక్కు'ది విశిష్ఠ స్థానం. సంస్కారవంతమైన మాట మాత్రమే మనిషికి అలంకారం. ఇది ఎంత క్లుప్తంగా, అర్థవంతంగా, వినసొంపుగాఉంటే అంత శక్తిమంతమవుతుంది. మాటకున్న శక్తి అనంతం, అప్రతిహతం.

వాగ్దూషణం

"ఒక రైతు తన పక్క పొలం రైతు మీద అపవాదువేసి, దుర్భాషలాడాడు. తర్వాత తప్పు తెలుసుకుని క్షమాపణ కోసం న్యాయాధికారి వద్దకు వెళ్ళాడు. న్యాయాధికారి అతనికి ఓ సంచీ నిండా పక్షి ఈకలు ఇచ్చి ఊరి మధ్య జారవిడవమన్నాడు. రైతు న్యాయాధికారి చెప్పినట్టే చేశాడు. మళ్ళీ వాటిని ఏరి తెమ్మన్నాడు. ఈకలన్నీ గాలికి చెల్లాచెదురయ్యాయి. రైతు వాటిని తిరిగి తేలేక పోయాడు. "నీ మాటలకి కూడా ఇదే వర్తిస్తుంది. సునాయాసంగా నువ్వు నోరు జారావు. వాటిని వెనక్కి తీసుకోలేవు. ఇకపై జాగ్రత్త" అన్నాడు న్యాయాధికారి.

"మాట నోట్లో ఉన్నంతవరకే నువ్వు దానికి యజమానివి. పెదవి దాటితే పృథివి దాటుతుంది"

"అల్పుడెప్పుడు బల్కు నాడంబరముగాను,
సజ్జనుండు బల్కు చల్లగాను" అని అన్నారు.

సుమతీ శతకంలో..

మంచి వారి మాటలు మృదువుగా, అహంకారుల మాటలు కఠినంగా, ఆడంబరంగా ఉంటాయి.

పలుకే బంగారం

మనిషి స్థాయి మాటల ద్వారా వ్యక్తమవుతుంది. అతిగా మాట్లాడేవారిని మూర్ఖులని, మితంగా మాట్లాడేవారిని జ్ఞానులని అంటారు. ఎప్పటికి ఏం అవసరమో గ్రహించి మాట్లాడే వారే కార్యసాధకులు. వారిదే విజయం. మాట కఠినమైతే మానవ సంబంధాలు బెడిసి కొడతాయి. కొందరి మాటలు ఆలోచింపజేస్తే, మరి కొందరి మాటలు మనసుని గాయపరచి అసహ్యాన్ని కల్గిస్తాయి. మాధుర్యం గల మాటలు ఎన్నో కార్యాలు సాధిస్తాయి. స్నేహాన్ని పెంచి, ఉత్సాహం, ప్రేరణ కల్గిస్తాయి. గాయపడ్డ హృదయాలకి ఉపశమనాన్నిస్తాయి.

ఏకం కావాలి

ఆలోచన, మాట్లాడే మాట, మన నడత ఈ మూడింటి మధ్య ఐక్యత సాధించిన వ్యక్తి మహాత్ముడే. మన ఆలోచనలు ఎప్పుడూ సదాలోచనలు కావాలి.

మనసులో యోచన, మాటలో సూచన, క్రియలో ఆలోచన మూడు ఏకం అయినప్పుడే వ్యక్తిత్వం వికసించి విజయం వెంట వస్తుంది.

వినయమే భూషణం

ఒక మహర్షి ధ్యానం చేసుకుంటున్నాడు. అతను గుడ్డివాడు. అటుగా వచ్చిన ఓ వ్యక్తి 'ఓయ్! ముసిలోడా! ఈ దారంట ఎవరైనా వెళ్ళారా?" అన్నాడు. "లేదు నాయనా! వెళ్ళిన అలికిడి విన్లేదు" అన్నాడు. మరో వ్యక్తి వచ్చి "ఏమయ్యా! పెద్దాయన! ఇటుగా ఎవరైనా వెళ్ళారా!" అనడిగాడు.

విజయ విలాసం

స్టెప్స్ టు సక్సెస్ 21

-ఎం. వెంకటేశ్వరరావు, సెల్: 90307 07037

"అవును! ఎవరో వ్యక్తి వచ్చి ఇలాగే అడిగెళ్ళాడు" అన్నాడు. మరికొంతసేపటికి మూడోవ్యక్తి వచ్చి "మహర్షీ! ఇటుగా ఎవరైనావెళ్ళారా?" అనడిగాడు. "అవును మహారాజా! ముందు ఒక సైనికుడు, తర్వాత ఒక మంత్రి ఇలా వెళ్ళటం విన్నాను" అన్నాడు. ఆ వ్యక్తి ఆశ్చర్యపడి "మహర్షీ! నేను రాజునని, మరొకరు మంత్రి అనీ, సైనికుడని ఎలా చెప్పగలిగారు?" అనడిగాడు. మహారాజా! వాళ్ళు మాట్లాడే పద్ధతిని బట్టి గ్రహించాను. మొదటి వ్యక్తి మాట కఠినం. రెండవ వ్యక్తి మాట అనునయం. మీ మాట అత్యంత వినయం. మనిషికి వాక్కే భూషణం మహారాజా! అది ఉన్నవాడు ఎక్కడైనా మనగలడు. విజయం సాధించగలడు' అన్నాడు.

పై కథలో వినయమే మాటకి భూషణం. అదే విజయానికి మార్గం అని తెలుస్తోంది. ఇదే విషయాన్ని యక్షుడు ధర్మరాజుని అడిగాడు.

యక్షుడు: మానవుడికి సజ్జనత్వం ఎలా వస్తుంది?

ధర్మరాజు: ఇతరులు తనపట్ల ఏ పనిచేస్తే, ఏం మాట్లాడితే తన మనస్సుకి బాధ కల్గుతుందో, ఇతరుల పట్ల కూడా తాను ఆ మాటలు మాట్లాడకుండా జాగ్రత్త పడతాడో అలాంటి వారికి సజ్జనత్వం సిద్ధిస్తుంది.

అందుకే... నొప్పించక, తానొవ్వక తప్పించుకు తిరుగువాడె ధన్యుడు సుమతీ! అన్నారు.

మాటే మంత్రం

మనిషికి ఆస్తి, అంతస్తు, హోదా, స్థాయి, సూటూ, బూటూ పదవీ, గౌరవం తాత్కాలికం. మనిషికి 'మాట' వలన వచ్చే గౌరవమే శాశ్వతం. మనమాట ఎదుటివారిని మంత్ర ముగ్ధుల్ని చేయాలి.

విశ్వాన్ని జయించవచ్చు

- వినయం, విధేయతతో కూడిన మాటతో విశ్వాన్నే జయించవచ్చు.
- మూర్ఖులు వాదిస్తారు; మేధావులు మాట్లాడతారు; మహాపురుషులు మౌనంగా ఉంటారు.
- అతిగా మాట్లాడితే, ఎదుటి వ్యక్తికి బాగా అర్థమవుతుందనలేం. మితంగా మాట్లాడితే, అమితమైన సమాచారం అందుతుంది.
- ఇష్టమొచ్చినట్లు మాట్లాడకండి. ఎంచుకుని మాట్లాడితే, వివేకానికి, మూర్ఖతకి తేడా తెలుస్తుంది.
- వ్యంగ్యంగా మాట్లాడే వ్యక్తులు అనుబంధాలు తెగిపోతున్నాయని గుర్తించరు.
- ఎదుటి వ్యక్తిపై కోపాన్ని వ్యక్తపరచడంలో మీ వ్యక్తిత్వం బహిర్గతమవుతుంది. అరుపు, మందలింపు, కోపం, శాంతం... లాంటివే.
- చిన్నమాట మనిషిలోని మానవత్వాన్ని, పశుత్వాన్ని బయట పెట్టేస్తుంది.
- మాటల్లోని సద్వర్తనను, చేతల్లోని క్రమశిక్షణనూ సమన్వయ పరచడమే విజయం.

హేట్సాఫ్

"అమెరికన్ దేశపు సోదర సోదరీమణులారా!" అని చికాగోలో 1893 సెప్టెంబరు 11 నుండి 27 వరకు జరిగిన సర్వమత మహాసభల్లో స్వామి వివేకానంద చేసిన సంబోధన నేటికీ ప్రపంచదేశాల చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయిందంటే మాటకున్న శక్తి ఎంత గొప్పదో అర్థమవుతుంది.

1863 జనవరి 12న కలకత్తాలో విశ్వనాథ దత్తు, భువనేశ్వరీదేవీలకు జన్మించాడు వివేకానందుడు. ఆయన అసలుపేరు నరేంద్రనాథదత్తు. 1984లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం వివేకానంద జన్మదినోత్సవాన్ని జాతీయ యువజనోత్సవంగా ప్రకటించింది.

ప్రపంచంలోనే స్పష్టంగా, సూటిగా వ్యక్తిత్వ వికాస మూలసూత్రాలని తన మాటల ద్వారా, ఉపన్యాసాల ద్వారా ప్రబోధించిన మొదటి వ్యక్తి. మనిషిలో నిద్రాణమైన అంతర్శక్తిని బయటికి తీయాలని ప్రచారం చేసిన మహాశక్తి స్వామి వివేకానంద.

భయం, న్యూనతాభావనల్ని ప్రతిఒక్కరూ విడనాడాలనీ, అత్యున్నత స్థాయికి ఎదిగే శక్తి ప్రతి ఒక్కరిలో దాగి ఉందని, ఉన్నతంగా ఎదగాలన్న సంకల్పమే ఏ మనిషినైనా శక్తిమంతుడిగా మార్చివేస్తుందనీ, తారతమ్యాలు విడిచిపెట్టి ప్రతి ఒక్కరిపట్ల పరస్పర ప్రేమానురాగాలు ఆహ్లాదకరమైన మాటల ద్వారా కనబరచినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని నొక్కి వక్కాణించిన మహావక్త.

రామకృష్ణ పరమహంస శిష్యుడిగా, జ్ఞాన సముపార్జన గావించి, రామకృష్ణ మిషన్‌ని స్థాపించారు. భారతదేశ వేదాంతం, యోగా, తాత్వికతలను గొప్పదనాన్ని పాశ్చాత్యదేశాలకు తన మాటద్వారా అంతర్లోయల్లోకి చొచ్చుకుని పోయేలా భారతీయతను చాటిన మహోన్నత వ్యక్తి. యువతను తన ప్రసంగాల ద్వారా మంత్ర ముగ్ధుల్ని చేసిన ఉజ్వల శక్తి. నాటికీ, నేటికీ, ఏనాటికీ.

హేట్సాఫ్.

చాలామంది దర్పం కోసం కింది వారిని అమర్యాదగా సంబోధిస్తారు. అది ఆధిక్యతను కాక, అహంకారాన్ని, అతిశయాన్ని తెలియజేస్తుంది. ఇలాంటి వ్యక్తులకి లభించే విజయం ఒకచోట ఆగిపోతుంది. వీరి మాటకి 'విలువ' ఉండదు.

"ఏ ఆలోచనా తట్టని క్లిష్ట సమయంలో ఒక చల్లని మాట పరిస్థితిని చక్కబరుస్తుంది"

-గోథే

భాగస్వామితో:

జీవిత భాగస్వామితో ఉండేది 90% పొడిపొడి మాటలే. "తిన్నావా? వంటైందా? కూరలు తెమ్మంటావా?" వగైరా మొక్కుబడి మాటలే. అలాకాకుండా హృదయ పూర్వకంగా భార్యతో ఎంత మాట్లాడితే అంత సామీప్యం, అనుబంధం పెరుగుతుంది.

పిల్లలతో:

చాలామంది ఇళ్ళలో తల్లిదండ్రులకీ, పిల్లలకీ మధ్య గ్యాప్ చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా టీనేజ్‌లో ఇది మరీ ఎక్కువ. తల్లిదండ్రులు తమ భావాల్ని పిల్లలపై బలవంతంగా రుద్దాలనుకోవడంతో పిల్లలు విభేదిస్తారు. కారణం 'మాట' మృదువుగా లేకపోవటం, పిల్లలతో గడిపే సమయం లేకపోవడం. వీటిని సరిదిద్దుకునే ఆయుధం మంచి మాట మాత్రమే. పిల్లలతో మాట్లాడే తీరు వారి భవిష్యత్తుని తీర్చిదిద్దేలా ఉండాలి.

ఆఫీసులో:

ఉద్యోగి, యజమాని ఎవరైనా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే, తిరిగి అటువంటి మాటలే ఎదురవుతాయి. ఎంత మేరకు మాట్లాడాలో, ఎవరితో ఏది మాట్లాడాలో గుర్తెరిగి మాట్లాడే వాళ్ళే 'బాస్'. మాటలు ఒక వ్యక్తి స్వభావాన్ని ఇట్టే బయటపెడతాయి. మాట నిలబెట్టుకునే వాళ్ళే విజేతలు.

"He will make an offer. That others cannot refuse"

(Mario Pozo)

వాక్పటిమ

వివేకానందుడు యుగపురుషుడు. నిద్రాణంగా ఉన్న జాతిని తన మాటలతో జాగృత పరిచాడు. 'అమెరికా దేశ సోదర సోదరీమణులారా!" అంటూ చికాగో సభలో ఆయన సంబోధించాడు. అంతే! సభంతా కరతాళ ధ్వనులతో మార్మోగింది. చరిత్ర పుటలలో నమోదైన ఆ ఉపన్యాసం 'వాక్పటిమ'కున్న శక్తికి తార్కాణం.

(ఇంకావుంది)

నాన్న రాసిన ఆఖరి ఉత్తరం

బెజ్జారపు వినోద్ కుమార్

మనసంతా కలత నిద్దట్లోని కలల కడలిలా, ఎంతకీ ఒక స్పష్టమైన రూపాన్ని సంతరించుకోని మేఘాల ఊరేగింపులా ఉంది మాళవికకు...

కాలేజీలో చదువుకునేటప్పుడు చదివిన ఓషో కొటేషన్ ఆమెకు బాగా గుర్తుంది.

మనిషిలో మూడు పొరలుంటాయి. శరీరం, మనసు, ఆత్మ... మూడు పొరల్లోనూ ప్రేమ ఉంటుంది. కానీ వాటి నాణ్యతా స్థాయిలలోనే తేడా ఉంటుంది.

విశాల్‌కు తనకు మధ్యన ఉన్న ప్రేమ ఏ స్థాయిలో ఉందనేది ఆమెకు ఎంతగా ఆలోచించినా అర్థం కావడం లేదు.

రేపు తమ పెళ్ళి రోజు.

విశాల్ తెచ్చే విడాకుల కాగితాలపై సంతకం చేయబోయే రోజు కూడా రేపే.

ఈ విషయాలేమీ తెలియక ప్రశాంతంగా నిద్రపోతున్న పాపను చూడగానే మళ్ళీ మనసులో భయం మొదలయింది.

నిరంతర భయంలో తన మీద తనకున్న ప్రేమ క్రమేణా క్షీణించిపోతున్నట్లుగా అనిపించి కళ్ళనిండా నీళ్లు తిరిగాయి.

ఇంతలోనే సంబాళించుకుంది. సమాజం ఎప్పుడూ మనపైన తనకు తానుగా దాడి చేయదు. మనమే దానికి ఆ అవకాశమిచ్చి దాడి చేయించుకుంటాం.

పిరికితనం, అపనమ్మకం అనే పునాదుల మీద వైవాహిక వ్యవస్థ నిర్మించబడిందని ఇన్ని రోజులూ అనుకుంది. అదినిజమే అయినప్పటికీ దాని మూలాలు ఆధిపత్యం అనే భావనలోనే ఉన్నాయని ఇప్పుడే తెలిసింది.

తానేమీ అపరిమితమైన స్వేచ్ఛను కోరుకోలేదు. బానిసత్వం నుండి బయటపడాలనుకుందంతే. తన దృష్టిలో నిబంధనలను అంగీకరించడం కూడా స్వేచ్ఛే. కాకపోతే తనకు తానుగా నిబంధనలను అంగీకరించడం స్వేచ్ఛ అయితే, వేరొకరు తనపైన నిబంధనలను బలవంతంగా రుద్దడం బానిసత్వం.

డైవోర్స్ పేపర్స్‌పైన ఇద్దరూ సంతకం చేస్తేనే విడాకులు తొందరగా మంజూరవుతాయని, అందుకే డైవోర్స్ పేపర్స్ పైన సంతకాల కోసం విశాల్ రేపు వస్తున్నాడని ఉదయం అమ్మ చెప్పగానే మనసు కాస్త స్థిమితపడింది. ఎందుకంటే మనిషి జీవితంలో అత్యంత విషమ స్థితి సందిగ్ధంలో గడపడమే. నిర్ణయం తీసుకోవడమనేది సందిగ్ధానికి చివరి మెట్టు అయితే పర్యవసానానికి

మొదటి మెట్టు.

నిజానికి తాను సగం నిర్ణయం తీసుకుంది. మిగతా సగాన్ని విశాల్ పూర్తి చేశాడు.

ఆరు నెలల క్రితం అర్ధరాత్రి పూట ఏడాది వయసున్న పాప స్వతంత్రను తీసుకుని అమ్మ దగ్గరకు వచ్చినప్పుడు చెంపపైన నల్లటి వేలి గుర్తులకన్నా కమిలిపోయిన మనసే బాగా గుర్తుంది.

•••

క్యాంపస్ సెలెక్షన్స్‌లో మంచి కంపెనీలో సెలక్ట్ అయినప్పుడు ఎంత సంతోషించిందో అక్కడ ఉన్న తన సూపర్ సీనియర్ విశాల్‌ను చూసినప్పుడు కూడా అంతే సంతోషంగా అనిపించిందామెకు.

ఇద్దరికీ ఒకే ప్రాజెక్ట్ అసైన్ చేయడంతో మరింత చనువు పెరిగింది. అది మర్రిచెట్టులా ఊడలు పాతేసుకుని పెళ్ళి వరకూ తీసుకెళ్ళింది.

విశాల్ అనాథ అయిన కారణంగా అమ్మను ఒప్పించడానికి చాలా శ్రమ పడాల్సి వచ్చింది.

జీవితంలోని ఉత్కృష్టమైన మాధుర్యం విశాల్ సాంగత్యంలో దొరికిందామెకు..

కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఆ మాధుర్యం కరిగిపోయింది.

ఆమెకు అర్థం కానిదీ అదే.. విశాల్‌కూ తనకూ మధ్యన ఇంతకు ముందు ఉన్నదేమిటీ? ఇప్పుడు లోపించిందేమిటీ?

జూనియర్ అయినప్పటికీ తనకు ఈవెంట్ మేనేజర్‌గా ప్రమోషన్ రావడం, విశాల్ తన కిందనే పని చేయాల్సి రావడం తమ మధ్యన ఉన్న అనుబంధంలోని గాఢతను చెరిపేసినట్లుగా గుర్తించిందామె.

పోట్లాడని రోజంటూ ఉండేది కాదు.

"అసలు నా అండ లేకుండా బతకడం నీవల్ల కాదు" అన్నాడొకరోజు హఠాత్తుగా.

"నీ అండ అంటే?" అడిగిందామె.

అతని దగ్గర సమాధానం లేదు.

ఆ రోజు రాత్రి రెండు గంటల వేళ ఆమెను ఆఫీసులోనే ఒంటరిగా వదిలేసి కారులో వెళ్ళిపోయాడతను.

చాలా కోపం వచ్చిందామెకు.

పొద్దున విశాల్ అన్న మాటలు నిజమని తెలియజేయడానికే తను అలా చేశాడని ఆమెకు అర్థమయింది.

ఆఫీస్ కొలీగ్ శశాంక్ కారులో ఇంటికి వచ్చే సరికి తెల్లవారుజాము మూడున్నరయింది.

అప్పటివరకూ నిద్రపోకుండా ఉన్న విశాల్ శశాంక్ కారులోంచి దిగుతున్న మాళవికను చూడగానే కోపంతో ఊగిపోయాడు.

"నీ అండ అంటే ఇంతేనా?" అంది వెక్కిరింపుగా.

అప్పుడు పడింది ఆమె చెంపపైన బలమైన దెబ్బ.

ఆ క్షణమే పాపను తీసుకుని టాక్సీలో అమ్మ దగ్గరకు బయలుదేరింది.

•••

తెలతెల వారుతుండగా పాపతో సహా ఇంటికి వచ్చిన మాళవికను చూసి ఆశ్చర్యపోయింది ఆమె తల్లి ఉమ.

కూతురు చెప్పిన విషయమంతా విన్న తరువాత మాళవికతో అంది.

"ఆడవాళ్ళు ఇనిక్వాలిటీ సింబల్‌లో అడ్డగీతను ఎప్పుడో చెరిపేశారు. ఇప్పుడు వాళ్ళు అన్ని విధాలుగా స్వతంత్రులు. ఈ విషయం మగవాళ్ళకు కూడా తెలుసు. విషాదం ఏమిటంటే దానిని అంగీకరించలేకపోతున్నారు."

"భయపడినకొద్దీ బానిసత్వంలోకి కూరుకుపోతున్నట్లుగా అనిపిస్తోందమ్మా! అతనితో ఏ బంధాన్ని నిలుపుకోవాలన్నా నన్ను నేను కోల్పోతున్నట్లుగా అనిపిస్తోంది. మా ఇద్దరిలో అతనొక్కడు మాత్రమే వ్యక్తి కాదు కదమ్మా?" అంది వేదనగా.

కమిలిపోయిన ఆమె చెంపపైన తల్లి చేయి వేసి మెత్తగా నిమురుతూంటే ఆమె కళ్ళనుండి నీళ్ళు జలజలా రాలాయి. అమ్మ చేయిని అలాగే చెంపకు ఆనించుకుని ఉండిపోయింది.

"ఇలా వచ్చి నేనేమైనా తప్పు చేశానా అమ్మా!" అంది.

"లేదురా.. అక్కడే ఉండి బాధ పడుతూ ఉంటేనే తప్పు చేసిన దానివయ్యేదానివి" అంది కూతురిని ఒళ్ళో పడుకోబెట్టుకుని.

అమ్మకేసి ఆశ్చర్యంగా చూసింది.

"మనసు కోరుకున్న దానికి విరుద్ధంగా జీవించడంలోనే ప్రపంచంలోని నరకం అంతా దాగి ఉంది" అంది అమ్మ.

అమ్మ ఒళ్ళో మరింతగా ఒదిగిపోయింది.

"కానీ ఒక్క విషయం.. ఇదే విషయంలో ఇప్పుడు ద్వేషిస్తున్న దానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ ప్రేమతో ఉండేదానివి.. ఈ విశాల్ కోసమేగా నువ్వు నాతో అలుపెరుగని పోరాటం చేసింది" అంది అమ్మ.

ఆమె దగ్గర సమాధానం లేదు.

"సమస్య ఏదయినా ముందు దాన్ని విశ్లేషించాలి. ఈ ప్రపంచంలో కొత్త పుట్టుక అంటూ ఏదీ లేదు. సైన్స్ అయినా, సమస్య అయినా ప్రకృతిలో ఇదివరకు ఉన్నవే. మనిషి చేసేదల్లా దాని మూలాలను అన్వేషించడమే."

తండ్రి లేని లోటు తెలియకుండా ఆమెను అపురూపంగా పెంచిందామె. తండ్రి ప్రస్తావన ఏనాడూ తీసుకురాలేదు. తండ్రి అంటే ఆమె దృష్టిలో ఒక ఫొటో మాత్రమే. అంతకుమించి ఆమెకు ఎక్కువ జ్ఞాపకాలు లేవు. కానీ ఆ తండ్రి చనిపోతూ ఎదిగిన తర్వాత తన కూతురికి ఇమ్మని ఒక లేఖరాసి పోయాడు. ఆ లేఖలో అతడామెకు ఏమని రాశాడు? ఆమె జీవితం ఎటు మలుపు తిరిగింది?

అందుకే ఆమెకంత డిమాండ్

హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తరవాత స్పెషల్‌సాంగ్స్‌లో స్థిరపడిన నటి రాయ్ లక్ష్మీ. ప్రారంభంలో రాయ్‌లక్ష్మి సాంగ్స్‌కి పెద్దగా డిమాండ్ లేకపోయినా, ప్రస్తుతం ఈ తరహా పాటలకు ఈమే మంచి ఛాయిస్ అయిపోయింది. దానికి కారణం. ఆమె ప్రవర్తనే అంటున్నారు. ఏ విషయంలోనూ ఎవరినీ పెద్దగా ఇబ్బంది పెట్టకపోవడం, ప్యాకేజీ మాట్లాడుకుని పని కాగానే వెళ్ళిపోవడం లాంటి కారణాలతో చాలా మంది రాయ్‌లక్ష్మీతో స్పెషల్‌సాంగ్స్ చేయించడానికే మొగ్గు చూపుతున్నారు. ఇటీవల ఓ పాటకి రాయ్ లక్ష్మి అరవై లక్షలు అడిగినా మారు మాట్లాడకుండా ఇచ్చేసి ఆ సాంగ్ చేయించుకున్నారట! ఇలాంటి పాటలు స్టార్ హీరోయిన్లు కూడా చేస్తున్నా వారితో ఇతరత్రా ఇబ్బందులు తలెత్తుతుండడంతో అందరూ రాయ్‌లక్ష్మి వైపు చూస్తున్నారని సినీ జనాలు అంటున్నారు.

తమన్నాను వద్దన్న హీరో!

సక్సెస్‌ల మీద సక్సెస్‌లు అందుకుంటూ గోల్డెన్ లెగ్‌గా పేరుతెచ్చుకున్న తమన్నాను వద్దనే హీరో లేడని అనుకుంటే పొరపడినట్టే! తమన్నాది ఎంత గోల్డెన్ లెగ్ అయినా తన సినిమాకి తమన్నా బదులు రాశీఖన్నాను ఎంచుకున్నాడు రామ్! రామ్, తమన్నాలు కలిసి నటించిన 'ఎందుకంటే ప్రేమంటే' సినిమా సక్సెస్ సాధించకపోయినా, వీరిద్దరి పెయిర్ చూడముచ్చటగా ఉంది అన్న టాక్ తెచ్చుకుంది. ఆ నమ్మకంతోనే దర్శకుడు సంతోష్ శ్రీనివాస్ తన సినిమాలో రామ్‌కి జంటగా తమన్నాను హీరోయిన్‌గా తీసుకోవాలనుకున్నాడు. అయితే తన పక్కన తమన్నా కన్నా రాశీఖన్నా బాగుంటుందని పట్టుపట్టి ఆమెను సెలెక్ట్ చేయించాడట రామ్! తమన్నాను రామ్ ఎందుకు వద్దన్నాడన్నది చాలా మందికి అర్థం కావడం లేదు. దీనికి కారణం ఏమిటో దర్శకుడికి కూడా తెలియదట! బహుశా తమన్నా రెమ్యునరేషనే కారణమై ఉంటుందని టాలీవుడ్ జనాలు అంటున్నారు. ఇటీవలి కాలంలో తమన్నా పారితోషికాన్ని భారీగా పెంచేసింది. ఆఖరికి ఐటెంసాంగ్‌కి కూడా కోటిన్నర అడుగుతోంది. ఇక హీరోయిన్‌గా అయితే రెండు కోట్ల దాకా ఇచ్చుకోవాల్సిందే అంటున్నారు. రెమ్యునరేషన్ దగ్గరే రామ్ తమన్నాని వద్దని ఉంటాడని అంటున్నారు.

మౌనంగా ఉండిపోయింది.

అమ్మ పక్కనుంటే ఆమెకు కొండంత ధైర్యం.

ఎందుకంటే... ఆమె దృష్టిలో

అమ్మ..

ఒక సుదీర్ఘ సాహస జీవన పయనం...

ఒంటరి జీవన శిలపైన చెక్కిన ధీర కవనం..

మనిషి రూపంలో ఉన్న ధైర్యం.. హిమసానువులు సైతం తలపైకెత్తి చూసే ఆత్మవిశ్వాసం..

అమ్మ ఆమెకు ప్రేరణ.

తాను అంత అర్ధరాత్రివేళ పాపను తీసుకుని బయటకు వచ్చిందంటే ఆ ధైర్యం అమ్మ ఇచ్చిందే!

ఎందుకంటే నాన్నను ఫోటోలో చూడడమే తప్ప తనకు తెలియదు. తనకు పాలిచ్చే వయసు నుండే అమ్మ తనను ఒంటరిగా పెంచింది.

అమ్మ ఏనాడూ నాన్నను పెద్దగా జ్ఞాపకం చేసిందీ లేదు. బాధ పడిందీ లేదు.. అయ్యో! ఈ లోకంలో ఒంటరిగా ఎలా బతకాలి? చంటి దాన్ని ఎలా పెంచాలి? అని భయపడిందీ లేదు.

నాన్నలేకున్నా అమ్మ తనను తాను ఎలా అయితే మంచినీళ్ళు తాగినంత ఈజీగా పెంచుకుంటూ వచ్చిందో.. తాను కూడా తన పాపను అలా పెంచవచ్చనే భావనతోనే తాను ఆనాడు ధైర్యంగా బయటకు వచ్చింది.

●●●

తల్లి ఉమ అంటే మాళవికకు ఒక ఆరాధన.

ఆమెకు తల్లి ఒక రోల్ మోడల్.

తాను పసిగుడ్డుగా ఉన్నప్పుడు తన తండ్రి చంద్రకాంత్ ఒక యాక్సిడెంట్‌లో చనిపోయాడు. చనిపోయాడని మాత్రమే తెలుసు. అంతకు మించి ఆమెకు ఏమీ తెలియదు. ఎందుకంటే అతని ప్రసక్తి పెద్దగా ఎప్పుడూ వచ్చేది కాదు. ఉమ కూడా ఏనాడూ చంద్రకాంత్ ప్రసక్తి కూతురి ముందర తీసుకొచ్చేది కాదు.

ఎప్పుడైనా మాళవిక తండ్రి ప్రసక్తి తీసుకొచ్చినా కొద్దిసేపు మాట్లాడి దానికి ముగింపు పలికేది. తాను ఏమైనా అడిగితే మాత్రమే పొడిపొడిగా మాట్లాడేది.

తనకు నాన్న అంటే గోడ మీద వేలాడే ఫోటో మాత్రమే. కానీ అమ్మకు నాన్న ఒక జ్ఞాపకం. కానీ అమ్మ ఏనాడూ నాన్నను తలచుకుని బాధపడింది లేదు.

చాలా చిన్నవయసులోనే భర్త చనిపోతే మరో పెళ్ళి చేసుకోకుండా అమ్మ అలాగే ఉండిపోవడం ఒక రహస్యం.

అదే విషయం నానమ్మను, తాతయ్యను అడిగితే వారూ ఏమీ చెప్పలేదు.

అమ్మమ్మ మాత్రం చెప్పింది.

అమ్మ నాన్న పోట్లాడుకునే వారనీ, నాన్న చనిపోయే రోజు కూడా అమ్మతో తీవ్రంగా గొడవపడి కోపంగా బైకుపై స్పీడుగా బయటకు వెళ్ళిపోయాడనీ, అదే వేగంలో ఒక టిప్పర్ ఢీకొని ఇంక తిరగిరాని లోకాలకు వెళ్ళిపోయాడని.

అమ్మ ఇబ్బందిని గమనించే తండ్రి ప్రసక్తి తక్కువగా తీసుకొచ్చేది మాళవిక. అయినా చాలాసార్లు నాన్న గురించి జ్ఞాపకం వచ్చేది. ఎందుకంటే అమ్మ ఏనాడూ నాన్న గురించి పల్లెత్తు మాట అన్నదీ లేదు, జ్ఞాపకం చేసిందీ లేదు. అసలు అమ్మకు తాను తప్ప వేరే ప్రపంచం ఉన్నట్లుగా అనిపించేది కాదు.

మగవాడి తోడు లేకుండా ఆడది తన జీవితాన్ని ఎంత బాగా తీర్చిదిద్దుకోవచ్చో చెప్పడానికి అమ్మ ఒక బలమైన ఉదాహరణ. అందుకే అమ్మ నవతరం తల్లులకు ఒక ప్రేరణ. అందుకే అమ్మ పక్కనుంటే అంత ధైర్యం.

●●●

టెర్రస్‌పైన తన ఒడిలో తలపెట్టుకుని పడుకున్న కూతురిని మెల్లిగా పక్కకు జరిపి, చంటిపాపను ఎత్తుకుని చెప్పింది ఉమ.

"నువ్వు ఈ తరానికి ప్రతీక తల్లీ! ఇప్పుడు భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తున్న చాలా జంటల్లో ఈ సమస్య ఉంది. వారిలో మనసు చంపుకుని బలవంతంగా కాపురం చేస్తున్నవారు కొందరైతే, ఎప్పుడు విడిపోయినా ఫరవా లేదు అని మానసిక సన్నద్ధతతో ఉన్నవారు మరికొందరు. ఇంకొందరు ఇప్పటికే విడాకులు తీసుకుని వేరుగా జీవిస్తున్నారు. రేపు నువ్వు సంతకం చేయబోతున్నావు. ఒక నిర్ణయాన్ని తీసుకోబోయే ముందు ఆ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలను గురించి ఎంతైతే ఆలోచిస్తామో ఆ నిర్ణయం తరువాత ఎదురయ్యే పర్యవసానాలు, పరిణామాల గురించి కూడా అంతకన్నా ఎక్కువగా ఆలోచించాలి.

ఎందుకంటే పర్యవసానాన్ని ఊహిస్తేనే నిర్ణయానికి స్పష్టత వస్తుంది" అనేసి కిందకు వెళ్ళిపోయింది ఉమ.

మనసు మళ్ళీ యుద్ధ క్షేత్రమైనట్లుగా అనిపించింది.

చాలా సేపు టెర్రస్ పైనే పడుకుని ఆలోచిస్తూ ఉండిపోయింది.

ఎంత ఆలోచించినా ఆర్థికంగా, సామాజికంగా తనకు ఎదురయ్యే ఇబ్బందులేమీ కనిపించడం లేదు.

కానీ పాప అడిగే ప్రశ్నలకు తన దగ్గర బలమైన సమాధానాలున్నాయా? పాపకు దూరం అవ్వడంలో విశాల్ ప్రయత్నం ఎంతైతే ఉందో, పాపకు విశాల్‌ను దూరం చేయడంలో తానూ అంతే ప్రయత్నం చేస్తోంది.

పాప గురించి ఆలోచించగానే భయం కాలనాగులా మనసును చుట్టుకున్నట్టుగా అనిపించింది.

భయం అనేది తనను పట్టించుకోని వాళ్ళ గురించి చాలా భయపడుతుంది. కానీ ఒక్కసారి భయాన్ని ఆశ్రయిస్తే చాలు శరవేగంగా ఊడలు పాతుకుని నిలువెల్లా ఆక్రమించేస్తుంది.

రాత్రి ఒంటిగంటకు వెళ్ళి తల్లి గదిలో మంచంపైన కూచుంది. ప్రశాంతంగా నిద్రపోతున్న పాపను చూడగానే కళ్లనిండా నీళ్ళు గిర్రున తిరిగి జలజలా కిందకు జారాయి.

"పాప గురించే కొంచెం కలతగా ఉందమ్మా! పాప కోసమైనా విశాల్‌తో కలిసి ఉండక తప్పదు అనిపిస్తోంది. విశాల్ శిక్షింపబడాలని నేను కోరుకోవడం లేదమ్మా, నేను శిక్షింపబడకుండా ఉండాలన్నదే నా కోరిక. కానీ పాపే. దానికింకా బోలెడన్ని అనుభూతులు అపరిచితంగా ఉన్నాయి."

కొంతసేపటి తరువాత కన్నీళ్ళు తుడుచుకుని చెప్పింది.

"అన్యాయం కదమ్మా! పాప భవిష్యత్తు గురించి నేనెంతైతే ఆలోచిస్తున్నానో విశాల్ కూడా అంతే ఆలోచించాలి కదా!" అనేసి లేచి వెనుదిరిగి చూడకుండా తన రూంలోకి వచ్చేసింది.

మాళవిక వెళ్ళిపోయాక చాలాసేపు అలాగే ఉండిపోయింది ఉమ.

"విశాల్‌తో కలిసుండక తప్పదు" అంటున్నప్పుడు కూతురు పడిన యాతన గుర్తొచ్చి ఆమె మనసు బాధపడింది. తన కూతురుకు ఏం చెప్పాలో తనకు తెలుసు. కానీ ఈ పరిస్థితిలో ఆమె నమ్మదు.

ఉమ అలా ఆలోచిస్తూ ఉండగానే గడియారం నాలుగు గంటలు కొట్టిన చప్పుడు, తన గది తలుపు తెరుచుకున్న చప్పుడు ఒకేసారి వినిపించాయి ఉమకు. పక్కకు తిరిగి చూస్తే మాళవిక. ఆమె మొహంలో ఎనలేని ప్రశాంతత.

"మనసుకు ఏమాత్రం నచ్చనిపని చేయడం చాలా కష్టంగా ఉందమ్మా! ఇందాక పాప గురించి, కాసేపయ్యాక సమాజం గురించి, మరికాసేపయ్యాక ముసలి తనంలో అవసరమయ్యే తోడు గురించి, ఎంతగా ఆలోచిస్తూ పోతుంటే అంతగా బానిసత్వం వైపు పయనిస్తున్నట్టుగా ఉంది. రేపు విశాల్ వచ్చి తప్పయింది మన్నించమని వేడుకున్నా అతనితో కలిసి ఉండాలని లేదమ్మా.. అతను బతిమాలడమైనా.. నేను రాజీ పడి అతనితో వెళ్ళడమైనా.. వీటి వెనకాల భయం తప్ప మరేమీ నాకు కనబడ్డం లేదు. మా కలయిక మరో యుద్ధానికి సన్నద్ధమవడం కోసమే. అందుకే రేపు డైవోర్స్ పేపర్స్ పైన సంతకం చేయాలనే నిశ్చయించుకున్నాను." అనేసి వెళ్ళిపోయింది.

•••

ఉదయం నిద్ర లేచేసరికల్లా గది నిండా వెలుతురు పరుచుకుని ఉండడంతో టైం చూసుకుంది మాళవిక. తొమ్మిదయింది.

వెల్లకిలా పడుకున్న తన ఛాతిపైన ఉన్న ఫోటో ఫ్రేమును చూసింది.

విశాల్ తనను మొదటిసారి చూసినప్పుడు తనకు తెలియకుండా దొంగతనంగా తీసిన ఫోటో అది. అతను ఆ ఫోటోను ఆమెకు చూపించినప్పుడు ఆమె ఎంతో థ్రిల్ ఫీలయింది. కానీ మరుసటి రోజే ఆ ఫోటోను ఎక్కడో పోగొట్టుకున్నాడు విశాల్. అప్పుడు అతను పడిన బాధ వర్ణనాతీతం. దాదాపు మూడు రోజులు ఆ ఫోటో కోసం పిచ్చోడిలా తిరిగాడు.

"పోనీలే ఫోటోయే కదా!" అంటే....

"లేదు ఆ ఫోటోతో నాకున్న అటాచ్‌మెంట్ నీకు తెలియదు. నాలోని తొలిప్రేమకు సంబంధించిన ఎన్నో అనుభూతులు ఆ ఫోటోతో ముడిపడి ఉన్నాయి." అంటూ ఆరాటపడ్డాడు. దాదాపు ఏడవడమొక్కటే తక్కువ.

అతను అలా ఆరాటపడుతుంటే ఎంతో అపురూపంగా అనిపించింది.

మొత్తానికి మూడు రోజులు వీర లెవల్లో అపరాధ పరిశోధన చేసి ఫోటోను కనుగొన్నప్పుడు అతని సంతోషం వర్ణనాతీతం.

"ఫోటో గురించే అంత ఆరాట పడ్డవాడు రేపు నిన్నెంత బాగా చూసుకుంటాడో" అని అందరూ ఒకటే గోల. ఆ ఫోటో అంటే ఆమెకు ఎంతో ఇష్టం.

ఉదయం నాలుగు గంటలకు అమ్మకు నిర్ణయం చెప్పి వచ్చాక పడుకోబోతుంటే ఆ ఫోటో కనిపించి మనసు అశ్రుకాసారమయింది. అప్రయత్నంగానే ఫోటోను తీసుకుని గుండెలపైన పెట్టుకుంది. ఎంతసేపు ఏడ్చిందో తెలియదు. ఎప్పుడు నిద్రపోయిందో తెలియదు. లేచేసరికల్లా ఇంత పొద్దెక్కింది.

ఫోటో ఫ్రేం తీసి కనబడకుండా మంచం కింద పడేసి లేచి వెళ్ళి అద్దంలో చూసుకుంది.

చెక్కిళ్ళపైన ఎండిపోయిన కన్నీటి చారికలు.

గబగబా తుడిచేసుకుని మొహం కడుక్కుంది. ఎందుకంటే విశాల్ తొమ్మిదింటి కల్లా వస్తానన్నాడు, విడాకుల కాగితాలు తీసుకుని.

హాలులోకి తొంగి చూస్తే విశాల్ కనబడలేదు. అంతా ప్రశాంతంగా ఉంది.

లోపలికి రాబోతూ మరోసారి హాల్‌లోకి తొంగి చూసి ఆశ్చర్యపోయింది.

టీపాయ్ పైన ఫ్యాన్ గాలికి ఎగురుతున్న డైవోర్స్ పేపర్స్, పక్కనే విశాల్ బ్యాగ్ కనబడ్డాయి.

హాలులోకి వెళ్ళాలనిపించలేదు. బెడ్‌పైనే మోకాళ్ళలో తల దాచుకుని అలాగే కూచుండిపోయింది. అరగంట గడిచినా ఇంట్లో ఎలాంటి శబ్దమూ వినబడలేదు. ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమైపోయింది. పట్టపగలే చిమ్మ చీకటిలా తయారయింది.

అమ్మ దగ్గరినుండో, విశాల్ దగ్గరినుండో పిలుపు వస్తుందని ఎదురుచూస్తున్న ఆమెలో టెన్షన్ క్షణక్షణానికి పెరిగిపోవడంతో ఉండబట్టలేక లేచి వంటగదిలోకి వెళ్ళింది.

అక్కడ ఎంతో ప్రశాంతంగా వంట చేసుకుంటూ ఉన్న అమ్మను చూడగానే ఆమెలో ఆశ్చర్యం ఆకాశమంత ఎదిగిపోయింది.

ఆమెకు ఏమీ అర్థం కాలేదు.

"అమ్మా! విశాల్ వచ్చాడా?" అంది.

"అవును పాపను తీసుకుని బయటకు వెళ్ళాడు" అంది ఉమ.

ఒక్కసారిగా భయమేసింది మాళవికకు. ఆమె మొహంలో భయాన్ని చూసి చిన్నగా నవ్వింది ఉమ.

"ఒక చిన్న సంఘటన విశాల్ ఆలోచనను సమూలంగా మార్చేసింది" అంది.

"ఏం జరిగింది?" అడిగింది.

"రెండు గంటల క్రితమే వచ్చాడు విశాల్. యథాలాపంగా నీ గదిలోకి తొంగి చూశాడు. గాఢ నిద్దట్లో ఉన్న నువ్వు, నీ ఛాతిపైన ఉన్న ఫోటో ఫ్రేం, నీ కళ్ళ నుండి జారిన కన్నీటి చారికలు చూడగానే నా దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చాడు..."

మాళవిక మొహంలో ఎన్నో ప్రశ్నలు..

"వచ్చి అమాంతం నా చేతులు పట్టుకుని, అమ్మా! నాకు మాళవిక కావాలమ్మా.. నాకు ఇక్కడికి వచ్చేంత వరకూ తెలియదు, నాలో మాళవిక పైన ఎంత ప్రేమ దాగి ఉందో.. ఆ ఫోటో ఫ్రేం చూడగానే నేనేం కోల్పోయానో నాకర్థం అయిందమ్మా! నాకు ఇంకేమీ వద్దు. మాళవిక మాత్రమే చాలు అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు."

అమ్మ ఒక్కొక్క మాటా చెబుతుంటే మాళవికకు ఆకాశంలో హంసపైన ఎక్కి మేఘాలతో పాటు పోటీ పడుతున్నట్లుగా అనిపించసాగింది. అమ్మ మాట్లాడే మాటలను మళ్ళీ మళ్ళీ వినాలని అనిపించసాగింది. వీలయినంత తొందరగా విశాల్‌ను కలవాలని మనసు ఆరాటపడసాగింది.

"ప్రేమ అనేది శరీరం, మనసు అనే పొరలను దాటి ఆత్మలోకి ప్రవేశించినప్పుడు మనకు ఎదుటి వ్యక్తిలో లోపాలు, ఆధిపత్యాలు, ఆకారాలు.. ఏమీ కనబడవమ్మా! కేవలం ప్రేమ మాత్రమే కనబడుతుంది. ఆ ప్రేమ ఎదుటి వ్యక్తిని మొత్తంగా స్వీకరిస్తుందేగానీ తనకు నచ్చిన అంశాలను మాత్రమే కాదు."

ఏదో సందేశాన్ని మోసుకుని వస్తున్నట్టుగా ఆకాశం మరింత మేఘావృతమయింది. పూర్తిగా చీకటిగా మారిపోయింది.

సడెన్‌గా వెళ్ళి లోపల ఒక పాత సూట్‌కేస్ తెరిచి మడతలుగా ఉన్న ఒక చిన్న కాగితాన్ని తీసుకుని వచ్చింది ఉమ.

"మీ నాన్న గురించి చాలా సార్లు అడిగావు. నాన్న తోడు లేకుండా నిన్ను ఎంతో గొప్పగా పెంచానని మురిసిపోతున్నావు. నేనేదో గొప్ప ధైర్యవంతురాలిగా భావిస్తున్నావు. కానీ నేనొక పిరికిదాన్ని. మీ నాన్న ప్రసక్తి తీసుకొస్తే అతని జ్ఞాపకాలని తవ్వుకుంటూ ఉంటే నేను క్షణకాలం కూడా జీవించి ఉండలేను. ఎందుకంటే నాకు నాకన్నా, నీకన్నా కూడా మీనాన్న అంటేనే ఎక్కువ ఇష్టం. అతను నా ప్రాణం. అతనే నా సర్వస్వం. అతనే అతనే అన్నీ" ఏదో లోకంలో ఉన్నట్లుగా మాట్లాడసాగింది ఉమ.

చిన్నగా వర్షం మొదలయింది. క్షణ క్షణానికి తల్లి మొహంలో మారుతున్న భావాలను, మొదలవుతున్న వణుకును చూస్తుంటే ఒక రకమైన భయం కలగసాగింది మాళవికకు.

ఎప్పుడు వచ్చాడో తెలియదు గానీ నిద్రపోతున్న పాపను మంచంపైన పడుకోబెట్టి మౌనంగా ఉండిపోయాడు విశాల్.

"నాలో మొదలైన ఒక చిన్న అనుమానం కారణంగా నిరంతరం మీ నాన్నతో పోట్లాడేదాన్ని. కానీ ఏనాడూ అతను నన్ను పల్లెత్తు మాట అనలేదు. పైగా నా పైన ఎనలేని ప్రేమ కురిపించేవాడు. ఎందుకంటే నాన్నతో నేను చేసే పోట్లాట, నా పైన అతనికున్న ప్రేమ రెండూ వేరువేరు అని అతని భావం..."

వర్షం మరింత ఉధృతంగా మారసాగింది. బయట వర్షం చినుకులు పడుతున్న శబ్దం పెరుగుతున్న కొద్దీ ఉమ మాటల్లో తీవ్రతా పెరగసాగింది.

"ఆ రోజు నాకు బాగా గుర్తు. బయటకు వెళుతుంటే అరిచి గోల చేశాను. ఎక్కడికి వెళుతున్నావని అడిగాను. దానికతను చిన్నగా నవ్వి ఈమధ్య చాలా నీరసంగా కనిపిస్తున్నావు బంగారూ! నన్నూ పాపనూ చూసుకోవడంలో చాలా అలసిపోతున్నావు. అందుకే మీ అమ్మను నెలరోజులు ఉండిపొమ్మని పిలిచాను. వచ్చి బస్టాండ్‌లో ఉంది. తీసుకురావడానికి వెళుతున్నాను అని చెప్పాడు. అంతే, మళ్ళీ ఇంటికి తిరిగిరాలేదు."

ఆయాసంతో రొప్పుతూ కాసేపు ఆగింది.

"హాస్పిటల్‌లో చావుబతుకుల మధ్యన ఊగిసలాడుతున్న ప్రాణాన్ని నిలుపుకుని నన్ను పిలిచాడు. ఇదిగో ఈ ఉత్తరం రాసి నా చేతిలో పెట్టాడు" అంది తన చేతిలో ఉన్న కాగితాన్ని చూపుతూ...

"ఆ ఉత్తరం రాసింది నాకు కాదు.. నీకే! అప్పటికి ఏడాది వయసు కూడా లేని నీకే రాశాడు. పెద్దయ్యాక నీకిమ్మని చెప్పి చచ్చిపోయాడు" అని విసురుగా వచ్చి తన చేతిలోని కాగితాన్ని మాళవిక చేతిలో పెట్టింది ఉమ.

వణుకుతున్న చేతులతో కాగితాన్ని విప్పింది మాళవిక.

రక్తం మరకలతో ఉన్న ఆ కాగితంలో గజిబిజిగా కనిపించాయి అక్షరాలు.

"బంగారు తల్లీ! మీ అమ్మకు ప్రేమించడమే తప్ప జీవించడం తెలియదురా.. అమ్మను కంటికి రెప్పలా కాపాడుతూ ఉండాలి" అని ఉందా ఉత్తరంలో...

కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగి జలజలా రాలాయి కాగితం పైన. కళ్ళు తుడుచుకుని తల పైకెత్తి చూసిన మాళవికకు వెక్కి వెక్కి ఏడుస్తూ కనిపించింది ఉమ.

జీవితంలో మొదటిసారి తల్లి ఏడవడం చూస్తోందామె.

మామూలుగా ఏడవడం లేదామె. ఇన్నేళ్ళుగా దాచుకున్న ప్రేమనూ, ఒంటరితనాన్నీ, స్మృతులనూ లావాలా బయటకు ఎగజిమ్ముతున్న అగ్ని పర్వతంలా వెక్కి వెక్కి ఏడుస్తోందామె..

"నాకు మీ నాన్న కావాలి.. నాకు మీ నాన్న కావాలి.. తెచ్చివ్వగలవా ప్లీజ్" మధ్య మధ్యలో దీనంగా అడుగుతూ ఏడుస్తుందామె.

ఉత్కృష్టమైన ప్రేమ అంటే ఎలా ఉంటుందో కళ్ళకెదురుగా మనిషి రూపంలో కనిపిస్తుంటే పరిగెత్తుకుంటూ వెళ్ళి తల్లిని ఒడిలోకి తీసుకుంది మాళవిక.

"భగవంతుడా, నా తల్లిని ఓదార్చే శక్తిని నాకివ్వు" మనసులోనే దేవుణ్ణి ప్రార్థించసాగింది.

సెల్: 94404 61418

అర్ధరాత్రి మరీ అడ్డంగా బుక్కయ్యారు

మలైకాఅరోరా, హీరో అర్జున్‌కపూర్‌ల మధ్య ఏదో నడుస్తోందన్న పుకార్లు చాలా కాలంగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ కారణంగా మలైకా భర్త నుంచి విడిపోయిందని కూడా బాలీవుడ్ జనాలు అంటూంటారు. దీని మీద మలైకా, అర్జున్‌లు మౌనంగా ఉండిపోయారు. వీరిద్దరి మీద ఉన్న పుకార్లను నిజం చేసే సంఘటన ఇటీవల జరిగింది. అర్జున్ కపూర్ అర్ధరాత్రి సమయంలో మలైకా అపార్ట్‌మెంట్‌కి వచ్చి చాలా సేపు అక్కడే గడిపాడు. ఇదంతా ఓ ఫోటోగ్రాఫర్ కంట పడడంతో ఇద్దరి మధ్య సంబంధం ఉన్న వార్త నిజమే అన్నది బయటకొచ్చింది. కానీ ఆ ఫోటోగ్రాఫర్ ఫోటోలు సంపాదించలేకపోయాడట! కారణం అర్జున్ కపూర్ పోలీసులకు ఫోన్ చేసి 'మీడియా వాళ్ళు ఫలానా అపార్టుమెంటు దగ్గర ఉన్నారు వారిని పంపించేయండి' అని చెప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ ఫోటోగ్రాఫర్‌ను పంపిచేశారట!

బరువు తగ్గితే బెటర్ సెక్స్‌లైఫ్

ఒంటి బరువు తగ్గించుకుంటే లైంగిక జీవితం ఎంతో సుఖవంతంగా ఉంటుంది. మనం తినే కేలరీలను పావుభాగం వంతున రెండు సంవత్సరాల పాటు తగ్గించుకుంటూ వెళితే, సెక్స్ జీవితం అనూహ్యంగా మెరుగుపడుతుందని సరికొత్త అధ్యయనాలు వెల్లడించాయి. ఆహారం లభ్యం కాకపోవడం లేదా మరో కారణం వల్ల జంతువుల శరీర ఆరోగ్యం ఎంతో బాగుంటుందట. మితాహారం వల్ల జంతువులు ఎక్కువ కాలం జీవిస్తున్నాయని చెబుతున్నారు. కానీ ఆహారాన్ని మరీ ఎక్కువగా తగ్గించుకోవడం వల్ల ప్రతికూలమైన ఫలితాలొస్తాయని కూడా అధ్యయనవేత్తలు హెచ్చరిస్తున్నారు. శరీర బరువు తగ్గడం వల్ల మన మూడ్ విశేషంగా మెరుగుపడుతుందనీ, మనలో ఉత్సాహం ఉరకలెత్తి, హాస్యాన్ని, జోకులను ఒబెసిటీ ఉన్నవారికంటే అధికంగా రిసీవ్ చేసుకుని ఎంజాయ్ చేయగలుగుతామనీ చెబుతున్నారు.

కానీ తినే కేలరీలను ప్రమాదకరస్థాయిలో తగ్గించుకోవడం మొదలెడితే, స్టామినా తగ్గిపోతుందనీ, సదరు మనిషిలో కామాతురత, లైంగిక శక్తి తగ్గిపోతుందనీ, మూడ్ డిప్రెషన్‌లోకి వెళ్ళిపోతుందనీ, ఇరిటబిలిటీ వస్తుందనీ హెచ్చరిస్తున్నారు. ఓవర్ వెయిట్ ఉన్నవారు రెండేళ్ళపాటు లైట్ కేలరీస్ తీసుకుంటే భార్యాభర్తల మధ్య సంబంధబాంధవ్యాలు గణనీయమైన స్థాయిలో మెరుగుపడతాయని, సెక్స్‌ను బాగా ఎంజాయ్ చేయగలుగుతారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏడాది పాటు లైట్ కేలరీస్ తీసుకోగలిగితే నిద్ర సుఖం వస్తుందనీ, అంతకుమునుపు ఉన్న నిద్ర సమస్య మెరుగుపడుతుందనీ కూడా లూసియానా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనాలు పేర్కొన్నాయి. దీనివల్ల ఆయుష్షు పెరుగుతుంది, హ్యాపీనెస్ రావడమే కాదు, క్వాలిటీ లైఫ్‌ని చవిచూస్తామని పెన్నింగ్టన్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ అసోసియేట్ ప్రొఫెసర్ *Dr. Corby Martin* చెబుతున్నారు. ఈ పరిశోధనకు 218 మంది స్త్రీ పురుషులు సహకరించారు. ఈ అధ్యయనం నిర్వహించడానికి ఏడాది ముందూ అధ్యయనం తర్వాత రెండేళ్ళకూ వారి ఆరోగ్య పరిస్థితులను, అలవాట్లను, వారిలో వచ్చిన మార్పులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఫలితాలు వెల్లడించారు.

బలివాడ కాంతారావు
కథాకలశం
సంపాదకుడు:
పి.రాజేశ్వరరావు
ధర: 450 రూపాయలు
పేజీలు: 680
ప్రతులకు: ప్రముఖ పుస్తక విక్రేతలు

జీవితాన్ని సేవ్ చేసే కథలు

బాల్యదశ దాటి యవ్వనంలోకి అడుగుపెట్టినప్పుడు ప్రపంచం రంగు రంగులుగా కనిపిస్తుంది. వాస్తవం దృగ్గోచరమయ్యేసరికి లక్ష్యాన్ని అందుకోలేనంత దూరానికి వెనుకబడి 'గతజల సేతుబంధనం' జాబితాలో జేరిపోతారు కొందరు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నా, వయసు పెరిగిన తర్వాత జ్ఞానం తెచ్చుకున్నా విలువైన కాలం తిరిగిరాదు. అందుకే పెద్దల మాట వినాలి, సాహిత్యాధ్యయనం చేయాలి. జీవితాల్ని, వాస్తవికతను ప్రతిబింబించే రచనలు చదివితే ఒక్క గుక్కలో ఎన్నో జీవితాల్ని చదివేసినంత అనుభవం వస్తుంది. ఈ ప్రాప్తకాలజ్ఞతను గ్రహించి సాహిత్య పఠనం గోదాలోకి దిగాలనుకున్న ఈ తరం యువతకు బెస్ట్ ఆప్షన్ బలివాడ కాంతారావు రచనలు.

తెలుగు పాఠకులకు చిరపరిచితులైన కాంతారావు ఉత్తరాంధ్ర ఆణిముత్యాలలో ఒకరు. ఆ ప్రాంత జనజీవితాన్ని చిత్రించిన రచయితల్లో అగ్రేసరుడు. ఆయన విశిష్ట నవల 'దగాపడిన తమ్ముడు'. అన్ని భారతీయ భాషల్లో వెలువడిన ఈ నవల మన దేశ పాఠకుల గుర్తింపు పొందింది. కాల్పనికతకు దూరంగా జనం కథల్ని ఇతివృత్తాలుగా ఎంచుకుని నిశిత పరిశీలనకు అక్షరరూపమిచ్చారు కాంతారావు. పదిహేడవయేటనే నవలా రచనతో సాహితీ అరంగేట్రం చేసి కథా రచయితగా జేజేలు అందుకున్నారు. 300లకు పైగా కథలూ, 32 నవలలూ, అనేక నాటికలూ రాశారు. లభ్యమైనవాటిల్లో ఎంపిక చేసిన ఆణిముత్యాల్లాంటి 138 కథలతో ఆయనకు నివాళిగా ప్రగతి పబ్లిషర్స్ ముద్రించిన 'కథాకళశ'మే ఈ సంకలనం. ఇందులోని పాత్రల ద్వారా చెప్పించిన సామెతలు, సూక్తులు, పలుకుబడులు, పదబంధాలు పాఠకుడిలో విజ్ఞానాన్ని వికసింపజేయడమే కాదు, ఈ కథల్లో వేదన, మానవత్వం, మంచి చెడుల సంఘర్షణ, బాధ, జీవిత సత్యాల ఆవిష్కరణలుంటాయి. దేశాన్ని, వివిధ ప్రాంత ప్రజల ఈతి బాధలను కాంతారావు రూపుగట్టారీ కథల్లో. జీవితం గురించి సీరియస్‌గా రాసిన కథలివి. మన జీవితాల మెరుగుదలకు ఉపయోగపడేవే ఈ కథలన్నీ. దైనందిన జీవితంలో యువతీయువకులకు ఎదురయ్యే సమస్యలకు ఈ కథల్లో పరిష్కారాలు దొరుకుతాయి. వీటిని చదివితే సమయం వృధా చేసుకున్నట్టు కాదు, జీవితాన్ని సేవ్ చేసుకున్నట్టు.

చిన్ననాటి ఆటలు జ్ఞాపకాల మూటలు
సేకరణ, కూర్పు: డా.జాస్తి శివరామ కృష్ణ, కందుకూరి రాము
ధర: 200 రూపాయలు **పేజీలు:** 216
ప్రతులకు: కాంతి ఫౌండేషన్, జె.డి. టవర్స్, కొత్తపేట, హైదరాబాద్-35,
సెల్: 9959911403

ఇంటా, బయటా పిల్లలు ఆడుకునే ఆటలు ఈ పుస్తకంలో ఏకంగా వంద వరకు ఉన్నాయి. ఆపార్ట్‌మెంటుల్లో బతికే ఈనాటి పిల్లలు వారంలో ఒక్క రోజైనా ఇందులోని ఆటలు ఆడకోవాలి.

స్వీకారాలు

నిశ్శబ్ద ధ్వని మినీ కవితా సంపుటి
ఆప్కారి సూర్యప్రకాశ్
ధర: 100 రూపాయలు
పేజీలు: 100
ప్రతులకు: ఇందూరు భారతి, తెలుగు రచయితల సమాఖ్య, ద్వారకా అపార్ట్‌మెంట్స్, ద్వారకానగర్, నిజామాబాద్-03
సెల్: 98856 64169

జీవన మాధుర్యం కథా సంపుటి
కొట్టి రామారావు
ధర: 100 రూపాయలు, పేజీలు: 88
ప్రతులకు: రచయిత, 'శ్రీకిర్మయి', బచ్చుపేట, మచిలీపట్నం-01
సెల్: 99087 89405

ప్రేమా నీ గమ్యం ఎటు? నవల
కొట్టి రామారావు
ధర: 100 రూపాయలు
పేజీలు: 104
ప్రతులకు: రచయిత, బచ్చుపేట, మచిలీపట్నం-01
సెల్: 99087 89405

నైవేద్యం కవిత్వం
ఎస్.సుమిత్రాదేవి
ధర: 80 రూపాయలు, పేజీలు: 104
ప్రతులకు: రచయిత్రి, ఇ.నెం. 3-2-162, విద్యానగర్, కొత్తగూడెం-01
సెల్: 72075 50867

-లలితాత్రిపురసుందరి

హైవేలో అరగంట ఛేజింగ్

డిటెక్టివ్ డేనియల్ తలుపు తెరిచి లోపలకు వెళ్ళాడు. లోపల కూర్చుని ఉన్న డిటెక్టివ్ శరత్ అతని వైపు కుతూహలంగా చూశాడు.

డేనియల్ ప్రైవేట్ డిటెక్టివ్. చిన్నచిన్న కేసులు టేకప్ చేస్తుంటాడు. ముందు ఆశ్చర్యం అనిపించినా డేనియల్ కోరిక మేరకు అతన్ని కలిసేందుకు ఒప్పుకున్నాడు శరత్.

ప్రసిద్ధ వ్యాపారి అనిల్ కొడుకు సిద్దార్థ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పోలీసులు కేసు క్లోజ్ చేశారు. కానీ డిటెక్టివ్ డేనియల్ మాత్రం అది హత్య అన్నాడు. డిటెక్టివ్ శరత్ దగ్గరకు వెళ్ళి ఈ కేసులో కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. దాంతో శరత్ వెంటనే రంగంలోకి దిగాడు. అసలు శరత్‌కి డేనియల్ ఏం చెప్పాడు? ఇంతకూ అది హత్య అనే ఆధారాలు దొరికాయా?

కుర్చీలో కూర్చుని నేరుగా విషయంలోకి వచ్చాడు డేనియల్.

'ప్రఖ్యాత వ్యాపారి అనిల్ కొడుకు సిద్దార్థ మరణ వార్త విన్నావు కదా?' తల ఊపాడు శరత్.

'ప్రమాదవశాత్తూ అతడు మరణించాడని పోలీసులు తేల్చారు. రాత్రి రెండున్నర ప్రాంతంలో అతడి కారు అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ని కొట్టి మలుపు తిరిగి చెట్టుని కొట్టింది. తుక్కుతుక్కు అయింది. కారు నడుపుతున్న సిద్దార్థ మరణించాడు. డ్రంకెన్ డ్రైవ్ అనీ, కారు ఫ్రంట్ టైర్ ఊడిపోవడం వల్ల, అదుపు తప్పి ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు' చెప్పాడు డేనియల్.

'అవును. చాలా విషాదకర ఘటన. అతడు టైరు పంచరయితే, ఆల్‌నైట్ పంచర్ దుకాణంలో రిపేరు చేయించాడు. సరిగ్గా బిగించలేదేమో, అందువల్ల టైరు ఊడిపోయిందనీ, వేగం వల్ల అదుపు తప్పిందనీ ఇన్‌స్పెక్టర్ విజయ్ చెప్పాడన్నాడు శరత్.

'కానీ.. అది ప్రమాదం కాదు. హత్య. అతని తల్లిదండ్రులు కూడా ప్రమాదమనే నమ్ముతున్నారు. కేసును పోలీసులు క్లోజ్ చేశారు కూడా' చెప్పాడు డేనియల్.

'కొన్ని నెలల క్రితం ఓ మహిళ నా దగ్గరకు వచ్చింది. ఇతడిని వెంబడించి అతనెవరెవరిని కలుస్తున్నాడో తెలుసుకోమని చెప్పింది. నేను నెలపాటు అతని ప్రతి కదలికా గమనించా. సిద్దార్థకు అమ్మాయిలతో సంబంధాలున్నాయి. పెళ్ళి కానివారే కాదు, పెళ్ళైన వాళ్ళతోనూ అతడికి సంబంధాలున్నాయి. డీటెయిల్డ్‌గా ఆ వివరాలు రాసిచ్చాను ఆవిడకు. ఫోటోలు లాంటి ప్రూఫులు కావాలంటే ఇస్తాను. విడాకులు సులభంగా లభిస్తాయని చెప్పాను కానీ అతడు తన భర్త కాదనీ, అతనితో తనకు ఎలాంటి సంబంధం లేదనీ ఆమె చెప్పింది. మరి ఇలా వివరాలు ఎందుకు సేకరించటం? అని నేను అడగలేదు. అది ప్రొఫెషనలిజం కాదు. ఇప్పుడీ వార్త చూడగానే నాకు ఆమె గుర్తుకు వచ్చింది. ఈ హత్య వెనుక ఆమే ఉంటుందనిపిస్తోంది. నువ్వోసారి పరిశోధించాలి'.

'ఎవరామె?'

'తెలియదు. పేరు రూప అని చెప్పింది. ఫోన్ నెంబర్, అడ్రసు ఇచ్చింది. కానీ ఆ రెండూ తప్పే. ఆమె వర్ణన ఇదిగో రాసి తెచ్చాను. ఆమె కారు నెంబరు నేను గమనించలేదుగానీ ఆమె ఫోటో ఉంది' అంటూ శరత్‌కి ఇచ్చాడు ఆమె ఫోటో.

'ముందీ విషయం ఇన్‌స్పెక్టర్ విజయ్‌కు చెప్పు. నేను విజయ్‌తో మాట్లాడి కేసును టేకప్ చేస్తాను' అన్నాడు శరత్.

డేనియల్ వెళ్లిపోగానే అసిస్టెంట్ రామును పిలిచాడు.

'రామూ. ఈ సిద్దార్థ అతడి స్నేహాలు, వ్యాపార లావాదేవీలు కనుక్కో. నేను డేనియల్ దగ్గరకు వచ్చిన ఈ మిస్టీరియస్ ఉమెన్ ఎవరో కనుక్కుంటాను' అన్నాడు ఫోటో వైపు చూస్తూ. ఆమె డేనియల్ గదిలో అడుగు పెడుతున్నప్పుడు తీసిన ఫోటో అది.

ఫోటోను పరిశీలనగా చూశాడు. ఆలోచిస్తూ తన జర్నలిస్టు స్నేహితురాలు స్నేహకు ఫోను చేశాడు శరత్.

'స్నేహా... నీకో ఫోటో పంపుతున్నాను. నీ పేజ్-3 ఫేమస్ మనుషుల్లో ఈమె ఉందేమో చూసి చెప్పు' అన్నాడు.

స్నేహకు ఫోటో పంపిన తరువాత కాసేపు ఆలోచిస్తూ కూచున్నాడు. చివరికి ఫోటో ఎనలిస్ట్ ఫిలిప్స్‌కు ఫోన్ చేశాడు. 'ఫిలిప్స్ నీకో ఫోటో పంపుతున్నాను. ఫోటోలో అమ్మాయి మారు వేషం వేసుకున్నట్టు అనుమానంగా ఉంది. నువ్వు పరిశీలించి చెప్పు' అన్నాడు. విజయ్‌కి ఫోను చేశాడు.

•••

'అవును సార్. రాత్రి ఆ కారు మా దగ్గర ఆగింది. పంచర్ సరిచేశాం. అన్నీ గట్టిగానే బిగించాం. మా తప్పులేదు సార్' చెప్పాడు పంచర్ షాపువాడు.

'నువ్వేనా పంచర్ చేసింది?'

'నేను కాదు సార్. రాత్రి పూట రషీద్ ఉంటాడు. ఆ రోజు తరువాత భయపడి పనికి రావటం మానేశాడు. ఇంట్లో కూడా లేడు. ఎటు వెళ్లాడో తెలియటం లేదు'.

'రషీద్ నీ దగ్గర ఎంత కాలం పనిచేశాడు?'

'వారం కూడా కాలేదు సార్..'

'కారు ఇక్కడికి వచ్చిందా? లేక కారు దగ్గరకు రషీద్ వెళ్లాడా?'

బుర్ర గోక్కున్నాడు షాపువాడు. 'రషీద్‌ని అడగలేదు..'

విజయ్ వైపు చూశాడు శరత్. 'ఇది ఎవ్వరూ అడగలేదను కుంటాను' అన్నాడు విజయ్.

'అతని కాల్ రికార్డు పరిశీలించాలి' ఆలోచిస్తూ అన్నాడు శరత్. రాముకి ఫోన్ చేసి చెప్పాడు' అతడు తాగినట్టు చెప్తున్న బార్‌కి వెళ్దాం' అన్నాడు విజయ్‌తో.

పంచర్ దుకాణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది బార్. ఇద్దరూ బార్‌లోకి వెళ్లారు.

సార్ వారానికి రెండు సార్లయినా ఇక్కడికి వస్తారు ఫ్రెండ్స్‌తో. మొన్నకూడా ఫ్రెండ్స్‌తో వచ్చారు. కానీ సార్ ఎప్పుడూ తాగరు. అందరికీ తాగిస్తారు. సార్ కూల్‌డ్రింక్ తాగుతారు' చెప్పాడు సిద్దార్థకు ఎప్పుడూ సర్వ్‌చేసే వెయిటర్.

విజయ్ వైపు చూశాడు శరత్ 'ఆ రోజు ఎవరెవరు ఉన్నారు సిద్దార్థతో'.

'అతని ఫ్రెండు రాజారావు ఉన్నాడు. ప్రశ్నించాం. తాగాడని చెప్పాడు. ఇద్దరూ ఏదో విషయం సీరియస్‌గా చర్చించుకున్నారట' చెప్పాడు విజయ్.

పోస్ట్‌మార్టమ్ డాక్టరుకు ఫోన్ చేశాడు శరత్. అతడిని అడిగాడు. అతడు చెప్పింది విన్న తరువాత శరత్ ముఖం గంభీరంగా మారింది. 'విజయ్. సిద్దార్థ రక్తంలో ఆల్కహాల్ ఉందట కానీ అది మరీ నియంత్రణ పోయేంత కాదట. మైల్డ్ ఎమౌంట్‌లో ఉందట. సో పంచర్ ప్రాధాన్యం సంతరించుకుంటుంది. రషీద్‌ని వెతికి పట్టుకోవాలి' అన్నాడు.

ఇంతలో స్వప్న ఫోన్ చేసింది. 'శరత్...

నువ్వు పంపిన ఫోటోలో ఆమె పేరు కోమలి. ఆమె పెద్ద వ్యాపారి ప్రసాద్ భార్య. ఈ ఫోటోలో తన వయసు కన్నా పెద్దగా కనిపించేట్టు వేషం వేసుకుంది. ఎక్కడిదా ఫోటో? ఏమిటా కథ? నాకు మంచిస్టోరీ అవుతుంది' అంది.

'నాకూ తెలిసినప్పుడు చెప్తా' అని విజయ్ వైపు చూశాడు శరత్.

•••

చాలా అందంగా ఉంది కోమలి. ఇరవై నాలుగేళ్లకు మించవు. శరత్‌ని విజయ్‌ని చూసి ఆశ్చర్యపోయింది.

'ఎవరు మీరు?' అడిగింది.

'మీరు డేనియల్ అనే డిటెక్టివ్ దగ్గరకు వెళ్లారా?' సూటిగా అడిగాడు శరత్.

ఆమె బిత్తరపోయింది. 'వెళ్లాను' అప్రయత్నంగా అంది.

'మీరు వెంబడించమన్న సిద్దార్థ మరణించాడు తెలుసా? అది హత్యగా భావిస్తున్నాం. అతడి గురించి వివరాలు ఎందుకు సేకరించారు?'

ఆమె తడబడింది. 'నా ఫ్రెండు సలిల అతడికి సన్నిహితంగా వెళ్తోంది. అతడు ఎలాంటి వాడో తెలుసుకోవాలని..' నీళ్ళు నమిలింది.

'తెలుసుకున్నారా?'

'వాడు ఉమనైజర్ అని తెలిసింది. సలిలను హెచ్చరించాను'

'సలిల అడ్రసు ఇవ్వండి' అడిగాడు శరత్.

•••

సలిల ఇంటికి వెళ్లేదారిలో ఉండగా విజయ్‌కి ఫోన్ వచ్చింది. ఫోన్లో మాట్లాడి శరత్‌వైపు చూశాడు విజయ్. 'ఒక శవం ఊరి బయట తుప్పల్లో దొరికిందట. జేబులో ఐడీ చూస్తే రషీద్ అని ఉందట' శరత్ ముఖం గంభీరంగా అయింది. 'ఇదేదో మనం అనుకున్న దానికన్నా తీవ్రమైన నేరంలా ఉంది' అన్నాడు.

కారు సలిల ఇంటి ముందు ఆగింది.

'మేడమ్ ఆరోగ్యం బాగాలేదు. ఆరోగ్యం బాగవగానే ఫోన్ చేస్తారు.' చెప్పాడు గూర్ఖా.

అతడి మాటలు లెక్కచేయకుండా లోపలకు వెళ్లారు శరత్, విజయ్.

హాల్లో కూర్చుని టీవీ చూస్తోంది సలిల.

'రండి... రండి'' ఆహ్వానించింది.

'మీరు సిద్దార్థకు సన్నిహితులా?' అడిగాడు శరత్.

ఆమె రెప్పలల్లార్చింది. 'సిద్దార్థ ఎవరు?' అడిగింది.

'మీకు కోమలి తెలుసా? మీరు సిద్దార్థకి సన్నిహితంగా ఉంటే హెచ్చరించటం కోసం.....

'వాట్ నాన్సెన్స్ ఈజ్‌దిస్... నాకు పెళ్లయింది. పిల్లలున్నారు. ఎవరీ సిద్దార్థ? నేను ఎవరితో సన్నిహితంగా ఉంటే ఏంటి? కోమలికి ఎందుకు?' అని గబగబా కోమలి నెంబర్‌కి డయల్ చేసింది.

సెల్ స్విచ్చాఫ్ వస్తోంది.

శరత్, విజయ్ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. ఇద్దరూ ఒక్కసారే లేచారు.

శరత్ కారు స్టార్ట్ చేస్తుంటే విజయ్ ఫోనులో చెప్పటం ఆరంభించాడు.

'బస్టాపులు, రైల్వేస్టేషన్, ఎయిర్‌పోర్టు అన్ని చోట్లా నిఘా పెట్టండి. ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేయండి'.

'ఎంత మోసం చేసింది. మనల్ని తప్పుదారి పట్టించి పారిపోయింది' పళ్ళు పటపట కొరికాడు విజయ్.

కాసేపటికి విజయ్‌కి ఫోన్ వచ్చింది. 'మీరు వర్ణించిన అమ్మాయి నడిపేకారు ఇప్పుడే రోడ్ బ్లాక్ ఛేదించుకుని పోతోంది. వెంబడిస్తున్నాం'. లొకేషన్ అడిగాడు విజయ్. కారును ఆవైపు పోనిచ్చాడు శరత్.

•••

'హైవే'లో అరగంట చేజ్ తరువాత పట్టుబడింది కోమలి. కోమలి సిద్దార్థను ప్రేమించింది. సిద్దార్థ ప్లేబోయ్ లాంటి వాడు. అతడికి ప్రేమ అంటే సెక్స్ మాత్రమే. అనుకున్నది లభించాక ఇక ఆ అమ్మాయిపై ఆసక్తి పోతుంది. కోమలిని అలాగే దూరం పెడుతుండడంతో కోమలి డిటెక్టివ్ డేనియల్‌ను కలిసింది సిద్దార్థ కదలికల గురించి తెలుసుకునేందుకు. తననెవరూ గుర్తుపట్టకుండా మారువేషంలో వెళ్లింది. రోజూ రాత్రి సిద్దార్థ తప్పనిసరిగా బార్‌లో ఫ్రెండ్స్‌ని కలుస్తాడని, అటునుంచి అమ్మాయి దగ్గరకు వెళ్తాడని తెలుసుకుంది. రషీద్‌ని పరిచయం చేసుకుని డబ్బులిచ్చి అతడిని పంచ్ రిపేరు షాపులో చేర్పించింది. ఎందుకంటే ఆ బార్‌లో పంచర్ అయితే వాళ్లు దగ్గరలో ఉన్న ఆ షాపుకే ఫోన్ చేస్తారు. ఫ్రెండుతో గడిపి బయటకు వచ్చిన సిద్దార్థ కారు టైరు పంచర్ అవటం చూశాడు. నిజానికి ఆ టైరు గాలి తీసింది రషీద్. షాపుకు వెళ్తూ గాలి తీసి వెళ్లిపోయాడు. ఫోన్‌కాల్ కోసం ఎదురు చూస్తూ కూచున్నాడు. ఫోను రాగానే వెళ్లి, టైరు రిపేర్ చేశాడు. సరిగ్గా బిగించలేదు. దాంతో కారు వేగం పెరిగిన కొద్దీ టైర్ లూజ్ అయింది. టైరు ఊడి పోవటంతో కారు అదుపు తప్పి సిద్దార్థ ప్రాణం పోయింది. కోమలి తండ్రి కూడా పెద్ద వ్యాపారి.

సిద్దార్థతో తన కూతురు వివాహం వ్యాపారానికి లాభకరమని భావించాడు. కానీ సిద్దార్థ ప్రవర్తన తన అందంపై అమితమైన విశ్వాసం ఉన్న కోమలి అహాన్ని గాయపరిచింది. తనకు సహాయం చేసిన రషీద్ బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం లేకుండా అతన్ని ఊరవతలకి తీసుకెళ్లి కారుతోనే గుద్ది చంపి పారేసింది. డేనియల్ ఫోటో తీయటం, ఆ ఫోటో తీసిన కోణంలో కోమలి పెట్టుకున్నది విగ్గు అని స్పష్టంగా తెలియడంతో, క్రైమ్‌ను పర్‌ఫెక్ట్‌గా ఛేదించగలిగాం. కోమలి పారిపోవటం వల్లే మనకు ఆమె త్వరగా పట్టుబడినట్టైంది' కేసు గురించి వివరాలన్నీ చెప్పాడు శరత్.

-కస్తూరి మురళీకృష్ణ

సెల్: 98496 17392

నిండు నూరేళ్ళు 6

-సింహప్రసాద్
సెల్: 98490 61668

ఎప్పుడూ డ్రస్సులే ధరించే నేను ఆరోజు వదిన సాయంతో చీరకట్టుకున్నాను.

చిలకాకు పచ్చరంగు చీర. బాటమ్ బోర్డర్లో తెల్లని లతలు. మధ్యలో మోడ్రన్ ఆర్ట్ షేడ్స్. అదే రంగు బ్లౌజు. చేతి అంచుల్లో వేలాడుతూ ఆర్టిఫీషియల్ ముత్యాలు. దానికి మ్యాచ్ అయ్యేలా మెడలో ముత్యాల దండ ధరించాను. చెవులకు మాత్రం డైమండ్స్ టాప్స్ పెట్టుకున్నాను.

"వావ్! నీకిన్ని ఒంపులూ సొంపులూ ఉన్నాయని ఇప్పుడే తెలిసింది. నీది నిజంగా శిల్పాకృతే!" మెచ్చుకుంది వదిన.

సిగ్గుతెర కమ్ముకొచ్చింది.

'మా విజ్జీకి సిగ్గుపడటం తెలుసా!" అని ఆశ్చర్యపోయే సరికి కొట్టబోయాను.

"ఆగాగు మరి. ముందు ముందు నాతో నీకు చాలా పనుంది. చీర విప్పేది నా తమ్ముడైనా కట్టాల్సింది నేనేగా!"

ఒళ్ళు తుళ్ళిపడుతోంటే కృత్రిమ అలక ప్రదర్శించాను.

"కొందరమ్మాయిలకి తమ పెళ్లిలోనూ పెళ్ళి కళ రాదు. నీకప్పుడే పెళ్లి కళా దానితోబాటు శోభనం కళా వచ్చేశాయి!"

"పో వదినా" అరచేతుల్తో ముఖం కప్పుకున్నాను.

నగల బాక్సుతో వచ్చింది అమ్మ. నన్ను చూస్తూనే ఆమె పెదాలు అరవిచ్చిన గులాబీలయ్యాయి.

నిజం చెప్పొద్దూ, నాన్న విహాన్‌తో పెళ్లికి ఒప్పుకున్నప్పట్నుంచీ అమ్మ తెగ సంతోషపడిపోతోంది. నాకంటే ఎక్కువ ఆనందంగా ఉందేమో కూడా. "నువ్వు చాలా అదృష్టవంతురాలివి. నిన్ను నిన్నుగా గౌరవించే ప్రేమించే విలువిచ్చే అబ్బాయికి అర్ధాంగివవుతున్నావు" అని అర్థం వచ్చేటట్లు ఎన్ని సార్లు ఎన్ని రకాలుగా చెప్పిందో లెక్కలేదు!

తనకి దక్కని భాగ్యం, తను కోల్పోయిన అస్తిత్వం నాకు లభించబోతున్నాయని ఆ సంతోషం కావచ్చు!

"నా విజ్జీకి నా దిష్టే తగిలేట్టుంది" నా గెడ్డం పుణికి మెటికలు విరిచింది అమ్మ. నేను వద్దన్నా వినకుండా మెడలో పచ్చలహారం వేసి డైమండ్ నెక్లెస్ పెట్టింది.

"నువ్వెంతో భాగ్యశాలివి విజ్జీ. నిన్ను అర్థం చేసుకున్నవాడు, నిన్ను ఆరాధిస్తున్నవాడు, నీకు స్వేచ్ఛ ఇచ్చేవాడు నీకు భర్తగా లభిస్తున్నాడు. నీ బతుకు పూలబాట మీద సాగిపోతుంది. మీ డాడీ ఈ పెళ్లికెలా ఒప్పుకున్నారో నాకిప్పటికీ సమాధానం దొరకలేదు. ఆయనొట్టి మొండి మనిషి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళంటారు. తన మాటే అంతా వినాలంటారు. రూపాయికి తప్ప రూపానికీ, మనీకి తప్ప మనస్సుకీ విలువివ్వరు. మనుషుల విలువ తూకం వేస్తారు తప్ప మనుషుల్ని అంచనా వేయరు. మనుషుల జోలికి అసలేపోరు. అలాంటాయన నీ పెళ్లికి ఒప్పుకోవడం చిత్రమే. ఇంద్రజాలమే!"

అమ్మ మాటలకు వదిన జవాబిచ్చింది. 'అదంతా విజ్జీ ప్రతిభ ఆంటీ. అంకుల్‌తో చాలా బాగా వాదించింది. అంకుల్ మీ అబ్బాయితో అన్నారట. తన వాదన, వ్యక్తిత్వం, ఆలోచన పరిపక్వంగా ఉన్నాయన్నారట. అంచేత విజ్జీకి జై! విజ్జీ ప్రేమకు జై!"

విహాన్‌కి ఏమేం ఇష్టమో కనుక్కుని వంటామెకి పురమాయించింది. తనే దగ్గరుండి చికెన్‌బిర్యానీ, రొయ్యల వేపుడు, మాంసం కూర, పాయసం, పప్పు,

గుత్తి వంకాయ కూర వండించింది.

అవన్నీచూసి "ఆంటీకివాళ పండగలా ఉంది" అని వ్యాఖ్యానించింది రాణి వదిన.

"అల్లుడొస్తే పండగొచ్చినట్టేనే".

గలగల నవ్వులు పారాయి ఇంట్లో. ఇంతచక్కటి వాతావరణం ఇంట్లో నేనెప్పుడూ చూడలేదు!

అన్నయ్య వచ్చాడు. ఏర్పాట్లుచూసి మెచ్చుకోలేదు. విమర్శించలేదు. తనకి సంబంధం లేదన్నట్లుగా ఉండిపోయాడు. ఎందుకనో అన్నయ్య విహాన్‌తో నా పెళ్లి ఊసు వచ్చినప్పట్నుంచీ ఉదాసీనంగా ఉంటున్నాడు!

విహాన్ వచ్చే వేళయింది. తనకి టైమ్‌సెన్స్ ఎక్కువ. ఠంచన్‌గా వస్తాడు. నాన్న జాడలేదు. ఫోన్ చేయడానికెవరూ ముందుకు రాకపోయేసరికి నేనే చేశాను.

"ఫ్యాక్టరీలోనే ఉన్నాను. పది నిమిషాల్లో స్టార్టవుతాను.." అని జవాబిచ్చారు.

విహాన్ ఎంతదాకా వచ్చాడో కనుక్కుందామని సెల్ చేతిలోకి తీసుకున్నదాన్నే అంతా నవ్వుతారని ఆ పని విరమించాను.

మరో అరగంట గడిచింది.

అటు విహాన్ రాలేదు. ఇటు డాడీ రాలేదు.

ఒకేసారి వీళ్ళిద్దరికీ ఏమయిందబ్బా!

విహాన్‌కి చేశాను. లిఫ్ట్ చెయ్యలేదు. మళ్ళీ చేశాను. స్విచ్ఛాఫ్ చేశాడు!

నాకు ముచ్చెమటలు పోశాయి.

ఎన్నడూ లేనిది ఇదేవిటి? రింగ్ వెళ్ళినా రిసీవ్ చేసుకోకపోవడం, మళ్ళీ చేస్తే స్విచ్ఛాఫ్ చెయ్యడం..?!

కనుకొలకుల్నుంచి కన్నీటి బొట్లు రాలాయి. ఎవరూ చూడకుండా తుడిచేసుకుని మళ్ళీ ఫోన్ చేశాను. అదే సమాధానం.

అతడొస్తున్నట్టా, లేనట్టా?

రాకుండా ఎందుకుంటాడు, ఎలా ఉంటాడు?

ఇవాళ మా లైఫ్‌లో టర్నింగ్‌పాయింట్. అతన్ని మమ్మీ డాడీ అంతా కలుసుకుంటారు. మాట్లాడతారు. ఆశీర్వదిస్తారు.

అలాంటి ఈవెంట్‌కి రాకుండా ఎలా ఎగ్గొడతాడు? అసలు విహాన్ కేమయిందబ్బా?

"టెన్షన్‌గా ఉన్నావేంటి విజ్జీ! విహాన్ ఇంకా ఎందుకు రాలేదు? అంకుల్ ఇప్పుడో ఇంకో క్షణంలోనో వచ్చేస్తారు. ఆయనొచ్చేసరికి తను రాకపోతే బావుండదు. ఫోన్‌చేసి చెప్పు..." వదిన అంది.

"స్విచ్ఛాఫ్ చేశాడు!"

నా ముఖంలోకి సాభిప్రాయంగా చూసింది. "మీరేమీ గొడవ పడలేదు కదా?"

"అబ్బే, అలాంటిదేం లేదు వదినా. రాత్రి కూడా కరెక్టు టైము కొచ్చేస్తానన్నాడు. ఇప్పుడేం చేయాలో తెలీటం లేదు. కాలూ చెయ్యీ ఆడటం లేదు వదినా" బేలగా అన్నాను.

జరిగిన కథ

ఏడు నెలల క్రితం విజ్జీ వివాహం జరిగినా విహాన్ జ్ఞాపకాలను మరిచిపోలేదామె. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోబోతున్నట్టు ఆమెకు మెసేజ్ ఇస్తాడు విహాన్. అతన్ని రక్షించే ప్రయత్నంలో భర్తను కూడా లక్ష్యపెట్టకుండా అర్ధరాత్రి పూనే నుండి హైదరాబాద్ వెళ్ళేందుకు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది విజ్జీ. ఆమె ఆలోచనలు గతం లోకి జారుకున్నాయి. ఒక పబ్‌లో బౌన్సర్‌గా విజ్జీకి పరిచయమవుతాడు విహాన్. విహాన్‌ని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకుంటుంది. ఇంతలో ఆమె తండ్రికి ఈ విషయం తెలిసిపోవడంతో అతడు మొదట అభ్యంతరం వ్యక్తం చేస్తాడు.

ఆ తర్వాత....

"ఈ లంచ్ మీటింగ్ ఎంతముఖ్యమో తనకి బాగా తెలుసు. ఫస్ట్ ఇంప్రెషన్ పాడుజేసుకోడు. తప్పకుండా వస్తాడు" అనునయించింది.

పెదవి కొరుక్కుంటూ శిలలా కూర్చుండిపోయాను.

ఇంతదాకా 'వచ్చేస్తాడు వచ్చేస్తాడు' అని ధైర్యం చెప్పిన అమ్మ, "ఇంకా రాలేదేమే! మీ డాడీ అతడికి ఫోన్‌చేసి ఏమైనా చెప్పారంటావా?" అనడిగింది.

అమ్మ కళ్ళల్లో కదిలిన భయం చూసి సన్నగా కంపించాను. 'బెదిరించారంటావా" అనబోయి 'చెప్పారంటావా' అంది.

నాన్న వచ్చారు - హడావిడి చేస్తూ.

"విజ్జీ, విహాన్ ఏడీ? ఎక్కడ కూర్చోబెట్టారు?"

"ఇంకా రాలేదు డాడీ" అదుపు చేసుకున్న కన్నీటి చుక్కలు ఒలికాయి.

"అంత అప్‌సెట్ అవుతావేంటి? వస్తుంటాళ్ళే. బైక్ ట్రబులిచ్చిందేమో. సారీ బైకులేదుగా. సిటీ బస్సు దొరికి ఉండదు. లేకపోతే వెరైటీగా ఉంటుందని నడిచి వస్తున్నాడేమో!

అవాక్కై చూశాను. నాన్న ధోరణి ఇలా ఉందేవిటి?

"అలాచూస్తూ నిలబడ్డారేం, కమాన్. మనం లంచ్ చేస్తుందాం. విహాన్ వచ్చి జాయినవుతాళ్ళే. నేను వెంటనే వెళ్ళాలి. మీటింగుంది..'

మేమెవరం కదల్లేదు.

డాడీ, అన్నయ్య కబుర్లు చెప్పుకుంటూ భోంచేశారు. వంటలు అద్భుతంగా ఉన్నాయనీ, రోజూ కన్నా కాస్త ఎక్కువే తిన్నాననీ చెప్పారు నాన్న.

విహాన్ రాలేదు. ఫోన్ ఇంకా చచ్చే ఉంది!

"మీ ముందుకు రావడానికి భయపడి మొహం చాటేసాడేమో డాడీ" అన్నయ్య వ్యాఖ్యానించాడు.

"నా ఎదుటికే రాలేనివాడు నా కూతురి మెడలో తాళి ఎలా కడతాడు?"

డాడీ మాటలకు మమ్మీ అడ్డొచ్చింది. "అశుభం మాటలొద్దు. ఏదో బలమైన కారణం ఉండి వచ్చి ఉండడు. ఇంకో రోజున రమ్మందాం. వస్తాడు".

"నేనేమీ నో చెప్పట్లేదే. అలాగే కానిద్దాం. బై విజ్జీ, ఇంకో రోజున పిలు."

వాళ్ళు వెళ్ళిపోయారు. అతడు రాలేదని కించిత్తు ఫీలింగు కూడా లేదేంటి?

అతడొచ్చి ఉంటే చక్కగా రిసీవ్ చేసుకుని ఆదరంగా మాట్లాడి పెళ్లి ఫిక్స్ చేసే వారా? లేక అవమానించి వెళ్ళగొడదామని ప్లాన్ చేశారా?

మనస్సు శంకిస్తోంది. బుర్ర వేడెక్కిపోతోంది.

శిరస్సు పగిలిపోతోంది!

•••

పల్చని కన్నీటి పొరలోంచి రోడ్డు అస్పష్టంగా కన్పిస్తోంది.

అయినా వేగంగా డ్రైవ్ చేస్తున్నాను. మనస్సు విహాన్ చుట్టూ గింగిర్లు తిరుగుతోంది.

విహాన్ వాళ్ళ అపార్ట్‌మెంట్ దగ్గరికెళ్ళిందాన్నల్లా మ్రాన్పడి పోయాను.

కాంపౌండు లోపల జనం. ఇద్దరు పోలీసులు. విషాద చిత్తరువుల్లా ఓ పాతికమంది.

ఏం జరిగింది? విహాన్‌కి ఏం కాలేదు కదా?

మనస్సు కీడు శంకిస్తోంటే కారు దిగి గబగబా లోపలి కెళ్ళాను.

అంతా నావంక ఆరాగా చూశారు. నా కళ్ళు తెలిసిన వాళ్ళ కోసం వెదికాయి.

ఓ పక్కన విహాన్ కన్పించాడు.

ప్రాణం లేచొచ్చింది. అంతదాకా అతన్ని చెడామడా తిట్టేద్దామనుకున్న సంగతి మరచి "విహాన్... విహాన్..." అంటూ పెద్దగా పిలుస్తూ వెళ్ళాను. అతన్ని వాటేసుకున్నాను.

నా భావం గ్రహించాడు కాబోలు, 'నాకేం కాలేదు పిచ్చీ. కంట్రోల్ యువర్‌సెల్ఫ్" అన్నాడు.

"నీకేమైనా అయితే నేను తట్టుకోలేను. బతకలేను విహాన్".

"నాకు ఆయుష్షురేఖ జెర్రిపోతులా ఉందని జ్యోతిష్కుడు చెప్పాడు గాని అనవసర భయాలు పెట్టుకోవద్దు. అంతా మనల్నే చూస్తున్నారు. బయటికెళ్ళి మాట్లాడుకుందాం పద.."

అందరి చూపులూ తప్పించుకుంటూ బయటికి నడిచాం.

"సారీ విజితా. ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ. అనుకోకుండా ఇక్కడో ఘోరం జరిగింది. రాలేకపోయాను. నువ్వు పదేపదే ఫోన్ చేస్తున్నా రాలేనని చెప్పలేని స్థితిలో పడిపోయాను".

"ఆ ఒక్కముక్క చెప్పడానికి నీకు నోరు రాలేదా?" తీక్షణ స్వరంతో నిలదీశాను.

తలొంచుకున్నాడు విహాన్. "చెప్పొచ్చు. శవాలను ఎదుట పెట్టుకుని శుభం జరగాల్సిన ఇంటి వారితో మాట్లాడటానికి సెంటిమెంటు అడ్డొచ్చింది".

"డాడీ, అన్నయ్య, మమ్మీ అంతా అప్‌సెట్టయ్యారు. నువ్వొస్తావని ఎన్నో ఏర్పాట్లుచేసి ఎంతో ఆశగా ఎదురు చూశారు తెలుసా?"

ప్రేమించినవాడితో పెళ్ళికి తండ్రి ఒప్పుకోవడంతో ఆమె గాల్లో తేలిపోయింది. ఇంటికి లంచ్‌కి పిలవమని చెప్పడంతో ప్రత్యేకంగా ఒకరోజు అతన్ని ఆహ్వానించిందామె. చీరకట్టి అందంగా తయారై అతడికోసం ఎదురుచూడటం ప్రారంభించింది. ఎంతసేపు గడిచినా అతడు రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫైంది. ఆమె తండ్రి కూడా లంచ్‌కి రాలేదు. ఆమె మనసు కీడు శంకించింది. మరి అతడెందుకు రాలేదు? ఏం జరిగింది?

"ఊహించగలను. సారీ యార్. రాకూడని, రాలేని పరిస్థితి. నీకు నామీద చంపేయాలన్నంత కోపం వస్తుందని తెలుసు. కాని అయామ్ హెల్ప్‌లెస్".

"అసలేం జరిగింది? ఆ జనమేంటి? పోలీసులు ఎందుకొచ్చారు?"

అతడు దాట వెయ్యాలని చూశాడు. నేను ఇన్సిస్ట్ చేశాను.

"నువ్వు తట్టుకోలేవు. అసలే లలిత ఎపిసోడ్‌తో షేకయ్యావ్"

"గుండె దిటవు చేసుకుంటాను. చెప్పు విహాన్".

కాఫీ డేలో కెళ్ళాం. ఎక్స్‌ప్రెస్ కాఫీ తెచ్చిచ్చాడు. లంచ్ చెయ్యలేదేమో కాఫీ కడుపులోకి జారేసరికి శక్తి లేచొచ్చింది.

"మా పక్క అపార్ట్‌మెంట్లో ఒక కపుల్ ఉంటున్నారు. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే. పెళ్ళై రెండేళ్ళవుతోంది. ఇల్లూ జాబూ తప్ప ఇంకేం పట్టేవి కావు. కుటుంబ సమస్యల్లేవు. ఆర్థిక ఇబ్బందుల్లేవు. ఇద్దరి మధ్య గొడవల్లేవు. ఆఫీసుకి కలిసి వెళ్ళేవారు. రాత్రి ఎనిమిదింటికో తొమ్మిదింటికో కలిసే వచ్చేవారు. వారికి సమస్యలున్నట్టే ఉండేవారు కాదు. అలాంటి వారు రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు".

"మైగాడ్! ఇద్దరూనా? ఎందుకు?"

"చిన్నకారణం. చిన్నచిన్న సమస్యలు. అవే వారికి భూతాల్లా కన్పించి ఉంటాయి."

"అన్నిరకాలుగా బాగుండి కూడా ఎందుకంత ఎక్స్‌ట్రీమ్ స్టెప్ తీసుకున్నారు?" నా గుండె కన్నీటి పుట్ట అవుతోంటే ఉద్వేగంతో అడిగాను.

"ఒత్తిడి! ఆఫీసులో ఒత్తిడి ఎక్కువగా ఉంటోందిట. ప్రాజెక్టు వర్కు వేగంగా చెయ్యాలనీ గడువుకి ప్రాజెక్టు డెలివరీ ఇవ్వాలనీ పైవాళ్ళ నుంచి, క్లయింట్ల నుంచి ఒత్తిడి వస్తోందిట. దాన్ని తట్టుకోలేకుండా ఉన్నారట. ఇంటికొస్తే అంతా బోర్‌గా ఉండేదట. జీవితమంటే నిరాసక్తత ఏర్పడిందట. ఇంకెందుకీ పరుగు, చచ్చిపోతే హ్యాపీ అనుకున్నారట. అలాగని పోలీసు అధికారులకు ఈ-మెయిల్స్ పంపి సూసైడ్ చేసుకున్నారు."

"దారుణం! చాలా దారుణం!" రెండు చేతులూ తలమీద పెట్టుకుని మూగగా ఏడ్చాను.

బతుకుమీద ఆశగాక రోతనెలా పెంచుకున్నారు? అసలా ఆలోచన రావడమే మహాదారుణం!

"యువతీయువకులు. పెద్ద చదువులు చదివారు. చక్కని సంపాదన ఉంది. పెళ్ళయింది. కుటుంబ, ఆర్థిక సమస్యల్లేవు. నాలుగో వంతు జీవితం కూడా జీవించలేదు. అలాంటిది హఠాత్తుగా తమ బతుకులకు ఫుల్‌స్టాప్ పెట్టేశారంటే, ఘోరమైన చావు చచ్చారంటే ఏమనుకోవాలి? ఎలా అర్థం చేసుకోవాలి విహాన్?" ఉద్రేకపడ్డాను. బిగ్గరగా అరిచాను.

"డోంట్ బీ ఎమోషనల్. ఇలాంటివి చల్తా హై అనుకోవాలి".

"ఎందుకు అనుకోవాలి? ఎందుకు సరిపెట్టుకోవాలి? వాటిని ఆపలేమా? మృత్యువు తనంతట తనొచ్చి కబళించేవరకూ బ్రతకటం నేర్పలేమా? మన చదువులు, బౌండు పుస్తకాలు, పరీక్షలు, ఉపాధ్యాయులు, సంఘసంస్కర్తలు, సామాజిక సేవకులు, కళాకారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వం, మతం, సంస్కృతి - ఏవీ ఎవరూ మనిషి నిండు నూరేళ్ళు చక్కగా బతికేలా చెయ్యలేరా? నీరు పొయ్యలేరా? నిలబెట్టలేరా? చెప్పు విహాన్ చెప్పు..."

"చెదురుమదురు ఘటనలు చూసి ఒక అభిప్రాయానికి రాకూడదు. ప్రతి చావుకీ ఎన్నో కోణాలూ కారణాలూ ఉంటాయి' మొహాన్ని విషాద మేఘాలు కప్పేస్తుంటే అన్నాడు విహాన్.

"2011లో దేశం మొత్తం మీద 1,34,599 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇక రైతులైతే సగటున రోజుకి 45 మంది బలవన్మరణం పొందుతున్నారు. ఎందరో మహిళలు, ఉద్యోగులు, సామాన్య జనమూ - ఆర్థిక, కుటుంబ, అక్రమ సంబంధాల కారణంగా సూసైడ్ చేసుకుంటున్నారు. ఈ విషాదభారతం ఇలా కొనసాగాల్సిందేనా?" ఉద్రేకపడ్డాను.

"అంకెలు అలార్మింగ్‌గానే ఉన్నాయి."

"ఈ దుస్థితికి బాధ్యత ఎవరిది? దానిని నివారించవలసిన బాధ్యత ఎవరిది? మన విద్యావ్యవస్థ. అది విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించటం లేదు. భౌతిక సుఖాల మీద మోజు తగ్గించటం లేదు. ఆశావహ దృక్పథం కల్గించట్లేదు. జీవన సౌందర్యం బోధించటం లేదు. మన చదువులు చావడం, చంపడం, లంచాలివ్వడం పుచ్చుకోవడం, డబ్బుని ప్రేమించడం, మతాన్ని విమర్శించడం నేర్పుతున్నాయి!" ఆ ఘటన గుండెల్ని మెలిపెడుతోంటే ఆవేశపడ్డాను.

"ఇవన్నీ తలచుకుంటోంటే రేపు మనకేమవుతుందో, మనమేం అవుతామో అని అప్పుడప్పుడు

ఇల్లీ కూడా చేయనని అనేసింది

'గౌతమీపుత్ర శాతకర్ణి'కి హీరోయిన్ దొరకడం కష్టమే అంటున్నారు టాలీవుడ్ జనాలు. మొన్నటి దాకా ఇలియానా అనుకున్నారు. అవకాశాలు లేక ఖాళీగా ఉన్న ఇలియానా కూడా ఈ సినిమా చేయడానికి మొగ్గు చూపింది. అయితే సినిమాలో పాత్ర కాస్త వయసు మళ్ళిన పాత్ర కావడంతో ఇలియానా చేయనని అనేసిందట! గతంలో ఇద్దరు ముగ్గురు సీనియర్ హీరోయిన్‌లు చేయలేమని చెప్పిన సంగతి తెలిసిందే!

భయమేస్తుంటుంది. నిద్రపట్టక అర్ధరాత్రిళ్ళు లేచి కూర్చుంటూ ఉంటాను..” అన్నాడు విహాన్.

“మనకేమీ కాదు. మనం పిరికి వాళ్ళం కాదు. పారిపోయే వాళ్ళమూ కాదు!”

•••

ఠంచనుగా పదకొండున్నరకి వచ్చాడు విహాన్.

నీలిరంగు జీన్స్‌మీద లేత ఆకుపచ్చ చెక్స్ ఉన్న షర్టు ధరించి టక్ చేశాడు. గడ్డం నున్నగా గీశాడు. మీసాలు నల్లగా దట్టంగా ఉన్నాయి. కండల వీరుడేమో హుందాగా ఆకర్షణీయంగా ఉన్నాడు.

అతడికి బైక్ లేనందున మిత్రుడి బైక్ తీసుకొచ్చాడు.

ఎదురెళ్ళి ఆహ్వానించాను.

“సూట్ వేసుకొస్తావనుకున్నాను...” చిన్నగా అన్నాను.

“నాకు కోట్లు లేవు..”

“నాకు నువ్వలా ఉండటమే బెటర్లే..”

అమ్మనీ వదిన్నీ పరిచయం చేశాను.

“కత్తిలా ఉన్నాడు. నీ సెలక్షన్ అదిరింది” అంది వదిన. అమ్మ మొహం వెలిగిపోయింది.

విహాన్ రాగానే ఫోన్ చేస్తే వచ్చేస్తానన్నారు డాడీ. ఆయనకి చేశాను. పది నిమిషాల్లో ఇక్కడుంటానన్నారు.

అతడు నటిస్తోన్న ‘అగ్నిసాక్షి’ సీరియల్ గురించీ, అతడి పాత్ర గురించీ, సినిమా అవకాశాల గురించీ మాట్లాడుకున్నాం.

గంట గడిచింది. నాన్నగాని, అన్నయ్యగాని రాలేదు.

“ఈయనెప్పుడూ ఇంతే. గెస్టుల చేత కూడా వెయిట్ చేయిస్తారు. ఇంకోసారి ఫోన్ చెయ్యి విజ్జీ”.

అమ్మమాట పుచ్చుకుని ఫోన్ చేశాను. ఎవరో టాక్సు వాళ్ళు వచ్చారనీ కొంచెం ఆలస్యం అవుతుందనీ చెప్పి “మీరు భోం చేయండి” అన్నారు.

డీలా పడ్డాను. విహాన్ ఏమనుకుంటున్నాడో!

“మీ అన్నయ్య దారిలో ఉన్నార్ట. అయిదు నిమిషాల్లో వచ్చేస్తానన్నారు” వదిన చెప్పింది.

గుడ్డిలో మెల్లలా అన్నయ్య వచ్చాడు.

కబుర్లు నంజుకుంటూ భోం చేశాం. ఫోటోలు దిగాం.

“అంకుల్‌కింకా లేటవుతుందేమో. ఇక నేను వెళ్తానండి. ఇంకోరోజు ప్రత్యేకంగా వచ్చి కలుస్తానని చెప్పండి’ వెళ్ళడానికి ఉద్యుక్తుడవుతూ చేతులు జోడించి అమ్మతో చెప్పాడు విహాన్.

అప్పుడొచ్చారు నాన్న. వస్తూనే “హాయ్ యంగ్ మేన్” అంటూ షేక్‌హ్యాండిచ్చారు.

“గ్లాడ్ టు మీట్ యూ సర్”.

“నిన్నుచూశాక తెలిసింది మా విజ్జీ నీ ఆకర్షణలో ఎందుకు పడిందో” బిగ్గరగా నవ్వారు. “మంచి పర్సనాలిటీ కుర్రాళ్ళకి పెద్ద ఎస్సెట్టే”.

నాకెందుకో ఆ మాటలు జుగుప్స కలిగించాయి. నేను చూసింది హృదయ సౌందర్యాన్నే! స్నేహ సాంగత్యాన్నే!

మందహాసం చేశాడు విహాన్, ఇంకెలా ఎక్స్‌ప్రెస్ చెయ్యాలో తెలీక కాబోలు.

“ఏమైతేనేం యూ ఆర్ లక్కీ గై. ఫ్రాంక్‌గా చెబుతున్నాను. మా విజ్జీ లక్కీ మస్కట్. నీ జాతకం, నీ లైఫ్, నీ స్టైలాఫ్ లివింగ్ సమస్తం మారిపోతాయి. నువ్వు డ్రీమ్స్‌లో కూడా ఊహించలేనంత మార్పు వచ్చేస్తుంది”

“నిలబెట్టే మాట్లాడుతున్నారు...” అమ్మ అంది.

ఆమె వంక కోపంగా చూసి, ఆ వెంటనే ముఖానికి నవ్వు పులుముకున్నారు.

“కరెక్ట్. రావోయ్ కూర్చో..”

సోఫాలో కూర్చున్నాడు. నాన్న కాలు ఊపుతూ కూర్చుంటే అతడు ముడుచుకుని కూర్చున్నాడు.

“నీ పేరేంటన్నావ్?”

“విహాన్ అండి..’

“గుడ్... నీ ఫ్యూచర్ ప్లాన్సేవిటీ..”

టీవీ నటుడిగా రాణిస్తుండటం, యాక్టింగ్ స్కూలు ట్రైనింగ్, సినిమా ప్రయత్నాలు - అన్నీ విపులంగా చెప్పుకొచ్చాడు విహాన్.

“అవకాశాలు బాగా ఉన్నాయంటే నాట్ సో బ్యాడ్. పైకొస్తావ్”.

“మీ బ్లెస్సింగ్స్ ఉంటే తప్పకుండా సార్”.

“బ్లెస్ చెయ్యడానికేగా పిలిచింది! సీ మిస్టర్.. ఆం విహాన్. మా విజ్జీకి బిజినెస్ మీద చాలా ఇంటరెస్ట్ ఉంది. నీకేం ఇబ్బంది లేదుగా? ఇంటికే పరిమితం చేయాలనుకోవడం లేదుగా!”

“లేద్సార్. విజిత తన ప్లాన్స్ గురించి డిస్కస్ చేసింది. ఆమెలో ఎంటర్‌ప్రెన్యూర్ లక్షణాలు బాగా ఉన్నాయి సర్. తనని ఎంకరేజ్ చేస్తాను. సపోర్టుగా నిలబడతాను”.

“దట్స్ గుడ్. చూడు విహాన్, సూటిగా చెప్పేస్తున్నాను. నాకు డొంక తిరుగుడు నచ్చదు. నువ్వు నాకు నచ్చావ్. మా విజ్జీకి ఆల్రెడీ నచ్చావు గనుక నిన్నీ ఇంటల్లుడ్ని చేసుకోడానికి నాకేం అభ్యంతరం లేదు. నాకు నీ గతంతో పని లేదు. నీ వాళ్ళెవరో ఎక్కడుంటారో ఏం చేస్తారో - ఆ ట్రాష్ నాకక్కర్లేదు. మాకు సిర్ఫ్ నువ్వు కావాలి. విజ్జీతో కలిసి ఉండే నీ భవిష్యత్తు కావాలి. అన్నట్టు పెళ్లి డెసిషన్ నువ్వు తీసుకోగలవా లేక నీ పెద్దవాళ్ళ పర్మిషన్ కావాలా?”

“అక్కర్లేదంకుల్. మా నాన్నగారు...”

“ఆ వివరాలు అనవసరం అన్నానుగా. ఇక మనం ముందుకెళ్ళిపోదాం. పెళ్లి ఏర్పాట్లు ఎప్పుడు స్టార్ట్ చేద్దాం! చాయిస్ నీదే. గ్లామర్‌ఫీల్డ్‌లో ఉన్న వాళ్ళు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలేమో?!”

“నాకు కొన్ని బాధ్యతలున్నాయి అంకుల్. అవి నెరవేరాకే పెళ్లి చేసుకోగలను.”

“ఎంత టైం కావాలి?”

“వన్ ఇయర్లో ముఖ్యమైనవన్నీ చక్కబడతాయి”

“ఓకే నో ప్రాబ్లం.. నువ్వేమంటావు బేబీ” నన్నడిగారు.

“ఈ విషయం ముందే మాట్లాడుకున్నాం డాడీ. ఆలోగా నేనూ బిజినెస్‌లో సెటిలవుతాను”.

“దట్స్‌గుడ్ ఐడియా. బాగానే ప్లాన్ చేసుకున్నారు. ఓకే మిస్టర్ క్యారీ ఆన్. వన్ ఇయర్ తర్వాత మాట్లాడుకుందాం. ఈలోగా అప్పుడప్పుడూ వస్తుండు. లైఫ్‌లో పైకెదగడానికి ప్రయత్నించు. స్కై ఈజ్ యువర్ లిమిట్. అవకాశాలు అన్నిసార్లూ రావు. వచ్చినప్పుడే వాటిని ఉడుంలా పట్టేసుకుని పైకెగబాకాలి. అలా చేసినవాడే సక్సెస్‌ఫుల్ మ్యాన్ అవుతాడు. ఆల్ ద బెస్ట్...”

విహాన్ భుజం తట్టి, నాకు శుభాకాంక్షలు చెప్పి, తన గది కెళ్ళిపోయారు నాన్న.

వర్షం వెలిసినట్టుగా ఫీలయ్యాడు విహాన్. మాకూ అలాగే ఉంది. డాడీ కొంచెం ఫోజు కొట్టారేమో అనుకున్నాను.

ఏమైతేనేం మా పెళ్లికి ఒప్పుకున్నారు. ఆకాశం నా చేతికి అందినట్టుగా ఉంది.

అమ్మా, అన్నయ్య, వదిన విహాన్‌ని ఎంతో ఆదరంగా సాగనంపారు.

•••

నేనూ విహాన్ తరచూ గాకపోయినా అప్పుడప్పుడు కలుసు కుంటున్నాం.

మేం కలిసిన ప్రతీసారీ ఏదోఒక కొత్తప్లేస్‌లో పానీపూరీ తినిపిస్తున్నాడు.

నేను కూడా వట్టి చేతుల్తో వెళ్ళి కలవటం లేదు. టై, బెల్టు, పర్సు, వాచీ, సెంటుబాటిల్‌లాంటి గిఫ్టులు తీసుకెళ్తున్నాను.

మా మధ్య గంటలు నిమిషాలై పోతున్నాయి.

అలాంటి అభిమాని తగల్లేదట!

తాప్సీ తన సోదరితో కలిసి వెడ్డింగ్ ప్లానర్ బిజినెస్ మొదలెట్టిన సంగతి తెలిసిందే! కొన్ని రోజులు తాప్సీ కూడా బిజినెస్ వ్యవహారాలు చూసుకుంది. ఆ తరువాత తన సోదరికి వ్యాపారం అప్పజెప్పి తను సినిమాల్లో బిజీ అయిపోయింది. ఈ వ్యాపారమే తాప్సీని చిక్కుల్లో పడేసింది. అసలు సంగతేమిటంటే....కోల్‌కత నుంచి ఓ వ్యక్తి ఫోన్ చేసి తన పెళ్లి కాంట్రాక్టు గురించి తాప్సీ సోదరితో మాట్లాడాడు. వీళ్ళు అడిగినంత ఇవ్వడానికి ఆ వ్యక్తి ఒప్పుకున్నాడు. కానీ ఓ చిన్న మెలిక పెట్టాడు. తన పెళ్లికి తాప్సీ ముఖ్య అతిథిగా వస్తేనే కాంట్రాక్టు ఇస్తానని అన్నాడు. ఆ వ్యక్తితో కాంట్రాక్టు కుదరదనుకున్న తాప్సీ అండ్ కో కామ్ అయిపోయింది. అసలు అతగాడికి పెళ్ళే కుదరలేదు. తన ప్లాన్ తాప్సీ దగ్గర పని చేయకపోయేసరికి ఆ వ్యక్తి తాప్సీతో కలిసి సినిమా చేయడానికి రెడీ అయిపోయాడు. తన దగ్గర ఓ మంచి స్టోరీ ఉందనీ, దర్శకుడిని పంపుతా మాట్లాడమంటూ తాప్సీని వేధించడం మొదలెట్టాడు. అతగాడి వ్యవహారం చూసి తాప్సీ అండ్‌కో తల పట్టుకుంటోందట! తనకు ఇంత వరకూ ఇలాంటి అభిమాని తగల్లేదని తాప్సీ తెగ బాధపడిపోతోంది.

'అగ్నిసాక్షి' సీరియల్లోని తన పాత్రకి బాగా రెస్పాన్స్ వస్తోందని ఉత్సాహంగా చెప్పాడు. మరి కొన్ని ఆఫర్లు వచ్చేలా ఉన్నాయట. ఇదంతా నా వల్ల నాతో కలిసొచ్చిన అదృష్టం అంటున్నాడు.

'నీ ఇమ్మీడియట్ గోల్ టీవీ యాంకరవడం. దాని మీద ఎక్కువ దృష్టి పెట్టు. అది సాధించావంటే ఆల్‌రౌండర్ కావొచ్చు. పాపులారిటీ పెరుగుతుంది. ప్రైవేట్ ఈవెంట్స్‌కీ యాంకరింగ్ చేయొచ్చు..." అని ప్రోత్సహిస్తున్నాను.

ఎంబీఏ క్లాసులకి క్రమం తప్పకుండా వెళ్తున్నాను. త్వరలోనే ప్రాజెక్ట్ వర్క్ మొదలు పెట్టాలి.

నా కంపెనీ పనులు మాత్రం నత్తనడక నడుస్తున్నాయి. నిజం చెప్పాలంటే ఆగిపోయాయి. నాన్న ఇంతదాకా పెట్టుబడి సొమ్ము ఇవ్వలేదు. ఇదిగో అదిగో అని వాయిదాలు వేస్తున్నారు. తనకి ఆర్థిక సమస్యలున్నాయేమోనని నేనూ ఒత్తిడి చేయడం లేదు.

ఒక రోజున నన్ను పిలిచి చెప్పారు. "నీ ప్రపోజ్‌డ్ కంపెనీల్లాంటివి పుట్టగొడుగుల్లా చాలా పుట్టుకొచ్చాయి. కాంపిటీషన్ టఫ్‌గా ఉంది. బాగా స్టడీ చెయ్యి. అవునూ. ఆన్ లైన్ ట్రేడింగ్ గురించి షార్ట్



టర్మ్ కోర్సు చేస్తే ఎలా ఉంటుంది?"

"ఎంబీఏలో కొంచెం కవర్ చేశారు డాడ్".

"ప్చ్... ఇక్కడంతా థియరీయే తప్ప లైవ్ కేస్ స్టడీలుండవు. మనం స్టార్ట్ చేశామంటే మరెవరూ మార్కెట్లో నిలబడకూడదు. ఒక ఫ్లిప్‌కార్ట్‌లా, ఒక స్నాప్‌డీల్‌లా ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి. మార్కెట్ మేజర్‌షేర్‌ని చేజిక్కించుకోవాలి. దానికి స్పెషల్ స్ట్రాటజీ, నెట్‌వర్క్, ఎడ్వర్‌టైజ్‌మెంట్, మార్కెటింగ్ డ్రైవ్ ఉండాలి. పోనీ ఒక పనిచేస్తే? యుఎస్ వెళ్ళి ఓ ఆర్నెల్లు కోర్సు చేసొస్తే?"

"ఐడియా బాగానే ఉంది. నన్ను కొంచెం ఆలోచించుకోనివ్వండి డాడీ".

"నీలో బిజినెస్ స్పార్క్ ఉందని ఇంతగా చెబుతున్నాను. అన్నయ్య పద్ధతి వేరు. చెప్పిందే చేస్తాడు. కొత్తగా ఆలోచించడం, విభిన్నంగా చేయడం వాడికి చాత కాదు. ఆలోచించుకో. టేక్ యువర్ ఓన్ టైమ్".

నాన్న ప్రపోజల్ గురించి విహాన్‌తో చర్చించాను.

"చాలా హెల్ప్ అవుతుంది విజితా. నువ్వు నీ వ్యాపారంలో రాణించి తీరాలి. అంచేత అమెరికా వెళ్ళి నీ బిజినెస్‌కి సంబంధించిన కోర్సు చేసొస్తే త్వరగా సక్సెస్ అవ్వొచ్చు. ముమ్ముందు ఎక్స్‌పాన్షన్‌కీ ఉపయోగిస్తుంది. మన పెళ్ళికి ఎలాగూ దగ్గర దగ్గర ఏడాది టైముందిగా. దాన్ని సద్వినియోగం చేసుకోవడం మంచిదని నా అభిప్రాయం.

"అన్నాళ్ళు నిన్ను విడిచి ఉండగలనా అనిపిస్తోంది విహాన్".

"వాట్సాప్‌లో ఫేస్‌టైములు అవీ ఉండగా ఎంత దూరమైనా ఒక్క టచ్ అంతేగా!"

"అఫ్‌కోర్స్. నువ్వన్నదీ కరెక్టే అనుకో" సాలోచనగా అన్నాను.

"నిన్ను చూస్తుంటే అసూయగా ఉంది. సపోర్టివ్ పేరెంట్స్ ఉండటం ఓ వరం..." ఎటో చూస్తూ అన్నాడు.

"మీ డాడీ నీకు సాయపడరా?"

అతడి ముఖం వివర్ణమయింది. పెదాలు కంపించాయి. చిగురుటాకులా వణికాడు. విషాదం ఒక కారు మేఘంలా అతడ్ని కమ్ముకుంది.

ఒక పెద్ద అల బండను ఢీకొని ముక్కచెక్కలైనట్టు ఒక్కసారిగా ఘొల్లుమన్నాడు. కూలబడ్డాడు. పేగులు కదిలిపోయేలా ఏడవసాగాడు!

హఠాత్తుగా అతడికేమైందో అర్థం కాలేదు.

మగాళ్ళు ఏడవటం నేనెప్పుడూ చూళ్ళేదు. అలాంటిది విహాన్ ఏడవటం - అదీ బిగ్గరగా పక్కటెముకలు ఎగిరి పడేలా.."

విహాన్ కేమయింది? ఏదైనా విషాద ఘటన - అతడి తండ్రికి సంబంధించింది - గుర్తొచ్చి ఉంటుందా? అందుకే దుఃఖం పొంగి పొర్లుతోందేమో!

అంతులేని సానుభూతి కలిగింది.

"ఊరుకో విహాన్... ఊరుకో... కంట్రోల్ చేసుకోవాలి గాని ఆడపిల్లలా ఏడవటం ఏమిటి".

"నా మాటలు అతడి మీద ప్రభావం చూపలేకపోయాయి.

దుఃఖోద్వేగంతో ఊగిపోయాడు. కొట్టుకుపోయాడు.

ఎప్పటికో తేరుకున్నాడు. కళ్ళు ఎర్రబడి ఉబ్బాయి.

"సారీ, నా మూడ్ బావోలేదు... బై"

వేగంగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు విహాన్.

స్థాణువై అతడ్నే చూస్తుండిపోయాను. అతడ్నింతగా కదిలించిన ఆ ఫ్లాష్‌బ్యాక్ ఏంటో!

●●●

"విజ్జీ! మా చెల్లిపెళ్లికి ముహూర్తం పెట్టారు" చాటంత మొహం చేసుకొని చెప్పింది వదిన.

"అయితే పది పదిహేను రోజుల పాటు వైజాగ్‌లో క్యాంపు వేస్తావన్నమాట.."

"నా పెళ్లయ్యాక ఎన్నడూ మూడు నాలుగు రోజులు మించి పుట్టింట్లో ఉండలేదు. మీ అన్నయ్యతో వెళ్తే గుమ్మంలో నిలబడి ముఖాలు చూసి తిరిగొచ్చెయ్యడమే" నవ్వింది.

"మా అన్నయ్య నీ కొంగువదిలి ఉండలేడని సంతోషించు వదినా".

"అయ్యో సంబడం. అంతలావు ప్రేమ కారిపోతే బాగానే వుణ్ణు. తను లేకపోతే ఇక్కడి పనులూ క్లబ్బులూ ఏమైపోతాయోనని మీ అన్నయ్య బెంగ. అవునూ. నువ్వు కూడా నాతో రాకూడదూ? సరదాగా వైజాగ్, సింహాచలం, అరకువ్యాలీ అన్నీ చుట్టేయొచ్చు".

"ఇప్పుడు కాదులే ఇంకోసారొస్తాను".

"విహాన్‌తో కలిసి వైజాగ్ బీచ్‌లో షికార్లు కొట్టాలనా నీ ప్లాను?' అమ్మదొంగా!"

నవ్వేశాను. మా వదిన దేవాంతకురాలు. మనసులో దాగున్న ఊసుల్ని కూడా ఇట్టే పసిగట్టేస్తుంది.

గాఢంగా నిట్టూర్చింది వదిన. వింతగా చూశాను.

"మీ అన్నయ్యకి అలాంటి సరదాలుండవు.."

"లాక్కెళ్ళి నేర్పితే సరి".

"అయ్యో! తిరిగి నేను నేర్చుకోవాలి ఆయన పద్ధతులు!" బుగ్గలు నొక్కుకుంది.

ఇంతలో అమ్మరావడంతో మా సంభాషణకి బ్రేకు పడింది.

పెళ్లి గురించి చెప్పి, "నాతో విజ్జీని వైజాగ్ తీసుకెళ్తాను ఆంటీ" అనడిగింది వదిన.

అమ్మ వెంటనే ఒప్పేసుకుంది. "పెళ్ళీ, పెళ్లి పనులూ చూసి రావటం మంచిదే. నీ పెళ్లికి ఇంకా బాగా చేసుకోవచ్చు. పైగా ఆటవిడుపుగానూ ఉంటుంది. గాలి మార్పు మంచిదేనే విజ్జీ".

"ఇప్పుడు ఇక్కడ వీస్తున్న గాలి నాకు బాగానే ఉంది మమ్మీ. మార్పు అక్కర్లేదు. చదువునీ అటకెక్కించక్కర్లేదు".

"ఎందుకు చెబుతున్నానో విను మరీ"

మధ్యాహ్నం నాన్న కూడా ఆ ఊసెత్తారు.

"వదినతో బాటు నీక్కూడా వైజాగ్ ఫ్లయిట్‌కి టికెట్ బుక్ చెయ్యమన్నాను. నీ పెళ్లికది రిహార్సల్ అనుకో".

"వాళ్ళకి సాయం చేయటం పోయి భారమవుతానేమోనని నా భయం" ఎందుకంతా ఒకేమాట పట్టుకుని ఒత్తిడి తెస్తున్నారో బోధపడక అన్నాను. వీళ్లంతా కలిసి నా చాటున ఓ రహస్య పథకం రచించటం లేదు కదా!?'

"అమ్మాజీతో మాట్లాడటమే ఓ ఎడ్యుకేషన్. అలాంటి వారితో పది రోజులు స్పెండ్ చేయడం భవిష్యత్తులో నీకెంతో ఉపయోగకరం. అదీగాక పెళ్లి కొడుకు ఎన్నారై. అమెరికాలో ఓ పెద్ద కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్. అక్కడి తెలుగు అసోసియేషన్లో చురుగ్గా ఉంటాట్ట. అతడితో మాట్లాడొచ్చు. అక్కడి వారి అవసరాలూ ఎక్స్‌పెక్టేషన్సూ తెలుసుకోవచ్చు. ఈ-మెయిల్ ఐడీలు సేకరించొచ్చు. నీ బిజినెస్‌కి 100% హెల్ప్ అవడం ఖాయం".

"ఓకే డాడ్. మీ సలహాని ఫాలో అయిపోతాను. కానీలోగా అమెరికన్ యూనివర్సిటీ నుంచి అడ్మిషన్ లెటర్ వస్తుందేమో?"

"వస్తే వెంటనే వచ్చేద్దువుగానీ. జస్ట్ టూ అవర్స్ జర్నీ. అంతే".

(ఇంకావుంది)

వంటలు

గుమ్మడికాయను చూడగానే పులుసుతప్ప మరేం గుర్తుకురాదు. బాగా ఇష్టపడేవాళ్ళు అప్పుడప్పుడు కూర వండుకుంటారు. గుమ్మడితో కూరలు, పులుసులు కాకుండా ఇంకా బోలెడు వంటలు చేసుకోవచ్చు.

గుమ్మడి ఘుమఘుమలు

గుమ్మడి సూప్

కావలసిన పదార్థాలు: గుమ్మడికాయ ముక్కలు - పావుకిలో, పెరుగు - ఒక టేబుల్ స్పూన్, ఉడికించిన కూరగాయ ముక్కలు - మూడు కప్పులు, ఉల్లిపాయ - ఒకటి, రెడ్ చిల్లీ పేస్టు - ఒక టేబుల్ స్పూన్, ఆలివ్ ఆయిల్ - ఒక టేబుల్ స్పూన్, సోయాసాస్ - ఒక టీ స్పూన్, కొబ్బరిపాలు - రెండు కప్పులు, ఉప్పు- తగినంత, కొత్తిమీర - ఒక కట్ట

తయారీ: పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక స్పూన్ ఆలివ్ ఆయిల్ వేసి, కొద్దిగా వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు వేగాక పెరుగు, రెడ్ చిల్లీ పేస్టు (ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రేకలు, అల్లం అన్నీ కలిపి తయారుచేసిన పేస్టు) వేసి బాగా కలిపి రెండు నిమిషాలు వేగాక ఉడికించిన కూరగాయ ముక్కల ముద్ద, ఉడికించిన గుమ్మడి ముక్కల పేస్టు వేసి బాగా కలిపి మరో పది నిమిషాలు గరిటతో కలుపుతూ వేయించాలి. ఇప్పుడు కొబ్బరిపాలు, ఒక గ్లాసు నీళ్ళు, ఉప్పు, సోయాసాస్ వేసి మరో పావుగంట సేపు మరిగించాలి. దించేటప్పుడు కొత్తిమీర తురుము వేయాలి. అంతే వేడి వేడి గుమ్మడి సూప్ రెడీ.

గుమ్మడి దప్పళం

కావలసిన పదార్థాలు: గుమ్మడి ముక్కలు పెద్దవిగా తరిగినవి - కప్పు, చింత పండు - పెద్ద నిమ్మకాయంత, నూనె - రెండు టీ స్పూన్లు, ఆవాలు - టీ స్పూను, జీలకర్ర - టీ స్పూన్, ఎండుమిర్చి - 10, ఉల్లితరుగు - అర కప్పు, పచ్చిమిర్చి - 8, అల్లంవెల్లుల్లి ముద్ద - టీ స్పూన్, ఇంగువ - చిటికెడు, పసుపు - పావు టీ స్పూన్, కారం - తగినంత, ఎండుకొబ్బరి, ధనియాల ముద్ద - మూడు టీ స్పూన్లు, ఉప్పు - తగినంత, శనగపిండి - మూడు టీ స్పూన్లు, కొత్తిమీర - కొద్దిగా, కరివేపాకు - రెండు రెమ్మలు, బెల్లం - రుచికి సరిపడా, సాంబారు పొడి - రెండు టీ స్పూన్లు.

తయారీ: ముందుగా చింతపండును వేడినీటిలో వేసి నానిన తరువాత పులుసు తీసి పక్కనుంచాలి. బాణలిలో నూనె కాగిన తరువాత ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేసి చిటపటలాడించాలి. తరువాత గుమ్మడి ముక్కలు, ఉల్లితరుగు, పచ్చిమిర్చి ముక్కలు, అల్లంవెల్లుల్లి పేస్ట్, ఇంగువ, పసుపు ఒకదాని తరువాత ఒకటి వేస్తూ కలపాలి. మూతపెట్టి కాస్త మగ్గిన తరువాత అందులో కారం, ఉప్పు, ఎండు కొబ్బరి, ధనియాల ముద్ద వేసి ఉడుకుతుండగా, ముందుగా తయారుచేసుకున్న చింత పండు పులుసు, మరికాస్త నీరు పోసి బాగా కలపాలి. శనగపిండిలో కొద్దిగా నీరు పోసి పలుచగా కలిపి దానిని ఉడుకుతున్న పులుసులో పోస్తూ గరిటెతో కలుపుతూ కాస్త చిక్కబడిన తరువాత స్టవ్ మీద నుంచి దించి కొత్తిమీర, కరివేపాకులతో గార్నిష్ చేయాలి. దీనిని ముద్దపప్పుతో తింటే రుచిగా ఉంటుంది.

బ్రెడ్

కావలసిన పదార్థాలు: గుమ్మడికాయ గుజ్జు- రెండు కప్పులు, పంచదార - మూడు కప్పులు, కోడిగుడ్లు- నాలుగు, మైదాపిండి - మూడు కప్పులు, బేకింగ్ పౌడర్- రెండు టీ స్పూన్లు, బేకింగ్ సోడా- ఒక టీ స్పూన్, దాల్చినచెక్క పొడి - అర టీ స్పూన్, లవంగాల పొడి - పావు టీ స్పూన్, వాల్ నట్ ముక్కలు - ఒక కప్పు, కిస్మిస్‌లు - ఒక కప్పు, ఉప్పు - కొద్దిగా, నీళ్ళు - ఒక కప్పు

తయారీ: ముందుగా కోడి గుడ్ల సొనని బాగా గిలక్కొట్టాలి. అందులో పంచదార పొడి, మైదాపిండి, నీళ్ళు పోసి బాగా కలిసేటట్టు గిలక్కొట్టాలి. ఇందులో బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, దాల్చిన చెక్క పొడి, లవంగాల పొడి, వాల్ నట్ ముక్కలు, కిస్మిస్‌లు వేసి బాగా కలపాలి. బాగా లోతుగా ఉండే గిన్నెలో వేసి ఒవెన్‌లో బేక్ చేయాలి. చల్లారిన తర్వాత బ్రెడ్ ముక్కల్లా కోసుకోవాలి.

పరోటా

కావలసిన పదార్థాలు: గుమ్మడి కాయ గుజ్జు - ఒక కప్పు, మైదా పిండి - మూడు కప్పులు, ఉప్పు - కొద్దిగా, నూనె - సరిపడా

తయారీ: ఉడికించి పెట్టుకున్న గుమ్మడికాయ ముక్కల్ని ముద్దలా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. మైదాపిండిలో ఒక టేబుల్ స్పూన్ నూనె, తగినంత ఉప్పు, గుమ్మడికాయ ముద్ద, కొద్దిగా వేడి నీళ్లు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఈ పిండిని ఉండలుగా చేసుకుని పరోటాల్లా ఒత్తుకుంటే సరి.



రామాయణం

87

సముద్రుని నిర్లక్ష్యం: శ్రీరాముని ఆగ్రహం

విభీషణుడుసహా అతని మంత్రులు నలుగురికీ అభయాన్ని ప్రసాదించాడు రాముడు. పాదాభి వందనం చేసిన విభీషణుణ్ణి ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు. రావణుడు, అతని అనుచరుల బలాబలాల గురించి వివరించమన్నాడు. వివరించాడు విభీషణుడు. కామరూపులూ, పరాక్రమవంతులైన రాక్షసులు లంకలో లక్షల్లో ఉన్నారని కూడా చెప్పాడతను.

"అడిగిన వెంటనే ఎలాంటి అరమరికలూ లేకుండా రావణుని బలాబలాలు గురించి అద్భుతంగా వివరించావు విభీషణా! అందుకు ఆనందంగా ఉంది." అన్నాడు రాముడు. మెచ్చుకోలుగా విభీషణుణ్ణి చూశాడు.

"విభీషణా! నీ అన్న రావణుణ్ణి నేను బంధు మిత్ర పుత్ర సైన్యాలసహా హతమార్చడం ఖాయం. అలాగే నిన్ను లంకారాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చెయ్యడం ఇంకా ఖాయం. అనుకున్న ఈ రెండు పనులూ జరిగే వరకు నేను అయోధ్యలో అడుగు పెట్టను. ఇది నా శపథం." అన్నాడు రాముడు.

"నువ్వు అనుకున్నది సాధిస్తావు రామా! నీపై నాకు ఆ నమ్మకం ఉంది." అన్నాడు విభీషణుడు. చేతులు రెండూ జోడించి రామునికి నమస్కరించాడు.

"రామా! ఇక నా ప్రతిజ్ఞ విను! నా బొందిలో ప్రాణాలు ఉన్నంత వరకు రాక్షసుల్ని హతమార్చేందుకు, లంకను నాశనం చేసేందుకు నా సర్వశక్తులూ నీకు ధారపోస్తాను." అన్నాడు విభీషణుడు. రాముని చేతిలో చేయి వేసి ప్రమాణం చేశాడు. తన చేతిలోని విభీషణుని చేతిని తేరిపార చూశాడు రాముడు. తర్వాత ఆ చేతిని గట్టిగా నొక్కి వదిలాడు. ఆపై అతన్ని కౌగిలించుకున్నాడు. కౌగిలించుకుని తమనే హర్షాతిరేకంతో చూస్తున్న తమ్మునితో అన్నాడిలా.

"లక్ష్మణా! వెంటనే సముద్రజలాలు తెప్పించు! నా శపథం ప్రకారం ముందు విభీషణుణ్ణి పట్టాభిషిక్తుణ్ణి చెయ్యాలి."

రాముని ఆదేశాన్ని వెనువెంటనే అమలు చేశాడు లక్ష్మణుడు. సముద్రజలాలను తెప్పించి సిద్ధం చేశాడు. అన్న ఆజ్ఞ మేరకు వానరసేనా మధ్యంలో విభీషణుణ్ణి అభిషేకించాడు. విభీషణుణ్ణి లక్ష్మణుడు అభిషేకిస్తోంటే వానరసేన జయ జయధ్వానాలు చేసింది. రాముని కరుణను వేనోళ్ళ పొగిడింది.

కాసేపు గడిచింది.

విభీషణుని చుట్టూ చేరారు సుగ్రీవ హనుమంతాదులు. సైన్యంసహా లంకకు చేరే ఉపాయం చెప్పమన్నారు.

"అందుకు ఒకే ఒక ఉపాయం ఉన్నది. సముద్రుడు కరుణించి, దారి ఇవ్వగలగాలి. అతడు ఇస్తాడనే ఆశిస్తాను. ఎందుకంటే... సముద్రుణ్ణి ఇక్ష్వాకు వంశానికి చెందిన సగర కుమారులే లోతు చేశారు. వారి వల్లనే అతగాడు ఇంత వాడయ్యాడు. రాముడు ప్రార్థిస్తే సముద్రుడు స్పందించకపోడు." అన్నాడు విభీషణుడు.

వానరవీరులంతా బాగుందంటే బాగుందన్నారు. విభీషణుని మాటను మెచ్చుకున్నారు. వెళ్ళి రామునికి అదే మాట చెప్పారు. అతను ఆలోచనలో పడ్డాడు.

ఇక్ష్వాకు వంశ సగర కుమారుల వల్లనే సముద్రుడు ఇంతవాడయ్యాడు, రాముడు ప్రార్థిస్తే సముద్రుడు స్పందించకపోడు అని సలహా యిచ్చాడు విభీషణుడు. దాంతో ఆలోచనలో పడిన రాముడు శాస్త్రప్రకారం ప్రవర్తించసాగాడు. సముద్రతీరంలో పరిచిన దర్భలపై తూర్పుదిశగా ఉపవాసంతో పడుకున్నాడు. మూడు పగళ్ళూ, మూడు రాత్రులూ గడిచినా సముద్రుడు కరుణించలేదు. అప్పుడు రాముడు ఏం చేశాడు?

అపార సేనావాహినితో శ్రీరామ సుగ్రీవులు సముద్రతీరంలో విడిసిన సమాచారం రావణునికి తెలిసింది. చారుడు శార్దూలుడు చెప్పాడది. ఆ వార్త విన్న దగ్గర నుంచి రావణునికి నిద్ర లేదు. నర వానరుల సమాచారం మరింత కావాలనుకున్నాడతను. మరో చారుడు శుకుణ్ణి పిలిచాడు. సుగ్రీవుణ్ణి రహస్యంగా కలుసుకోమని ఆదేశించాడతన్ని. రాయబారిగా రాచకార్యాన్ని చక్కబెట్టమన్నాడు. చెప్పాల్సింది చెప్పి, పంపించాడు. పక్షిరూపంలో ప్రయాణించి సముద్రతీరానికి చేరుకున్నాడు శుకుడు. ఒంటరిగా ఉన్న సుగ్రీవుణ్ణి కలుసుకున్నాడు. నమస్కరించాడతనికి.

"ఎవరు నువ్వు?" అడిగాడు సుగ్రీవుడు.

"నేను రావణుని రాయబారిని. నా పేరు శుకుడు."

రావణుని రాయబారి అనగానే శుకుణ్ణి కోపంగా చూశాడు సుగ్రీవుడు. అంతలోనే తమాయించుకుని అడిగాడిలా.

"ఏఁవంటాడు మీ రాజు?"

"మా రాజు ఏమన్నదీ ఆయన మాటల్లోనే చెబుతాను, వినండి."

"చెప్పు"

"సుగ్రీవా! నువ్వు మహారాజు కుమారుడివి! శూరుడివి! నాతో సమానమైన వాడివి. అలాంటి నీకు, రాజ్యభ్రష్టుడై అడవుల్లో తిరుగుతున్న రామునితో స్నేహం అవసరమా? అతన్ని స్నేహితుణ్ణి చేసుకున్నావు సరే, నాతో విరోధం నీకెందుకు? ఆలోచించు. మీ అన్న వాలితో నేను చేసుకున్న ఒకనాటి ఒప్పందం ప్రకారం నువ్వు నాకు సోదర సమానుడివి. సోదరుడు సోదరుణ్ణి సమర్థించాలి కాని, ఆ రాజ్యభ్రష్టుడు రాముణ్ణి సమర్థించకూడదు. అయినా నేను ఆ దేశదిమ్మరి భార్యను అపహరించడం వల్ల నీకు వచ్చే నష్టం ఏమిటో నాకు తెలియదు. నాకు తెలిసిందల్లా ఒకటే! నువ్వూ నేనూ ఒకటి! రాముడు మనకి పరాయివాడు. పగవాడు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైన్యంసహా నువ్వు కిష్కింధకు వెళ్ళిపో! వెళ్ళనంటావా? ఎందుకు వెళ్ళవో నీ అభిప్రాయాన్ని వివరంగా తెలియజెయ్యి. అందుకు అనుగుణంగా నేను ప్రవర్తిస్తాను."

శుకుని మాటలు పూర్తి అయ్యాయో లేదో సుగ్రీవుడు ఆవేశంతో ఊగిపోతూ అన్నాడిలా.

"రావణా! ఏ రకంగా చూసినా నువ్వు నాకు సోదరుడివిగానీ, మిత్రుడివిగానీ కావు. కానప్పుడు నీకూ నాకూ ఎలాంటి సంబంధమూ లేదు. లేనప్పుడు నా మిత్రుడు రామునికి నువ్వు శత్రువైతే నాకూ శత్రువు కిందే లెక్క. శత్రువుని ఉపేక్షించడం నా వల్ల కాదు. నీకూ వాలి గతే పడుతుంది."

వణికిపోతూ నిల్చున్నాడు శుకుడు.

"ఒంటరిగా ఉన్న సీతను అపహరించడం నీచాతి నీచమైన పని. అందుకు నువ్వు శిక్షార్హుడివే! నువ్వు స్వర్గ పాతాళాల్లో దాగున్నా రాముడు నిన్ను వదలడు. చంపి తీరుతాడు. రాముని

స్నేహితునిగా నా ధర్మం నేను నిర్వర్తిస్తాను. నీ లంకనూ, నీ వాళ్ళనూ సర్వనాశనం చేస్తాను." అన్నాడు సుగ్రీవుడు.

"ఇవి నా మాటలు. ఈ మాటలు నీ రాజుకి చెప్పు. తేడా రాకూడదు. వెళ్ళిక్కణ్ణుంచి." శుకుణ్ణి గట్టిగా కసిరాడు సుగ్రీవుడు.

తన కసురుకి మరింతగా వణికిపోతున్నట్టుగా నటిస్తూ, మరో పక్క శత్రుశిబిరంలో ఏర్పాట్లను క్రీగంట చూస్తున్న శుకుణ్ణి గమనించాడు సుగ్రీవుడు.

"ఏం చూస్తున్నావు?" అడిగాడు.

"ఏం లేదు ప్రభూ! ఏం లేదు" అని పారిపోబోతున్న శుకుణ్ణి బంధించమన్నాడు సుగ్రీవుడు. రాజాజ్ఞ వెలువడడం ఆలస్యం, వెంటపడి మరీ శుకుణ్ణి బంధించారు వానరవీరులు. తెచ్చి అతన్ని సుగ్రీవుని ముందు నిలిపారు.

"గట్టిగా శిక్షించి, బుద్ధి చెప్పండి." ఆజ్ఞాపించాడు సుగ్రీవుడు.

చెప్పడమే ఆలస్యం, శుకుణ్ణి చావమోదారు వానరులు. రక్తం కక్కుకుంటూ రాముణ్ణి సమీపించాడు శుకుడు. తనకు ప్రాణభిక్ష పెట్టమని ప్రార్థించాడతన్ని. కరుణించాడు రాముడు. శుకుణ్ణి హింసించవద్దని చెప్పాడు. దాంతో వానరులు ఊరుకున్నారు. అయితే శుకుడు చారుడు కాబట్టి, అతన్ని నిర్బంధించడం తప్పు కాదన్నారు ప్రముఖులు. దాంతో శుకుణ్ణి నిర్బంధించారు వానరులు.

లంకను ముట్టడించేందుకు సముద్రుని సహకారం కావాలి. తప్పదని తేలిపోయింది. దాంతో ఆలోచించడం మానుకున్నాడు రాముడు. శాస్త్ర విధి ప్రకారం ప్రవర్తించసాగాడు. సముద్రతీరంలో పరచిన దర్భలపై, కుడిచేయి తల కిందుగా పెట్టుకుని, తూర్పుదిశగా ఉపవాసంతో పడుకున్నాడు రాముడు. మౌనం వహించాడు. సైన్యం సహా లంక చేరేందుకు దారి ఈయమని సముద్రుణ్ణి ప్రార్థించసాగాడు. ధనుర్ధారియై లక్ష్మణుడు అన్నకు రక్షణగా నిలిచాడు.

అలా మూడు పగళ్ళూ మూడు రాత్రులూ గడిచాయి. అయినా సముద్రుడు కరుణించలేదు. కనిపించలేదు. సముద్రుడి నిర్లక్ష్యానికి రాముడికి కోపం వచ్చింది. అతని కన్నులు ఎరుపెక్కాయి. లేచి నిల్చున్నాడు రాముడు. లక్ష్మణుణ్ణి చూశాడు.

"వేడిన కొద్దీ బిగుసుకునిపోతున్నాడు సముద్రుడు. కరుణించి కనిపించమంటే కనిపించడం లేదు. అహంకారం బాగా తలకెక్కింది. ఇలాంటి వాణ్ణి వేడుకోవడం కన్నా ఊరుకోవడం మంచిది." అన్నాడు రాముడు.

"లోకం చాలా చిత్రమైంది తమ్ముడూ! తనని తాను పొగుడుకునేవాణ్ణి, కుటిలుణ్ణి, కోపిష్టినీ, నిర్దయుణ్ణీ లోకం గౌరవిస్తుందికాని, శీలవంతుణ్ణి గౌరవించదుగాక గౌరవించదు. పైగా అతన్ని అశక్తుడంటుంది. అక్కడే నాకూ లోకానికీ చుక్కెదురు." అన్నాడు రాముడు.

"మంచితనంతో యుద్ధంలో విజయం రాదు. అలాగే అదే మంచితనంతో కీర్తిని కూడ సంపాదించలేం. నా సహనాన్ని ఈ సాగరుడు అసమర్థతగా భావిస్తున్నాడు. దాన్ని నేను తట్టుకోలేక పోతున్నాను. ఇక ఉపేక్షించి లాభం లేదు. పిడుగుల్లాంటి బాణాలు ఉపయోగించి, సముద్రుని కండకావరం అణచి తీరాలి. తీసుకుని రా నా ధనుస్సూ, బాణాలూ." అన్నాడు రాముడు.

లక్ష్మణుడు వెళ్ళి రాముని ధనుస్సునూ, బాణాలనూ తీసుకుని వచ్చాడు.

"నా ఘోర శస్త్రాస్త్రలతో ఈ సముద్రుని అంతు చూస్తాను. తిమితిమింగలాలుసహా సముద్రాన్ని ఇంకింప చేసి, కాలి నడకన సైన్యం లంకకు చేరేట్టుగా చేస్తాను. అందివ్వు?" అడిగాడు రాముడు.

ధనుస్సునూ, బాణాలనూ అందించాడు లక్ష్మణుడు.

ధనుస్సును గట్టిగా పట్టుకుని, దానికి పిడుగులవంటి బాణాలను కూర్చాడు రాముడు. వింటినారిని చెవి కొనవరకూ లాగి, బాణాలను సముద్రునిపైకి వదిలాడు. వదిలిన బాణాలు చరచరమని సాగి సముద్రుణ్ణి కల్లోల పరిచాయి. ఊహించని ఉత్పాతం. సర్పాలూ, తాబేళ్ళూ, మొసళ్ళూ కల్లోలపడి, ఎత్తయిన అలలతో పాటుగా పైకి లేచాయి. పెద్దగా ధ్వని చేశాయి. అట్టడుగు నుండి సాగరం కాగుతున్నట్టుగా కళవళపడింది.

అయినా సముద్రుడు ప్రత్యక్షం కాలేదు. ఆగ్రహోదగ్రుడయ్యాడు రాముడు. బ్రహ్మాస్త్రప్రయోగానికి సిద్ధపడ్డాడు. వారించాడతన్ని లక్ష్మణుడు.

"వద్దన్నా! సముద్రుని మీద ఆ మహాస్త్రాన్ని ప్రయోగించకు! శాంతించు." అన్నాడు. అస్త్ర ప్రయోగానికి వీలులేకుండా రాముని ధనుస్సును పట్టుకున్నాడతను. వినిపించుకోలేదు రాముడు. లక్ష్మణుని పట్టు నుండి తప్పించుకున్నాడు. సముద్రాన్ని చూస్తూ అన్నాడిలా.

"ఓరీ సముద్రా! నా ఆగ్రహం అంతు చూస్తున్నావు. నువ్వీ రూపంలో ఉండడం ఇక అసాధ్యం. ఇదిగో! ఈ బ్రహ్మాస్త్ర ప్రయోగంతో నీ జలాల్ని పాతాళానికి పంపిస్తాను. నిన్ను ఎడారిని చేస్తాను. నీలో దుమ్ము లేపుతాను."

"అన్నయ్యా! ఆగన్నయ్యా! శాంతించు అన్నయ్యా." బ్రతిమలాడసాగాడు లక్ష్మణుడు. వినిపించుకోలేదు రాముడు.

"చేతకాని వాణ్ణనుకుంటున్నావేమో! నీ మీద నా బాణాలతో వంతెన కడతాను. దాని మీద నా సైన్యాన్ని లంకకు తీసుకుని వెళ్తాను, చూడు." అన్నాడు రాముడు. ఒక ఘోర బాణాన్ని తీసి, దానికి బ్రహ్మాస్త్రాన్ని మంత్రించి తొడిగాడు. ధనుస్సున ఆన్ని, వింటినారిని చెవి కొన వరకూ గట్టిగా లాగి ఆగాడు.

ఆస్త్రాన్ని ప్రయోగించనా? వద్దా? అన్న విచికిత్సలో పడ్డాడు రాముడు. అందుకు కారణం అతను నిలువునా కరుణాసముద్రుడు కావడమే! అయితే సంధించిన ఆ బాణాన్ని చూసి పర్వతాలు గడగడలాడాయి. సూర్యచంద్రాది గ్రహాలు గతులు తప్పాయి. చీకట్లు అలముకున్నాయి. చిందర వందర చేస్తూ వాయువులు వీచాయి. ఉల్కలు రాలాయి. సముద్రం బెదిరిపోయింది. చెలియలి కట్టనుండి యోజన దూరం వెనక్కి వెళ్ళిపోయింది.

-అరణి

సౌభాగ్య చక్రం

మే 18 నుంచి
మే 24 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

స్పెక్యులేషన్లు, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో షాపింగ్‌లో నాణ్యత గమనించాలి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. 20, 21 తేదీల్లో ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, కొత్త ప్రాజెక్టులు, వేడుకలు, ఆర్థిక వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. వృత్తి, వ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలు చేసి విజయం సాధిస్తారు. 20, 21 తేదీల్లో వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లలో జాగ్రత్త. 22, 23, 24 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. పెన్షన్, బీమా, షేర్ల వ్యవహారాలకు అనుకూలం. విరాళాలు, వైద్య విషయాలకు ఖర్చు చేస్తారు.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

ప్రేమానుబంధాలు, చిన్నారుల విషయాలు, వృత్తి, వ్యాపారాలు, ఆర్థిక వ్యవహారాలకు ఈ వారం ప్రాధాన్యమిస్తారు. బుధ, గురువారాల్లో చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభదాయకం. 20, 21 తేదీల్లో కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూలం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. 22, 23, 24 తేదీల్లో జనసంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పందాలు, పోటీల్లో విజయం సంభవం. న్యాయ వివాదాల్లో పైచేయి సాధిస్తారు.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

రియల్ ఎస్టేట్, బదిలీలు, విద్య, వృత్తి, వ్యాపారాలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి కలవరపెడుతుంది. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా ఉంటుంది. 20, 21 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. దూరంలో ఉన్న ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో వృత్తి, వ్యాపారాలకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఆరోగ్యం, యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

ఇంటర్వ్యూలు, పెద్దలతో సమావేశాలు, కుటుంబ వ్యవహారాలు, ప్రేమానుబంధాలు, వేడుకలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో పెద్దలతో సమావేశాలు, చర్చల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు శుభప్రదం. 20, 21 తేదీల్లో రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం. కుటుంబ సభ్యుల కోసం ఖర్చులు అధికం. 22, 23, 24 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన సమావేశాలు, ప్రయాణాలు, విద్య, బదిలీలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో మీ అంచనాలు ఫలించకపోవచ్చు. చర్చలు, సమావేశాలు లాభిస్తాయి. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. 20,21 తేదీల్లో వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం లభిస్తుంది. కాంట్రాక్టులు, అగ్రిమెంట్ల విషయంలో ప్రతికూలత తప్పకపోవచ్చు. 22, 23, 24 తేదీల్లో బదిలీ ప్రయత్నాలు ఫలిస్తాయి. కీలక పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, విద్యా విషయాలు, సమావేశాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధ, గురువారాల్లో ఆరోగ్యం మందగిస్తుంది. పెట్టుబడులపై ఒక నిర్ణయానికి వస్తారు. గత అనుభవాలను నెమరువేసుకుంటారు. 20, 21 తేదీల్లో ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాల్లో సౌకర్యం లోపించే అవకాశం ఉంది. 22, 23, 24 తేదీల్లో వాహనాల కొనుగోలుకు, ప్రయాణాలకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. శుభవార్త అందుకుంటారు.

వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

దీర్ఘకాలిక పెట్టుబడులు, భాగస్వామ్యాలు, వేడుకలు, షాపింగ్‌లకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధ, గురువారాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. 20, 21 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. 22, 23, 24 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు.

ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

విందులు, వేడుకలు, శ్రీవారు, శ్రీమతి విషయాలు, ఆర్థికపరమైన వ్యూహాలు, సమావేశాలకు ఈ వారం అనుకూలం. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు మొహమాట పెట్టే అవకాశం ఉంది. విందులు, వేడుకల్లో ఉల్లాసంగా పాల్గొంటారు. 20, 21 తేదీల్లో సినీ, రాజకీయ రంగాల వారికి జనసంబంధాలు విస్తరిస్తాయి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి, శ్రీవారు శ్రీమతి వైఖరి ప్రోత్సాహకరం. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, ప్రేమానుబంధాలు, ఆరోగ్యం, సమావేశాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. 20, 21 తేదీల్లో ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. 22, 23, 24 తేదీల్లో శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు.

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, వేడుకలు, బదిలీలు, పొదుపు పథకాలు, ప్రేమానుబంధాలకు ఈ వారం అనుకూలం. బుధ, గురువారాల్లో మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. సంకల్పం ఫలిస్తుంది. 20, 21 తేదీల్లో సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. పొదుపు పథకాలపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన చర్చలు, వేడుకలు, బదిలీలు, మార్పులు, ప్రియతముల కలయికపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థికపరమైన చర్చలు ఫలించకపోవచ్చు. సోదరీసోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. 20, 21 తేదీల్లో సమావేశాలు, ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. వేడుకల్లో కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. 22, 23, 24 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో మార్పులకు అనుకూలం. తల్లిదండ్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు.

నవ్య

నవ్య సినిమా

సినిమాల్లోకి లేడీబాస్?

రాజకీయాల్లో యాక్టివ్ అయ్యాక లేడీబాస్ విజయశాంతి వెండితెరకు పూర్తిగా దూరమైంది. తిరిగి ఇన్ని సంవత్సరాల తరువాత ముఖానికి రంగేసుకునే ఆలోచనలో ఆమె ఉందన్న వార్తలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. విజయశాంతి రీ ఎంట్రీ దాదాపు ఖాయమైంది. తన రీ ఎంట్రీ ఓ మంచి పవర్‌ఫుల్ సినిమాతో రావాలన్నది ఆమె ఆలోచన అంటున్నారు ఆమె సన్నిహితులు. ఓ హాలీవుడ్ సినిమాను రీమేక్ చేసే ఆలోచనలో విజయశాంతి ఉందట! ఈ సినిమాని ఆమె భర్త నిర్మిస్తున్నాడు. ఇందులో పవర్‌ఫుల్ ఆర్మీ ఆఫీసరుగా కనిపించబోతోందట! దీని కోసం అవసరమైన కసరత్తులు విజయశాంతి ప్రారంభించిందని అంటున్నారు. ఈ సినిమా తెలుగులోనే నిర్మిస్తారా? మిగతా భాషలలో కూడా చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ఇటీవల చిరంజీవి డ్యాన్స్ పొగుడుతూ విజయశాంతి చేసిన వ్యాఖ్యలు కూడా కొంత దుమారాన్నే రేపుతున్నాయి. యంగ్ హీరోల్లో చాలా మంది టాలెంటెడ్ డ్యాన్సర్లు ఉండగా వారందరి కన్నా చిరంజీవి బాగా డ్యాన్సులు చేస్తాడని పొగడడం కొందరు యంగ్ హీరోలకు మింగుడు పడడం లేదట!

అవార్డు సొమ్ము దానమిచ్చిన క్రిష్

క్రిష్ సినిమాలే కాదు ఆయన చేతలు కూడా మనసును తడతాయంటున్నారు సినీ జనాలు. 'కంచె' సినిమాకు గాను ఆయనకు వచ్చిన అవార్డు సొమ్ము మొత్తాన్ని క్రిష్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు విరాళంగా అందజేశాడు. ఎంతో మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కి ఉడతాభక్తిగా తన వంతు సాయం అందించి నట్టు క్రిష్ చెబుతున్నాడు. క్రిష్ బాటలో మరికొంత మంది నడిస్తే హాస్పిటల్‌కి వచ్చే రోగుల కష్టాలు కొంత వరకైనా తీరతాయి అంటున్నారు పలువురు.

అక్కడ బాహుబలి ఫ్లాప్

ప్రపంచ వ్యాప్తంగా 'బాహుబలి' ఎక్కడ ప్రదర్శించినా కాసుల వర్షం కురిపించింది. కానీ ఒక్క చోట మాత్రం ఈ సినిమాకి ఎదురుదెబ్బ తగిలింది. జర్మనీలో ఈ సినిమాను ఇటీవలే ప్రదర్శించారు. జర్మనీలో కూడా ఈ సినిమా కనీసం 30, 40కోట్లు వసూలు చేస్తుందని అనుకున్నారు. అయితే అందరి అంచనాలు తారుమారయ్యాయి. అక్కడ తొలివారం కేవలం 4200 యూరోలు అంటే మన కరెన్సీలో 3.3 లక్షలు మాత్రమే వసూలు చేసి పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న డిస్ట్రిబ్యూటర్ ఈ వసూళ్ళు చూసి చాలా చాలా నిరాశ చెందాడట కూడా! మొట్టమొదటి సారి ఈ సినిమాకు జర్మనీలో ఎదురుదెబ్బ తగిలిందని అంటున్నారు.

గ్రాఫిక్స్‌కి అన్ని కోట్లా?

సినిమాల్లో గ్రాఫిక్స్‌కి ఉన్న ప్రాముఖ్యం, ప్రాధాన్యం మరే అంశానికీ ఉండదేమో! కథానుగుణంగా గ్రాఫిక్స్ పెడుతున్నామని నిర్మాణ సంస్థలు చెప్పుకుంటున్నా, గ్రాఫిక్ ఖర్చు కోట్లల్లోనే ఉంటుంది. తాజాగా 'రోబో 2' నిర్మాణ సంస్థ మరో అడుగు ముందుకేసి సినిమాలో గ్రాఫిక్స్ కోసం వంద కోట్లు ఖర్చు పెట్టడానికి రెడీ అయిపోయింది. ఇండియన్ సినిమాలో, అదీ దక్షిణాది సినిమాలో గ్రాఫిక్స్ కోసం ఇంత ఖర్చు పెట్టడం ఇదే మొదటిసారి అంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాకు హాలీవుడ్‌లో ఏడు ప్రఖ్యాత గ్రాఫిక్ కంపెనీలు పనిచేస్తున్నాయట! హాలీవుడ్ వాళ్ళు రంగంలోకి దిగితే ఆ మాత్రం ఖర్చు కాదా మరి? అని అనేవాళ్ళూ ఉన్నారు. గ్రాఫిక్స్ కోసమే ఇంత ఖర్చు పెడుతుంటే సినిమా పూర్తయ్యే సరికి ఖర్చు ఊహించడం కష్టమే! మరి ఇంత ఖర్చు పెట్టి సినిమా తీస్తే దాని ఫలితం ఏ మాత్రం తారుమారైనా నిర్మాణ సంస్థ కుదేలవడం ఖాయం అంటున్నారు సినీ పండితులు.



శ్రీదేవి అందం బోర్ కొట్టిందా?

వర్మకి శ్రీదేవి అంటే ఎంత అభిమానమో తెలియని సంగతి కాదు. ఆమె అందాన్ని తప్ప మరో హీరోయిన్ అందం గురించి వర్మ ఇంత వరకూ మాట్లాడలేదు. అలాంటి వర్మకి రాధికాఆప్టే అందం తెగ నచ్చేసిందట! అలాంటి అందగత్తెను గత మూడు జన్మల్లో తను చూడలేదంటూ ట్విట్టర్‌లో తెగ పొగిడేశాడు. వర్మకు ఏది వచ్చినా పట్టడం కష్టమే అన్న సంగతి తెలిసిందే! నచ్చితే నెత్తిన పెట్టుకుంటాడు. లేకపోతే అధఃపాతాళానికి తొక్కేసినట్టుగా మాట్లాడతాడు. ఇంతకీ వర్మకు రాధిక ఎందుకంత బాగా నచ్చింది? చూసి చూసి శ్రీదేవి అందం బోర్ కొట్టిందా? అన్న విమర్శలు వస్తున్నాయి. రాధిక అందం నచ్చితే నచ్చి ఉండవచ్చు కానీ, ఈ మూడుజన్మల మాటేమిటో మాత్రం చాలా మందికి అర్థం కావడం లేదు.

ఆ విషయం నాకూ తెలుసు

-సమంత

అదృష్టానికి కేరాఫ్ అడ్రస్ చెప్పమంటే సమంతని చూపిస్తే సరిపోతుంది. తొలి సినిమా నుంచి నిన్నటి '24' వరకూ అందర్నీ తన మాయలో పడేసుకుంది. నిండుగా చీర కట్టుకున్నా, మోడ్రన్ డ్రస్‌లు వేసుకున్నా అందరి చూపు తన వైపు తిప్పుకునే సత్తా సమంత సొంతం. ప్రయోగాలు చేయడంలో ముందు ఉండటమే కాదు, తన అందం గురించి నిర్భయంగా మాట్లాడగల ధైర్యం ఆమెకు ఉంది.. తగ్గుతున్న తన అందం మీదా, కెరీర్ పరంగా ఎదురవుతున్న ఫ్లాపుల గురించి సమంత మాటల్లోనే....

'24' సినిమా సక్సెస్ అయినా పేరు రాకపోవడానికి కారణం?

సినిమాలో నా పాత్ర వరకూ మంచి మార్కులే పడ్డాయి. మన సినిమాల్లో ముందుగా అందరి చూపు హీరో మీదే పడుతుంది. ఆ తరువాతే హీరోయిన్ గురించి పట్టించుకుంటారు. ఆ విధంగా చూస్తే ఈ సినిమాలో సూర్య అద్భుతంగా చేశారు. ఆయన గురించి అందరూ మాట్లాడడం న్యాయమే! ఇక పేరంటారా? సక్సెస్ అయిన సినిమాలో సమంత ఉంది అన్న పేరు చాలు.

సూర్యతో రెండోసారి చేస్తున్నట్టున్నారు?

తనతో చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. అలాగని మిగతావారిని తక్కువ చేసి మాట్లాడడం లేదు. తనతో చేయడం వరకే నా ఎక్స్‌పీరియన్స్ చెబుతున్నాను. ఇప్పటి వరకూ నేనుచేసిన హీరోలందరితోనూ కంఫర్టబుల్‌గానే ఫీలయ్యాను.

సమంతలో మునుపటి అందం లేదు అంటున్నారు? ఎంత వరకూ నిజం?

నేను మొదటి నుంచీ పెద్ద అందగత్తెను కాను. ఆ విషయం నాకూ తెలుసు. మీకు తెలుసో లేదో....స్కూల్ డేస్‌లో నా వంక ఎవ్వరూ చూసేవారు కాదు. అసలు 'ఏ మాయ చేసావె' విడుదల వరకూ కూడా నేను అందంగా ఉంటానన్న విషయం నాకే తెలియదు. ఆ సినిమా విడుదలయిన తరువాత తెర మీద నన్ను నేను చూసుకొని ఫర్వాలేదు, నేనూ అందంగానే ఉంటాను అనుకున్నాను. ఇక అందం తగ్గిందనడంలో అర్థం లేదు. ఎప్పటిలానే ఉన్నాను.

స్కిన్ సమస్యతో మళ్ళీ బాధపడుతున్నారట కదా?

లేదు. గత సంవత్సరం కొద్దిగా సమస్య అనిపించింది. కానీ, నెల రోజుల పాటు రెస్ట్ తీసుకున్న తరువాత తగ్గిపోయింది. నిజానికి అది సమస్య కానే కాదు. ఎండ వేడికి షూటింగ్ చేస్తే స్కిన్ సమస్య తలెత్తుతుంది. నీడలో షూటింగ్ చేస్తే ఏ సమస్యా రాదు.

'బ్రహ్మోత్సవం' గురించి....

సినిమా సంగతి ముందే చెప్పేస్తే తరువాత థ్రిల్ మిస్ అవుతారు. చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు.

ఈ సినిమాలో నటించిన మిగతా హీరోయిన్ల గురించి....

కాజల్, ప్రణీతతో కలిసి గతంలో చేశాను. దాంతో వాళ్ళిద్దరూ నాకు మంచి ఫ్రెండ్స్. షూటింగ్ సమయంలో ఒకరికొకరం కలుసుకునే అవకాశం పెద్దగా రాలేదు.

'భాగమతి'గా భయపెడుతుందా?

'భాగమతి'గా నటిస్తోంది జేజమ్మ అన్న విషయం స్పష్టమైపోయింది. అయితే అది చారిత్రాత్మక చిత్రమా? లేక మరేదైనా? అన్న విషయంలో ఇప్పటి వరకూ ఓ స్పష్టత రాలేదు. కానీ ఇప్పుడు ఆ స్పష్టత కూడా వచ్చేసింది. అది కూడా జేజమ్మే ఇచ్చేసింది. 'భాగమతి' అన్న సినిమా చారిత్రాత్మక సినిమా కాదనీ, ఓ హర్రర్ సినిమా అన్న హింట్ ఇచ్చింది. భాగమతి అనే అమ్మాయి చుట్టూ తిరిగే థ్రిల్లర్ మూవీ అంటోంది. దాదాపు 'గీతాంజలి' టైపులో ఉండొచ్చు అని కూడా చెప్పుకొచ్చింది. ఇక 'బాహుబలి 2' సినిమా షూటింగ్‌లో తన పార్ట్ పూర్తయిపోయిందనీ, ఇక తరువాత సినిమాల వైపు దృష్టి పెట్టానని చెప్పింది. ఇక నుంచి గ్లామర్ రోల్స్ చేయడానికి ప్రయత్నిస్తాననీ, హీరోయిన్ ఓరియెంటెడ్ రోల్స్ చేసి చేసి బోర్ కొట్టిందని అంటోంది. ఇక చారిత్రాత్మక సినిమాల జోలికి ఇప్పుడప్పుడే పోకూడదని కూడా అనుకుంటోందట! హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలనుకునేవారికి అనుష్క డేట్లు దొరకకపోవచ్చు అంటున్నారు టాలీవుడ్ జనాలు.

మీరు మంచి గాళ్ ఫ్రెండ్ కాదు అని ట్వీట్ చేశారు కదా? ప్రేమలో పడ్డారా?

క్యాజువల్‌గా చేసిన ట్వీట్ అది. 'నేను మంచి కూతుర్ని కాదు, సోదరిని కాదు, గర్ల్ ఫ్రెండ్‌ని కూడా కాదు' అని ట్వీట్ చేశాను. మంచి గర్ల్ ఫ్రెండ్‌ని కాదన్న మాట ఏదో ఫ్లోలో వచ్చేసిందే తప్ప నిజంగా నేను ఎవరికీ గర్ల్ ఫ్రెండ్‌ని కాదు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలతో కుటుంబ సభ్యులను కలవడానికే సమయం ఉండడం లేదు. ఇక బాయ్స్‌తో ఎలా ఫ్రెండ్‌షిప్ చేస్తాను. నా ప్లాన్లు నాకున్నాయి. రెండు సంవత్సరాలలో పెళ్ళి చేసుకుని సెటిల్ అవ్వాలని ఉంది. అది కూడా పేరెంట్స్ చూసిన వ్యక్తినే చేసుకుంటాను.

స్వీయ నిర్మాణంలో ఓ సినిమా చేయబోతున్నారట కదా?

అంతా అబద్ధం. ఓ కన్నడ సినిమా రీమేక్‌లో హీరోయిన్‌గా చేస్తున్నాను అంతే! తెలుగు, తమిళ భాషలలో నిర్మిస్తున్నారు. వేరే నిర్మాతలు సినిమా చేస్తున్నారు. నిర్మాతగా నా పేరు ఎలా బయట కొచ్చిందో నాకు తెలియడం లేదు.

ప్రత్యూష ఫౌండేషన్‌ను తెలుగు రాష్ట్రాలకి పరిచయం చేయరా?

తమిళనాడుతో పోల్చుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలలో వైద్యసేవలు మెరుగ్గానే ఉన్నాయి. ఇక్కడ చాలా బాగా ఉన్నాయని చెప్పలేను కానీ చెన్నైతో పోల్చుకుంటే బెటరే! అందుకే ప్రత్యూష సేవలు తమిళనాడుకే ఎక్కువ అందించాలని అనుకుంటున్నాను. అవసరం అనుకుంటే దీని సేవలు తెలుగు రాష్ట్రాలకు అందించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

ప్రత్యూష ఫౌండేషన్‌కు ఇన్‌స్పిరేషన్ ఎవరు?

మా మదర్, కుటుంబ సభ్యులు. వాళ్ళే నాకు ఇన్‌స్పిరేషన్.

హైదరాబాద్‌లో సెటిలయ్యే ఉద్దేశం ఉందా?

నేను ఎక్కడ సినిమాలు చేస్తే అదే నా హోం టౌన్‌లాగా ఫీలవుతుంటాను. కేవలం ఇళ్ళు ఉంటేనే సెటిల్ అవుతామన్నట్టు కాదు. ప్రస్తుతానికి హైదరాబాద్ కూడా నా హోమ్‌టౌనే! సినిమాల నుంచి రిటైర్ అయ్యాక ఎక్కడ సెటిల్ కావాలన్నది ఇంకా డిసైడ్ చేసుకోలేదు. దానికి ఇంకా టైముంది.

తెలుగు కన్నా తమిళంలోనే ఎక్కువ బిజీ అవుతున్నట్టున్నారు?

నేను ఎక్కువగా ద్విభాషా చిత్రాల్లోనే చేస్తున్నాను. తమిళంలో నటిస్తున్న సినిమాలు దాదాపు తెలుగులోనూ వస్తున్నాయి. అలా చూసుకుంటే తమిళంకన్నా కూడా తెలుగులోనే ఎక్కువ చేస్తున్నాను. నన్ను హీరోయిన్‌గా గుర్తించి, ఆదరించింది తెలుగు ప్రేక్షకులే!

జిమ్‌లో బాగా కష్టపడుతున్నట్టున్నారు?

షూటింగ్‌ల బిజీలో వ్యాయామం చేయడానికి టైం సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా జిమ్ మీద ఆధారపడుతున్నాను.

మీరు కూడా జిమ్ ఏర్పాటు చేసే ఉద్దేశం ఉందా?

లేదు. జిమ్‌లో ఎక్సర్‌సైజ్‌లు చేయడం వరకే తెలుసు. దాని నిర్వహణ గురించి జీరో నాలెడ్జి. తెలియని దాంట్లో వేలుపెట్టే సాహసం చేయను.

పరిశ్రమలో నెంబర్ గేమ్ మీద మీ అభిప్రాయం?

ఎవరు మొదలెట్టారో తెలియదు కానీ నెంబర్ వన్ హీరోయిన్, నెంబర్ టూ హీరోయిన్ అంటూ రేటింగ్‌లు ఇచ్చేస్తుంటారు. దర్శకుడు ఎలా చెబితే అలా నటిస్తాం తప్ప మా సొంత నటన అనేది ఉండదు. ఓ సినిమాలో సమంత బాగా చేయలేదంటే అందులో దర్శకుడి వైఫల్యం కూడా కొంత ఉంటుంది. నా నుంచి మంచి నటన, ఎక్స్‌ప్రెషన్స్ రాబట్టుకునే బాధ్యత దర్శకుడిదే! సినిమా సక్సెస్, ఫెయిల్యూర్స్‌లో హీరోయిన్ బాధ్యత లేనప్పుడు నెంబర్ వన్, టూ అంటూ రేటింగ్ ఎలా ఇస్తారు? ఈ నెంబరింగ్‌కు నేను పూర్తి వ్యతిరేకిని.

ఖాళీ సమయంలో....

బయటకి వెళ్ళడానికి ఇష్టపడను. ఇంట్లోనే బాగా వదులుగా ఉండే డ్రస్‌లు వేసుకుని రిలాక్స్‌గా టీవి చూడడం అంటే చాలా ఇష్టం. నాకు మాట్లాడడం కన్నా ఇతరులు మాట్లాడుతుంటే వింటూ ఎంజాయ్ చేస్తాను. అయితే కొందరు చాలా బిగ్గరగా మాట్లాడుతుంటారు. అలాంటి వారికి దూరంగా ఉంటాను.

సాయంత్రం ఆరు తరువాత నటించరట కదా?

నాకు నేనుగా విధించుకున్న నిబంధన అది. చాలా వరకూ సాయంత్రం ఆరు లోపల అయ్యే విధంగా చూడమని అడుగుతాను. అయితే అన్ని సందర్భాలలో నా రిక్వెస్ట్ పనిచేయదు. కొన్ని సార్లు రాత్రి సమయంలో కూడా వర్క్ చేయవలసి వస్తుంది.

-చిన్ని

ఇంటర్వ్యూ

కుటుంబ కథా చిత్రాలు రావాలి

-సచ్చు

నాలుగేళ్ళ ప్రాయంలోనే సావిత్రి, యస్.వరలక్ష్మి, మధుబాల వంటి మహానటీమణులకు జూనియర్‌గా నటించి తన జీవితాన్ని కళారంగానికే అంకితం చేసిన 500 చిత్రాల బహుభాషా నటి సచ్చు. హీరోయిన్‌గా ఎదిగి ఎందరో దిగ్గజాలైన నటులతో నటించారామె. ఎన్నో అవార్డులు, రివార్డులు తన సొంతం చేసుకున్నారు. దర్శక నిర్మాతలు కుటుంబ కథా చిత్రాలపై దృష్టి కేంద్రీకరించాలంటున్న సచ్చు ఇంటర్వ్యూ ఈ వారం....

మాది తమిళనాడు. నేను పుట్టింది చెన్నైలోనే. మా నాన్నగారు సుందరేసన్. అమ్మ జయ. నాన్న న్యాయవాది.

అమ్మ నాన్న నాకు పెట్టిన నా అసలు పేరు సరస్వతి. అమ్మ నన్ను ముద్దుగా సచ్చు అని పిలిచేది. కె.ఎస్.దండాయుధపాణి పిళ్ళై గారి దగ్గర బాల్యంలోనే భరతనాట్యం నేర్చుకున్నాను. పదవ తరగతి వరకు ప్రైవేటుగా చదువుకున్నాను. ఆ తర్వాత సినిమా రంగంలోకి ప్రవేశించాను.

ప్రేరణ

మధుబాల, భానుమతీ రామకృష్ణ, పద్మిని (లలిత), సావిత్రి, ఎస్.వరలక్ష్మి వంటి నటీమణులందరికీ బాల్యదశ నటిగా (జూనియర్‌గా) నటించాను. నేను నటి కావడానికి వారే నాకు పెద్ద ప్రేరణగా నిలిచారు.

బాలనటిగా

